
ఆశ్చర్య రామాయణము

కిష్కింధాకాండము

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి



తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ఆశ్చర్య రామాయణము

కిష్కింధాకాండము

(ఆంధ్ర తాత్పర్య సహితము)

రామాయణకేసరి, రామాయణతీర్థ

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

2005

ASCHARYA RAMAYANAMU
Kishkinda Kanda

Author
Lakkavajjhala Venkata Krishna Sastry

T.T.D. Religious Publications Series No.681
First Edition : 2005
Copies : 1000

Published by
Sri A.P.V.N. Sharma, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams
Tirupati - 517 501

Cover design : Adsprint

D.T.P. by
Keerthi Offset,
Tirupati.

Printed at
Adsprint, 5/3, Rajabather Street,
T.Nagar, Chennai - 17.

ముందు మాట

హైందవ సంస్కృతీ సాహిత్యంలో ఇతిహాస పురాణాల్లో రామాయణ భారత, భాగవతాలు ముఖ్యమైనవి. అందు రామాయణ మెంత మొదటిదో ప్రాచీనమైందో అంతగా మార్గదర్శకమైంది కూడ. మానవజీవితంలో ఆదరింపవలసిన ఆచరింపదగిన అనేక ధర్మాలలో ఉత్తమోత్తమ ధర్మాన్ని నిరూపించింది రామాయణ మొక్కటే. అందుకే రామోవిగ్రహవాన్ ధర్మః అన్నారు పెద్దలు. అట్లే రామునివలె నడుచుకో, రావణునివలె నడుచుకోవద్దు అని కూడా నీతిని బోధించారు మనకు.

కాగా అట్టి రామాయణాన్ని ఆనాటి ఆదికవి వాల్మీకి మొదలు నేటి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణవరకు అనేకులు అనేక భాషల్లో అనేకకాలాల్లో అనేక పద్య గద్య ద్విపద నాటక యక్షగాన జానపద బుఱ్ఱకథ గేయకథ పాటలు మొదలుగా అనేక ప్రక్రియల్లో రచించిన వారున్నారు. అట్లే సంపూర్ణ కథనేగాక ఆయా ముఖ్య రసవత్తర సన్నివేశాల ప్రధానంగా కూడా రచనలు చేసిన వారున్నారు. ఇంకా రచింపబడవచ్చును కూడా. అంతటి ఆదరణ, మహిమ, అవకాశం వున్న కథాభాగం రామాయణమని చెప్పక తప్పదు. పైగా వుపాసకులకు వుపయోగపడే గాయత్రీ మొదలగు అనేక మంత్రాలలో రామతారకమంత్రంవలె అందివచ్చిన చిన్నమంత్రం మరొక్కటి లేదు. కాబట్టి వాల్మీకి ఆ రామనామ జపంతోనే మునియై రామాయణ రచయిత అంతటివాడు కాగలిగినాడు.

ఇక గ్రంథం రచననుబట్టి ఒక్క సంస్కృతంలోనే సుమారు నలభైవరకు రామాయణాలున్నట్లు తెలుపబడింది. అయితే మూలకథ వొకటే యైనా కొన్ని సన్నివేశాలతో భావాలతో అంతో యింతో భేదాలుండవచ్చుగాక. ప్రధానమైన మూలకథలో ధర్మబోధనలోమాత్రం ఏమాత్రం మార్పు లేకపోవడంతో ఆ అన్ని రామాయణాలూ నేటికీ నిలిచివున్నాయి. లేకుంటే భారతీయ సంస్కృతిలో వాటికి మనుగడయే వుండే అవకాశమే లేదు.


ప్రస్తుతం ఈ ఆశ్చర్య రామాయణ గ్రంథకర్త సంస్కృత భాషాధ్యాపకులేగాక బహుముఖంగా బహుపురాణ శాస్త్ర పండితులు కూడా.

పైగా తనకాలానికే రామాయణ కేసరి, రామాయణ తీర్థ మొదలగు బిరుదాంకితులు శ్రీమాన్ లక్కావఝ్ఝల వేంకటకృష్ణశాస్త్రి గారు, విజయవాడ వాస్తవ్యులు. సరళమైన సంస్కృతభాషలో శ్లోకరూపంగా సుమారు పైచెప్పబడిన నలుబది రామాయణ సంగ్రహ స్వరూపాన్ని ఆశ్చర్యరామాయణమనే పేరుతో లోకాని కందించి ఎంతో మేలు చేశారు. మూలం సంస్కృతంలో వున్నా దానికి తెలుగు వచనంలో తాత్పర్యం కూడా తానే రచించి సాధారణ పాఠకులకుకూడా దీన్ని చదివి ఆనందించడంలో ఎంతో అనుకూలం కల్పించారు. కాకుంటే ఈ గ్రంథరచనాకాలం బహుశః గడచిన 3వ దశాబ్దం కావడంతో తెలుగు కూడా గ్రాంథికభాషలో సాగింది. అయినా అది కూడా సరళంగానే వుందనడంలో సందేహంలేదు. రచయితా పాఠకులూ ఇద్దరూ లాభపడ్డారు. ధన్యులయ్యారు మరి.

ఇక ఈ ముద్రణ ప్రచార విషయంలో రచయితచే యిప్పటికే రెండు మూడు సార్లు ముద్రింపబడి లోకంలో బహుళ ప్రచారంలో వున్న గ్రంథమిది. వారి అనంతరం వారి కుమారులు ల. రామచంద్రరావుగారు దీని ముద్రణకు తిరుమల తిరుపతి దేవస్థానంవారికి అందజేశారు. రామాయణ ప్రాశస్త్యాన్ని బట్టి దానియొక్క బహుముఖ ప్రయోజనాన్ని ఆదరించి పౌరాణిక గ్రంథంగా దీన్ని ప్రస్తుతం ప్రచురించడం జరిగింది. ఈ సంస్థయొక్క ధార్మిక ప్రచార ప్రణాళికలో యిది కూడా ఒక భాగమే కాన దీనిని కూడా ప్రజలు ఆదరించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రు లగుదురుగాక యని ఆశిస్తున్నాం.

కార్యనిర్వహణాధికారి
తి.తి. దేవసానములు, తిరుపతి.

కృతిసమర్పణము



శ్లో॥ శ్రీభద్రాచలరామచంద్ర! చరణద్వంద్వే త్వదీయే మయా
లక్ష్మావర్ఘుల కృష్ణనామక భవద్దాసేన సంగుంభితమ్।
భక్త్యాచాంకితరూపతో ఉర్పిత మిదం త్వాశ్చర్య రామాయణం
జీయా దారవిచంద్రతారకమలం మచ్ఛ్రేయసే భూయసే॥

విజ్ఞప్తిః

భోభోమహాశయాః మదీయా మిమాం విజ్ఞప్తి మవధారయంతు తత్రభవంతో భవంత ఇత్యాహమభ్యర్థయే. ఇతఃపురా సంపుట పంచకం ముద్రాప్య ప్రాకాశ్యం మయా జ్ఞానీత మితి భవద్భిరాతపూర్వమేవ- అధునా శ్రీరామకృతపంపాసరోగమన కథారంభక మారుతికృత సముద్రలంఘనప్రయత్న పర్యంత షష్ఠ సంపుటం చ ముద్రాప్య శ్రీరామభక్తసమక్షే సమర్ప్య చాఽఽత్మాన మహం కృతార్థతా మనయ మితి వక్తు మవకాశ సంభవేన మహా నానంద స్సమభూత్- అవశిష్టభాగద్వయంద్రుతం ముద్రాపితం భవేత్- అంతరేఽంతరేత్వనివార్యకారణ వశా త్పత్రికాణాం పూర్వాస్మా చ్చతుర్గుణమూల్యాధికత్వాత్ తథాఽపి పత్రికాదౌర్లభ్యా చ్చైతద్భాగముద్రాపణే మహా న్కాలవిలంబోఽ భవ దితి వక్తు మహ మేవాపత్రపాన్వితో భవామి-అస్మి న్సంపుటేఽ పి ప్రయోజనీయా న్కథావిశేషా ననేకా న్సంగ్రథ్యాఽంధ్రతాత్పర్యం చ విలిఖ్య విశేషత స్స్వయంకృతా న్కాంశ్చిదేవాన్యకృతాన్ శ్లోకా నుపనిబధ్య సులభయా శైల్యా సంగ్రథితోఽయం గ్రంథ స్సర్వేషా మాదరణీయో భవే దిత్యభిప్రైమి - అస్మిన్గ్రంథే ముద్రణ ప్రమాదా న్మత్ప్రమాదా ద్వా యది దోషా దృశ్యేరన్, గుణ దోషపత్రావలోకనేన తా న్విశుద్ధా న్విధాయ సంపత్య మదీ యాపరాధం క్షమధ్వ మిత్యాహ మభ్యర్థయే- ఏతద్గ్రంథ ముద్రాపణే హస్తావలంబన ప్రదానాం మహారాజపోషకాది పదాశ్రితానాం శ్రీరామచంద్ర స్సర్వదా శ్రేయాంసి వితీర్యావతా దితి శ్రీరామచంద్రం సప్రశ్రయం సంప్రార్థ్య మయా విరమ్యతే.

ఇత్థం గ్రంథరచయితా

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రీ.

(అనువాదము)

ఓ మహాశయులారా! పూజ్యులగు మీరలు నా చిన్నవిన్నపము నాలకింపుడని నేను ప్రార్థించుచున్నాను. ఇంతకుఁ బూర్వము 5 సంపుటములను, రామచంద్రమూర్తి పంపాసరోవరతీరమును బ్రవేశించినది మొదలు హనుమంతుడు సముద్ర లంఘనమునకుఁ బ్రయత్నించుట వరకు గల కిష్కింధా కాండరూపమగు నారవ సంపుటము నిప్పుడు ముద్రింపించి భక్తజన సమక్షమున సమర్పించి నేను కృతార్థుడనైతినని చెప్పు నవకాశము లభించుటచే గొప్పయానందము గలిగెను. శేషించిన భాగములకూడ శీఘ్రముగ ముద్రింపఁబడగలవు. మధ్యమధ్య ననివార్యకారణాంతరములచేతను, కాగితమునకు పూర్వముకంటె నాల్గురెట్లు మూల్యము హెచ్చుటవలనను, నట్లయిననుగూడఁ గొంత కాలము కాగితము దొరకక పోవుటవలనను కిష్కింధా కాండమును ముద్రించుటకుఁ గాలవిలంబము గలిగెనని చెప్పుటకు నేనే లజ్జించుచుంటిని. ఈ సంపుటమునందునను ప్రయోజనకరములైన యనేక కథా విశేషములను సమకూర్చియు, నాంధ్రతాత్పర్యమును వ్రాసియు, విశేషముగ స్వయంకృత శ్లోకములను స్వల్పముగ నితర శ్లోకములను సమకూర్చియు సులభశైలితో గూర్పబడిన యీగ్రంథ మందరకు నాదరణీయము గాఁగలదని యభిప్రాయ పడుచుంటిని. ఈగ్రంథమున ముద్రణ ప్రమాదమువలనఁగాని నా ప్రమాదమువలనగాని యెవైన దోషములు కన్పించినచో గుణదోష పత్రికను (తప్పొప్పుల పట్టికను) జూచి సవరించుకొని చదివి నా యపరాధమును క్షమింప వేడెదను. ఈగ్రంథముద్రణమునకై నాకుఁ జేయూత నొసగిన మహారాజ పోషకాది చతుర్విధపోషకులకు శ్రీ రామచంద్రమూర్తి సకల శ్రేయస్సులను గలుగజేసి వారల నెల్లప్పుడు రక్షించు. గాక యని శ్రీరామచంద్రమూర్తినిఁ బ్రార్థించుచు విరమించుచుంటిని.

ఇట్లు గ్రంథ రచయిత,

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి.

పండితాభిప్రాయము

బెజవాడ హిందూహైస్కూల్ ప్రధాన సంస్కృత పండితులును పండితవరేణ్యులును, వేదవిహితసత్కర్మానుష్ఠానపరులును. భక్త వరేణ్యులును, రామాయణకేసరీత్యాది బిరుదాంకితులు నగు బ్రహ్మశ్రీ లక్కావఝల వేంకటకృష్ణశాస్త్రిగారిచే రచింపబడిన యాశ్చర్యరామాయణమున గొన్ని భాగములను నేను జదివితిని. ఈ గ్రంథపఠన శ్రవణములచే నపూర్వమైన యానంద ముదయించెను. సార్థక నామము గల యీగ్రంథరాజము సకృచ్ఛ్రవణమాత్రముచే సమస్తాస్తికవరేణ్యులకు నఖండానందమును గలుగ జేయుననుట నిస్సంశయము. ఇట్టి గ్రంథమున కాస్తికవరేణ్యులు ముద్రణసహాయముచేసి సమగ్రముగ గ్రంథము ప్రకాశిత మగునటుల జేయవలయునని యాస్తిక వరేణ్యులను గోరుచున్నాడను. ఇట్టిగ్రంథకర్త కాయురారోగ్యైశ్వర్యములు కలుగునట్లును భక్తులెల్లరును సీతారామాంజనేయులను బ్రార్థించుదురు గాక యని కోరుచున్నాడను.

పెదపాడు
ఏలూరుతాలూకా
పశ్చిమగోదావరి జిల్లా
18-11-41

ఇట్లు,
శ్రీసనాతనభక్తసమాజోపాధ్యక్షః
మంత్రశాస్త్రప్రవీణః, హనుమదుపాసకః,
శిష్ట్లా చంద్రమౌళిశాస్త్రి.

పండితాశయః

శ్రీమదాశ్చర్యరామాయణప్రశంసా

బ్రహ్మశ్రీ రామాయణతీర్థ రామాయణ కేసరీత్యాది

బిరుదాంక విభూషిత శ్రీ లక్కావఝుల వేంకట కృష్ణశాస్త్రి సంగ్రథితం శ్రీమదాశ్చర్యరామాయణం నామ విశేషవిమర్శన పరిశ్రమఘటిత దివ్యవాగ్గుంభనామృతభాణ్డభూతం విషయపరిశోధనాయ మహ్యామ్ సమర్పితమ్. సంవీక్ష్యచాహ మేత ద్విమర్శదృష్ట్యా స్థాలీపులాకన్యాయేన తత్తద్ఘట్టవిశేషేషు విచిత్రప్రతిభాప్రభాతిశయ విభాసకై స్సందర్భవిశేషై రాశ్చర్యరామాయణమిత్య న్వర్థ మేవాస్యనామేతి నితరా మానందతుందిలితం మే హృదయమ్. మూలగ్రంథసందర్భకౌశలం తదతిశాయి వ్యాఖ్యాన కౌశలం చ గ్రంథకర్తు ర్బహుగ్రంథపరిశీలనపాటవం శాస్త్రీయ సాహిత్యసారజ్ఞత్వం చ ప్రకరణోచిత రసపోషక వాక్యవిన్యాస వైశారద్యం చ సువ్యక్తం వ్యంజయతః. అతో వయ మీదృశ గ్రంథనిర్మాతృ పరిమండితోఽయ మాన్ధ్రో దేశోఽద్యాపి ప్రాక్తనం సాహిత్య సరస్వతీవిహరణవైభవం ప్రదర్శయతి స్వీయ మితి మన్యామహే- ప్రబంధరాజస్యాస్య ప్రకాశన సామగ్ర్య మచిరేణైవ భూత్వా విదుషా మానంద సందోహో యథా భూయా త్తథా భగవన్త మభ్యర్థయామః-అభినవ మార్కండేయత్వం వహతు గ్రంథకర్తేతి చాశాస్మహే.

ఇతి

పుల్య ఉమామహేశ్వరశాస్త్రీ,
విద్యావాచస్పతి విద్వత్కవిరత్న
మహోపాధ్యాయ ధర్మస్థాపక
వైయాకరణకేసరీ
ధర్మోపన్యాసకేసరీ బిరుదాంకితః.

ముంగండ అగ్రహారః,
అంబాజీపేట పోస్టు,
తూర్పుగోదావరి జిల్లా,
ది 26-11-1940

(అనువాదము)

శ్రీమదాశ్చర్యరామాయణ ప్రశంస

రామాయణ తీర్థ రామాయణ కేసరీత్యాది బిరుదాంకములచే భూషితులగు బ్రహ్మశ్రీ లక్కావఝుల వెంకటకృష్ణశాస్త్రిగారిచే సంగ్రథితమైన యాశ్చర్య రామాయణము విశేష విమర్శ పరిశ్రమలచే సమకూర్చబడిన దివ్యవాగమృత కలశమని చెప్ప నొప్పును. ఇట్టి యీ గ్రంథము విషయవిమర్శమునకై నాకు సమర్పింపబడెను. నేను విమర్శదృష్టిచే దీనిని స్థాలీపులాక న్యాయముగఁజూచి యాయా ఘట్ట విశేషములయందలి విచిత్ర ప్రతిభాప్రభాతిశయ విభాసకము లగు సందర్భ విశేషములను బట్టి యీ గ్రంథమున కాశ్చర్యరామాయణ మను నామము సార్థకమైనదని నా హృదయము మిక్కిలి యానంద తుందిలిత మయ్యెను. మూలగ్రంథ సందర్భములయందు వీరు గన్పరచిన కౌశలమును, దానికి మించిన వ్యాఖ్యాన కౌశలమును బట్టి చూడ గ్రంథకర్తకు గల బహుగ్రంథ పరిశీలన పాటవమును శాస్త్రియ సాహిత్య సారజ్ఞతను, ప్రకరణోచితరస పోషకవాక్య విన్యాస పాండిత్యమును స్పష్టపరచుచున్నవి. ఇందువలన మన యీ యాంధ్ర దేశమిట్టి గ్రంథనిర్మాతలచే నలంకరింపఁ బడినందున నిప్పటికిని ప్రాచీన సాహిత్య సరస్వతీ విహరణ వైభవమును జూపుచున్నది యని నేను దలచుచుంటిని. ఇట్టి గ్రంథరాజము సమగ్రముగ ప్రకాశములోనికి వచ్చుట యచిరకాలములోనే జరిగి విద్వాంసుల కానందసంధాయక మగు నటుల భగవంతునిఁ బ్రార్థించుచు గ్రంథకర్తకు మార్కండేయునకు వలె దీర్ఘాయుష్యముకూడ గలుగుగాత యని కోరుచున్నాడను.

ఇతి

పుల్య ఉమామహేశ్వరశాస్త్రీ,
విద్యావాచస్పతి విద్వత్కవిరత్న
మహోపాధ్యాయ ధర్మస్థాపక
వైయాకరణకేసరీ
ధర్మోపన్యాసకేసరీ బిరుదాంకితః.

ముంగండ అగ్రహారః,
అంబాజీపేట పోస్టు,
తూర్పుగోదావరి జిల్లా,
ది 26-11-1940

విషయసూచిక.

ఆశ్చర్య రామాయణే
కిష్కింధాకాండః

ధ్యానశ్లోకాః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే॥

సంసారతాప యుక్తానాం జంతూనాం హతచేతసామ్।
శ్రీమద్రామాయణాఖ్యాన పీయూషం భేషజం స్మృతమ్॥

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్।
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకి కోకిలమ్॥

మనోజవం మారుత తుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్।
వాతాత్మజం వానరయూథ ముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి॥

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్।
ఆజానుబాహు మరవిందదళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి॥

మాతా రామో మత్పితా రామభద్రో
భ్రాతా రామో మత్సఖా రాఘవేశః।
సర్వస్వం మే రామచంద్రో దయాళు
ర్నాన్యం దైవం నైవ జానే న జానే॥

శ్రీరామచంద్ర శ్రితపారిజాత
స్సమస్తకల్యాణ గుణాభిరామః।
సీతాముఖాంభోరుహ చంచరీకో
నిరంతరం మంగళ మాతనోతు॥

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

ఆశ్చర్యరామాయణే

కిష్కింధాకాండః ప్రథమస్సర్గః

కిష్కింధాకాండమున మొదటిసర్గ

1 శ్రీ భద్రాచల రామం తం వనేచరసఖం త్వహమ్,
తారాపతిజయం వందే మిత్రజాతాభిరక్షకమ్. 1

*వనేచర సఖుడును, (అనగా నారణ్యకులగు తాపసులకు మిత్రుడును) తారాపతిని జయించినవాడును, (చంద్రునిఁ దన యందముచే ధిక్కరించినవాడును.) మిత్రజాతాభి రక్షకుడు (మిత్ర సమూహమును రక్షించినవాడు)నగు భద్రాద్రిరామునకు నాదు నమస్కారమగుగాత.

1* పూర్వస్మిన్కాండే దీనజన సంరక్షణరూపో ధర్మోఽ నుష్ఠాపితః. అస్మిన్కాండే తు మిత్రసంరక్షణరూపో ధర్మోఽనుష్ఠాప్యత ఇతి వేద్యమ్.మంగళాదీ నీతి శాస్త్రానుసారేణ గ్రంథాదౌ స్వేష్టదేవతానమస్కారాత్మకం మంగళం క్రియతే. వనేచరసఖమిత్యనేన రామస్య సౌశీల్య సౌలభ్యాది గుణాస్సూచితాః. ఆత్మనో మహాత్మత్వేప్యల్పై స్సఖ్యకరణ మేవహి సౌశీల్యం. తారాపతిజయ మిత్యనేన చంద్రా దప్యభిరామో రామచంద్ర ఇతి తస్య సౌందర్యాదిగుణా స్సూచితాః. మిత్రజాతాభిరక్షక మిత్యనేన మిత్రరక్షణరూపపరమధర్మపరోఽయమితి సూచితం. సూచ్యార్థసూచన మప్యస్మిన్కించిత్సూచ్యతే. వనేచరసఖ మిత్యనేన హనుమతాసఖ్యం, తారాపతి జయ మిత్యనేన వాలివధః, మిత్రజాతాభిరక్షక మిత్యనేన సూర్యపుత్ర సుగ్రీవరక్షణం చ వ్యజ్యంతే.

*పూర్వకాండమున దీనజనరక్షణరూప మగు ధర్మమనుష్ఠింపజేయబడెను. ఈ కాండమున మిత్రరక్షణ ధర్మ మనుష్ఠేయ మని చెప్పబడుచున్నది. మంగళ మాదియందుఁ జేయవలయు ననియెడి శాస్త్రము ననుసరించి యిష్టదేవతా నమస్కారరూప మగు మంగళము మొదటి శ్లోకమునఁ జెప్పబడుచున్నది. వనేచర సఖు డనుటచే రాముని సౌలభ్య సౌశీల్యాది గుణములు సూచింపబడెను. తాను గొప్పవాడయ్యును నల్పులతోఁ జెలిమి చేయుటయేకదా సౌశీల్యము. తారాపతిని (చంద్రుని) జయించినవా డనుటచే. రాముని సౌందర్యాహ్లాదకత్వాది గుణములు సూచితము లయ్యెను. మిత్రజాతాభిరక్షకు డనుటచే, రాముని మిత్రరక్షణరూప పరమ ధర్మము సూచితమయ్యెను. ఈ శ్లోకమున సూచ్యార్థ సూచన మొకింత సూచింపబడుచున్నది వనేచర సఖు డనుటచే హనుమంతునితో రామునకు మైత్రి సూచింపబడెను. తారాపతిని జయించిన వాడనుటచే, తారకు భర్తయైన వాలిని జయించినవాడను నర్థము వచ్చుటచే వాలివధ సూచితమయ్యెను. మిత్రజాతాభిరక్షకు డనుటచే, మిత్ర=సూర్యునకు, జాత=పుత్రుడైన సుగ్రీవుని, అభిరక్షకుడు=రక్షించినవాడు అనియెడి యర్థము వచ్చుటచే, సుగ్రీవుని వాలిబారినుండి రక్షించుట సూచితము.

---

1. కవిః||

తత స్సూతో మహాభాగ శ్శౌనకాద్యా న్మునీ న్ప్రునః,
ఆనంతరీం కథా మేవం వక్తుం సముపచక్రమే. 2

అనంతరము పుణ్యాత్ముడైన సూతుడు శౌనకాది మహర్షులను గూర్చి యనంతర రామకథావృత్తాంతము నిటుల(జెప్పనారంభించెను.

శ్రీరామ స్సహలక్షణేన తు తతో నిర్గత్య గచ్ఛన్వనే
2* పంపాం పుష్కరిణీ మపశ్య దమలై రబ్జోత్పలై శ్శోభితామ్,
దృష్ట్వా తత్సదృశీం శుభాననలసన్నేత్రాం ప్రియాం సంస్మరన్
స్మృత్వా చోపవివేశ వైకృతమనా స్తత్పుష్కరిణ్యాస్తటే. 3

2* పంపాం పుష్కరిణీ మితి - నను॥ "జగామ పరమం హ్రద ఇతి. శీతోదకో హ్రద" ఇతిచ వాల్మీకి ప్రయోగ విచారణే పంపానామ హ్రద ఇతి దర్శనేన పంపాపుష్కరిణీ త్యత్ర కథనం న యుజ్యత ఇతి చేన్న. "స్ఫటికోపమ తోయాఢ్యాం శ్లక్ష్ణవాలుక సంతతాం| పంపా" మిత్యరణ్యాకాండే, "ఇమాం నదీం శుభజలా" మిత్యస్మిన్కాండే చ వాల్మీకిప్రయోగ సద్భావా దేకస్యా ఏవ విశేషణద్వయ ప్రయోగదర్శనేన క్వచిన్నదీ రూపతయా, క్వచిద్ధ్రదరూపతయా చ సా వర్తత ఇతి దర్శనేన పుష్కరిణీపద ప్రయోగోఽపి న దోషావహ ఇతి వేద్యమ్. ఇదానీం సా కుత్ర వర్తత ఇతి కించి ద్విచార్యతే--కన్నడ భాషాయాం పకారస్య హకారాదేశ దర్శనా త్పంపైవ హంపీత్యభూదితి వక్తుం శక్యతే. ఇదానీం పంపా-బళ్ళారిమండలే హోస్పేటాంతర్మండలే వర్తతే అద్యతన తుంగభద్రైవ పురా పంపా సంజ్ఞయాఽ భూదితి జాయతే తత్తీరే త్వేకం శివక్షేత్రమస్తి. తదధీశ్వరస్య పంపాపతి రితి ప్రసిద్ధి రద్యాపి వర్తతే.

పంపానామ్న్యాః దేవ్యాః పతిత్వాదేవాస్యతాదృశీ సమాఖ్యా సమజనీతి జ్ఞాయతే. "పోఽస్త్రియాం ధర్మయమయో" రితి నైఘంటిక వచన ప్రామాణ్యాత్. పం (ధర్మం) పాతీతి (రక్షతీతి) పంపా. తథా చ పంపానామ ధర్మ సంరక్షణీ దేవ తేత్యర్థః పంపా దేవ్యాలయాంతికస్థిత పుష్కరిణీత్వా దేవాస్యాః పంపా పుష్కరిణీతి వ్యవహార స్సమాగత ఇతి జాయతే ఆత్మరామాయణే మహాపురుషహృదయ మేవ పంపాసర ఇతి వర్ణితం. తత్సరోఽతిగంభీరం సద్గుణరూప కుముదపంకజాదిబి ర్విరాజిత మితి-జ్ఞానరూప శ్శ్రీరామచంద్రః వివేకరూపలక్ష్మణేన సాకం పంపాసరోవరం మాగా దితి.

*పంపాపుష్కరిణీ-ఇచ్చట నొక యాశంక కలుగుచున్నది. ఏమన, "పరమం హ్రదః" "శీతోదకో హ్రదః" అను మొదలుగాగల వాల్మీకి ప్రయోగములను విచారించినచో పంప యనునది సరస్సుగా నున్నట్లు కన్పడుటచే, నిచ్చట పంపయనునది పుష్కరిణిగా, (నదిగా) వర్ణింపబడుట యుక్తముగా లేదనియెడి యాశంకకు సమాధానమేమనగా, "ఇమాం నదీం శుభజలాం" అనియెడి శ్లోకమున వాల్మీకి పంపను నదినిగా(గూడ వర్ణించినట్లు స్పష్టపడుచుండుటచే, నొక దానికే రెండువిధములుగ వాల్మీకి ప్రయోగములు కన్పడుటచే పంప కొంత నదీరూపముగను, కొంత సరస్సుగను (మడుగుగను) నుండి(నదని తెలియబడుచున్నది. కాన నిచ్చట పంప పుష్కరిణి యని వర్ణించుట దోషావహము కానేరదు. ఈ కాలమున పంప యనునది యెచ్చట నుండినది యని కొంచె మిచ్చట విచారింపబడుచున్నది.

శ్రీ రామచంద్రమూర్తి లక్ష్మణ సమేతుడై శబర్యాశ్రమమునుండి ఋష్యమూకమునకు బయలుదేరి వనమార్గమున బోవుచుండ వికసించిన కమలములచేతను, కలువపూలచేతను బ్రకాశించుచున్న *పంపాపుష్కరిణీ కన్పింప నందలి కమలమువంటి ముఖము, కలువరేకులవంటి నేత్రములును గల తన ప్రియురాలయిన సీత స్మృతికి రాగా మనోవికారము గలవాడై యీ పంపాతీరమున నేమియుం దోచక కూర్చుండెను.

సాలై స్తమాలైస్తాలైశ్చ పనసై రనసై స్తథా
రసాలై ర్నాగపున్నాగై స్తీరగై శ్చందనై శ్శుభామ్,
పంపాం పుష్కరిణీం రామవిభో స్తాం పశ్యతోఽభితః
గాంభీర్యాదిగుణా స్సర్వే గతప్రాయా స్తదాఽభవన్. 4-5

తీరమునందలి సాల రసాల తాల తమాల పనసానస నాగ పున్నాగ చందనాది వృక్షములచే శోభిల్లుచున్న యా పంపా పుష్కరిణీని నలుదిక్కుల జూచుచున్న యా రామచంద్రుని గాంభీర్య ధైర్యాది గుణము లన్నియు పోయినవయ్యెను.

ఫుల్ల హల్లక కల్హార కమలౌఘ స్సరోగతః,
వియోగి వధకామస్య కామ స్యాభూ ద్భటౌఘవత్. 6

కన్నడ భాషలో పకారమునకు బదులు హకార మాదేశముగ వచ్చునుగాన పంపయే హంపియని యయ్యెనని చెప్పశక్య మగుచున్నది.

ఇప్పుడు పంప యను నది బళ్లారిమండలములో హోస్పేటతాలూకాలో నున్నది. ఇప్పుడు కన్పడుచున్న తుంగభద్రయే యాకాలమున పంప యనియెడి పేరుతో వ్యవహరింపబడినదని తెలియబడుచున్నది. ఆ పంపాతీరమున శివక్షేత్రమొకటి కలదు. ఆ దేవునకు పంపాపతి యని పేరు ప్రసిద్ధి యిప్పటికిని గలదు.

పంపాపతి యనగా పంపయను దేవతకుం బతిగాన పంపాపతియని యా దేవున కా నామము వచ్చినదని తెలియవలయును. ప- అనియెడి అక్షరమునకు ధర్మ మని కూడ నర్థము కలదు. కాన,(పం) ధర్మమును (పా) సంరక్షించునది కాన పంపయని యా దేవత కా నామము కలిగెను. (అనగా ధర్మసంరక్షణి యగు దేవత యని భావము) ఆ పంపాదేవతకు భర్తయగుటవలన పంపాపతియని యా శివునకు ప్రసిద్ధి కలిగెను. పంపాదేవతాలయ సమీపమునందుండుటచే నదికి పంపాపుష్కరిణి యని వ్యవహారము కలిగె నని తెలియదగును.

ఆత్మరామాయణమున మహాపురుష హృదయమే పంప యని వర్ణింపబడెను. ఆ సర స్సతిగంభీర మైనదనియు, సద్గుణము లనియెడి పద్మోత్పలాదులచేం బ్రకాశించుచున్నదనియు, జ్ఞానరూపు డగు శ్రీరాముడు వివేకరూపుడగు లక్ష్మణునితో నచటకు వచ్చెననియు వర్ణింపబడినది.

ఆ సరోవరమునందలి వికసించిన కమలములు, కలువలును వియోగిజనమును జెండాడ నుద్యమించు మన్మథమహారాజు భటులవలె నుండెను.

విరహవ్యథయాదూన మపి రాఘవమానసమ్,
నిరీక్ష్య రమణీయత్వం పంపాయా శ్చిర ముత్సుకమ్. 7

విరహ వ్యథచేఁ బరితపించుచున్నను రామచంద్రుని మనస్సు పంపా రామణీయకమును జూచునప్పుడు తిరిగి కొంత యుత్సాహము గలదిగ నుండెను.

కృతకంపాం విరహిణాం హృది పంపాం తు రాఘవః,
వీక్షమాణః పున శ్చంపాచంచలాత్మధృతి స్త్వభూత్. 8

వియోగిజన మానసములను గంపింప జేయుచున్న యా పంపా సరోవరమును జూచుచుండఁ దిరిగి రాముని ధైర్యము మెఱపువలె చంచలముకూడ నగుచుండెను.

ప్రహృష్టః పరపుష్టానాం పంచమ స్వరకూజితైః,
దిశో దశోదంచితాస్తు శోభయ న్నాగతో మధుః. 9

వసంతుడుకూడ నా సమయమున కోవెలల పంచమస్వర కూజితములచే సంతసించుచు, దశదిశలను శోభింపఁజేయుచుఁ బ్రాదుర్భవించెను. (అనగా నప్పుడు వసంతకాలము వచ్చెనని భావము)

వసంతశోభాం తాం వీక్ష్య రాఘవః ప్రాహ లక్ష్మణమ్,
ప్రశస్త మల్లీవల్లీయం మాధవేఽస్మిన్నుపాగతే,
సంజాత కుసుమామోదం విదధా త్యనుజ! ధ్రువమ్. 10½

ఆ వసంత శోభను రామచంద్రమూర్తి చూచి లక్ష్మణునితో నిటులఁ బలికెను. తమ్ముడా! ఈ వసంతవైభవమును జూడుము. ప్రశస్తమైన యీ మల్లెతీగె వసంతకాలము వచ్చుటతోడనే పుష్పించినదియై యెంత యామోదమును ధరించుచున్నదో చూడుము.

సతాం విటైస్తు సంసర్గో యథా విరహిణాం పునః,
మందమారుతసంసర్గ స్సోఽయం ఖేదావహో భవేత్. 11½

లక్ష్మణా! సజ్జనులకు విటుల సంసర్గ మెట్లు ఖేదావహమో, అటులనే వియోగి జనులకు మందమారుత సంసర్గము ఖేదావహమైనది సుమా.

ఔర్వాగ్నేః కాలకూటస్య సాహచర్యా చ్ఛశీ నిశి,
వార్ధిజాతోఽపి తచ్ఛీలో దాహయిష్యతి మాం ధ్రువమ్. 12½

రాత్రికాలమునందైనను సుఖముగ నుండవచ్చు ననుకొనియెద మనిన నా కాలమునఁ జంద్రుడు బాధించు లక్ష్మణా! చంద్రుడు చల్లని సముద్రములోఁ బుట్టిన వాడైనను బడబాగ్ని యొక్కయు, కాలకూటముయొక్కయు, సాహచర్య దోషముచేఁ దత్స్వభావము గలవాడైనందున నిశ్చయముగ నన్నుఁ దపింపజేయును.

వ్యథాయాం మనసస్సత్యాం యాఽభూ త్సంజీవనీవ మే,
యాఽభూత్సఖీవ క్రీడాయాం దానే సహచరీచ యా,
యా దేవర్ష్యర్చనే శిష్యాయాచార్తౌ బంధుసన్నిభా,
యత్సాహచర్యా దటవీ పురా మే శివాఽభవత్,
సాఽస్మిన్మహాకష్టకాలే న జాతా కాపి మేఽనుజ!
తాదృక్సీతా వియోగోఽద్య కథం నిర్వాహ్యతే మయా. 13-15½

లక్ష్మణా! ఏ మహీజాత, (ఏ సీత) నాకు మనోవ్యథ కలిగినపుడు సంజీవిని యను నోషధిగ నుండెనో, ఏ జానకి రతిక్రీడలయందు ప్రేయసి వలె నుండెనో, ఏ భూమిసుత, దాన ధర్మముల చేయునెడ నాకు సహచరియై యుండెనో, ఏ సుశీల, దేవ ద్విజ గురు పూజ చేయునెడ నాకు శిష్యురాలుగ నుండెనో, ఏ దివ్యమంగళమూర్తి యొక్క సాహచర్యమువలన నింతకు బూర్వ మీ యరణ్యవాసము సుఖముగ గడచెనో, ఆ సీత, యిట్టి మహా కష్ట సమయమున నా కేమియుఁ గాక పోయెనుగదా! అట్టి సీతావియోగము నే నెటుల సహింపఁగలుగుదునో, చెప్పుము.

లతాః పతాకా భుజాస్తు యోధాః పుంస్కోకిలారవాః,
మత్తమాతంగఘీంకారాః భ్రమరాణాం రవాః పునః.
భేర్యాది వాద్యఘోషాశ్చ చాతకా వందినస్తథా,
కామ ప్రభో స్సాధనాని యోద్ధుకామస్య సంతి హి. 16-17½

లక్ష్మణా! మన్మథమహారాజు నాపై దండెత్తుటకుఁ దగిన సాధనములు గూడ గలిగియున్నాడు. (ఆ సాధనము లెవ్వి యనగా) ఇచ్చటి లతలే పతాకములు, (జెండాలు) వృక్షములే యుద్ధభటులు, కోకిలారావములే మదపు టేనుగుల ఘీంకారములు, తుమ్మెదల ఝుంకారములే భేరీమృదంగాది వాద్యఘోషములు, చాతకపక్షులే స్తుతిపాఠకులుగను నున్నవి.

మిథునీభూయ పిబతో పక్షిణశ్చ మృగాన్మమ,
పశ్యతో హృదయే కామవికారో ఽభూ న్మహత్తరః,
ఇత్యుక్త్వా రాఘవఃపశ్చాత్కామమేవ మదూషయత్. 18-19

తమ్ముడా! భార్యాభర్తలు జంటలు జంటలుగా నీరు త్రాగుచున్న యీ పక్షులను, మృగములను జూచుచున్న నాకు మనోవికార మధికమగు చున్నది యని రామచంద్రమూర్తి లక్ష్మణునితో జెప్పి పిమ్మట విరహవేదనచే మన్మథు నుద్దేశించి యిటుల దూషింప మొదలిడెను.

[1]రేరే నిర్దయ! దుర్నివార! మదన! ప్రోత్ఫుల్లపంకేరుహా
న్బాణాన్సంవృణు సంవృణు త్యజ ధనుః కిం పౌరుషం మాంప్రతి,
కాంతా సంగవియోగ జాతహుతభు గ్జ్వాలా ప్రదగ్ధం వపు
శ్శూరాణాం మృతమారణే న హి వరో ధర్మః ప్రయుక్తో బుధైః. 20

ఓరీ మన్మథా! ఓరీ నిర్దయా! వికసించిన పద్మములను నీ బాణములను మరలించుము. ధనువును గూడ విడిచిపెట్టుము. వియోగ దుఃఖితుడనై యున్న నామీదనా, నీ పౌరుషము చూపుట. నా దేహ మిదివరకే కాంతావియోగాగ్నిచే దగ్ధమయ్యెను. నీవంటి శూరులకు నా వంటి చచ్చిన వానినిఁ జంపుట ధర్మము కాదని కోవిదులు (తెలిసినవారు) వచించెదరు.

ఆపుంఖాగ్ర మమీ శరా మనసి మే మగ్నాస్సమం పంచ తే
నిర్దగ్ధం మదనాగ్నినా వపు రిదం తైరేవ సార్ధం పునః,
కష్టం కామ! నిరాయుధో ఽసి భవతా జేతుం న శక్యో జనో
దుఃఖీ స్యా మహమేక ఏవ సకలో లోక స్సుఖం జీవతు. 21

ఓరీ మన్మథా! నీ పంచబాణములు నా మనస్సునందు నాటుకొని యుండినందున మదనాగ్నిచే నా దేహము దగ్ధమగుచున్నది యగుటచే నీ పంచబాణములు కూడ దగ్ధము లయినందున నీవు నిరాయుధుడవైతివి. కాన నిరాయుధుడవగు నీవిక వియోగి జనమును బాధింప లేవు. నేనొకడను దుఃఖముతో నున్నను లోకమంతయు నిక సుఖించు గాక.

[2]తతో వికసితాశోకం రాఘవో ఽవేక్ష్య తద్వశాత్,
ఉద్రిక్తకామబాధస్త ముద్దిశ్యైవ మువాచ సః. 22

1 హను॥ రా॥ 2. క

రామచంద్రమూర్తి యిట్లు మదనుని నిందించి పిమ్మటఁ బుష్పించి యున్న యశోకవృక్షమును జూచి కామాతిరేకము గలవాడై యా యశోక వృక్షము నుద్దేశించి యిటులఁ బలికెను.

[1]రక్తస్త్వం నవపల్లవైరహమపి శ్లాఘ్యైః ప్రియాయాగుణై
స్త్వా మాయాంతి శిలీముఖాః స్మరధను ర్ముక్తాస్సఖే మామపి,
కాంతాపాదతలాహతి స్తవముదే తద్వ న్మమా ప్యావయో
స్తుల్యం సర్వ మశోక! కేవల మహం ధాత్రా సశోకః కృతః. 23

ఓ యశోకమా! నీవు నవపల్లవములచే (క్రొత్త చిగురు టాకులచే) రక్తమై (ఎఱ్ఱని రంగు గలదానవై) యుంటివి. నేను ప్రియురాలి గుణములచే రక్తతను (అనురాగమును) బొందితిని. (అనగా మన యుభయులయందు రక్తత సమానముగానే యున్నదని భావము) శిలీముఖములు (తుమ్మెదలు) నీయందుబడుచున్నవి. శిలీముఖములు (మన్మథ బాణములు)నాయందుఁ బడుచున్నవి. (శిలీముఖ మను పదమునకుఁ దుమ్మెద లనియు, బాణము లనియు గూడ అర్థము లని తెలియవలయును.) శిలీముఖములు పడుట మన యుభయులందు సమానమే. కాంతా పాద తాడనము కూడ మన యుభయులకు సంతోషకరమే. (అనగా, అకాలమున నశోకము పుష్పింపవలయు ననిన స్త్రీ పాదముతో నా వృక్షమును దన్నిన పుష్పించునని ప్రసిద్ధి కలదని తెలియదగు. క్రీడా కాలములో స్త్రీ పాద తాడనము పురుషులకు సంతోషకరమైనదని తెలియదగును.) ఓ, యశోకమా! సర్వము మన యుభయులకు సమానమే కాని బ్రహ్మ నన్ను సశోకుని గాను, నిన్నశోకునిగాను జేసెను. (మన యుభయులకు భేదమిదియని భావము.)

పశ్చాదేవం వియోగార్తః ప్రలాపం కృతవాంశ్చ సః. 23 ½

ఇట్లు రామచంద్రమూర్తి పలికి పిమ్మట వియోగదుఃఖపీడితుడై యీ క్రింది విధముగఁ బ్రలాపముచేయ మొదలిడెను.

చంద్ర శ్చండకరాయ తే మృదుగతి ర్వాతోఽపి వజ్రాయతే
మాల్యం సూచీకులాయతే మలయజాలేపః స్ఫులింగాయతే,
రాత్రిః కల్పశతాయతే విధివశా త్ప్రాణోఽపి భారాయతే,
హా! హంత! ప్రమదావియోగ సమయస్సంహార కాలాయతే. 24½

విరహవంతులకు నమృతకిరణు డగు చంద్రుడు కూడ గ్రీష్మకాలము నందలి యుష్ణరశ్మివలె (సూర్యునివలె) నుండును. మందమారుతము వజ్రలేపమువలె

1 హ॥ రా॥

నుండును. పుష్పమాలికలు సూదులై యాచరించును. చందన లేప మగ్నికణమువలె నుండును. ఒక రాత్రి యనేక కల్పసమూహమువలె నాచరించుసు. దైవవిధిచే ప్రాణముకూడ భారమై కన్పట్టును. వియోగకాలము ప్రళయకాలమై యాచరించును.

మాంసం కార్శ్యాదభిగత మపాం బిందవో బాష్పపాః
త్తేజః కాంతాపహరణవశా ద్వాయవ శ్శ్వాసదైర్ఘ్యాత్,
ఇత్థం నష్టం విరహవపుష స్తన్మయత్వాచ్చ శూన్యం
జీవ త్యేవం కులిశకఠినో రామచంద్రః కి మేతత్. 25½

పృథివీతత్త్వమైన శరీరము లోని కండరము కృశించినందున పృథివీ తత్త్వము నష్టప్రాయమైనది. శరీరములోని జలతత్త్వము, కన్నీరు విశేషముగఁ గారుటచే నష్టమయ్యెను.శరీరములోని వాయువు దీర్ఘముగ శ్వాసవిడుటచే నష్టమయ్యెను. ఇవ్విధముగఁ బాంచ భౌతికశరీరములోని పంచభూతములు నష్టమయినను వజ్రమువలెఁ గఠినుడగు రామభద్రుడిఁక జీవించియే యుండెను.

ఏవం విలప్య బహుళం రాఘవః ప్రాహ లక్ష్మణమ్.
[1]*నళినైరపి సంఛన్నా హ్యత్యర్థం శుభదర్శనా,
సర్పవ్యాళానుచరితా మృగ ద్విజసమాకులా. 26-27

* ఇవ్విధముగ రామచంద్రమూర్తి ప్రలపించి పిమ్మట లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా!ఈ పంపా పుష్కరిణి సర్పాదులచేఁ జుట్టుకొనబడినను, మృగపక్ష్యాదులచే వ్యాకులమైనను, తామర పువ్వులచేఁ గప్పబడియున్నందున శుభదర్శనమై యున్నది. (అనగా సర్పములు మొదలగు, వానిచేఁ జుట్టుకొనబడుట మొదలగునవి దోషము లైనను, గుణముండుటచే శుభదర్శనమై యున్నదని భావము)

1*నళినై రితి - సర్పవ్యాళానుచరితత్వేపి నళినసంఛన్నత్వా దత్యంతం శుభదర్శనా భవతీతి కథనేన జ్ఞానినో యఃకశ్చిద్దోషోఽపి న హేయతాపాదకో భవతీత్యుక్తం భవతి. తథాహి. "తేషాం తేజోవిశేషేణప్రత్యవాయో న విద్యత"ఇతి. అతఏవ భాగవతే, దశమస్కంధే "తేజీయసాం న దోషాయ వహ్నే స్సర్వభుజో యథేతి సమర్థితం శ్రీశుకేనా పీతి వేద్యమ్.

*సర్పాదులచేఁ జుట్టుకొనబడినను, తామర పూవులచేఁ గప్పబడినది యగుటచే, రమణీయముగ నుండిన దనుటచే, జ్ఞానికి యత్కించి ద్దోష మున్నను నంతమాత్రముచే నది హేయతాపాదకము కాదని సూచింపబడెను. ఇవ్విధముగనే చెప్పబడియున్నది - "తేజోవంతులగు వారిని దోష మంట" దని (చెప్పబడినది). కావుననే భాగవతమున దశమస్కంధమున "సర్వభక్షకుఁడయిన యగ్నికి దోష మంటనట్లు తేజోవంతులగువారికి యత్కించి ద్దోషముండినను వారి నంట నేర" దని చెప్పబడినది.

1 వా॥ రా॥

పశ్య లక్ష్మణ! సంరాగం తిర్యగ్యోనిగతేష్వపి,
[2*]యదేషా శిఖినీ కామా ద్భర్తారం రమతేఽంతికే. 28

*లక్ష్మణా! ఏమి యీ వసంతవైభవము! పక్షిజాతియందు గూడ నెట్టి యనురాగము గన్పడుచున్నదో చూడుము. ఈ యాడు నెమిలి కామాతిశయముచే మగనెమిలి సమీపమునకు స్వయముగఁ జేరుచున్నది. (రావణు డపహరింపక పోయినచో సీత కూడ కామముచే నన్ను జేరునుగదా యని భావము సూచింపబడెను.)

[1*]కామినా మయ మత్యంత మశోక శ్శోకవర్ధనః,
స్తబకైః పవనోత్క్షిప్తై స్తర్జయన్నివ మాం స్థితః. 29

*లక్ష్మణా! కాముకులకు మిక్కిలి శోకమును వృద్ధి చేయు నీ యశోకము గాలిచేఁ గదలుచున్న పూలగుత్తులచే నన్ను భయపెట్టుచున్నది వలె నుండెను.

[2*]పద్మ కేసర సంస్పృష్టో వృక్షాంతర వినిస్సృతః,
నిశ్వాస ఇవ సీతాయా వాతి వాయు ర్మనోహరః. 30

---

*2యదేషేతి -లోకే స్త్రియం పుమా ననువర్తతే, న తు స్త్రీ పురుషం, అతోఽతీవాస్యాఃకామ, అహో వసంత వైభవ మితి.

*ఆడు నెమిలి - లోకములో స్త్రీని బురుషు డనువర్తించుట యుండును గాని స్త్రీ పురుషుని యనువర్తించుట యసంభవము ఇందువలన నీ యాడు నెమిలికిఁ గామాతిశయము సూచితము. ఏమి యీ వసంత వైభవ మని భావము.

1*తర్జయ న్నితి- త్వత్సంహారార్థమిమే తప్తబాణాః పంచ బాణేన స్థాపితా ఇతి భీషయ న్నివ స్థిత ఇత్యుత్ప్రేక్షా

1 *భయపెట్టుచున్నదివలె -- నిన్ను సంహరించుటకు పంచబాణునిచే (మన్మథునిచే) స్థాపించబడిన తప్తబాణము లివి యని భయపెట్టు చున్నదివలె నుండె నని భావము

2* సర్వప్రాణినాం ప్రాణహేతుర్వాయురేవాస్మత్సర్వస్వాపహారం కురుత ఇత్యాహ - పద్మకేసరేతి -(పద్మకేసరసంస్పృష్టః) ధూళీకరణం వాయుకార్యం, తథా చ సర్వప్రాణహేతు రేవ సర్వధూళీకరణ ప్రవృత్తః యద్వా, పద్మావిరహాత్పద్మకేసరాణి ప్రతికూలాని సంతి; వాయో స్సాహాయ్యం కుర్వంతి "పాదారుంతుద మేవ పంకజరజ" ఇతి స్వజన సహజ బాధకం కథం నాస్మద్బాధకం, రాజసప్రకృతిత్వా దస్మానపి బాధితు ముపక్రమతే. కేసరశబ్దేన తద్రజసోఽత్ర వివక్షి తత్వాత్| కింజల్కానా మానయనాయోగాత్. ఏతన్మూలం కంటకి సంసర్గః యద్వా, పద్మకేసరసంస్పృష్ట ఇత్యనేన నాయంవాతః కింతు కేస రీత్యపి ధ్వనిః. యద్వా, పద్మకేసరైస్సంస్పృష్టః స్వయమేవ సంహారక్షమః తదుపరి

*ఈ వాయువు పద్మకేసరములచే స్పృశింపబడినదియై [అనగా పుష్పాడిని గ్రహించినదియై] వృక్షముల మధ్య నుండి బయలుదేరినదియై, సీతాదేవి నిట్టూర్పువలె నుండినదియై నా మనస్సును హరించుచున్నది.

సహాయః. యద్వా, రూపవాన్, హ్యసహాయశూరః. రూప రహితో ఽయం కథం న సహాయ మపేక్షేత? రూపవాన్ దృఢ శరీర ఇత్యపి ధ్వనిః. వాయుర్బాధక శ్తైత్యయా పూర్వమేవ పరిహృత్య వర్తితవ్యం తత్రాహ -(వృక్షాంతర వినిస్సృతః) - దూరే దృష్ట్వా పరిహర్తుం శక్యతే. వృక్షషండే పూర్వ మాత్మానం సంగోప్య స్థిత్వా ఝడితి వినిర్గతః. యద్వా, యథా రాజకుమార స్సౌకుమార్యేణ ఛాయామార్గేణాఽగచ్ఛతి తథాయ మపీత్యర్థః. యద్వా, మన్మథతాపేన విశ్రమాయ తరుచ్ఛాయా మపి నాశ్రయితుం క్షమతే. యది తేఽహం బాధకః తర్హి దూరా దపస రేత్యత్రాహ (నిఃశ్వాస ఇవ సీతాయాః). పూర్వ పరిచితవదవభాసమానతయా పరిహర్తుమపి న శక్నోమి. యద్వా, సీతానిశ్వాసతుల్యతయా సాఽత్ర కిం వృక్షమూలే నిలీనా సమాగచ్ఛతీతి చాపలాతిశయేన నాన్యత్ర సంచరితుం శక్నోమి. యద్వా, న కేవల మనిలస్సపరికర ఏవ బాధతే, కిం తు స్మారకతయాఽపి. (వాతి) న కదాచి దాయాతి, సర్వధా యాతి, సకల మపి కాననం సవిలాసం సంచరతి. యద్వా, (వాతి) "వా గతిగంధనయోః" స్వార్జిత గంధేన సర్వా న్పరవశీకరోతి. ఏతాదృశబాధకోఽపి న యఃకశ్చిదిత్యాహ. (వాయుః) సర్వోజ్జీవనహేతు, యద్వా, "భీషా స్మాద్వాతః పవత" ఇతి మత్తో భీతో మాం భర్త్సయతి. బాధనప్రకార మాహ (మనోహర ఇతి) ఆంతర మపి పదార్థ మపహరతి. (పద్మ కేసరసంస్పృష్ట ఇత్యనేన) శైత్యముక్తం - (వృక్షాంతర వినిస్సృత) ఇత్యనేన మాంద్యం, (నిశ్వాస ఇవ సీతాయా) ఇతి సౌరభ్యం. యద్వా, పద్మకేసర సంస్పృష్ట ఇత్యనేన చోరసమాధి రుచ్యతే. స్వస్వరూపాపరిజ్ఞానాయ భీరుజన భీషణాయ చ భస్మోద్ధూళిత వదన స్సమాయాతి. (వృక్షాంతర వినిస్సృతః) పథికానాం స్వసమీపాగమన పర్యంతం గూఢతయా స్థిత్వా సరసనల్లాపవిశేషైః కస్తే గ్రామః, కిం తేనామేతి సంభాషమాణ ఇవస్థితః (వాతి) ధనస్య హస్తగతిపర్యంతం నిస్పృహతయా తత స్తత స్సంచరన్నివస్థిత. (వాయుః) చౌర్యం దృష్ట్వా కేనచి ద్గృహీతు ముద్యుక్తశ్చే ల్లాఘవేన హస్త గ్రహణానర్హః. (మనోహరః) నాపాతతోఽపాపహరత్, అపి తు సుగుప్తమపీతి. యద్వా,నిర్హేతుక భగవత్కృపా రసప్రవాహ ఉపవర్ణ్యతే. (పద్మకేసరసంస్పృష్ట) "జ్ఞాపో స్సంజ్ఞా చ్ఛందసో ర్బహుళ"మితి హ్రస్వః. పద్మాయాః కేసరైః తత్తుల్యానురాగైః సంస్పృష్టః. శ్లో:: "పితేవ త్వత్ప్రేయా న్జనని పరి పూర్ణాగసి జనే : హిత స్రోతో వృత్త్యా భవతి చ కదాచిత్కలుషధీః. కిమేతన్నిర్దోషః క ఇహ జగతీతి త్వ ముచితై రుపాయై ర్విస్మార్య స్వజనయసి మాతా తదసి నః" ఇతి. (వృక్షాంతరవినిస్సృత) "ఊర్ధ్వమూల మధశ్శాఖ మశ్వత్థం ప్రాహు రవ్యయ" మితి వృక్షత్వే నో క్తసంసారమండలే ప్రవృత్తః:

(నిఃశ్వాస ఇవ సీతాయాః) స్త్రీప్రాయ మితరత్సర్వ మితి పరతంత్రతయా స్త్రీతుల్యానాం లోకానా మాశ్వాసకః ధారక శ్తైత్యర్థః (వాతి) అనవరతం ప్రవహతి (వాయుః) సార్వర్తికః (మనోహరః) మానసిక సకలకల్మషహార ఇతి. (ద్రవిడోపనిషద్వ్యాఖ్యాకారై ర్వ్యాఖ్యాతోఽయం శ్లోకః)

2 *కమ్మని గాలిని జూచి యైన సంతోషింతమనిన, సకల ప్రాణాధారకమైన వాయువే మన సర్వస్వము నపహరించుచున్నది యని చెప్పబడుచున్నది. [పద్మకేసరములచే స్పృశింపబడినది యని చెప్పుటచే] దుమ్ము నెగురగొట్టుట వాయువు పని. కాన సర్వప్రాణధారకమైన వాయువే నేడు సర్వము దుమ్ముగా జేసి సర్వసంహార కార్యమునకుఁ బూనుకొనె నని భావము వ్యంగ్యమగుచున్నది లేక పద్మ యనగా లక్ష్మి కూడ నర్థము. కాన, లక్ష్మ్యంశ భూతురాలగు సీత నన్ను విడుచుటవలన

యది దృశ్యేత సా సాధ్వీ యది చేహ వసేమహి,
స్పృహయేయం న శక్రాయ నాయోధ్యాయై రఘూత్తమ! 31

లక్ష్మణా! సీతను నేను గన్నులార జూచుచు నిందుండినయెడల నాకు స్వర్గముమీదను గాని, యయోధ్యమీదను గాని మనస్సు పోనే పోదని చెప్పవచ్చును.

పద్మకేసరములు కూడ ప్రతికూలములై వాయువునకు సాహాయ్యము చేయుచున్నవి. పద్మములలోని కేసరములు [పుప్పొడి రాజస ప్రకృతి గలది. రజస్సు - అనగా పుప్పొడి - రజోగుణముకాన వాయువుతో గూడి నన్ను బాధించుచున్నది దీని కిటువంటి దుర్గుణము కలుగుటకు కంటకిసంసర్గమే మూలము. (దుష్ట సహవాసమే మూల మనియు, కంటకములు గల తామరపువ్వు సంబంధమే మూల మనియు వ్యంగ్యమగును) పంకజరజము తనవారినే బాధించుచుండ మా బోంట్లను బాధింపకుండునా యని భావము. లేక కేసర పద స్వారస్యముచే ఈ వీచునది గాలి కాదనియు, సింహ మనియు వ్యంగ్య మగుచున్నది. (కేసరము లనగా సింహముమీది వెండ్రుకలని కూడ నర్థము. కాన కేసరి యనగా సింహమని యర్థము తెలియదగును) కనుకనే ఘాతుకవృత్తి కలదని భావము. లేక స్వయముగనే మలయమారుతము విరహవంతులను సంహరింప సమర్థ మైనది. దీనికితోడు పద్మకేసరముల సాహాయ్యము లభించిన దనియు వ్యంగ్యమగుచున్నది. లేక లోకమున రూపవంతుడే యసహాయశూరుడై యుండును రూప రహితుడగు (నిరాకారుడగు) వాయువు తా నితర సాహాయ్యము లేక, యేమిచేయగలడు? రూపవంతు డనగా ఆకారవంతుడనియు, బలవంతుడనియు నర్థములు.

ఈ మలయమారుతము నిన్ను బాధించు పక్షమున ముందుగనే వాని బారినుండి దూరముగఁ బోవవచ్చునుగదా! అటుల నేల చేయవైతి వందువా?

ఈ వాయువు చెట్లసందులనుండి బయటికి వచ్చుచున్నవాడు. ఇట్లు దొంగవలెఁ దాను గన్పడకుండ చెట్లసందున దాగి వచ్చుటచే నేను తెలిసికొనలేక పోతినని భావము. లేక, రాజపుత్త్రి డెండ కోర్వలేక యెటులఁ జెట్లచాటునుండి వచ్చునో యీ గాలియు నట్లు వచ్చుచున్నది. లేక, మన్మథతాపమును సహింపలేక చెట్లచాటున విశ్రమించుద మనినను నచ్చటను గూడ నీ దుర్మార్గుడు నన్ను జేర నీయకున్నాడని భావము.

నీకు బాధకముగ నుండెనేని నీ వేల పోరా దందువా? సీతా నిఃశ్వాసమువలె నుండుటచే, దీనిని విడువలేక యుంటి నని భావము. లేక, సీతా నిఃశ్వాసమువలె నుండె ననుటచే, సీత యిందే యీ చెట్ల మఱుగున నున్నదేమో?

ఇదె వచ్చునో, యదె వచ్చునో యని యెదురు చూచుచు, నితర స్థలములకుఁ గదల లేక యున్నవాడను. లేక నీ వాయువు పద్మకింజల్కముల సాహాయ్యముచే నన్ను పీడించుట మాత్రమే కాదు. నా భార్యను స్మరింపజేసికూడ నన్ను బాధించుచున్న దని చెప్పబడుచున్నది. వీచుచున్న వాడనుటచే ఎప్పుడో యొకసారి వీచుట కాదు. ఎల్లప్పుడు సవిలాసముగా నరణ్యామంతటను సంచరించు చున్నాడని భావము. లేక 'వా' ధాతువునకు సంచరించుటయు, పరిమళమును గ్రహించుటయు గూడ నర్థములు. కాన నన్ని పుష్పముల నాశ్రయించి వాని వాసనలను గ్రహించి యందరిని వశము చేసికొని నాపై నెత్తి వచ్చుచున్నవా డని కూడ వ్యంగ్య మగుచున్నది. ఇట్టి బాధకుడుగా నున్నవాడు

మఱియొక డెవ్వడో కాదు. వాయు వని చెప్పబడుచున్నది (అనగా నందరిని జీవింపజేయువాడే యని భావము) లేక, ఇట్టి బాధకుడుగా నుండువాడు "భీషాస్మా ద్వాతః పవతే" యని నాకు భయపడి తిరుగుచుండువాడే నన్ను భయపెట్టు చున్నాడని భావము. బాధించు విధము చెప్పబడుచున్నది. (మనస్సును హరించునది యని) (అనగా లోపలనుండు పదార్థమును గూడ హరించుచున్నదని భావము.)

ఈ వాయువు పద్మకేసరములచే స్పృశింపబడినది యనుటచే, చల్లదనము చెప్పబడినది. వృక్షముల మధ్యనుండి బయలుదేరి వచ్చుచున్న దనుటచే మాంద్యము చెప్పబడినది. సీతా నిఃశ్వాసము వలె నుండిన దనుటచే, సౌరభ్యము సూచింపబడినది. లేక పద్మకేసరములచే స్పృశింపబడిన దనుటచే, నీ వాయువు దొంగవంటి వాడని వ్యంగ్య మగుచున్నది. (అనగా దొంగ తన్నితరులు గుర్తెఱుంగకుండుటకును, నితరులను భయపెట్టుటకును ముఖమున పొడి రాసుకొని బయలుదేరును. ఈ వాయువుకూడ పుప్పొడిరాసుకొని వచ్చుచున్నాడు గాన దొంగవంటి వాడని భావము) చెట్లమధ్య నుండి వచ్చుచున్నది యనుటచేతను, సీతానిఃశ్వాసమువలె నున్నదనుట చేతను, మార్గస్థులు తన యొద్దకు వచ్చుదనుక గూఢముగ నుండి బహుకాల పరిచితునివలె దొంగ, దగ్గరకు వచ్చి సరససల్లాపములతో మీ దేయూరు? మీ పేరేమి? యని ప్రశ్నించుచుండు ననియు, సంచరించు చున్నాడనుటచే, ధనము తనహస్తగతమగు పర్యంతము నిస్పృహునివలె దొంగ యిటునటు పరిశుద్ధుని వలె నటించుననియు వ్యంగ్యము. వాయు వనుటచే, నెవ్వడైనను పట్టుకొనుటకుఁ బ్రయత్నించినను చేతికి దొరక డనియు వ్యంగ్యమగుచున్నది మనస్సును హరించుచున్న దనుటచే, బయటనున్న వస్తువునే హరించు వాడు కాక గుప్తమైన వస్తువును గూడ హరించు వా డనియు వ్యంగ్యము. లేక భగవత్కరుణా రసప్రవాహ మీ శ్లోకమున వర్ణింపబడిన దనియు చెప్ప వీలగును. ఎట్లన, "సంజ్ఞార్థమునందు దీర్ఘము హ్రస్వ" మగునను సూత్రముచే పద్మాశబ్దము పద్మమయ్యెను. 'పద్మ' అనగా లక్ష్మీదేవి యొక్క, కేసరములనగా, కింజల్కముల వంటి రంగు గల యనురాగముల చేత నని యర్థము. (అనురాగ మెఱ్ఱగ నుండు నని కవుల యాశయము) పద్మకేసరసంస్పృష్టము లనగా లక్ష్మీదేవి యనుగ్రహములచే, స్పృశింపబడినవి యని యర్థము. "తల్లీ నీదయకుఁ బాత్రుడైనవా డనేకాపరాధములు చేసినవాడైనను నా కారణముచే వీడు నాయాజ్ఞను మీఱి ప్రవర్తించుచుండె నని నీ భర్త వీని పైఁ గోపించినను లోకములోఁ దప్పుచేయని వాడెవడుండు ననియు, రక్షించుట మన పని కాని, శిక్షించుట మంచిది కాదనియుఁ జెప్పి నీ భర్తను శాంతిపఱచి నీయాశ్రితులను రక్షించెదవు" అను నభియుక్తవచనముచే లక్ష్మి యిట్టి యనురాగము గలదియని తెలియదగును.

వృక్షముల మధ్యనుండి బయలుదేరు చున్నదనుటచే, "ఊర్ధ్వమూల మధశ్శాఖ" మ్మను నట్లు సంసారము వృక్షముగా జెప్పబడెను. అట్టి జనులపై దయగల దని భావము వ్యంగ్యమగును. సీతానిఃశ్వాసమువంటి దనుటచే, "స్త్రీప్రాయ మితర త్సర్వం" అనునట్లు స్త్రీవలె భగవంతునకుఁ బరాధీను లైన జనులకు ప్రాణాధారకమై యున్నదని భావము వ్యంగ్య మగుచున్నది.

వీచుచున్న దనుటచే, కాలనియమము లేక సర్వకాలములయందు నా దయ ప్రసరించుచుండు నని వ్యంగ్యమగును. వాయు వనుటచే, నన్ని చోటుల నుండునది యని వ్యంగ్యము. మనోహర మని చెప్పుటచే మానసికము లయిన సకల కల్మషములను హరించునది యని భావము. ఇట్లు ద్రవిడోపనిషద్వ్యాఖ్యానానుసారము వ్రాయబడినది యని తెలియదగును

న హ్యేనం రమణీయేషు శాద్వలేషు తయా సహ,
రమతో మే భవేచ్చింతా న స్పృహాన్యేషు వా భవేత్. 32

తమ్ముడా! స్వర్గము మాట యటుండనిమ్ము . నా భార్యను జూచు కొనుచు నీ యందమైన పచ్చిక పట్టులయందు నేను సంచరించు చుండినయెడల యితర చింతలేల యుండును.

*అమీహి వివిధైః పుష్పై స్తరవో రుచిరచ్ఛదాః,
కాననేఽస్మి న్వినా కాంతాం చిత్తమున్మాదయంతి మే. 33

*లక్ష్మణా! సీతావియోగమువలన పలువిధము లగు పువ్వులచేతను, అందమైన చిగుళ్ళచేతను, రమణీయములై యున్న యీ వనము నందలి వృక్షములను జూచినకొలది నాకుఁ బిచ్చి యెత్తుచున్నది. (అనగా పుష్పములు మొదలగువానినిఁ జూచినపుడెల్ల సీత యొక్క పాదములు, దంతములు, నవ్వులు మొదలగునవి జ్ఞాపకము వచ్చుటచే బిచ్చియెత్తుచున్న ట్లున్న దని చెప్పబడె నని తెలియదగును.)

పశ్యేయం యది తాం కాంతాం తత స్స్వస్తి భవే న్మమ,
జీవేయం ఖలు సౌమిత్రే మయా సహ సుమధ్యమా,
సేవతే యది వైదేహీ పంపాయాః పవనం సుఖమ్. 34½

తమ్ముడా! ఆ సీతను నేను జూచితినేని నాకు భయము గలుగును. పావనము లైన పంపాజలముల మీద నుండి వచ్చు పిల్లవాయువును సీతాదేవితో గూడ నేను సేవించినగదా నా దేహములోఁ బ్రాణములు నిలుచును. లేకున్న నాకు క్షేమమెట్లు గలుగును?

శ్యామా పద్మపలాశాక్షీ ప్రియా విరహితా మయా,
కథం ధారయతి ప్రాణాన్వివశా జనకాత్మజా! 35½

---

* అతఏవ విరహభరేణరామోభ్రమరాదీ నపి శశాపేతి వర్ణితం స్కాందే. తథాహి "వైముఖ్య గంధఫల్యాస్తు భ్రమరా న శప త్ప్రభుః| కోకా న్నిశీథే విశ్లేషం పిక మన్యవివర్ధనం|| చందనం సర్పనిలయం వాయుం నర్పాశనం తథా| జ్యోత్స్నాం కళంకసంఛన్నాం శశాప రఘునందనః" ఇతి.

*రామచంద్రమూర్తి విరహవేదనచేఁ జిత్తోన్మాదకరములగు భ్రమరాదులనుగూడ శపించినట్లుకూడ స్కాందపురాణమున వర్ణింపబడెను (ఎట్లన) తుమ్మెదలను సంపెంగపూలయందు వైముఖ్యము గలవానిని గాను, చక్రవాకములను రాత్రి వియోగము గల వానిని గాను, కోకిలలను నితర జంతువులచేఁ బోషింపబడునట్లుగాను, మంచి గంధపు చెట్లను సర్పములకు స్థానమైన దానిని గాను, వాయువును సర్పాహారమునుగాను, వెన్నెలను కళంకముచేఁ గప్పబడిన దానిని గాను రాముడు విరహవేదనోన్మాదముచే శపించె"నని.

ఆ కమలాక్షియు, నవయౌవనయు, వియోగపరవశయు నయిన యా సీత ధైర్యముతో నెటులఁ బ్రాణములను నిలుపుకొనగలదు? దానికై నేను విచారపడుచుంటిని.

కిన్ను వక్ష్యామి రాజానం ధర్మజ్ఞం సత్యవాదినమ్,
సీతాయా జనకం పృష్టః కుశలం జనసంసది. 36½

లక్ష్మణా! వియోగము నెటులైన సహించెదను కాని యవమానము నెట్లు సహింపగలను? ఏమి యవమానము వచ్చెనందువా, చెప్పెదను విను మని చెప్పుచున్నాడు. సీతాదేవి తండ్రి యగు జనక మహారాజు ధర్మవేత్తయును, యథార్థవాదియునై యున్నాడు. అట్టి జనకుడు నేను తిరిగి వెళ్ళినప్పుడు "అల్లుడా? నా కూతురు క్షేమముగా నున్నదా యని కుశలము నడిగినచో నే నేమని చెప్పుదును? నీ కూతురు నెవ్వడో యపహరించె నని చెప్పుటకంటె వేఱుగ నవమాన ముండునా!

యా మా మనుగతా మందం పిత్రా ప్రవ్రాజితం వనమ్,
సీతా సత్పథ మాస్థాయ క్వను సా వర్తతే ప్రియా,
తయా విహీనః కృపణః కథం లక్ష్మణ! ధారయే. 37-38

నన్నుఁ గన్నతండ్రియే నా యందు నిర్దయుడై రామా! నీ వడవి కేగు మని చెప్పి పంపిన నన్ను సీత సన్మార్గము ననుసరించి (అనగా భర్త వెంట భార్య యుండవలయు నను ధర్మము ననుసరించి) నా వెంట వచ్చెను. ఆమె వెంట నేను పోలేక పోతిని. నేనేమి కృతజ్ఞుడను? అట్టి సీత యెక్కడ నుండెనో గదా! ఏ గతి నొందెనో! అడవులకు నన్ను వదలి పెట్టక నా వెంట వచ్చిన ప్రేయసిని విడిచి నేనెట్లు బ్రతుక గలను?

కిన్ను వక్ష్యామి కౌసల్యా మయోధ్యాయాం నృపాత్మజ!
క్వ సా స్ను షేతి పృచ్ఛంతీం కథం చాతిమనస్వినీమ్. 39

లక్ష్మణా! నే నేమిచేయుదును? అయోధ్యకు నేను బోయినచో మృదుస్వభావము గల మా తల్లి యగు కౌసల్య యెదురుగ వచ్చి, నాయనా! నా కోడలేదిరా యని యడిగినచో నేమని ప్రత్యుత్తర మివ్వగలను?

గచ్ఛ లక్ష్మణ! పశ్య త్వం భరతం భ్రాతృవత్సల
న హ్యహం జీవితుం శక్త స్తా మృతే జనకాత్మజామ్. 40

లక్ష్మణా! నీ వయోధ్యకుఁబోయి భరతు నొద్ద యుండుము. అతడు సోదర ప్రేమ గలవాడు. నిన్ను గౌరవించును. నీ గతి యేమందువా? సీతను విడిచి యొక్క క్షణ మైనను నింక బ్రతుక జాలను. (అనగా కామమున కేడ్తునా? అవమానమున కేడ్తునా? దేని కని యేడ్తును. ఇన్ని దుఃఖములతో నీ దేహము నిలువ దని భావము)

ఇతి రామం మహాత్మానం విలపన్త మనాథవత్,
ఉవాచ లక్ష్మణో భ్రాతా వచనం యుక్త మవ్యయమ్. 41

రామచంద్రమూర్తి యెంతో మహాత్ముడైనను నాథుడు లేనివానివలె నిట్లు విలపించుచుండుటను జూచి లక్ష్మణుడు సమయోచితము లగు హితవచనములతో నిటులఁ బలికెను.

సంస్తంభ రామ! భద్రం తే మా శుచః పురుషోత్తమ,
నేదృశానాం మతి ర్మందా భవ త్యకలుషాత్మనామ్. 42

అన్నా! ధైర్యము నవలంబింపుము. నీ వంటి పురుషోత్తముడు కూడ నిట్లు దుఃఖింప వచ్చునా? దుఃఖింపకు మన్నా! ఇట్టి యకల్మషుల మతిమాంద్యము నొందదు.

[1]స్మృత్వా వియోగజం దుఃఖం త్యజ స్నేహం ప్రియే జనే,
అతిస్నేహపరిష్వంగా ద్వర్తి రార్ద్రాపి దహ్యతే. 43

లోకములో నిష్టజన వియోగము గలిగినపుడు దుఃఖము కలుగుట లోక ధర్మమైనను దానిని నీవు మనస్సున స్మరింపకుము. ప్రియాజనము నందు స్నేహభావము నుంచకుము. (అన్ని దుఃఖములకు స్నేహమే కారణమని భావము) నీటిచే తడిపిన వత్తి యైనను స్నేహముయొక్క (చమురు యొక్క) సంబంధముచే మండుచున్నదికదా. అనగా వత్తిని గాల్చునది స్నేహమేగదా (చమురే కదా). కాన వైరాగ్యముతో నుండు మని భావము.

యది గచ్ఛతి పాతాళం తతోహ్యధిక మేవ వా,
సర్వథా రావణ స్తావ న్న భవిష్యతి రాఘవ.
ప్రవృత్తి ర్లభ్యతాం తావ త్తస్య పాపస్య రక్షసః,
తతో హాస్యతి వా సీతాం నిధనం వా గమిష్యతి. 44-45

1 వా॥ రా॥

యది యా త్యది తే ర్గర్భం రావణ స్సహసీతయా,
తత్రాప్యేనం హనిష్యామి న చే ద్దాస్యతి మైథిలీమ్. 46

(సీతను బోగొట్టుకొని యూరకుండు మని నేను చెప్పుట లేదని చెప్పుచున్నాడు)అన్నా ముందుగ నా రావణుని జాడ మనకుఁ దెలియవలెను. అప్పుడు భయపడి రావణుడే సీతను సమర్పింపక పోయినచో వాడు సీతతోగూడ పాతాళలోకములో దూఱినను, సీతతోగూడ నదితిగర్భములో దాగినను వానిని నేను జీల్చి చెండాడెదను. (అనగా నీవు శ్రమపడ నవసరము లేదనియు సీతాపహరణ దుఃఖము నాకు మాత్ర ముండదా యనియు, కార్యము సాధించు నుపాయము వెదకుచున్నా ననియు లక్ష్మణుని భావము)

స్వాస్థ్యం భద్రం భజస్వాఽద్య త్యజ్యతాం కృపణామతిః,
అర్థోహి నష్టకార్యార్థై ర్నాయత్నే నాధిగమ్యతే. 47

అన్నా! స్వస్థతను బొందుము. కృపణబుద్ధిని విడువుము. (అనగా నేడ్చుచు గూరుచుండిన నే కార్యము గాదని భావము) సీతను మరల సాధించుటకు కృషిప్రధానముగా నుండవలయును. ప్రయత్నము చేయకుండినచోఁ జెడిన కార్యము దిరిగి చక్కబడుట దుర్లభము.

ఉత్సాహో బలవానార్య నా స్త్యుత్సాహా త్పరం బలమ్,
సోత్సాహ స్యాస్తి లోకేఽస్మిన్న కించి దపి దుర్లభమ్.
ఉత్సాహవంతః పురుషా నావసీదంతి కర్మసు,
ఉత్సాహమాత్ర మాశ్రిత్య సీతాం ప్రతి లభేమహి. 48-49

అన్నా! నీ వుత్సాహమును విడనాడుట తగదు. ఉత్సాహము కంటె బలము లేదు. ఉత్సాహవంతునకు దుర్లభము లేదు. ఉత్సాహముతోఁ బనిచేయువాని కార్యమును విఘ్నములు చెరుపలేవు. రామచంద్రా! నీ వొక ఉత్సాహము గలవాడైతివా సీతను దప్పక మరలఁ బొందగలము.

త్యజ్యతాం కామవృత్తత్వం శోకం సన్న్యస్య పృష్ఠతః,
మహాత్మానం కృతాత్మాన మాత్మానం నావబుధ్యసే. 50

అన్నా! శోకము వెనుకకు ద్రోయుము. కామవృత్తి వదలుము; నీవు శాస్త్రమర్యాదను దెలిసినవాడవు. మహాధైర్యశాలివి. చక్కగా శిక్షింపబడిన మనస్సు గలవాడవు. ఇట్టి నిన్ను నీవే తెలిసికొన లేకుంటివి.

ఏవం సంబోధిత స్త్వత్ర శోకోపహతచేతనః,
న్యస్య శోకం చ మోహం చ తతో ధైర్యముపాగమత్. 51

దుఃఖాక్రాంత మనస్సు గల రాముడు పై విధముగా లక్ష్మణుడు చెప్పగా నతనిమాటలు సత్యములే యని తలంచి శోక మోహములను విడిచి ధైర్యము నొంది యుండెను.

ఇత్యాశ్చర్య రామాయణే కిష్కింధాకాండే ప్రథమ స్సర్గః స్సమాప్తః.
ఆశ్చర్య రామాయణమున కిష్కింధాకాండమున ఒకటవ సర్గము సమాప్తము.

★★★★★★

ద్వితీయ స్సర్గః - రెండవ సర్గము

[1]పంపాతీర నివాసినం రఘుపతిం ద్రష్టుం సురర్షిస్తతః
కుర్వ న్నామ హరే స్తదంతికతలం త్వాగా ద్దివో నారదః,
దృష్ట్వా రామవిభు ర్మునే రభిముఖం గత్వా సమానీయ తం
పృష్ట్వా స్వాగత మర్ఘ్యపాద్యవిధినా కృత్వార్చనం ప్రాహ తమ్. 1

పంపాతీరమునందు నివసించుచున్న రామచంద్రమూర్తినిఁ జూచుటకు దేవర్షియగు నారదుడు హరినామ సంకీర్తనము చేయుచుఁ దత్సమీపమునకు వచ్చుచుండ రామచంద్రమూర్తి చూచి యా మునీశ్వరున కభిముఖముగా నేగి యమ్మునీశ్వరునిఁ దీసికొని వచ్చి కుశలప్రశ్నలు వేసి యర్ఘ్యపాద్యాదులచేఁ బూజించి పిమ్మట నమ్మునితో నిట్లు పలికెను.

ఏతస్మిన్సమయే మునీశ్వర భవాన్దత్వా తు మే దర్శనం
మా మానందితవా నసి ధ్రువ మహో సీతావియోగార్దితమ్,
త్వాఽదృక్సాధుసమాగమో భువి మునే నృణాం భవే ద్దుర్లభ
స్తత్రా పీదృశి కాననేతు సమయే కష్టే మునే కిం పునః. 2

ఓ మునితిలకమా! ఇట్టి కష్టసమయమున నీవు నాకు దర్శన మిచ్చి సీతావియోగ దుఃఖముచేఁ బీడితుడనగు న న్నానందింపఁ జేసితివి. నీవంటి సజ్జనుల సమాగమము మానవులకు దుర్లభము. అందునను నిట్టి దండకారణ్యమున నిట్టి కష్టసమయమున నీ సమాగమము దుర్లభమని వేరుగఁ జెప్పున దేమి?

తచ్ఛ్రుత్వాఽఽహ మునిస్తతో రఘుపతిం శ్రీరాఘవాద్యాపి మాం
త్వం సమ్మోహయితుం పునరేవ యతసే కిం మాయయా మాధవ!
*పూర్వం త్వయ్యపచార మాచర మహం తన్మూలత స్త్వం పునః
కష్టే సంస్థితవా నసీతి భగవ న్ద్రష్టుం సమాగా మహమ్. 3

1 కవిః || సర్గసమాప్తి పర్యంతం కవికృతా ఏవ శ్లోకా ఇతి వేద్యమ్.

ఆ వాక్యములను విని రామచంద్రమూర్తితో నారదుడిట్లు పలికెను. రామచంద్రా! *పూర్వమువలె నిప్పటికి నన్ను నీవు నీమాయచే మోసగించుటకుఁ బ్రయత్నించుచుంటివా? పూర్వము నేను నీ విషయమై గొప్పయపచారము చేసితిని. నా యపచారము చేతనే నీవిపుడు కష్టములో నుంటి వని నిన్నుఁ జూచుటకై నే నిచ్చటకు వచ్చితిని.

---

* అత్రేయం పౌరాణిక కథాఽనుసంధేయా-కదాచిన్నారదో భగవత శ్శ్రియఃపతే రంతిక మాగత స్తదభ్యర్చిత స్సముపవిష్ట స్సప్రశ్రయం భగవంతం రమాకాంత మేవం పృష్టవాన్. స్వామిన్లోకే మానవాః "వైష్ణవీమాయా, వైష్ణవీ మాయే" తి వదంతి సా కీదృశీతి చిరాదహం జ్ఞాతుకామోఽ భవం. తతస్తా మేక వారం మమ ప్రదర్శయే త్యహ మభ్యర్థయే భవంతం సప్రశ్రయమి త్యనుయుక్తోభగవా న్సురర్షి మేవ మవోచత్. దేవర్షే త్వం జీవన్ముక్త స్తస్మాన్మామకీనాం మాయాం న వేత్తి భవాన్. న ప్రసరే చ్చ సా భవతి ప్రయుక్తాపి మయా, తత్తథా భవతు, భువి సంచార్య చిర మభూత్, తదుభావ ప్యావా మవన్యా మేకవారం సంచరితుం గచ్ఛా వేతి. తద్వచో దేవర్షి రప్యురరీ చకార. తత స్తా వుభావపి నిర్గత్య భూతలే సంచరంతా వభూతామ్. తతస్తా వుభావపి కస్మింశ్చి ద్వీపినే ప్రవిశ్య గచ్ఛంతా వభూతాం. ఏవం స్థితే భగవా నేకత్రోపవిశ్య దేవర్షి మేవ మవదత్. సురర్షే మా మతీవ పిపాసా బాధతే. కుతో వా జలం సహసా సమానయ. ఇతి తద్వచ స్సత్య మితి భ్రాంతియుతో మత్వా. భగవన్మాయాయా మవలగ్నః నారాయణస్య పిపాసా కే త్యవిచార్య సమానేతుం జలం పలాయన పరోఽభూత్. ఏవం కించిద్దూరం గతేన తేన కాచిన్నదీ సమదృశ్యత. తత్రత్యం జలం స్వోత్తరీయేణ సమానేతుకామో నద్యా మవతతార. ఏతస్మిన్సమయే తన్నదీప్రవాహే నిమజ్యోన్మజ్య చాపతంతీ కాచిత్సుందరీ తేన సమదృశ్యత. సాచ తం నిరీక్ష్య రక్షరక్షేత్యుచ్చై రాక్రోశతిస్మ. తదా ర్తనాదం శ్రుతవతో మునే రనుకంపా కాప్యుదజృంభత. అపి చ తదరక్షణే స్త్రీ హత్యాపాతక మపి సంభవేదితి మత్వా నదీప్రవాహేఽవతీర్య తస్యా దక్షిణం కర మవలంబ్య తీరస్యానినాయ. వివస్త్రాయ స్తస్యా స్స్వోత్తరీయమపి ధర్తుం దత్తవాన్. తద్వితీర్ణమంబరం ధృత్వా కాతరస్వరేణ సా నారదమేవ మవోచత్. మునీంద్ర! భవతాఽహా మవశ్యం వోఢవ్యా. యతో భర్త్రుసంస్పృశ్యం దక్షిణం కరం భవా న్సంస్పృష్టవా నసి. తతో భవాన్మమ భర్తైవ భవసి. యది నకరోత్యేవం తత్రభవా న్భవాన్, అధునై వాహమస్మి న్నదీప్రవాహే నిపత్య ప్రాణాం స్త్యజేయ మితి. తద్వచో నిశమ్య తస్య భ్రాంతి రతీవాతిరిక్తా. తతో నారద స్తాం పరిణీయ గార్హస్థ్య మనుభవతి స్మ. తస్య తస్యాం పుత్రపుత్రికా బహ్వ్య స్సంజతాః. ప్రజాభివృద్ధిమా న్ముని రుంఛవృత్త్యా సర్వానపి భర్తు మక్షమః కృషీవలోప్యంతతోఽభూత్. ఏకదా క్షేత్రకర్షణసమయే పుత్రాః పుత్రికాశ్చ సమే త్యావృత్యచ తం విరక్తచేతసం చక్రుః. తస్మిన్నేవ సమయే భగవాన్నారాయణోఽప్యుపాగత స్తమేవం పృష్టవాన్, "నారద! కిమేతత్ జల మానయామీతి గత్వా భవా నత్ర కింకరోషీతి". తద్వచశ్శ్రవణమాత్రేణ తస్యభ్రాంతి రపగతా. తత స్సాపత్రపోఽధోముఖశ్చ క్షణం నిరుత్తరః స్థితః. ఏకస్మి న్స్వప్నే త్వనేకవత్సరాపగమ ఇవ తస్య క్షణకాలవ్యాప్తభ్రమా త్పూర్వోక్త కార్యాణ్యఖిలాని స్మృతి విషయా ణ్యాగతా న్యభూవన్. తదా ముని స్సుదుఃఖిత స్తమేవ మవదత్. భగవం స్త్వదీయాం మాయాం జ్ఞాపయితుమేవం కృతి స్తవ నోచితా. అతస్త్వం మానవరూపం ధృత్వా కాననే విచర స్రోదనం కుర్వితి భగవంతం రమాకాంతం నారద శ్శశాపేతి.

*పూర్వము మాయచే నారదుని మోహింప జేసిన విషయము ఈ క్రింది పురాణగాథ వలన స్పష్టపడును.

రామచంద్ర ప్రభో! లోకే వస్తు సర్వోత్తమం తు కిమ్,
ఇతి తేనానుయుక్తస్స న్రాఘవః ప్రాహ తం మునిమ్. 4

*పిమ్మట నారదుడు రామచంద్రమూర్తిని నిటులఁ బ్రశ్నించెను. రామచంద్రా! లోకములో సర్వోత్తమమైన వస్తు వేది? అని ప్రశ్నింపగా రామచంద్రమూర్తి యమ్మునితో నిటులఁ బలికెను.

పూర్వమొకప్పుడు నారదుడు భగవంతు డగు శ్రియఃపతిని సందర్శించుట కేగి యద్దేవునిచే నర్చితుండై కూర్చుండి సవినయముగ నా రమాకాంతునితో నిటులఁ బలికెను. స్వామీ! లోకములో మానవులు "వైష్ణవమాయ వైష్ణవమాయ" యని చెప్పుచుందురు. అది యెట్టిదో తెలిసికొనవలయు నని చిరకాలము నుండి నాకుఁ గోరిక గలదు. దానిని నా కొకపర్యాయము చూపింపుమని నిన్నుఁ గోరుచున్నవాడను అని యడుగ భగవంతుడు నారదునితో నిటులఁ బలికెను. నారదా! నీవు జీవన్ముక్తుడవు. అందువలన నా వైష్ణవమాయ నీకుఁ దెలియుట లేదు. నా మాయ నీ యందుఁ బ్రసరించదు. అది యటుండనిమ్ము. నేను భూమిపై సంచరించి చిరకాల మయ్యెను. అందువలన మనమిర్వురము భూమిపై నొకపర్యాయము సంచరించుట కేగుదము అని పలుకగా నారదుడు తథాస్తని పలుక పిమ్మట నిర్వురు బయలుదేరి భూమిపై సంచరించుచుండిరి. పిమ్మట వారొకవనమునఁ బ్రవేశించి వెళ్ళుచుండిరి. అట్టి సమయమున భగవాను డొకచోటఁ జతికిలబడి కూర్చుండి నారదునితో నిటుల బలికెను. నారదా! నాకు మిక్కిలి దాహ మగుచున్నది. ఎక్కడనుండియైనను జలమును శీఘ్రముగఁ దెచ్చిపెట్టుము అను భగవద్వాక్యమును సత్యముగాఁ దలంచి భగవన్మాయా మోహితుఁడై నారాయణునకు దాహమేమిటి యని విచారింపక వెంటనే నీరు తీసికొనివచ్చుటకుఁ బరుగిడ సాగెను. ఇట్లు కొంతదూర మేగగా నమ్మునికి నొక నది కన్పడెను. అందలి జలమును స్వోత్తరీయముచేఁ దీసికొని వచ్చుటకై నదిలో దిగగా నింతలో నా నదీప్రవాహమునందు మునుగుచుఁ దేలుచు వచ్చుచున్న యొక స్త్రీరత్నము నారదునకుఁ గన్పించెను. ఆమెయు నమ్మునినిఁ జూచి"రక్షింపుము రక్షింపు" మని ప్రార్థించెను. ఆ యార్తనాదమును వినిన నారదునకు నామెను రక్షింపవలయు ననియెడి దయారసము గలిగెను. ఇదియునుంగాక యామెను రక్షింపక పోయినచో స్త్రీ హత్యాపాతకము సంభవించు ననియెడి తలంపుకూడ గలిగెను. పిమ్మట నారదుడు నదీప్రవాహమున దిగి యామె కుడిచేతినిఁ బట్టుకొని యొడ్డునకుఁ దీసికొని వచ్చెను. విగతవస్త్రయైన యామెకుఁ గట్టుకొనుటకుఁ దన పై బట్టనుగూడ నిచ్చెను. అమ్మునిచే నీయబడిన యుత్తరీయమును ధరించి భయము నటించుచు దీనస్వరముతో నా సుందరి నారదునితో నిటులఁ బలికెను. 'ఓ మునీంద్రా! నీవు నన్నుఁ దప్పక వివాహము చేసికొనవలయును. భర్తచే స్పృశింపదగిన కుడిచేతిని నీవు స్పృశించినందున నీవు భర్తవగుచున్నావు. నీ విటుల నన్ను గ్రహింపనిచో నీ నదీప్రవాహములోఁ బడి ప్రాణమును వదలివేయుదును' అను సుదతి వాక్యమును వినుచున్న యమ్మునికి భ్రాంతి అధిక మయ్యెను.

పిమ్మట నారదు డామెను వివాహమాడి గార్హస్థ్య మనుభవించు చుండెను. అతని కామెయందుఁ బలువురు పుత్రికలు పుత్రులుకూడ నుదయించిరి. ఇట్లు నారదుడు సంతానాభివృద్ధి గలవాడై యుంఛ వృత్తిచే నందరిని భరించుట కసమర్థుడై తుదకు వ్యవసాయకుడు కూడ నయ్యెను. ఒకప్పుడు నారదుడు భూమిని దున్నుచున్న సమయమున పుత్ర పుత్రికలు వచ్చి చుట్టుకొని యిటునటు లాగుచుండుటచే నమ్మునికి వైరాగ్య ముదయించెను. ఆ సమయముననే భగవంతుఁడగు నారాయణమూర్తి యచటఁ బ్రత్యక్షమై యమ్ముని నిటులఁ బ్రశ్నించెను.

భగవద్గుణ గానా దప్యతిరిక్తం మహీతలే,
నాస్తి వస్తు మునిశ్రేష్ఠ! కారణం వచ్మి తచ్ఛృణు. 5

ఓ ముని తిలకమా! భగవద్గుణ గానముకంటె నత్యుత్తమ మగున వస్తువు భూమిపై మరేదియు లేదు. అందులకుఁ గారణమును జెప్పెదను వినుము.

జపాచ్చ తపసో యాగా ద్యోగాద్జ్ఞానాచ్చ కర్మణః.
కేవలం వై స్వకల్యాణ మాత్రం భవతి నారద!
భగవద్గుణగానాత్తు స్వకల్యాణం న కేవలమ్,
కింతు తచ్ఛృణ్వతాం చాపి హరిసేవారతి ర్భవేత్. 7

నారధా! జపతపములవలన గాని, యాగాది కర్మల వలనగాని, యోగమువలన గాని, జ్ఞానమువలన గాని, కేవలము తనకు మాత్రమే కల్యాణము గలుగును. భగవద్గుణ గానమువలనఁ గేవల మాత్మ కల్యాణమేకాక తచ్ఛ్రవణము చేసిన వారలకును గూడ కల్యాణము (శుభము) చేకూరును. మరియు భగవత్సేవాసక్తికూడ గలుగును.

తస్మాత్పూర్వోక్తయాగాది సాధనేభ్యో మునీశ్వర!
భగవద్గుణగానంతు సర్వధా శ్రేష్ఠ ముచ్యతే,
తచ్ఛృత్వా నారదః ప్రాహ రామచంద్ర మిదం వచః. 8½

ఒ నారదా! అందువలన బూర్వోక్తము లగు జపతపయాగ యోగాది సాధనములకంటె భగవద్గుణగానమే సర్వోత్తమమైన దని చెప్పబడుచున్నది. ఆ వాక్యములను విని నారదుడు తిరిగి రామచంద్రునితో నిటులఁ బలికెను.

నారదా! ఇది యేమి? జలమును దెచ్చెద నని వెళ్ళి నీ విక్కడ నేమి చేయుచుంటివి? ఇట్లు భగవంతుడు పలుకగా తద్వచనమును వినిన మాత్రముననే యతని భ్రాంతి తొలగెను.

పిమ్మట లజ్జచే నధోముఖుడై క్షణకాలము నిరుత్తరుడై యుండెను. ఒక స్వప్నములో ననేక సంవత్సరములు గడచినట్లు నారదునకు క్షణకాలవ్యాప్త మయిన భ్రమవలనఁ దాను పూర్వము చేసిన పనులన్నియు స్మృతికి వచ్చెను. అప్పుడు నారదుడు మిక్కిలి దుఃఖితుడై భగవంతునితో నిటులఁ బలికెను స్వామీ! నీ మాయను నాకుఁ దెలియ జేయుటకై నీ విట్లు చేయుట తగునా? అనుచితమయిన కార్యమును నివు చేసితివి. కాన నీవు మానవరూపమును ధరించి యరణ్యములందు సంచరించెదవు కాక యని యా రమాకాంతుని నారదుడు శపించె ననియెడి కథ యనుసంధేయము.

రఘూత్తమ! ప్రభో! రామ! మచ్ఛాపా ద్భగవా నః
భవానరణ్యే చరతీత్యేత ద్విస్మయ కృద్భవేత్. 9½

ఓ రఘుత్తమా! రామప్రభూ!నీవు భగవంతుడవయ్యు నల్పుడ నగు నా శాపమూలమున నీ యరణ్యమున సంచరించుట చూడ నా కాశ్చర్యముగా నున్నది.

శ్రీరామచంద్ర! మాం పూర్వ మపత్నీ కం భవాన్పునః,
కిమర్థం కృతవా న్బ్రూహి కారణం మే రఘూత్తమ!
ఇత్యేవ మనుయుక్త స్స న్నారదం ప్రాహ రాఘవః. 10-11

ఓ రామచంద్రా! మరియుఁ బూర్వము నన్ను నీ వపత్నీకుని గాఁ జేసితి వేల? దాని కారణమును గూడఁ దెలుపు మని యడుగగా రామచంద్రమూర్తి నారదునితో నిటులఁ బలికెను.

దేవర్షే భవత శ్శాపాన్నైక కార్యాణి మే ధ్రువమ్,
సిద్ధ్యేయు రితి తే శాప మురరీకృతవా నహమ్.
సాధారణా మానవాస్తు దృష్టాంతీకృత్య మాం పునః,
భీతా భవేయు ర్దేవర్షే! సాధూనాం చ మహాత్మనామ్.
కిం చ తేషా మపకృతిం న కుర్వం త్యల్పమానవాః,
భయా ద్భక్తి ర్భవే చ్ఛ్రద్ధా సంభవేచ్చ మహాత్మసు.
క్రమా దల్పనరాశ్చాపి భజేరం స్తదనుగ్రహమ్,
తత స్తేషాం తు కల్యాణం భవే దితి మనీషయా.
భక్తవాక్పాలనం కార్య మవశ్య మితి తద్ధియా,
తవ శాప మహం పూర్వ మురరీకృతవా న్మునే. 12-16

ఓ నారదా! నీదు శాపమువలన నా కనేక కార్యములు సిద్ధింపగల వని తలంచి పూర్వము నీ శాపమును నే నంగీకరించితిని. ఇదియునుంగాక, సాధారణ మానవుడు నన్ను దృష్టాంతముగా దీసికొని నీ వంటి సాదువులకు భయపడుటకే యిట్లు నీ శాపమును నే నంగీకరించితిని.

ఇదియునుం గాక, యిందుచే నల్పులు సాధువుల కపకారము చేయ వెరతురు. భయమువలన మహాత్ములయందు భక్తి శ్రద్ధలుగూడ నల్పులకు గలుచుండును. అందుచేత వారలకు శుభములు చేకూరు నని తలంచియు, భక్తవాక్య పరిపాలన మవశ్యము చేయదగినది యని తలంచియు, నీ శాపమును నేను పూర్వ మంగీకరించితిని.

భక్త స్స్వతంత్రో భవతి తదధీనో భవా మ్యహమ్
తస్మా త్తే సత్యసంకల్పో యతేఽహం చ మునీశ్వర
తదీయసత్యసంకల్ప సిద్ధయే సర్వధా సదా. 17½

ఓ నారదా! భక్తు డెప్పుడును స్వతంత్రుడు. నేను తదధీనుడను. అందువలన సత్య సంకల్పుడ నగు నేను నా భక్తునిగూడ సత్య సంకల్పునిగా జేయుటకై యెల్లప్పుడు సర్వవిధములఁ బ్రయత్నించు చుందును.

కించాహం భక్తహృద్దేశా త్కామాదీ నసురా న్పునః,
దూరం పలాయితా న్కృర్వే నాశయేయం చ తా న్ద్రమాత్,
మద్భక్తానాం దుఃఖకరా న్హంతు మాదా వహం యతే,
తస్మా న్మద్భక్త బృందస్య సర్వధా దుఃఖకారిణమ్.
అజ్ఞానరూప మసురం రావణం హంతుకాముకః
విపినేఽస్మిన్చరా మ్యద్య నారదాహం ధ్రువం మునే. 18-20½

ఇదియునుం గాక, నేను భక్తుని హృదయమునుండి కామ క్రోధాది రూపులయిన యసురులను దూరముగఁ బలాయితులనుగాఁ జేయుచు దుఃఖప్రద మగు సంసార బంధమును నశింపజేయుదును. కావున నా భక్తజనులకు దుఃఖప్రదుడై యున్న యజ్ఞానరూప రావణుని జంపు నుద్దేశముతో నీ యరణ్యమున సంచరించుచున్నాడను. నారదా! ఇది నా నిశ్చితాశయము.

కిమర్థం మా మపత్నీకం కృతవా నితి మాం పునః,
పృష్టవా నసి దేవర్షే వచ్మి తత్కారణం శ్రుణు.
యేషాం తు నిర్మలాం భక్తిం దాతు మిచ్ఛా భవే న్మమ,
దారాపుత్రధనాదీని న తేభ్యో వితరా మ్యహమ్. 21-22½

నారదా! పూర్వము ని న్నపత్నీకునిగాఁ జేసిన కారణమును వివరించెదను, వినుము. నారదా! నే నెవరికి నిర్మల మగు భక్తిని గలుగ జేయవలయు నని తలంచెదనో, అట్టివానికి దారా పుత్ర ధనాగారముల వలని సౌఖ్యములను గలుగజేయను.

కించ దారాసుతాద్యా స్తు పురైవ యది సంస్థితాః,
క్రమా త్తా నఖిలాం స్తేషాం నాశయేయ మహం మునే. 23½

ఇదియుంగాక, నా భక్తులకుఁ బూర్వము దారాపుత్త్రధనాగారాదు లుండిన యెడలఁ గ్రమముగ వాని నన్నిటిని నాశనముకూడ చేయ యత్నించెదను.

ధనీ మాం విస్మరే న్నూనం మద్విస్మృతిగతః పుమాన్,
దుఃఖసాగరమగ్న స్స్యాద్భక్తం కుర్వేఽధనం త్వహమ్. 24½

నాశనము చేయుటకుఁ గారణ మేమనగా, దారాపుత్త్రధనాదులు గలవాడు నన్ను మరచును. నన్ను మరచినవాడు సంసార దుఃఖ సముద్రములో మునిగిపోవును. కాన నా భక్తుని నిర్ధనునిగా జేయుదును.

సమస్త దుఃఖజాలస్య దోషాణాం చ మునీశ్వర!
ముఖ్యకారణభూతం స్యా త్కామినీ కాంచనద్వయమ్. 25½

నారదా! సమస్తదుఃఖములకు, సమస్తదోషములకును గూడ ముఖ్య కారణములు కామినీ కాంచనములు రెండే యని తెలిసికొనుము.

తస్మా త్తదుభయం యోగ్యం న తే భక్తవరస్య మే,
నిష్కామకస్య తే కామైః కిం ఫలం వద నారద! 26½

అందువలన నా రెండును నా భక్తులకుఁ గొరగానివి. నారదా! జీవన్ముక్తుడ వగు నీకుఁ గామ్యఫలములతో నేమి ప్రయోజనము?

శ్రీ రామచంద్రవచనామృతతృప్త చిత్తో
నత్వా ముని స్త మిద మాహ వచస్తు భూయః,
నామ్నాం సహస్ర మవస ద్భవతారణాయ
శక్తం తథాఽపి సుహితం మమ రామనామ. 27

ఇవ్విధముగఁ జెప్పుచున్న రామచంద్రుని వచనామృతముచే నారదుడు తృప్తి నొందిన మనస్సు గలవాడై పిమ్మట శ్రీరామునకు నమస్కరించి యిటులఁ బలికెను. ఓ రామచంద్రా! సంసార సముద్రమును దరింపజేయుటకు నీ నామసహస్రము సమర్థమయిన దైనను నాకు మాత్రము నీ రామనామ మాత్రమునందే ప్రీతి యధికము.

రామచంద్ర నమస్తుభ్యం మమైకో దీయతాం వరః,
అనంతకోటినామాని తవ సంతి రఘూత్తమ.
ఏకస్మా త్పర మేకం చే త్యవద చ్ఛ్రుతయః పునః,
తేషు సర్వేషు తేనామ త్వధికం భువి వర్తతామ్,
ఇత్యుక్తో రాఘవః ప్రాహ తథా స్త్వితి మునింప్రతి. 28-30

ఓ రామచంద్రా! నీకు నమస్కారము. నాకొక వరము నిమ్ము. అనంతకోటి నామములు నీ కుండినను, ఒక దానికంటె నొక్కటి యధికమైన దని శ్రుతులు చెప్పుచున్నవి. అన్ని నామములలో నీ రామనామ మధికమై యుండునట్లు నాకు వరము నిమ్ము అని నారదుడు కోరగా రామచంద్రమూర్తియును "తథాస్తు"ని మునితో బలికెను.

పునరేవం మునిం ప్రాహ రాఘవో భక్తవత్సలః,
మద్భక్తహృదయం వ్యోమ భాని నామ్నాం సహస్రకమ్,
రామనామ శశీభూయా ద్దేవర్షే నాస్తి సంశయః. 31½

భక్తవత్సలుడగు రామచంద్రమూర్తి నారద మహర్షితోఁ దిరిగి యిటులఁ బలికెను. మునీంద్రా! నా భక్తుల హృదయము ఆకాశము వంటిదిగాను, సహస్రనామములు నక్షత్రములు వంటివిగాను, నా రామనామము చంద్రుడు వంటిదిగా నుండుగాక! ఇందునకు సందియము లేదు. నా రామనామమే సంసారసముద్రమును దరింప సమర్థము కాగలదు.

సంసారధారణే చాలం భవే న్మన్నామ కేవలం,
అజ్ఞాత్వా ఫణినో వాగ్నే ర్వ్రజంతం శిశు మంతికమ్.
యథా నివారయే న్మాతా తథా మాం భజతాం మునే,
యోగక్షేమావహం జ్ఞాతుం యతే వ్రత మిదం మమ. 33½

లోకములో బాలుడు తెలియక సర్పముదగ్గరకు గాని, నిప్పు దగ్గరకు గాని వెళ్లుచుండిన యెడల తల్లి యా బాలుని నెటుల నివారించి వాని యోగక్షేమముల విచారించుచుండునో, అవ్విధముగనే నన్ను భజించువారిని గూడ నేను వారిని దుష్కృత్యముల నుండి నివారించి వారి యోగక్షేమముల నరయుచుందును. ఇది నావ్రత మయి యున్నది.

జ్ఞానినో జ్యేష్ఠపుత్త్రా మే భక్తాః కానిష్ఠికా స్సుతాః,
ప్రథమా బుద్ధిమంత స్తే జీవేయుశ్చ స్వతంత్రతః,
తా న్విహాయాపరా నేవ పశ్యేయం సర్వదా మునే. 34-35

నారదా! జ్ఞానులు నా జ్యేష్ఠ పుత్త్రులు. భక్తులు నా కనిష్ఠపుత్త్రులు. నా పెద్ద కొడుకులు కడు బుద్ధిమంతులు గాన వారలు నా యపేక్ష లేకుండగనే స్వతంత్రముగ జీవింపగలరు. నా కనిష్ఠ పుత్త్రులగు భక్తులు స్వతంత్రులు కానందునఁ జిన్నవారి యోగక్షేమములనే నేను సర్వదా విచారించుచుందును.

తచ్ఛ్రుత్వా నారదో రామం పృష్టవా న్భక్తి సంగతిమ్,
పృష్టశ్చైవం రామచంద్రో భక్తిసార మథాఽఽహ తమ్. 36

ఆ వాక్యములను విని రామచంద్రమూర్తిని నారదుడు భక్తి విషయము చెప్పుమని ప్రార్థింపఁ బిమ్మట రామచంద్రమూర్తి నాందునకు భక్తి సారము నిటులఁ జెప్పఁదొడగెను.

భక్తి ర్నవవిధా ప్రోక్తా సత్సంగః ప్రథమా మతా,
ద్వితీయా మత్కథాలాప స్తృతీయా మద్గుణే రతిః,
వ్యాఖ్యాతృత్వం చ మద్వచసాం చతుర్థా పరికీర్తితా,
ఆచార్యోపాసనా భక్తిః పంచమా పరికీర్తితా,
షష్ఠా స్యా త్పుణ్యశీలత్వం మంత్రసేవా తు సప్తమా,
మద్భక్తే ష్వధికా పూజా నవమా పరికీర్తితా,
ఏవం భక్తియుజః పుంసో భవే త్తత్త్వవిచారణా,
తతో ముక్తి ర్భవే న్జ్ఞానం తస్మి న్జన్మని నారద,
కులాలకీటవ త్సంగరహితో గృహవర్త్యపి,
ముచ్యతే నాత్రసందేహో గృహస్థోఽపి మునీశ్వర. 37-41

నారదా! భక్తి నవ విధములు గలది. అందు మొదటిది సత్సంగము. 2 నా కథలను జెప్పుకొనుట. 3 నా గుణములయం దభిరుచి. 4 నా వాక్యములకు వ్యాఖ్యానము చేయుట. 5 ఆచార్యోపాసన. 6 పుణ్యశీలత. 7 నా మంత్రము ననుష్ఠించుట. 8 నన్నర్చించుట. 9 నా భక్తులను బూజించుట. ఇట్టి నవవిధ

భక్తి గలవానికిఁ దత్త్వ విచారము కలుగును. అందువలన ముక్తి యీజన్మముననే కలుగును. ఓ నారదా! ఇట్టి భక్తుడు గృహస్థుడుగా నుండినను గుమ్మరిపురుగువలె సంగరహితుడై యుండినచోఁ దప్పక ముక్తినొందును.

తచ్ఛ్రుత్వా నారద స్తుష్టః ప్రాహైవం రాఘవం స్తువన్
శ్రీరామచంద్ర నామ్న స్తే మహిమాతిశయా త్పునః.
కాలకూటం పపౌ రుద్రః పీతోఽగస్త్యేన వారిధిః,
ఇతి స్తుత్వా త దాజ్ఞాం తు గృహీత్వా నారద స్తతః.
రామనామ పరం కుర్వ న్యయౌ చ చతురాననమ్. **42-43½**

ఆ వాక్యములను విని నారదుడు సంతసించి శ్రీరామునితో నిటులఁ బలికెను. రామచంద్రా! నీ నామ మహిమాతిశయము వలననే కదా రుద్రుడు కాలకూటమును మ్రింగ గలిగెను. అగస్త్యుడు నీ నామసంకీర్తనము వలననే కదా సముద్రము నాపోశనమునుగాఁ జేయగలిగెను. స్వామి! నీ నామ మహిమమును గొనియాడ నేనెంతటి వాడను అని స్తుతించి, నుతించి శ్రీరాముని యానతి నొంది రామనామము చేసికొనుచు బ్రహ్మలోకమున కేగెను.

ఇత్యాశ్చర్య రామాయణే కిష్కింధాకాండే ద్వితీయ స్సర్గ స్సమాప్తః.
ఆశ్చర్య రామాయణమున కిష్కింధా కాండమున రెండవసర్గ సమాప్తము.

★★★★★★

తృతీయ స్సర్గః - మూడవ సర్గ

[1]పశ్చా త్తత్ర జలం నిపీయ సహసా నిర్గత్య తౌ రాఘవౌ
ద్రష్టుం సూర్యసుతం సమీప నివస చ్ఛ్రీఋశ్యమూకం ప్రతిః,
పశ్యంతౌ తటినీశ్రియం తు సరస స్తీరే వ్రజంతౌ క్రమా
దాగాతాం గిరిసన్నిధిం రవిసుతోఽపశ్య ద్గిరిస్థ స్తుతౌ. 1

పిమ్మట రామలక్ష్మణు లచ్చట జలపానము చేసి సుగ్రీవుని జూచుటకై ఋశ్యమూక పర్వతమునకు వెంటనే బయలుదేరి యా పంపాసరస్తీర శోభను జూచుచు సరస్తీరమువెంటనే వెళ్లుచు గ్రమముగ నా ఋశ్యమూకపర్వత సమీపమునకు రాగా నా పర్వతము మీద నున్న సుగ్రీవుడు క్రిందిభాగమున వచ్చుచున్న రామలక్ష్మణులను జూచెను.

తా నన్వీక్ష్య ధనుశ్శరాన్వితకరౌ వీరౌ జటామండితౌ
సుగ్రీవః పరిధావ్య చాద్రిశిఖరం త్వాహూయ వాతాత్మజమ్,
సంశుష్కోష్ఠయుగః ప్రకంపితతను ర్భీత్యాహ వాక్యం త్విదం
శైలాధఃస్థిత పూరుషౌ పవనజ! త్వం పశ్య పశ్యాఽశు తౌ. 2

ధనుర్బాణధారులును, జటామండల మండితులు నగు నారామ లక్ష్మణులను సుగ్రీవుడు చూచుటతోడనే భయమునొంది వెంటనే పర్వత శిఖరమునకుఁ బరుగిడి యెండిపోవుచున్న పెదవులు, గడగడ వణకుచున్న శరీరము గలవాడై హనుమంతుని బిలిచి యిట్లు పలికెను. ఆంజనేయా! పర్వతమునకుఁ గ్రిందుగా వచ్చుచున్న యా పురుషుల నిర్వురను జూడుము, చూడుము.

నేత్రపర్వవపుషౌ మనోహరౌ పశ్య పశ్య పురుషౌ వుభా వపి,
తా వపూర్వసుభగత్వశోభినౌ మారుతాత్మజ! బుధా వివ స్థితౌ. 3

ఓ వాయునందనా! ఆ పురుషు లిర్వురును గన్నులపండువుగా నున్న యందచందములు గలవారలై, మనోహరులై యెట్లున్నారో చూడుము. వార లిర్వురు నపూర్వసౌభాగ్యముచే శోభిల్లుచు దేవతలవలె నున్నారు.

---

1 సర్గసమా ప్తి పర్యంతం కవికృతా ఏవ శ్లోకా ఇతి వేద్యం.

విశ్వసంమోహనం జ్యోతి స్తయో ర్జ్యేష్ఠస్య దృశ్యతే,
ఏతాదృఙ్మంగళాకారం నాపశ్యం చ కదాప్యహమ్. 4

ఆంజనేయా! ఆ యిర్వురిలోఁ బెద్దవాని తేజస్సు ప్రపంచమునంతను మోహింపఁ జేయునదిగాఁ గన్పడుచున్నది. ఇట్టి దివ్యమంగళ విగ్రహుని నే నింతదనుక నెప్పుడు, నెచ్చటను జూచి యుండలేదు.

హంతుం మాం కిముపాగతౌ బలభిదఃపుత్త్రేణ తౌ ప్రేషితా
విత్యాత్మ న్యధికాస్తి భీ శ్శుభతను *ర్భూత్వా వటు స్త్వం ద్రుతమ్,
గత్వా విద్ధి తయో శ్చరిత్ర మఖిలం తచ్చేష్టితై ర్భాషణై
స్తౌ ద్వౌ చే దరిపక్షగౌ యది భవా న్సంజ్ఞాం కరోతు ద్రుతమ్. 5

---

*వటు ర్భూత్వే త్యస్యాయ మాశయః----

"బ్రహ్మచారీ త్వవధ్య శ్చ మంగళాకృతిసంయుతః చంచల స్స్వార్థహీనో ఽపి కుశంకాకరణే పటుః: ఇతి మత్వా రవిసుతే నోక్తం "భూత్వా వటు స్త్వ" మితి. కైశ్చి ద్వటురూప మిత్యస్య భిక్షురూప మిత్యర్థో వర్ణితః తథా- కథనే, భిక్షు రూపేణ హనుమతా గృహస్థం దాశరథింప్రతి ప్రణామ కరణం విరుధ్యతే, భిక్షోర్గృహస్థాదివిషయే ప్రణామనిషేధాత్. భిక్షురూప మిత్యస్యాపి వటురూప మిత్యర్థో వర్ణిత ఇతి వేద్యం. కేచి దేవం వర్ణయంతి. సన్న్యాసినో గృహస్థాదిప్రణామనిషేధవచనా న్యజ్ఞవిషయాణీతి. భిక్షురూపధారణపక్షే విరోధ పరిహారస్త్వన్యై రేవం సమర్థితః అత్యద్భుత రామలక్ష్మణరూప సందర్శన సంజాతవిస్మయ స్స న్నంగీకృతం భిక్షురూపం విస్మృత్య ప్రణనామేతి న విరోధ ఇతి, తన్న. ఉపక్రమవిరోధాత్. ఇంగిత వచనాదిభిః పరహృదయజ్ఞానార్థం ప్రేషితో ఽయం. న హి తథా నియుక్తస్సునిపుణమతి స్సచివధురంధరః స్వీకార్య విరోధకరం పరిగృహీతాకారవిరుద్ధ మవిస్రంభ హేతుత్వేన పరేంగితా నావిష్కరణహేతుభూతం కుర్యాత్. యద ప్యుక్తం. "రూప మేవా స్యైత న్మహిమానం వ్యాచష్టే" ఇతి న్యాయేన దర్శన మాత్రే ణైతౌ సుగ్రీవవిరోధినిరసనదక్షా వితి నిశ్చిత్య పరిగృహీత వేషాంతరస్య స్వస్య చారత్వం ప్రకటయితుం నమస్కారం కృతవా నితి న దోష ఇతి, తదపి న. తథాసతి సుగ్రీవో నామేతి వక్ష్యమాణం ప్రథమత ఏవ కథయేత్. వస్తుతస్తు భిక్షురూపమిత్యస్యాపి మానుషరూపవిశిష్టవటురూప మేవే త్యర్థస్య వర్ణితత్వా ద్వటురూప మిత్యత్రాపి మానుషవటు రూప మేవ హనుమతా ధృత మితి పర్యవసితో ఽర్థః. వటురూప ధారణే వటునా గృహస్థప్రణామనిషేధాభావాత్ సర్వ మనవద్యం భవతి. అన్యథా రావణస్యేవ భిక్షురూపస్య హనుమతస్తయో రవిశ్వసనీయత్వా త్స్వకార్యవిచ్ఛేద శ్చేతి వేద్యం.

*వటువేషముతో-- వటువేష మనగా, బ్రహ్మచారివేష మని యర్థము. బ్రహ్మచారి వేషముతో వెళ్లు మను దాని భావ మేమనగా- "బ్రహ్మచారి యవధ్యు డనియు, మంగళప్రదమైన వేషముతో నుండు ననియు, చంచలు డనియు, దనకు ప్రయోజనము లేక పోయినను కుశంకలు చేయ సమర్థు డనియు దలచి సుగ్రీవుడు బ్రహ్మచారి వేషముతో వెళ్ళుమని హనుమంతునికి బోధించె నని తెలిసికొన వలయును. కొందరు వటురూప మను దానికి భిక్షురూప మని (సన్న్యాసి వేష మని) యర్థము చెప్పెదరు. భిక్షురూపముతో హనుమంతు డేగెనని చెప్పుట విరుద్ధముగా నుండును. (ఏల నన) ముందు హనుమంతుడు వెళ్ళుటతోడనే రామునకు నమస్కరించె నని చెప్పబడు చుండుటవలన,

హనుమంతా! వార లిర్వురును వాలిచేఁ బంపబడి నన్నుఁ జంపుటకై వచ్చుచుండిరి- అని తలచెదను. నీవు మంగళప్రదమైన *వటు వేషముతో నచటకు శీఘ్రముగఁ బోయి వారల చేష్టలచేతను, వారి సంభాషణములచేతను వారి సంగతినిఁ దెలిసికొని వారలు శత్రుపక్షమునఁ జేరినవా రైనచో వెంటనే నాకు సంజ్ఞ చేయుము.

మన్యే త్వద్గమనం నిరర్థక మహం తౌ వాలినా ప్రేషితౌ
హంతుం మాం సముపాగతౌ ధ్రువ మిదం సంజాయ తే భీర్హృది,
తస్మా త్తూర్ణ మితః పలాయన మహం కుర్వేఽన్యదేశం ప్రతి
ఋక్షాధీశయుతో భవానపి మయా సాకం వినిర్గచ్ఛతాత్. 6

భిక్షువు గృహస్థునకు నమస్కరింప గూడదను నిషేధ ముండుటవలన భిక్షురూపముతో వెళ్లెననుట యసంగతముగా నుండును.

మరియు భిక్షురూపముతో వెళ్లెనని చెప్పిన స్థలములో గూడ వటురూప మనియే వ్యాఖ్యాతలు వ్యాఖ్యానము చేసిరి. ఇవ్విషయమున మరికొంద రివ్విధముగఁ జెప్పెదరు. (ఏమన) సన్న్యాసులు గృహస్థాదులకు నమస్కరింపఁ గూడ దను నిషేధవచనము లజ్ఞానుల విషయములని చెప్పెదరు. భిక్షురూపమును ధరించె ననియెడి పక్షమునఁ బైన జెప్పబడిన విరోధమును బరిహరించుటకై కొంద రీవిధముగ సమర్థించెదరు. (ఎట్లన) అత్యద్భుతములైన రామ లక్ష్మణుల రూపములను సందర్శించుట తోడనే హనుమంతుడు విస్మయము గల వాడై తాను ధరించిన భిక్షురూపమును గూడ మరచి రామునకు నమస్కరించె ననియు, నందుచేత విరోధము లే దనియుఁ జెప్పెదరు. కాని యుపక్రమ విరోధముగా నున్నందున నది యుక్తముగా గన్పడదు. వారి చేష్టలచేతను, వారి సంభాషణముల చేతను బరహృదయమును దెలిసికొని రమ్మని హనుమంతుడు పంపబడెను. ఇందునకై పంపబడినవాడును, నిపుణుడును, మంత్రులలో నగ్రగణ్యుడు నగు నితడు స్వకార్య విరోధకరమును, తాను ధరించిన వేషమునకు విరుద్ధ మైనదియును, విశ్వాసానర్హతకుఁ గారణ మగుటచేఁ బరేంగితమును బ్రకటన జేయుటకుఁ గారణము కానిదియు నగు కార్యమును జేయఁ బూనడు. మరి కొంద రీక్రింది విధముగ వర్ణించెదరు. "రూపమే యితని మహిమను దెల్పును" అను న్యాయముచే రామలక్ష్మణులను జూచుట తోడనే వీరలు సుగ్రీవవిరోధులను నిరసింప సమర్థులని నిశ్చయించి వేషాంతరమునుఁ బరిగ్రహించిన తాను సుగ్రీవుని చారుడనని తెల్పుటకై నమస్కరించె ననియు నందుచే విరోధము లేదనియు జెప్పెదరు. అదియును యుక్తముగా గన్పడదు. అట్లయినచో సుగ్రీవుని చారుడ నని ముందుగనే చెప్పవలయును. వాస్తవములో భిక్షురూపమును ధరించెనను స్థలము నందును మనుష్య బ్రహ్మచారి వేషమును ధరించెనని యర్థము వ్యాఖ్యాతలచే వర్ణింపబడి యుండుటచే నిచ్చటఁ గూడ వటువేషముతో నను దానికి మనుష్య బ్రహ్మచారివేషమును ధరించె నని చెప్పుటయే సమంజస మని పర్యవసానమై యున్నది. వటువు గృహస్థులకు నమస్కరించుటలో నిషేధము లేదు కాన సర్వము సమంజస మగునః. లేక పోయినచో, రావణుడువలె హనుమంతుడు భిక్షురూపముతో వచ్చిన యెడల నతడు రామలక్ష్మణులకు విశ్వసార్హుఁడు కాకపోవుటయే కాక స్వకార్యవిచ్ఛేదము గూడ జేసికొనువా డగునని తెలియదగును.

వాయునందనా! నీవు వారల సమీపమునకు వెళ్ళుట కూడ నిరర్థకమనియే తలంచెదను. నిశ్చయముగ వారలు వాలిచేఁ బంపబడి నన్నుఁ జంపుటకే వచ్చుచుండిరి. కాన మఱియెచ్చటికైనను బారిపోవుదును. జాంబవంతునితో నీవు గూడ నావెంట బయలుదేరుము.

తచ్ఛ్రుత్వా హనుమా నథాఽహ వచనం సూర్యాత్మజాతం ప్రతి
వ్యర్థం మా కురు మానసే భయ మిమౌ నో వాలినా ప్రేషితౌ,
గత్వాఽహం సకలం తదీయచరితం విజ్ఞాయ తే వచ్మ్యహం
తావ త్త్వం త్వచలస్య మూర్ధ్ని వసతా ధైర్యం వహ న్మానసే. 7

ఆ మాటలు విని హనుమంతుడు సుగ్రీవునితో నిటులఁ బలికెను. సూర్యనందనా! వ్యర్థముగ మానసమున భీతిల్లకుము. వీరలు వాలిచేఁ బంపబడినవారలై యుండరు. నేను వెళ్ళి వారి సమాచారమును దెలిసికొని వచ్చెదను. అంతదనుక నీవు పర్వతశిఖరమున ధైర్యముగ నుండుము.

ఇత్యేవం హనుమా న్నిగద్య సహసా భూత్వా వటుః పర్వతా
న్నిర్గ త్యార్యమసూనుపుణ్య మివ తం శ్రీరాఘవం ప్రాప్య సః,
శ్రీరామస్య తు దివ్యమంగళతనో స్సందర్శనా న్మోదవాం
స్తస్మి న్విశ్వసనీయతాం విరచయ న్నత్యేవ మాహాథ తౌ. 8

ఇవ్విధముగ హనుమంతుడు చెప్పి వెంటనే వటుడై (బ్రహ్మచారియై) పర్వతమునుండి బయలుదేరి సుగ్రీవుని పుణ్యరాశివలె నొప్పుచున్న యా శ్రీరాముని సందర్శించుటతోడనే విశ్వసనీయునిగాఁ దలంచి నమస్కరించి యిట్లు పలికెను.

యువాభ్యాం కతమో దేశ స్సంత్యక్తః కేన హేతునా,
యథా వాదిత్యచంద్రాభ్యాం నిష్ప్రభోఽభూ త్తమోవృతః. 9

ఓ మానవోత్తములారా! సూర్యచంద్రులచేఁ బరిత్యక్తమయిన దేశము కళాహీన మయినట్లు మీచే నే దేశము పరిత్యక్తమై కళాహీన మైనది? (అనగా మీది యేదేశ మని భావము).

కిమర్థ మాగతా వత్ర భవా న్కః కోఽయ ముత్తమ!
యువయో ర్దర్శనా దద్య బ్రహ్మానందోఽభవ న్మమ. 10

మహానుభావులారా! మీరిచ్చటికెందుకు వచ్చితిరి? ఇందులో పెద్దవాడెవడు? మిమ్మలను చూడగానే నాకిప్పుడు బ్రహ్మానంద మయినది.

ఆర్యౌ వాం సహితత్వతో ఽర్యమశశి భ్రాంతి ర్నివృత్తా మమ
త్రైలోక్యావనకౌశలం తు యువయో ర్వ్యావర్తయ త్యశ్వినౌ,
ఇంద్రావిష్ణుధియం నివ ర్తయతి వా మేతజ్జటామండలం
శ్రీవత్సేందుకలా న వేక్షణవశా న్నో శ్రీశరుద్రౌ యువామ్ 11

ఓ పూజ్యులారా! మీరలు సూర్యచంద్రులేమో యని తలంచుటకు వారలు కలిసియుండరుగావునను, మీరలు కలిసియుండుటవలనను నా భ్రాంతి నివృత్తి యయ్యెను. మరియు, మీర లశ్వినీదేవత లేమోయని తలంచుటకును త్రిలోకములను రక్షింపదగిన కౌశలము మీ యందు గన్పడు చుండుటవలన వారలు కూడ నైయుండరు. లేక మీరు ఇంద్రవిష్ణువు లని తలంచుటకును మీరలు జటామండల మండితులుగా నుండుటవలన వారలు కూడ నైయుండరు. లేక హరిరుద్రులని తలంచుటకును శ్రీవత్స మను పుట్టుమచ్చయు చంద్రకళయు గన్పడనందున వారలు కూడ నైయుండరు.

ఇత్యుక్తో ఽనిలసూనునా రఘుపతి ర్విజ్ఞాయ తం భావినం
భక్తం స్వీయ మథాహ వానర దృశా మాం పశ్యతా త్వం పునః,
కో ఽహం తే విదితో భవేయ మితి తం తూర్ణ్వా ఽఽత్మరూపం నిజం
తస్మై దర్శయితుం తు దృష్టి మదదా ద్దివ్యాం తదా రాఘవః. 12

ఇట్లు హనుమంతుడు పలుకుచుండ శ్రీరామచంద్రమూర్తి యతనినిఁ దనకుముందు గాఁబోవు భక్తునిగాఁ దెలిసికొని యిటులఁ బలికెను. ఓ వానరోత్తమా! నీవు మఱియొక మారు నన్ను జూచినచో నే నెవ్వడనో నీకే తెలియబడగలదు, అని చెప్పి నిజరూప మతనికిఁ జూపుటకై దివ్యదృష్టి నొసగెను.

తద్దేహే హనుమా న్దదర్శ సకలా న్లోకా న్గిరీ న్సాగరా
న్నక్షత్రాణి ఖగాం స్తథా ఽర్యమవిధూ ఖంభూమి కాలౌ దిశః,
కాంతారాణి నదీనదా న్జనపదగ్రామా న్పురీ శ్చాఖిలా
న్దేవా న్మర్త్యగణం తథా ఽసురగణం తిర్యగ్గణం చాప్యహో. 13

పిమ్మట హనుమంతుడు రామచంద్రమూర్తి దేహమునందుఁ బదు నాల్గు లోకములను, సప్తకులపర్వతములను, సప్తసముద్రములను, నక్షత్రములను, గ్రహములను, సూర్యచంద్రులను, భూమ్యాకాశములను, అరణ్యములను, నదీ నదములను, గ్రామములను, నగరములను, మనుష్యులను, దేవగణమును, రాక్షసగణమును, తిర్యగ్గణమును జూడగల్గెను.

సంవీక్ష్య చైవం తద్దేహే త్వాత్మానం వానరం పునః,
తద్విజ్ఞాతం వినిశ్చిత్య భయాశ్చర్యసమన్వితః.
సంత్యజ్య మాయికం రూపం కపిరూపం సమాశ్రితః,
భియాఽంతికస్థితం వృక్ష మారుహ్యైవ మచింతయత్. 14-15

ఇవ్విధముగ రామదేహమునఁ జూచి, తనను వానరా యని సంబోధించుటచేఁ దనను వానరునిగా రాముడు తెలిసికొనినట్లు గ్రహించి యాశ్చర్యము భయమునుగూడ నొంది వెంటనే తన మాయికరూపమును విడిచి వానరరూపమును స్వీకరించి సమీపమునందలి వృక్షము నారోహించి తన మనమునం దిటుల నాలోచింప దొడగెను.

స్వప్నోవాఽద్య మయా దృష్ట మాహోస్వి చ్చిత్తవిభ్రమః,
ఉతేంద్రజాల మథవా గంధర్వనగరీ భవేత్. 16

ఏమి యీ యాశ్చర్యము? నే నిపుడు చూచినది స్వప్నమా? కాదు. నేను జాగ్రదవస్థలోనే యుంటిని. లేక మనోవిభ్రమమా! లేక యింద్రజాలమా? లేక గంధర్వనగరీ విలాసమా?

నోచే త్కిం వా యోగశక్తిః కిం వాఽయం దేవఏవ వా,
ఇతి సంచింతయం స్తత్ర క్షణం తూపవివేశ సః. 17

లేక ఏదైన యోగశక్తియా? లేక, ఇతడు నిజముగ దేవుడేయై యుండునా? ఇట్లాలోచించుచు క్షణకాల మచ్చట గూర్చుండెను.

ఏవం స్థితే రఘుపతి ర్భూరుహస్థస్య మారుతేః,
దేహే దదర్శ కవచం కర్ణయోః కుండలే తథా. 18

ఇట్లుండగా వృక్షాగ్రమునందున్న వానరుని (హనుమంతుని) జూచుచున్న రామచంద్రమూర్తికి వాని దేహమునందును, వాని శ్రోత్రములందును గుప్తముగా నున్న సువర్ణ కవచమును, రత్నకుండలములును గోచరించెను.

అదృశ్యభావేన మరుత్సుతస్య, దేహే స్థితం హేమమయం తనుత్రమ్,
కర్ణస్థితే భాస్వరకుండలే చ, నిరీక్ష్య రామోఽనుజమేవ మాహ. 19

హనుమంతుని దేహమునందుఁ బూర్వ మెవ్వనికిని గోచరింపని సువర్ణ కవచాదులు తనకు గోచరింపగా నాశ్చర్యము నొంది రామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటులఁ బలికెను.

సౌమిత్రేఽనోకహస్థస్య శరీరే వానరస్య తు,
సంస్థితం కవచం పశ్య కర్ణయోః కుండలే తథా. 20

లక్ష్మణా! వృక్షమునందున్న వానరుని దేహమునందలి సువర్ణ కవచమును వాని శ్రోత్రములయందలి రత్నకుండలములను జూడుము. ఎంత వింతగా నున్నదో తిలకింపుము.

ఏతాదృశం విచిత్రం తు కదా వా కిం నిరీక్షితమ్,
అహో వానరదేహే తు సౌవరం కవచాదికమ్. 21

ఇట్టి చిత్ర మెప్పుడైనను జూచితివా? వానర దేహమునందుఁ గవచ కుండలము లుండుట వింతగా నున్నది.

తచ్ఛ్రుత్వా హనుమా నజేన కథితం సస్మార పూర్వం వచో
దేహేఽదృష్టతయా స్థితం తు కవచం శ్రోత్రస్థితే కుండలే,
యో జానాతి నిరీక్షతేఽనిలసుత త్వం శ్రీహరిం విద్ధి తం
తత్సేవాం కురుతా ద్భవానితి పురా బాల్యే విధిః ప్రాహ యత్. 22

ఇట్లు రామచంద్రమూర్తి లక్ష్మణునితోఁ జెప్పుచున్న యావాక్యములను వినుచున్న హనుమంతునకుఁ బూర్వము బ్రహ్మదేవుడు తనకుఁ జెప్పిన వాక్యములు స్మృతికి వచ్చెను. (ఆ బ్రహ్మ వాక్యము లేమియన - హనుమంతా! నేను నీకిచ్చుచున్న కవచకుండలములు నీదేహమునందున్నను నితరులకు గోచరింపకుండగ నదృశ్యములై యుండును. ఇతరుల కదృశ్యములై యున్న యీ కవచకుండలము లెవనికి గన్పడునో, యతడు సాక్ష్యాచ్ఛ్రీహరియే యని తలంచుము. అతనిని సేవింపుము.

తత స్సోఽచింతయచ్చైవం హరి స్సోఽయం న మానవః,
తద్దర్శనా త్సమారభ్య బ్రహ్మాఽనందయుతం మనః. 23

పిమ్మట హనుమంతుడు తనమనములో నిట్లు చింతించెను. నా దేహము నందితరుల కదృశ్యముగా నున్న కవచకుండలము లితనికి గన్పడినందునను బ్రహ్మవాక్యమువలనను నితడు సామాన్యమానవుడై యుండడు. శ్రీ హరియే యీ మనుష్యవేషముతో వచ్చియుండును. ఇదియునుంగాక యీ వ్యక్తిని జూచినది మొదలు నామనస్సుగూడ బ్రహ్మానందములో మునిగినట్లున్నది.

తం సేవేయ బుధోత్తమం త్వితి హృదా నిశ్చిత్య సప్రశ్రయం
గత్వా రామసమీప మాశు వినతో భూత్వా వచః ప్రాహ తమ్,
నాథ! త్వం పురుషోత్తమో మమ గురు స్స్వామీ త్యవిజ్ఞాయ తే
మూఢో ఽహం త్వపచార మాచర మహం క్షంతవ్య ఏవ త్వయా. 24

కాన దేవదేవుడగు నితనిని సేవించెదను అని మనసార నిశ్చయించి యంజలి ఘటించి రాముని సమీపమున కేగి నమస్కరించి యిట్లు పలికెను. నాథా! నీవు పురుషోత్తముడ వనియు, నాస్వామి వనియు, నా గురువ వనియుఁ దెలియక మూఢుడనై నీ కపచార మాచరించితిని. నన్ను క్షమింపుము.

దాసో ఽహం తవ మే స్వామీ భవా న్సత్యం వదామ్యహమ్,
ఇత్యుక్త్వా బ్రహ్మవాక్యం చ శ్రావయామాస తం త్వితి. 25

నేను నీ దాసుడను. నీవు స్వామివి. సత్యము చెప్పుచున్నాను అని చెప్పి పూర్వము బ్రహ్మ తనకుఁ చెప్పిన విషయముగూడ రామచంద్రమూర్తి కీ క్రిందివిధముగ శ్రుతపరచెను.

బాల్యే మే విధి రేవ మాహ వచనం వాతాత్మజా ఽహం ముదా
సౌవర్ణం కవచం చ కుండలయుగం హైమం దదా మ్యద్య తే,
త్వద్దేహస్థితభూషణద్వయ మిదం ద్రష్టుం న శక్యం పరై
రేత ద్వస్తుయుగం యదక్షివిషయం తం విద్ధి తే స్వామినమ్. 26

నాథా! నా బాల్యమున బ్రహ్మదేవుడు నాకు వరము లిచ్చు సమయమున నిటుల నాకుఁ జెప్పెను. ఆంజనేయా! నీకు నేను సంతోషముతో సువర్ణ కవచకుండలముల నిచ్చుచుంటిని. నీ దేహమునందున్న యీ యలంకారములు రెండును నితరులకు గోచరింపకుండ నుండును. ఈ భూషణములు రెండును నెవనికి గోచరించునో యతనిని నీ స్వామిగా దెలిసికొనుము.

భూభారహరణార్థాయ జాతం శ్రీహరి మేవ తమ్,
జానీహి తే స్వామినం చ గురుం చేత్యాహ మాం విధిః. 27

వాయునందనా! అదృశ్యములుగ నున్న యీ కవచకుండలములను దెలిసికొనిన యతడు భూభారహరణార్థమై భూమియం దవతరించిన శ్రీహరియనియు, నీ స్వామియు, నీ గురువనియుఁ దెలిసికొనుము. (అని బ్రహ్మ నాకు జెప్పెను.)

మద్భాగ్యా ద్భువదీయ పాదకమలద్వంద్వస్య సందర్శనం
మేఽభూ జ్జన్మచ సార్థకం సమభవ ద్ధన్యోఽభవం చాధునా,
అద్యారభ్య భవత్పదార్చనరత స్థాస్యామి భూమ్యా మహం
దాసోఽహం భవదాజ్ఞయా విచరితుం సిద్ధో వసామి ప్రభో. 28

నా యదృష్టమువలన నీ పాదారవింద సందర్శనము లభించనది. నా జన్మము సార్థక మయ్యెను. నేను ధన్యుడను. నేడు మొదలు నీ పాదార్చనరతుడనై యుండెదను. నీ దాసుడనైన నేను నీ యాజ్ఞాప్రకారము సంచరించుటకు సిద్ధుడను.

ఇత్యుక్త్వా హనుమా న్పునః పున రలంకృత్వా ప్రణామం తతో
భక్త్యా తత్పురత స్థ్సితోఽతివినయోపేతోఽభవ త్సాంజలిః,
రామోఽపి స్వపురస్థ్సితం కపివరం సన్మానయన్నాహ తం
కుత్ర త్వం వససి త్వమత్ర తు కుతశ్చాగాశ్చ కిన్వాగతః.

ఇత్యుక్తోఽనిలపుత్రోఽపి వక్తు మారబ్ధవా న్నిజమ్,
చరితం రామభద్రాయ ప్రాంజలిః క్రమశ స్తథా. 29-30

ఇట్లు చెప్పి హనుమంతుడు మాటి మాటికి నమస్కరించి భక్తి వినయము లుట్టిపడ సాంజలియై శ్రీ రాముని ముందు నిల్వబడెను. రామచంద్రమూర్తియును హనుమంతుని గౌరవించి యిటుల౽ బలికెను. వానరోత్తమా! నీ వెచ్చట నివసించుచుంటివి? నీ విచ్చటికేల వచ్చితివి? ఇట్లు ప్రశ్నింపగా హనుమంతుడు సాంజలియై తన వృత్తాంతము నిటుల౽ జెప్పదొడగెను.

స్వామి న్నింద్రసుతోఽ వస ద్రవిసుతో వాలీ చ సుగ్రీవక
స్తౌ ద్వావ ప్యనుజౌ క్రమా ద్విధివశా ద్విష్టావభూతాం విభో,
సుగ్రీవోఽగ్రజభీతితోఽత్ర వసతి శ్రీఋుశ్యమూకాచలే
తేనాహం నివసామి ఋుక్షపతి రప్యన్యేఽపి కేచిత్థ్సితాః. 31

నాథా! ఇంద్రపుత్రుడగు వాలి యను వానరోత్తముడును, సూర్య పుత్రుడగు సుగ్రీవు డను వానరోత్తముడు నిర్వురున్నారు. ఆ వాలి సుగ్రీవు లిరువురు సోదరులే యైనను దైవవశముచే బలవద్విరోధులైరి. అన్నయగు వాలివలన భయముచే సుగ్రీవు డీ ఋుశ్యమూక పర్వతమునందున్నాడు. ఆ సుగ్రీవునితో గూడ నేనును జాంబవంతుడును మరికొందరును గూడ నివసించుచున్నాము.

సుగ్రీవస్తు యువాం నిరీక్ష్య బలభిత్పుత్త్రేణ సంప్రేషితా
వితాల్యోచ్య భియాఽచలస్య శిఖరం త్వారుహ్య మామాహ సః,
హంతుం మా మనుజేన నోదితతమా వాగచ్ఛతః పశ్య తౌ
జ్ఞాత్వా తచ్చరితం స మే హి సహసే త్యప్రేషయ న్మాం తు సః. 32

సుగ్రీవుడు మిమ్ములు నిర్వురను జూచి, తనను జంపుటకై వాలిచేఁ బంపబడిన వారినిగా మిమ్ములను దలంచి భయముచేఁ బర్వత శిఖరమున కెక్కి నన్ను బిలిచి యిట్లు చెప్పెను. వాయుపుత్రా! నాయన్నయగు వాలిచేఁ బ్రేరితులై యిర్వురెవ్వరో నన్నుఁ జంపుటకై వచ్చుచుండిరి. వారల సమాచారమును శీఘ్రముగఁ దెలిసికొని రమ్మని సుగ్రీవుడు నన్నిచ్చటకుఁ బంపగా వచ్చితిని.

వాలినా ప్రేషితౌ నూనం నాభూతం యది చేద్యువాం.
యువాభ్యాంసహ సుగ్రీవో మైత్రీ మిచ్ఛతి సత్తమః,
ఇత్యుక్తః ప్రాహ సౌమిత్రిం రాఘవో భ్రాతృవత్సలః. 33½

నాథా! మీరలు వాలిచే బంపబడనివార లైనచో వానరోత్తముడగు సుగ్రీవుడు మీ యిర్వురితోఁ జెలిమిచేయ గోరుచున్నారు - అని చెప్పగా విని సోదరప్రేమ గల శ్రీ రామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటుల బలికెను.

సౌమిత్రే సచివోఽయ మర్యమసుత స్యాగా త్సమీపం మమ
స్నేహార్హం త్విమమాశు తోషయతు తం వాక్యైరదుష్టైర్భవాన్,
* ఏ తే నాధిక భాషిణాఽల్ప మపి వా నోక్తోఽపశబ్దః క్వచి,
**త్కించ భ్రూముఖనేత్రగాత్రనిచయే నాల్పోఽపి దోషః క్వచిత్. 34

* నోక్తోఽపశబ్దః క్వచి దిత్యనేన సంస్కృతభాషయైవ వ్యవహృతవా నయ మిత్యవగమ్యతే. కించానేన కృత్స్నం వ్యాకరణ మధీతమితి చ గమ్యతే.

**నాల్పోఽపిదోషః క్వచిదిత్యనేన, శిక్షాధీతేతి గమ్యతే. కేషాంచి ద్వ్యవహారదశాయాం ముఖాదిషు సర్వత్ర యత్రకుత్రాపి వా వికారో దృశ్యతే, న తథాఽత్రేతిభావః. తదుక్తం శిక్షాయాం.

"గీతీ దీర్ఘీ శిరఃకంపీ తథా లిఖితపాఠకః, అనర్థజ్ఞోఽల్పకంఠశ్చ షడేతే పాఠకాధమాః: న శిరః కంపయే ద్గాత్రం భ్రువౌ చాప్యక్షిణీ తథా : తైలపూర్ణ మివాత్మానం తత్త ద్వర్ణాన్ ప్రయోజయే దితి--
**అపశబ్దము ప్రయోగించినట్లు కన్పడ దనుటచే సంస్కృత భాషలోనే హనుమంతుడు మాటాడినటు తోచబడుచున్నది. మరియు నితడు సంపూర్ణముగ వ్యాకరణము నధ్యయనము చేసినట్లును దోచబడుచున్నది.

*స్వల్పదోషముకూడ ముఖము మొదలగు వానియందు గన్పడ దనుటచే వేదాంగమగు శిక్ష నధ్యయనము చేసినవాడనికూడఁ దెలియబడుచున్నది. కొందరు మాటాడునపుడు ముఖము, నేత్రములు మొదలగు వాని యందన్నిటి యందుగాని, కొన్నిటియందు గాని వికారము కన్పడును. అట్లిచ్చట

లక్ష్మణా! ఇతడు సుగ్రీవుని మంత్రి. మన సమీపమునకు రాయబారిగా వచ్చెను. ఇతడు స్నేహపాత్రుడు కాన నీవు నిర్దుష్టములగు వచనములచే మన సమాచారము నంతను దెలియఁ జేయుము. ఇతడెక్కువగ మాట్లాడినను నొక్కచోటనైన** నపశబ్దము ప్రయోగించినట్లు కన్పడదు. ఇదియుంగాక యితడు మాట్లాడునపుడు ముఖమునందుగాని, గాత్రమునందు గాని, నేత్రములయందు కాని*స్వల్పదోషముకూడ నెచ్చటను గన్పడదు.

* సౌమిత్రే సంతి యే లోకే పాఠదోషా శ్చతుర్దశ,
న తేష్వేకోఽపి దోషోఽస్మి న్నహో పాండిత్య మస్య తు
**కించ పాఠగుణా స్సంతి భాషణేఽస్య షడప్యహో 35½

లక్ష్మణా! లోకములో *నేపదునాలుగు పాఠదోషములు కలవో వానిలో నొక దోష మయినను నితని యందుఁ గన్పడక పోవుటయే కాక **షడ్విధము లగు పాఠగుణములుకూడ నున్నవి.

గన్పడుట లేదని భావము. శిక్షయం దావిషయమిట్లు చెప్పబడినది. రాగము తీయుచు మాటాడువాడును, దీర్ఘములతో సంభాషించు వాడును, శిరస్సు కంపించునట్లు సంభాషించువాడును,వ్రాసికొని సంభాషించువాడును, అర్థము తెలియక సంభాషించువాడును, హీనస్వరముతో భాషించువాడును, ఈ యారుగురు పాఠకాధము లనియు, శిరస్సు గాత్రము కంపించగూడ దనియు,నటులనే కనుబొమ్మలు నేత్రములు కంపించ[illegible]ను, దేహమును నిశ్చలముగా జేసి వర్ణముల నుచ్చరించవలయుననియు, (శిక్షయందు జెప్పబడెను).

* పాఠదోషా శ్చతుర్దశేతి - తథాహ శిక్షాకారః :
"శంకితం భీత ముద్ఘుష్ట మవ్యక్త మనునాసికమ్,
కాకుస్వరం శీర్ష గతం తథా స్థానవివర్జితమ్,
విస్వరం విరసం చైవ విశ్లిష్టం విషమాహ్వితమ్,
వ్యాకులం తాలుభిన్నం చ పాఠదోష శ్చతుర్దశ" ఇతి.

పాఠగుణా ఇతి - "మాధుర్య మక్షరవ్యక్తిః పదచ్ఛేద స్తథాత్వరా,
ధైర్యం లయసమత్వం చ షడేతే పాఠకాగుణాః" ఇతి.

* పదునాలుగు పాఠదోషములు శిక్షయం దిటులఁ జెప్పబడినవి. 1సందిగ్ధముగ నుచ్చరించుట 2 భయపడుచు నుచ్చరించుట 3 స్పష్టముగా నుచ్చరింపక పోవుట 4 ముక్కుతో మాట్లాడుట 5 కాకు స్వరముతో సంభాషించుట 6 శీర్ష్యముగ మాట్లాడుట 7 స్థానరహితముగ మాట్లాడుట 8 స్వరహీనముగ మాట్లాడుట 9 విరసముగ నుచ్చరించుట 10 శ్లేషసహితముగ నుచ్చరించుట 11 విషమముగ నుచ్చరించుట 12 వ్యాకులముగ నుచ్చరించుట మొదలగునవి 14 పాఠదోషములు.

** షడ్విధము లగు పాఠగుణములు-- "మాధుర్యము, అక్షరములు స్పష్టముగ నుండునట్లు మాట్లాడుట, పదములు విడదీసి మాటాడుట, తొందరలేకుండగ మాట్లాడుట, ధైర్యముగ మాట్లాడుట, లయసమన్వితముగ సంభాషించుట, (అనునవి 6 పాఠగుణములయి యున్నవి).

*సౌమిత్రే౽యమహో చతుర్దశకలాదక్షో ధ్రువం దృశ్యతే
నో చేద్దోషవిహీనసంస్కృతపదై రాలాపితుం న క్షమః,
యస్యేదృక్సకలార్థవిత్తు భవితా మంత్రీ క్షితౌ తస్య వై
కార్యా ణ్యాశు ఫలంతి మానసతలే సంకల్పితాని ధ్రువమ్. 36½

---

*చతుర్దశకలాదక్ష ఇతి :-

చతుర్దశకలా నామ చతుర్దశవిద్యాః. తత్స్వరూప నిరూపణం కించిదత్ర క్రియతే. (అస్మద్దేశే సమస్తశాస్త్రాణా మపి పరతత్త్వ ఏవ తాత్పర్య మితి దర్శయితుం తత్తచ్ఛాస్త్రాణాం స్వరూపం సంగ్రహేణాత్ర నివేద్యత ఇతి వేద్యమ్.) చతుర్దశవిద్యా నామ, ఋగ్వేదో యజుర్వేద స్సామవేదో౽థర్వవేద ఇతి వేదాశ్చత్వారః,శిక్షా, వ్యాకరణం, ఛందో, నిరుక్తం, జ్యౌతిషం, కల్పశ్చేతి షడంగాని. పురాణాని, న్యాయో, మీమాంసా ధర్మశాస్త్రం చేతి చత్వార్యుపాంగా నీతి వేద్యం. మీమాంసాపదేన పూర్వోత్తరమీమాంసే ద్వేచాపి గ్రాహ్యే (ఉత్తరమీమాంసా నామ వేదాంతశాస్త్ర మితి వేద్యం. న్యాయశాస్త్రే వై శేషిక శాస్త్రస్య, మహాభారత రామాయణ సాంఖ్యయోగ పాశుపతవైష్ణవాదీనాం భిన్న భిన్న మార్గేణ పురుషార్థసాధక త్వేన దర్మశాస్త్రే చాంతర్భావ ఇతి వేద్యం. "పురాణన్యాయ మీమాంసా ధర్మశాస్త్రాంగమిశ్రితాః, వేదాః స్థానాని విద్యానాం ధర్మస్య చ చతుర్దశ" ఇతి యాజ్ఞవల్క్యేనాపి ప్రతిపాదితం-ఏతాఏవ చతుర్దశవిద్యా శ్చతుర్భి రుపవేదై స్సహితా అష్టాదశవిద్యా భవంతి. (ఆయుర్వేదో ధనుర్వేదో గాంధర్వవేదో౽ థర్వవేద శ్చేతి చత్వార ఉపవేదాః) అష్టాదశవిద్యా ఇతి వ్యవహ్రుతే రిద మేవ బీజ మితి వేద్యం.

సర్వేషాం చాస్తికానా మేతాన్యేవ శాస్త్రప్రస్థానాని. అన్యేషా మప్యేక దేశినా మేష్వేవాంతర్భావాత్. నా స్తికానా మపి ప్రస్థానాంతరాణి సంతి. తేషా మేతే ష్వనంతర్భావా త్పృథ గ్గణయితు ముచితాని - తథా హి శూన్యవాదే నైకం ప్రస్థానం మాధ్యమికానాం, క్షణికవిజ్ఞానమాత్రవాదే నాపరం యోగాచారాణాం, జ్ఞానాకారానుమేయక్షణిక బాహ్యార్థ వాదే నాపరం సౌత్రాంతికాణాం, ప్రత్యక్షస్థలక్షణబాహ్యార్థ వాదే నాపరం వైభాషికాణాం. ఏవం సౌగతానాం ప్రస్థానచతుష్టయం. ఏవం దేహాత్మవాదే నైకం ప్రస్థానం చార్వాకాణాం, దేహాతిరిక్త దేహపరిమాణాత్మవాదేన ద్వితీయం ప్రస్థానం దిగంబరాణాం. ఏవం. మిళిత్వా నాస్తికానాం షట్ప్రస్థానాని - న హ్యత్ర తత్స్వరూప వివరణం కేవల గ్రంథవిస్తర భీత్యైవ. కింతు వేద బాహ్యత్వా త్తేషాం మ్లేచ్ఛాదిప్రస్థానవ త్పరం పరయాపి పురుషార్థానుపయోగిత్వా దుపేక్షణీయత్వ మేవ - అత్ర తు సాక్షాత్పరంపరయా వా పుమర్థోపయోగినాం వేదోపకరణానా మేవ ప్రస్థానానాం భేదః తత్స్వరూపభేద హేతుః ప్రయోజన భేదశ్చ ప్రదర్శ్యేత ఇతి న న్యూనత్వావకాశ. తత్ర ధర్మ బ్రహ్మప్రతిపాదక మపౌరుషేయం స్వతః ప్రమాణ వాక్యం వేదః. (యజ్ఞయాగాది రూపకర్మణః పరమాత్మ తత్త్వరూప బ్రహ్మణ శ్చ నివేదకం ప్రత్యక్షానుమా నాద్యనవగమ్యమిష్టప్రాప్త్యనిష్ట పరిహారకోపాయవేదకం వాక్యం వేద ఇతి ఫలితో౽ర్థః) సచ, "మంత్ర బ్రాహ్మణయో ర్వేదనామధేయ" మిత్యాపస్తంబోక్త్యా మంత్ర బ్రాహ్మణాత్మకః.

తత్ర మంత్రా అనుష్ఠాన ద్రవ్యదేవతా ప్రకాశకాః. తే ఋగ్యజుస్సామభేదా త్త్రివిధాః| తత్ర పాదబద్ధగాయత్ర్యాది ఛందో విశిష్టాః ఋచః. (అగ్నిమీళే ఇత్యాద్యాః) తా ఏవ గీతివిశిష్టా స్సామాని| తదుభయ విలక్షణాని యజూంషి బ్రాహ్మణమపిత్రివిధం విధిరూపమర్థ వాదరూపం తదుభయవిలక్షణం చేతి| తత్ర శబ్దభావనా విధి రితి భాట్టాః| నియోగో విధి రితి ప్రాభాకరాః| ఇష్టసాధనతా విధి రితి

లక్ష్మణా! నిశ్చయముగ నితడు *పదునాలుగు విద్యలయందు సమర్థుడుగా గన్పడుచున్నాడు. అట్లు గాకపోయినచో నిర్దుష్టముగ సంస్కృత పదములతో నిట్లు మాట్లాడుట కష్టము. సకల శాస్త్ర వేత్తయయిన యిట్టి వాడెవ్వనికి మంత్రిగా నుండునో వాని సంకల్పిత కార్యము లన్నియు నిశ్చయముగ సఫలము గాగలవు.

తార్తికాః| సర్వోఽపి విధి రుత్పత్త్యధికార వినియోగ ప్రయోగ భేదా చ్చతుర్విధః| తత్ర కర్మదేవతా స్వరూప బోధకో విధి రుత్పత్తి విధిః| యాగాదేః ఫలసంబంధ బోధకో విధి రధికార విధిః| అంగసంబంధ బోధకో విధి ర్వినియోగవిధిః| అంగభూత యాగస్య ప్రధాన యాగేనైక్యబోధకః పూర్వవిధిత్రయమేళనరూపోవిధిః ప్రయోగ విధిః| సచ శ్రౌత ఇత్యేకే| కల్ప ఇత్యపరే.

కర్మ స్వరూపం చ ద్వివిధం| గుణకర్మ| అర్థకర్మచేతి| తత్ర క్రతుకార కాణ్యాశ్రిత్య విహితం గుణకర్మ| తత్రగుణ కర్మోత్పత్త్యాప్తి వికృతి సంస్కృతి భేదా చ్చతుర్విధం. పూర్వా జ్ఞాతాగ్న్యుద్యుత్పాదకం కర్మోత్పత్తికర్మ.

పూర్వవిదిత స్యాపి తస్య యాగేతూపయోగః ఆప్తికర్మ| "వ్రీహీ నవహ న్తి" "ఆజ్యం విలాపయతి" ఇత్యాదౌ వ్రీహ్యవఘాతాజ్యవిలాపనాభ్యాం సోమాదీనాం వికారః వికృతి కర్మ| "వ్రీహీ న్ప్రోక్షతి" ఇత్యాదౌ ప్రోక్షణాదిభి ర్వ్రీహ్యాదిద్రవ్యాణాం సంస్కార ఏవ సంస్కారకర్మ| ఏతచ్చతుష్టయం చాంగ మేవ| అర్థకర్మాపి ప్రధానాంగభేదేన ద్వివిధం| అన్యార్థ మంగం| అనన్యార్థం ప్రధానం| అంగమపి ద్వివిధం| సన్నిపత్యోపకారక మారాదుపకారకం చేతి| తత్ర ప్రధానస్వరూప నిర్వాహకం ప్రథమం| ద్వితీయం ప్రయాజాది| ఏవం సంపూర్ణాంగయుక్తో విధిః ప్రకృతిః| వికలాంగయుక్తో విధిః వికృతి| తదుభయ విలక్షణో విధిః దర్వీహోమః| ఏవం నిరూపితో విధిభాగః

అర్థవాదో నిరూప్యతే. ప్రాశస్త్యనిందాన్యతర లక్షణయా విధిశేష భూతం వాక్య మర్థవాద ఇత్యుచ్యతే| స త్రివిధః - గుణవాదోఽ భూతార్థవాదశ్చేతి| తత్ర ప్రమాణాంతరవిరుద్ధార్థబోధకో గుణవాద| (యథా, "ఆదిత్యో యూపః" ఇత్యాదిః) ప్రమాణాంతరప్రాప్తార్థ బోధకః అనువాదః| (యథా, "అగ్నిర్హిమస్య భేషజం"ఇత్యాదిః) ప్రమాణాంతరవిరోధ తత్ప్రాప్తిరహితార్థ బోధకః భూతార్థవాదః (యథా "ఇంద్రో వృత్రాయ వజ్ర ముదయ చ్ఛత్" ఇత్యాదిః) తత్ర త్రివిధానా మప్యర్థవాదానాం విధి స్తుతి పరత్వే సమానేపి భూతార్థవాదానాం స్వార్థేఽపి ప్రామాణ్యం| అబాధితాజ్ఞాతార్థపకత్వం హి ప్రామాణ్యం| తచ్చ బాధిత విషయత్వాత్| జ్ఞాతార్థజ్ఞాపక త్వాచ్చ న గుణవాదానువాదయోః| భూతార్థవాదస్య తు స్వార్థే తాత్పర్యరహితస్యా ప్యౌత్సర్గికం ప్రామాణ్యం నవిహన్యతే. ఏవం నిరూపితోఽర్థవాద.

విధ్యర్థవాదోభయవిలక్షణం తు వేదాంత వాక్యం. తచ్చాజ్ఞాత జ్ఞాపకత్వేఽ ప్యనుష్ఠానాప్రతిపాదక త్వా న్న విధిః. స్వతః పురుషార్థ పరమానంద జ్ఞానాత్మక బ్రహ్మణి స్వార్థే ఉపక్ర మోపసంహారాది షడ్విధ తాత్పర్యలింగవత్తయా స్వతః ప్రమాణ భూతా న్సర్వా నపి విధీ నంతఃకరణశుద్ధి ద్వారా స్వశేషతా మాపాదయ దన్యశేషత్వాభావాచ్చ నార్థవాదః. తస్మా దుభయవిలక్షణమేవ వేదాంత వాక్యం. ఏవం త్రివిధం బ్రాహ్మణం నిరూపితం ఏవం చ కర్మకాండబ్రహ్మకాండాత్మకో వేదః ధర్మార్థకామమోక్ష హేతుః. స చ ప్రయోగత్రయేణ యజ్ఞ నిర్వాహార్థమృగ్యజుస్సామభేదేన భిన్న. తత్ర

హౌత్ర ప్రయోగః ఋగ్వేదేన, అధ్వర్యుప్రయోగో యజుర్వేదేన, ఔద్గాత్ర ప్రయోగ స్సామవేదేన. బ్రాహ్మయాజమాన ప్రయోగౌ త్వత్రైవాంతర్భూతౌ- అథర్వ వేద స్తు యజ్ఞానుపయుక్తః. శాంతిక పౌష్టికాభిచారికాదికర్మ ప్రతిపాదకత్వే నాత్యంతవిలక్షణ ఏవ. ఏవం ప్రవచనభేదా త్ప్రతివేదం భిన్నా భూయస్య శ్శాఖాః. ఏవం చ కర్మకాండే వ్యాపారభేదేఽపి, సర్వాసాం వేద శాఖానా మేకరూపత్వ మేవ బ్రహ్మకాండ ఇతి. చతుర్ణాం వేదానాం ప్రయోజన భేదేన భేద ఉక్తః - అథాంగానా ముచ్యతే ఫలం. తత్ర శిక్షాయాః ఉదాత్తానుదాత్తస్వరిత హ్రస్వదీర్ఘప్లుతాది విశిష్ట స్వరవ్యంజనాత్మక వర్ణోచ్చారణవిశేష జ్ఞానం ప్రయోజనం. తదభావే మంత్రాణామనర్థఫలకత్వా దితి జ్ఞేయం. సాచ సామాన్యతః పంచఖండాత్మికా పాణినిశిష్యేణ కేనచిత్ప్రకాశితా. ప్రతివేదశాఖం చ భిన్నరూపాః ప్రాతిశాఖ్య సంజ్ఞితా అన్యైరేవ మునిభిః ప్రదర్శితాః. ఏవం వైదికపద సాధుత్వ జ్ఞానం వ్యాకరణ శాస్త్రస్య ప్రయోజనం. తచ్చాధ్యాయాష్టకాత్మకం మహేశ్వరప్రసాదేన భగవతా పాణిని నైవ ప్రకాశితం. తత్ర కాత్యాయనేన మునినా పాణినీయ సూత్రేషు వార్తికం విరచితం. తద్వార్తికోపరి భగవతా పతంజలినా మహాభాష్య మారచితం.

తదేత త్త్రిమునివ్యాకరణం వేదాంగం మాహేశ్వర మిత్యాఖ్యాయతే. కౌమారాది వ్యాకరణానితు న వేదాంగాని| కింతు లౌకిక ప్రయోగ మాత్రజ్ఞానార్థా నీత్యవగంతవ్యం.

ఏవం శిక్షావ్యాకరణాభ్యాం వర్ణోచ్చారణే పదసాధుత్వే చ జ్ఞాతే వైదికమంత్రపదానా మర్థజ్ఞానాకాంక్షాయాం తదర్థం భగవతా యాస్కేన త్రయోదశాధ్యాయాత్మకం నిరుక్తం రచితమ్.

అన్యథా "జర్భరీ తుర్ఫరీ తు" ఇత్యాదీనా మతిదురూహాణాం వైదికపదానా మర్థజ్ఞాన స్యాసంభావనీయ త్వాత్. తత్ర చ నామాఖ్యాతనిపాతోపసర్గ భేదేన చతుర్విధం పదజాతం నిరూప్య వైదిక మంత్రపదానా మర్థః ప్రదర్శితః - ఏవ మృఙ్మంత్రాణాం పాదబద్ధఛందోవిశేషవిశిష్టత్వాత్తదజ్ఞానే చ నిందాశ్రవణా త్తత్ప్రకాశనాయాష్టాధ్యాయాత్మికా ఛందో వివృతి ర్భగవతా పింగళేన విరచితా - తత్రాధ్యాయత్రయేణ గాయత్ర్యుష్ణిగనుష్టుబ్బృహతీపంక్తి స్త్రిష్టుబ్జగతీతి సప్త వైదిక చ్ఛందాంసి, అధ్యాయపంచకేన పురాణేతిహాసాదా వుపయోగీని లౌకిక ఛందాంసి చ నిరూపితాని-- వైదికకర్మాంగదర్శాది కాలజ్ఞానాయ జ్యోతిషం భగవతాఽఽదిత్యేన గర్గాదిభిశ్చ బహు విధం ప్రణీతం. ఏవం శాఖాంచరీయ గుణోపసంహారే వైదికానుష్ఠాన క్రమవిశేషజ్ఞానాయ కల్పసూత్రాణి - -తాని చ ప్రయోగ భేదా త్త్రివిధాని| తత్ర హౌత్ర ప్రయోగ ప్రతిపాదకాని అశ్వలాయన సాంఖ్యాయనాది ప్రణీతాని.

ఆధ్వర్యవప్రయోగప్రతిపాదకాని బోధాయనాపస్తంబ కాత్యాయనాది ప్రణీతాని, ఔద్గాత్ర ప్రయోగ ప్రతిపాదకాని లాట్యాయనద్రాహ్యాయణాదిభిః ప్రణీతాని| ఏవం నిరూపితం షణ్ణా మంగానాం ప్రయోజనభేదః---

అథ చతుర్ణా ముపాంగానాం ప్రయోజనం నిరూప్యతే. ప్రథమం తత్ర పురాణం సర్గ ప్రతిసర్గ వంశ మన్వంతర వంశానుచరిత ప్రతిపాదకం. ఇదమే వాస్మాక మనాది దేశచరిత్రం. ఆధునిక విజ్ఞాత దేశచరిత్ర మివ నైతత్, కింతు సృష్ట్యాది కల్పాంతచరిత్ర మత్ర లిఖితం. దేశచరిత్రలేఖనం సంగ్రహేణ లేఖనం వినా నాన్యథా సంభవతి. సవిమర్శదర్శనే పురాణానాం పురతో విదేశీయలిఖిత హిందూ దేశ చరిత్రాణి సర్వాణి నిష్ప్రయోజనా న్యేవ. భగవతా బాదరాయణేన కృతాని పురాణాని - తాని చ బ్రాహ్మం పాద్మం వైష్ణవం శైవం భాగవతం నారదీయం మార్కండేయ మాగ్నేయం భవిష్యం బ్రహ్మవైవర్తం లైంగం వారాహం స్కాందం వామనం కౌర్మం మాత్స్యం గారుడం

బ్రహ్మాండం చేత్యష్టాదశ. ఏవ ముపపురాణా న్యప్యష్టాదశ ద్రష్టవ్యాని. తాని చ సనత్కుమారపురాణం, నారసింహపురాణం, స్కాందపురాణం, శివధర్మపురాణం, దుర్వాసపురాణం, నారద పురాణం, కాపిల పురాణం, మానవ పురాణం, ఉశనస పురాణం, బ్రహ్మాండ పురాణం, వరుణ పురాణం, కాళీ పురాణం, వాసిష్ఠ పురాణం, లైంగ పురాణం, మాహేశ్వర పురాణం, సాంబపురాణం, సౌరపురాణం, పారాశరపురాణం చేత్యనేక ముని ప్రణీతాని సంతి - కిం చ, మారీచ భార్గవ పురాణేఽపి ద్వేచాన్యే స్తః. ఏవ మనేకథాఽన్యై రుపపురాణాని కృతా నీతి వేద్యమ్.

న్యాయః ఆన్వీక్షికీ పంచాధ్యాయీ గౌతమేన ప్రణీతా - ప్రమాణ ప్రమేయ సంశయ ప్రయోజన దృష్టాంత సిద్ధాం తావయవ తర్క నిర్ణయ వాద జల్ప వితండ హేత్వాభాస ఛల జాతి నిగ్రహస్థానాఖ్యానాం షోడశపదార్థానా ముద్దేశలక్షణపరీక్షాభి స్తత్వజ్ఞానం తత్ప్రయోజనం - ఏవం దశాధ్యాయం వైశేషిక శాస్త్రం కణాదేన ప్రణీతం. ద్రవ్యగుణ కర్మసామాన్య విశేషసమవాయానాం షణ్ణాం పదార్థానా మభావ సప్తమానాం సాధర్మ్యవైధర్మ్యాభ్యాం వ్యుత్పాదనం తస్య ప్రయోజనం - ఏతదపి న్యాయవదేనోక్తం - ఏవం మీమాంసాఽపి ద్వివిధా. కర్మమీమాంసా శారీరకమీమాంసాచ. తత్ర ద్వాదశాధ్యాయీ కర్మమీమాంసా. "అథాతో ధర్మజిజ్ఞాసా" ఇత్యాదిః భగవతా జైమినినా ప్రణీతా - తత్ర 1 ధర్మప్రకరణం 2 ధర్మభేదాభేదౌ 3 శేష శేషి భావః,4 క్రత్వర్థపురుషా భేదేన ప్రయుక్తివిశేషః, 5 శ్రుత్యర్థ పాఠనాదిక్రమభేదః 6 అధికారవిశేషః, 7 సామాన్యాతిదేశః, 8 విశేషాతి దేశః, 9 ఊహః,10 బాధః 11తంత్రం 12 ప్రసంగ శ్చేతిక్రమేణ ద్వాదశానా మధ్యాయానా మర్థాః - తథా సంకర్షణకాండ మపి అధ్యాయచతుష్టయాత్మకం జైమినినాప్రణీతం. తచ్చ దేవతాకాండ సంజ్ఞయా ప్రసిద్ధ మప్యుపాస నాఖ్య కర్మప్రతిపాదకత్వా త్కర్మమీమాంసాంతర్గత మేవ - శారీరకమీమాంసా విచార్యతే - తథా చతురధ్యాయీ శారీరక మీమాంసా "అథాతో బ్రహ్మజిజ్ఞాసా "ఇత్యాదిః భగవతా బాదరాయణేన విరచితా - తత్ర సర్వేషా మపి వేదాంత వాక్యానాం సాక్షా త్పరంపరయా వా ప్రత్యగభిన్నాద్వితీయే బ్రహ్మణి తాత్పర్య మితి సమన్వయః ప్రథమాధ్యాయేన ప్రదర్శితః. తత్ర చ ప్రథమేపాదే స్పష్టబ్రహ్మలింగయుక్తాని వాక్యాని విచారితాని. ద్వితీయే పాదే తు - అస్పష్టబ్రహ్మలింగయుక్తా న్యుపాస్య బ్రహ్మవిషయాణి. తృతీయ పాదే - స్పష్టబ్రహ్మ లింగయుక్తాని ప్రాయశో జ్ఞేయ బ్రహ్మవిషయాణి - ఏవం పాదత్రయేణ వాక్యవిచార స్సమాప్తః. చతుర్థపాదే తు ప్రధాన విషయత్వేన సందిహ్యమానా న్యవ్యక్తాజాదిపదాని చింతితాని - ఏవం వేదాంతానా మద్వయే బ్రహ్మణి సిద్ధే సమన్వయే తత్ర సంభావిస్మృతితర్కాదివిరోధ మాశంక్య తత్పరిహారః క్రియత ఇతి ద్వితీయాధ్యాయేన దర్శితః - తత్ర ప్రథమపాదే సాంఖ్య యోగకాణాదాదిస్మృతిభిః సాంఖ్యాదిప్రయుక్తై స్తర్కై శ్శబ్ద విరోధో వేదాంత సమన్వయస్య పరిహృతః - ద్వితీయ పాదే సాంఖ్యాదిమతానాం దుష్టత్వం ప్రతిపాదితం - తృతీయపాదే మహాభూతసృష్ట్యాది శ్రుతీనాం పరస్పరవిరోధః పూర్వభాగేన పరిహృతః - ఉత్తరభాగేన తు జీవవిషయాణాం - చతుర్థ పాదే ఇంద్రియవిషయశ్రుతీనాం విరోధపరిహారః - తృతీయాధ్యాయే సాధననిరూపణం - తత్ర ప్రథమపాదే జీవస్య పరలోకగమనేన వైరాగ్యం నిరూపితం. ద్వితీయపాదే - పూర్వభాగేన త్వంపదార్థ శ్శోధితః. ఉత్తరభాగేన తత్పదార్థః - తృతీయపాదే నిర్గుణే బ్రహ్మణి నానాశాఖాపఠితః పునరుక్తపదోపసంహారః కృతః - ప్రసంగాచ్చ సగుణవిద్యాసు శాఖాంతరీయ గుణోపసంహారా నుపసంహారౌ నిరూపితౌ. చతుర్థపాదే నిర్గుణ బ్రహ్మవిద్యాయా బహిరంగ సాధనా న్యాశ్రమ యజ్ఞాదీని, అంతరంగ సాధనాని శమదమనిదిధ్యాసనాదీని చ నిరూపితాని -

చతుర్థేఽధ్యాయే సగుణనిర్గుణవిద్యయోః ఫల విశేష నిర్ణయః కృతః - తత్ర ప్రథమపాదే - శ్రవణాద్యావృత్త్యా నిర్గుణం బ్రహ్మ, ఉపాసనావృత్త్యా సగుణం బ్రహ్మ వా సాక్షాత్కృత్య జీవతః

పాపపుణ్యాలేపలక్షణా జీవన్ముక్తి రభిహితా - ద్వితీయే పాదే - మ్రియమాణస్యోత్క్రాంతి ప్రకారశ్చింతితః - తృతీయపాదే సగుణ బ్రహ్మవిదో మృత స్యోత్తర మార్గోఽభిహితః - చతుర్థపాదే -పూర్వభాగేన నిర్గుణబ్రహ్మ విదో విదేహ కైవల్యప్రాప్తి రుక్తా - ఉత్తరభాగేన సగుణ బ్రహ్మవిదో బ్రహ్మలోకే స్థితి రుక్తేతి - ఇదమేవ సర్వశాస్త్రాణాం మూర్ధన్యం శాఖాంతరం. సర్వమస్యైవ శేషభూత మితీద మేవ ముముక్షుభి రాదరణీయ మితి రహస్యమ్.

వేదోపాంగేషు చతుర్థం ధర్మశాస్త్రం నిరూప్యతే - ధర్మశాస్త్రాణి మనుయాజవల్క్యయమాంగిరో వసిష్ఠదక్షసంవర్త శాతాతప పరాశర గౌతమ శంఖలిఖిత హారితాపస్తం బౌశనో వ్యాసకాత్యాయన బృహస్పతి దేవల నారద పైఠీనసి ప్రభృతిభిః కృతాని వర్ణాశ్రమ ధర్మవిశేషాణాం విభాగేన ప్రతిపాదితాని - ఏవం వ్యాసకృతం మహాభారతం; వాల్మీకికృతం చ రామాయణం ధర్మశాస్త్ర ఏవాంతర్భూతం స్వయ మితిహాసత్వేన ప్రసిద్ధం.

అథ వేదచతుష్టయస్య క్రమేణ చత్వార ఉపవేదా నిరూప్యంతే. తత్రాయుర్వేద స్యాష్టౌ స్థానాని భవంతి. 1 సూత్రం 2 శారీరం 3 ఐంద్రియం 4 చికిత్సా 5 నిదానం 6 విధానం 7 కల్పః 8 సిద్ధశ్చేతి. స చ బ్రహ్మప్రజాపత్యశ్వి ధన్వంతరీంద్ర భరద్వాజాత్రేయాగ్నివేశ్యాదిభి రుపదిష్ట శ్చరకేణ సంక్షిప్తః-తత్రైవ సుశ్రుతేన పంచస్థానాత్మకం ప్రస్థానాంతరం కృతం. ఏవం వాగ్భటాదిభిరపి బహుధేతి న శాస్త్రభేదః. కామశాస్త్ర మప్యాయుర్వేదాంతర్గత మేవ. సుశ్రుతేన వాజీకరణాఖ్య కామశాస్త్రాభిధానాత్. తత్ర పంచాధ్యాయాత్మకకామశాస్త్రం వాత్స్యాయనేన ప్రణీతం. విషయవైరాగ్య మేవ కామశాస్త్రస్య ప్రయోజనం. శాస్త్రోదితమార్గేణాపి విషయభోగే దుఃఖమాత్ర పర్యవసానాత్. చికిత్సా శాస్త్రస్య రోగ తన్నిదాన రోగనివృత్తి తత్సాధనజ్ఞానం ప్రయోజనం.

ఏవం ధనుర్వేదః పాదచతుష్టయాత్మకో విశ్వామిత్ర ప్రకాశితః - తత్ర ప్రథమః దీక్షాపాదః, ద్వితీయః సంగ్రహపాదః, తృతీయః సిద్ధిపాదః, చతుర్థః ప్రయోగపాదః. తత్ర ప్రథమపాదే ధనుర్లక్షణ మధికారి నిరూపణం చ కృతం - తత్ర ధనుశ్శబ్దశ్చాపే రూఢో ఽపి చతుర్విధాయుధ వాచీవర్త తే - తచ్చ చాతుర్విధ్యం - ముక్త మముక్తం ముక్తాముక్తం యంత్ర ముక్తం చ - తత్ర ముక్తం చక్రాది - అముక్తం ఖడ్గాది - ముక్తాముక్తం శల్యావాంతరభేదాది - యంత్రముక్తం శరాది - తత్ర ముక్తమస్త్ర మిత్యుచ్యతే - అముక్తం శస్త్ర మిత్యుచ్యతే- తదపి బ్రాహ్మవైష్ణవ పాశుపత ప్రాజాపత్యాగ్నేయాదిభేదా దనేకవిధమ్. ఏవం సాధిదైవతేషు సమంత్రేషు చతుర్విధాయుధేషు యేషా మధికారః? క్షత్రియకుమారాణాం తదనుయాయినాం చ. తే సర్వే చతుర్విధా. పదాతి రథగజతురగారూఢాః- దీక్షాభిషేక శకునమంగళకరణాదికం సర్వమపి ప్రథమపాదే నిరూపితమ్-ద్వితీయపాదే - సర్వేషాం శస్త్రవిశేషాణా మాచార్యస్య చ లక్షణపూర్వకం సంగ్రహణప్రకారో దర్శితః - తృతీయపాదే - గురుసంప్రదాయ సిద్ధానాం శస్త్రవిశేషాణాం పునఃపునరభ్యాసో మంత్ర దేవతా సిద్ధికారణ మపి నిరూపితం - చతుర్థపాదే - దేవతార్చనాదిభి స్సిద్ధానా మస్త్ర విశేషాణాం ప్రయోగః నిరూపితః - క్షత్రియాణాం స్వధర్మాచరణం యుద్ధం. దుష్టదస్యుచోరాదిభ్యః ప్రజాపాలనం చ ధనుర్వేదే ప్రయోజనం.

ఏవం గాంధర్వవేదశాస్త్రం భరతేన ప్రకాశితం -తత్ర నృత్త గీత వాద్య భేదేన బహువిధో ఽర్థః ప్రపంచితః. దేవతారాధన నిర్వికల్పకసమాధ్యాది సిద్ధిశ్చ గాంధర్వ వేదస్య ప్రయోజనం - ఏవ మర్థశాస్త్రం చ బహువిధం - నీతిశాస్త్రం, అశ్వశాస్త్రం, గజశాస్త్రం, శిల్పశాస్త్రం, సూపశాస్త్రం, *చతుష్షష్టి కలాశాస్త్రం చేతి. ఏషాం లోకసంగ్రహః ప్రయోజనం. ఏతా ఏవ త్రయీ శబ్దే నోచ్యంతే. సాంఖ్యాదీన్ప్రతి కించి దుచ్యతే-తథా సాంఖ్యశాస్త్రం కపిలేన భగవతా ప్రణీతమ్. తచ్చ త్రివిధదుఃఖాత్యంతనివృత్తి రత్యంతపురుషార్థః ఇత్యాది షడధ్యాయం. ప్రకృతి పురుష వివేకజ్ఞానం సాంఖ్యశాస్త్రస్య ప్రయోజనమ్.

(చతుష్షష్టికలాః శైవాగమేఉక్తాః 1 గీతం 2 వాద్యం 3 కవిత్వం 4 నాట్యం 5 ఆలేఖ్యం 6 విశేషకచ్ఛేద్యం 7తండుల కుసుమవికారాది 8 పుష్పాస్తరణం 9 దశన వసనాంగ రాగః 10 మణిభూమికా) కర్మ 11 శయనరచనం 12 ఉదకవాద్యం 13 ఉదకాఘాతః 14 చిత్రయోగః 15 మాల్యగ్రథనవికల్పః 16 శేఖరాపీడయోజనం 17 నేపథ్యయోగః 18 కర్ణపత్ర భంగః 19 గంధయుక్తిః 20 భూషణయోజన, 21 ఐంద్రజాలాని, 22 కౌచుమారయోగాః 23 హస్తలాఘవం, 24 విచిత్రశాకభక్ష్య వికారక్రియాః, 25 పానకరస రాగాసవ యోజనం, 26 సూచీవాయకర్మ, 27 సూత్రక్రీడా, 28 వీణాడమరుక వాద్యాని 29 ప్రహేళికా, 30 ప్రతిమాలా, 31 దుర్వాచకయోగ, 32 పుస్తకవాచనం, 33 నాటకాఖ్యాయికాదర్శనం, 34 కావ్య సమస్యాపూరణం 35 పట్టికావేత్రవానవికల్పాః, 36 తర్కుకర్మాణి 37 వాస్తువిద్యా, 38 రూపరత్నపరీక్షా, 39 రూప్యరత్నపరీక్షా, 40 ధాతువాదః, 41 మణిరాగజ్ఞానం, 42 ఆకార జ్ఞానం, 43 వృక్షాయుర్వేదయోగః 44మేషకుక్కుటయుద్ధవిధిః 45 శుకశారికాప్రలాపనం, 46 ఉత్సాదనం, 47 కేశమాజకౌశలం, 48 అక్షరముష్టికాకథనం, 49 మ్లేచ్ఛితకవికల్పాః 50 దేశభాషాజ్ఞానం, 51 పుష్పశకటికా నిర్మితిజ్ఞానం 52 యంత్రమాతృకాధారణమాతృకాసంవాచ్యం 53 మానస కావ్యక్రియావికల్పాః 54 అభిధానకోశః 55 ఛందోజ్ఞానం, 56 క్రియావికల్పాః 57 ఛలితకయోగాః, 58 వస్త్రగోపనాని, 59 ద్యూతవిశేషః, 60 ఆకర్షక్రీడా 61 బాలక్రీడనకాని, 62 వైనయికవిద్యాజ్ఞానం, 63 వైజయిక విద్యాజ్ఞానం, 64 వైతాళిక విద్యాజ్ఞానం, ఇతి ఏతత్సర్వ నానామునిభిఃప్రకాశితం తస్య సర్వ చ లౌకికాలౌకిక తత్తత్త్యోజనభేదో ద్రష్టవ్యః

*చతుష్షష్టి కళాశాస్త్రము-అనగా 64 కళలు శైవాగమములో చెప్పబడినవి. అవి యేవనగా- గీతము, వాద్యము, నృత్యము, నాట్యము, చిత్తరువు, తండులములతో పుష్పాకారముల నిర్మించుట, పుష్పాస్తరణము, అధరోష్ఠమునకు సుగంధద్రవ్యమును బూయుట, మణులచే నలంకారము, శయనరచనము, ఉదకవాద్యము, ఉదకాఘాతము, చిత్ర యోగము, పుష్పమాలికలను గ్రుచ్చుట- శిరోభూషణములను గూర్చుట, నేపథ్యయోగము, కర్ణపత్రరచన, గంధయుక్తి, అలంకారములను గూర్చుట, ఐంద్రజాలము, హస్తలాఘవము, విచిత్రశాకభక్ష్య వికార క్రియలు, పానకాసవాదియోజనము, కుట్టుపని, దారపుపని, వీణాడమరుక వాద్యము, పుస్తకవాచనము, కావ్యసమస్యాపూరణము, వాస్తు విద్య, రూపరత్న పరీక్ష, ధాతువాదము, మణిరాగజ్ఞానము, అకారజ్ఞానము, వృక్షాయుర్వేదజ్ఞానము, మేషకుక్కుట యుద్ధవిధి, శుకసారికా ప్రలాపనము, కేశమార్జనకౌశలము, అక్షర ముష్టి కాకథనము, దేశభాషాజ్ఞానము, పుష్పశకటికానిర్మాణము, మానసకావ్యక్రియా కల్పములు, అభిధానకోశము, ఛందోజ్ఞానము, క్రియావికల్పము, ఛలితకయోగము, వస్త్రగోపనము, ద్యూతవిశేషము, అకర్షక్రీడ, బాలక్రీడనకము, వైజయికవిద్యాజ్ఞానము, వైతాళిక విద్యాజ్ఞానము మొదలగునవి 64 కళలలో నున్నవి. ఈ కళల నన్నిటినిననేక మునులు రచించి ప్రకటించిరి. పై కళలన్నిటికిని లౌకికాలౌకిక తత్తత్త్యోజన భేదములు చూచుకొన దగినవి.

తథా యోగశాస్త్రం భగవతా పతంజలినా ప్రణీతమ్. అథయోగానుశాసనం. ఇత్యాదిపాద చతుష్టయాత్మకమ్. తత్ర ప్రథమే పాదే చిత్తవృత్తినిరోధాత్మకో యోగాభ్యాసో వైరాగ్యరూపం తత్సాధనం చ నిరూపితం| ద్వితీయపాదే విక్షిప్తచిత్తస్యాపి సమాధి సిద్ధ్యర్థం యమనియమాసన ప్రాణాయామప్రత్యాహార ధారణాధ్యానసమాధయోఽష్టాంగాని నిరూపితాని-తృతీయే పాదే యోగవిభూతయః. చతుర్థే పాదే కైవల్యమితి. తస్య చ విజాతీయప్రత్యయనిరోధద్వారేణ నిదిధ్యాసనసిద్ధిః ప్రయోజనం. తథా పశుపతిమతం

పాశుపతశాస్త్రం. భగవతా పశుపతినా పశుపాశవిమోక్షాయ "అథాతః పాశుపతయోగం వ్యాఖ్యాస్యామః " ఇత్యాదినా పంచాధ్యాయాత్మకం విరచితం. తత్రధ్యాయపంచకేనాపి కార్యరూపో జీవః పశుః ,కారణం పశుపతి రీశ్వరః, యోగః, పశుపతౌ చిత్తసమాధానం, విధిః, భస్మనాభిషవణస్నానాది ర్నిరూపితః. దుఃఖాంతసంజ్ఞకో మోక్షశ్చాస్య ప్రయోజనం. యత ఏవ కార్యకారణయోగ విధి దుఃఖాంతాః ఇత్యాఖ్యాయన్తే.

ఏవం వైష్ణవం రదాదిభిః కృతం పాంచరాత్రం. తత్ర వాసుదేవసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధా శ్చత్వారః పదార్థా నిరూపితాః. తత్ర భగవా న్వాసుదేవః పరమేశ్వరః సర్వకారణం తస్మా దుత్పద్యతే సంకర్షణాఖ్యో జీవః.తస్మాన్మనః ప్రద్యుమ్నః. తస్మా దనిరు ద్ధోఽహంకారః. సర్వేచైతే భగవతో వాసుదేవ స్యైవాంశభూతా స్తదభిన్నా ఏవేతి. తస్య వాసుదేవస్య మనోవాక్కాయ వృత్తిభి రారాధనం కృత్వా కృత కృత్యో భవతీత్యాది చ నిరూపితం. త దేవం దర్శితః ప్రస్థాన భేద స్సర్వేషామ్. సంక్షేపేణ త్రివిధ ఏవ ప్రస్థానభేదః. తత్ర, ఆరంభవాదః ఏకః, పరిణామవాదః ద్వితీయః, వివర్తవాద స్తృతీయః తార్కికాః మీమాంసకా శ్చారంభవాదినః, ఏతేషాం మతే పృథివ్యప్తేజోవాయు చతుర్విధపరమాణవః బ్రహ్మాండపర్యంతక జగన్నిర్మాణం కుర్వంతీతి, అసదేవ జగత్కారణమితి, ఈశ్వర స్తటస్థరూప స్సాక్షీచేతి, సత్వరజస్తమోగుణాత్మక ప్రధాన మేవ జగత్కారణ మితి, తదేవ మహదహంకారాది క్రమేణ జగద్రూపేణ పరిణమత ఇతి సృష్టి పూర్వం సూక్ష్మరూపేణ జగత్ప్రధానే లీనమితి, పశ్చాదభివ్యాప్తం భవేది చోచ్యతే

ద్వితీయే పరిణామవాదే సాంఖ్యయోగపాతంజల పాశుపతమతస్థాః వాదయం త్యేవం. ఈశ్వరపరిణామ ఏవ జగదితి వైష్ణవవాదః. స్వప్రకాశపరమానందాద్వితీయబ్రహ్మైవ స్వమాయయా మిథ్యాజగదాకారేణ భాసత ఇతి తృతీయ వివర్తవాదే వేదాంతినో వాదయంతి. ప్రస్థానకర్తౄణాం సర్వేషాం విబుధానాం పరమేశ్వర ఏవస్థితేఽపి తాత్పర్యే బహిర్విషయాసక్తచేతసాం జనానాం పరమపురుషార్థేప్రవేశ స్సులభసాధ్యో భవేదితి మత్వా తే రుచిభేదా ననుసృత్య ప్రస్థాన భేదా న్వ్యరచయన్నతో యేనకేనాపి మార్గేణ పరమేశ్వరానుగ్రహం సంపాదయితుం జనా యతేర న్నయమేవ మహర్ష్యాశయ ఇత్యల మతివి స్తరేణ.

* పదునాలుగువిద్యల స్వరూపము.

(మన దేశమునందలి సమస్త శాస్త్రములకు పరతత్త్వమునందే తాత్పర్యమని చూపుటకు నాయా శాస్త్రముల స్వరూపము సంగ్రహముగ నిట వ్రాయబడుచున్నది.)

ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వవేదములని వేదములు నాలుగు. శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అని వేదాంగము లారు. పురాణము, న్యాయము, మీమాంస, ధర్మశాస్త్రము అని వేదోపాంగములు నాలుగు. (పైవన్నియు గలియఁ బదునాలుగు విద్యలయ్యెనని తెలియదగును) మీమాంస యన పూర్వోత్తర మీమాంసలు రెండును చేరును. (ఉత్తరమీమాంస యన వేదాంతశాస్త్రము.) మహాభారతము, రామాయణము, సాంఖ్యశాస్త్రము, యోగశాస్త్రము, పాశుపతము, వైష్ణవము మొదలగునవి భిన్న భిన్న మార్గములఁ బురుషార్థసాధకము లగుటచే ధర్మ శాస్త్రమం దంతర్భావము లని తెలియవలయును. ఇట్లు వేదములు 4 వేదాంగములు 6 వేదోపాంగములు 4 కలియఁ బదునాలుగు విద్యలయ్యెనని యాజ్ఞవల్క్యమహర్షియును జెప్పియున్నాడు. ఈ పదునాలుగును ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వవేదము, అర్థ శాస్త్రము, అను నాలుగుపవేదములతో గలియ

పదునెనిమిది విద్య లగును. అష్టాదశ విద్యలను వ్యవహారమున కిదియే బీజము. సమస్తాస్తికులకును నివియే శాస్త్రప్రస్థానములు. ఇంక కొన్ని యున్న వని తలచినను నవికూడ వీనిలో నంతర్భావములే. నాస్తికులకు మాత్రము ప్రస్థానాంతరములు కలవు. అవి యీ ప్రస్థానములయం దంతర్భావము నొందవు. కాన నవి వేరుగ లెక్కించవలయును. అవియేవన-

మాధ్యమికులకు-శూన్యవాదమను ప్రస్థానమొకటి. యోగాచారులకు క్షణికవిజ్ఞానమాత్రవాదమను ప్రస్థానము. సౌత్రాంతికులకు- జ్ఞానాకారానుమేయక్షణిక బాహ్యార్థవాదము. వైభాషికులకు- ప్రత్యక్షస్థల క్షణక్షణిక బాహ్యార్థవాదము. ఇట్లు సౌగతులకు ప్రస్థానములు నాలుగు. ఇవిగాక చార్వాకులకు-దేహాత్మవాద మొక ప్రస్థానము,దిగంబరులకు-దేహాతిరిక్త దేహపరిమాణాత్మవాద మొక ప్రస్థానము; అన్నియు గలిసి నాస్తికప్రస్థానము లారు. వీని స్వరూప మిచ్చట గ్రంథవిస్తర భీతిచే వివరింప బడక పోవుటయే కాదు. అవి వేదబాహ్యము లగుటచే మ్లేచ్ఛాది ప్రస్థానములవలె భారతీయులకు సాక్షాత్తుగ గాని, పరంపరగాఁగాని పురుషార్థసాధకములు కావు గనుకను నిచ్చట నవి వివరింపబడుట లేదు. ఆస్తిక ప్రస్థానము లగు వేదాదుల స్వరూపము గూర్చి మాత్ర మొకింత ప్రస్తావించుట యనవసరము కాదని సంగ్రహముగ వానిస్వరూపము, తత్స్వరూప భేద హేతువగు ప్రయోజన భేదము నిట వివరింపబడుచున్నవి. (వేదమనగా నేమియన) ధర్మబ్రహ్మప్రతిపాదకమై యపౌరుషేయ మగు స్వతః ప్రమాణవాక్యము వేదము (అనగా యజ్ఞయాగాదిరూప మగు కర్మను, పరమాత్మతత్త్వరూపమగు బ్రహ్మను దెలియ జేయుచు ప్రత్యక్షానుమానాదుల కనవగమ్యమై యిష్టప్రాప్త్యనిష్టపరిహార మగు నుపాయమును దెలియజేయునది వేదమని ఫలితార్థము) ఆ వేదము మంత్రమనియు, బ్రాహ్మణ మనియు రెండు విధములు. ఆపస్తంబులు నిటులనే చెప్పిరి. అనుష్ఠాన ద్రవ్యదేవతా ప్రకాశములగు వాక్యములు మంత్రములు.ఆ మంత్రములు ఋగ్యజుస్సామభేదముచే మూడువిధములు. పాదబద్ధములై గాయత్ర్యాది ఛందస్సులతోఁ గూడి యుండునవి ఋక్కులు. అవియే గీతి శిష్టము లయినపుడు సామము లనబడును. ఈ రెండును గాక గద్యాత్మకములై యుండునవి యజుర్మంత్రములు.

బ్రాహ్మణము మూడు విధములు. విధి, అర్థ వాదము, అర్థవాద శేషమని. శబ్దభావనయే విధి యని భాట్టు లనియెదరు. నియోగమే విధి యని ప్రాభాకరు లందురు. ఇష్టసాధనతయే విధియని తార్కికు లందురు. ఉత్పత్తివిధి, అధికార విధి, వినియోగవిధి, ప్రయోగవిధి యని విధులు నాలుగు విధములు. కర్మదేవతా స్వరూపములను బోధించు విధి యుత్పత్తివిధి. యాగాదుల ఫలసంబంధమును బోధించునది యధికారవిధి, అంగసంబంధమును బోధించునది వినియోగవిధి. అంగమైన యాగమును, ప్రధానయాగముతో నైక్యమును బోధించు పూర్వోక్త త్రివిధవిధి మేళనరూప మగు విధి ప్రయోగ విధి. అది శ్రౌత మని కొందరును, కల్పసంబంధ మని. మరికొందరు చెప్పెదరు. (కర్మస్వరూపము ద్వివిధము. గుణకర్మ, అర్థకర్మ యని. ఉత్పత్తి, ఆప్తి, వికృతి, సంస్కృతి యను భేదములచే గుణకర్మ నాలుగు విధములు.అదివర కెరుగబడని యగ్న్యాదులను బుట్టించునది యుత్పత్తికర్మ)

అదివర కెరుగబడి నప్పటికని యాగమునం దది యుపయోగించుకొనుట యాప్తికర్మ. వ్రీహులను (ధాన్యమును) దంచుట, ఆజ్యవిలాపనము మొదలగు కర్మ వికృతికర్మ. వ్రీహులను ప్రోక్షించుట మొదలగునది సంస్కారకర్మ. ఈ నాలుగు విధములగు గుణకర్మయు, అంగకర్మయే. అర్థకర్మ ప్రధాన మనియు. అంగమనియు ద్వివిధము. అన్యార్థమంగము, అన్యార్థము కానిది ప్రధానము. అంగము సన్నిపత్యోపకారక మనియు, ఆరాదుపకారక మనియు రెండు విధములు. వానిలో ప్రధాన స్వరూపమును నిర్వహించునది మొదటిది, రెండవది ప్రయాజాదులు. ఇట్లు సంపూర్ణాంగములతో

గూడియుండు యాగము ప్రకృతి యాగ మనబడును. వికలాంగములు గలది వికృతియాగము. ఈ రెండును గానిది దర్వీహోమము. ఇట్లు విధిభాగము నిరూపింపబడినది. ఇక నర్థవాదమును గూర్చి చెప్పబడుచున్నది. విధియందు జెప్పబడిన యాగములను గూర్చి ప్రాశస్త్యమునుగాని, నిందను గాని చెప్పు విధిశేషవాక్యమే యర్థవాదము. ఇది మూడు విధముల నుండును. గుణవాదము, అనువాదము, భూతార్థవాదము. ప్రమాణాంతరములచే నొక విధముగఁ దెలియబడు వస్తువును మఱియొక విధముగ బోధించు వాక్యము గుణవాదము. ("ఆదిత్యుడే యూపము" అను మొదలగు వాక్యములని తెలియదగును) ప్రమాణాంతరములచేఁ దెలియబడు వస్తువు నదే విధముగ బోధించు వాక్యము అనువాద మనబడును. ("అగ్ని మంచుకు మందు" అను మొదలగు వాక్యములు) ప్రమాణాంతరములకు విరోధముగాని వృత్తములను దెలుపు వాక్యములు భూతార్థవాదములు (ఇంద్రుడు వృత్రాసురుని జంప వజ్రాయుధమును ధరించెను అను మొదలగు వాక్యములు). ఈ మూడు విధములగు నర్థవాదములకు విధి వాక్యముల స్తుతించుట సమానమే యయినను భూతార్థవాదములకు స్వార్థమునందుగూడ ప్రామాణ్య మున్నది.

ఏలనన, నివి గుణవాదములవలెఁ దెలిసిన విషయములకు విరోధముగ జెప్పక, అనువాదములవలెఁ దెలిసిన విషయములను జెప్పక, కేవల వృత్తములను జెప్పుచు విధివాక్యములను స్తుతి రూపమున బలపరచును. ఇట్లు అర్థవాద భాగము నిరూపింపబడినది.

విధ్యర్థవాదములు రెండింటికి విలక్షణ మయినది వేదాంత వాక్యము. అయ్యది యజ్ఞాతవ్యాపకత్వ బోధక వాక్యమయినను అనుష్ఠానబోధక వాక్యము కాకపోవుటచే విధి కాదు. ఈ వేదాంత వాక్యము స్వతంత్రపురుషార్థ మగు పరమానంద జ్ఞానాత్మక బ్రహ్మప్రాప్తిరూప స్వార్థమునం దుపక్రమోపసంహారాది షడ్విధ తాత్పర్య నిర్ణయము గలది గాన స్వతః ప్రమాణమై యొప్పుచున్న వేదమునందు గల విధుల నన్నిటిని నంతఃకరణశుద్ధిద్వారా తనకు శేషము లగునట్లు చేసికొనుచున్నదియై యితర శేషము కానందున నర్థవాదము కాదు. కాన నుభయ విలక్షణమే వేదాంత వాక్యము. ఇట్లు మూడు విధముల బ్రాహ్మణము నిరూపింపబడెను. ఇవ్విధముగ కర్మకాండ బ్రహ్మకాండాత్మక మగు వేదము, ధర్మార్థ కామ మోక్ష హేతు వని తెలియుచున్నది-కర్మకాండాత్మక మగు వేద భాగము యజ్ఞనిర్వాహముకొరకు ప్రయోగభేదముచే ఋగ్యజుస్సామవేదములుగ విభాగము గని యున్నది. ఇందు హౌత్ర ప్రయోగము ఋగ్వేదముచేతను, అధ్వర్యుప్రయోగము యజుర్వేదముచేతను, ఔద్గాత్ర ప్రయోగము సామవేదముచేతను జరుపబడుచున్నది. బ్రహ్మ యజమాన ప్రయోగములు యజుర్వేదమునందే కలవు. అథర్వవేదము యాగములతో సంబంధింపక శాంతిక పౌష్టిక అభిచారాది కర్మలయం దుపయోగింపబడు చుండుటచే విలక్షణముగ నున్నది. విపులముగ నుండుటచే వేదమంతయు నొక్కనిచే నధ్యయనము జేయ నవకాశము లేక ప్రవచనభేదముచే భిన్న భిన్న శాఖలు గలదిగ నేర్పబడెను.

ఇవ్విధముగ కర్మకాండ వ్యాపారముభేదముచే ననేక రూపములుగ నున్నను శాఖ లన్నిటియందలి బ్రహ్మకాండ మొక్కటియే ప్రయోజనము గలది. ఆ ప్రయోజన మేమనగా పరమానందజ్ఞానాత్మక బ్రహ్మబోధయే యని తెలియదగును. ఇట్లు నాలుగువేదములకు ప్రయోజనభేదముచే భేదము చెప్పబడెను. ఇక వేదాంగముల స్వరూపము చెప్పబడుచున్నది. వేదాంగములలో మొదటిది శిక్ష. దీనివలన ఉదాత్తానుదాత్త స్వరిత హ్రస్వ దీర్ఘ ప్లుతాది విశిష్ట స్వరవ్యంజనాది వర్ణోచ్చారణాది క్రమము తెలియక యనర్థము వాటిల్లును. అన్నివేదములకు నుపయోగపడు సామాన్యశిక్ష అయిదు ఖండములుగ పాణిని శిష్యునిచే ప్రకాశిత మయ్యెను. ప్రతి వేదమునకు నుపయోగించెడు శిక్ష ప్రాతిశాఖ్య రూపమగు శిక్ష యితర మునులచేఁ బ్రదర్శింపబడెను. ఇట్లే వైదికపద సాధుత్వజ్ఞానము వ్యాకరణశాస్త్రముయొక్క

ప్రయోజనము. మహేశ్వరానుగ్రహమున భగవత్పాణిన్యాచార్యులచే నెనిమిది యధ్యాయములు గల వ్యాకరణము మొదటిది రచింపబడెను. పాణినీయ సూత్రములగు కాత్యాయనమునిచే వార్తికము రచింపబడియె. ఈ వార్తికమునకు పతంజలి మహాముని భాష్యమును రచించెను. ఈ ముగ్గురు మునులచేఁ బ్రకటిత మగు వ్యాకరణమే వేదాంగవ్యాకరణ మనియు మాహేశ్వర మనియు వ్యవహరింపబడును. శిక్షావ్యాకరణములచేఁ బైవిధమున గ్రమముగ వర్ణోచ్చారణ పదసాధుత్వ జ్ఞానములు గలుగగా, వైదికపద మంత్రార్థజ్ఞాన మెట్లు కలుగు నని విచారించి, తదర్థమై యాస్కమహామునిచే పదుమూడధ్యాయములు గల నిరుక్తము రచించబడెను. యాస్కనిఘంటువు లేక వైదిక శబ్దముల యర్థము తెలియుట దుర్లభము. యాస్కనిఘంటువులో నామము, ఆఖ్యాతము, నిపాతము, ఉపసర్గ అను నాలుగు భేదములు గల పదముల నిరూపించి యా పదముల యర్థము ప్రదర్శింపబడినది. ఋక్కులు ఛందోవిశిష్టములని పైనఁ దెలుపబడినది. ఋక్కులకు ఛందస్సు తెలియనిచో ననుష్ఠానమునందు చిక్కు గలదు. కానఁ దత్ప్రయోజనమునకై ఛందస్సు నెనిమిది యధ్యాయములు గల ఛందశ్శాస్త్రము పింగళ మహామునిచే రచింపబడెను. (అలౌకిక ఛందస్సులను గూర్చి మూడధ్యాయముల గ్రంథము లౌకికఛందస్సులను గూర్చి యయిదధ్యాయముల గ్రంథము, రచింపబడియెనని తెలియదగును.)

(ఆ శాస్త్రము నందు మొదటి మూడధ్యాయములలో గాయత్రీ ఛందస్సు, ఉష్ణిక్ఛందస్సు, అనుష్టుప్ఛందస్సు, బృహతీ ఛందస్సు. పఙ్క్తిచ్ఛందస్సు, త్రిష్టుప్ఛందస్సు, జగతీ ఛందస్సు- అని యేడు వైదిక ఛందస్సులు నిరూపింపబడినవి.)

వైదిక కర్మలే యేవి, యెప్పు డాచరించ దగినవి - తెలుపుటకు జ్యోతిష శాస్త్రము సూర్యునిచేతను, గర్గాది మునులచేతను రచింపబడినది. వైదిక కర్మానుష్ఠాన క్రమమును బోధించుటకు కల్పసూత్రములు వ్రాయబడినవి. ప్రయోగభేదముచే నని మూడు విధములు. ఆశ్వలాయన సాంఖ్యాయనాది మహామునులచే రచింపబడిన కల్ప సూత్రములు హౌత్ర ప్రయోగమును ప్రతిపాదించును. బోధాయనాపస్తంబ కాత్యాయనాది మహర్షుల సూత్రములు అధ్వర్యు ప్రయోగమును బోధించును. లాట్యాయన ద్రాహ్యాయణాదులచే రచింపబడిన కల్పసూత్రములు ఔద్గాత్ర ప్రయోగమును దెలుపును. ఇవ్విధముగ వేదాంగము లారింటియొక్క ప్రయోజనము తెలుపబడినది.

ఇక వేదోపాంగముల ప్రయోజనము తెలుపబడు చున్నది. వేదోపాంగములు నాలుగిటిలో మొదటిది పురాణము. ఇది సర్గ ప్రతిసర్గ వంశ మన్వంతర వంశానుచరితములను దెలుపును. ఇదియే మన దేశమున కనాదికాల ప్రభృతిగల దేశ చరిత్రము. నవీనులకు దెలిసిన దేశచరిత్రలవలె గాక యిందు సృష్ట్యాదినుండి కల్పాంతము వరకు నుండు చరిత్రము వ్రాయబడి యున్నది. అనేక కోట్ల సంవత్సరముల చరిత్రము వ్రాయునపుడు సంక్షేపముగ వ్రాయక తప్పదు. సవిమర్శముగ జూచినచోఁ బురాణముల యెదుట విదేశీయులు వ్రాసిన" హిందూదేశ" చరిత్ర లన్నియు నిష్ప్రయోజనము లని స్పష్టముగ దెలియగలదు. పురాణము లన్నియు పూజ్యులగు వ్యాస మహర్షిచే వ్రాయబడినవి. అవి పదునెనిమిదియై యున్నవి.

1 బ్రహ్మపురాణము, 2 పద్మపురాణము, 3 విష్ణుపురాణము, 4 శివపురాణము, 5 భాగవతము, 6 నారద పురాణము, 7 మార్కండేయపురాణము, 8 అగ్నిపురాణము, 9 భవిష్యపురాణము, 10 బ్రహ్మవైవర్త పురాణము, 11 లింగ పురాణము, 12 వరాహపురాణము, 13 స్కాంద పురాణము, 14 వామనపురాణము, 15 కూర్మపురాణము, 16 మత్స్యపురాణము, 17 గరుడపురాణము, 18 బ్రహ్మాండపురాణము - ఇక పదునెనిమిది యుపపురాణములు గలవు. 1 సనత్కుమారపురాణము, 2

నారసింహ పురాణము, 3 స్కాంద పురాణము, 4 శివధర్మ పురాణము, 5 దుర్వాస పురాణము, 6 నారద పురాణము, 7 కాపిల పురాణము, 8 మానవ పురాణము, 9 ఉశనస పురాణము, 10 బ్రహ్మాండపురాణము, 11 వరుణపురాణము, 12 కాళీపురాణము, 13 వాసిష్ఠపురాణము, 14 లైంగపురాణము, 15 మహేశ్వరపురాణము, 16 సాంబపురాణము, 17 సౌరపురాణము, 18 పారాశరపురాణములు గలవు. మారీచ భార్గవ పురాణములని మరి రెండు పురాణములుగూడ గలవు - ఇట్లనేక ప్రకారములుగ ననేక ఋషులచే రచింపబడినవి యని యుపపురాణములను దెలియవలయును. వేదోపాంగములు నాల్గిటిలో మొదటి పురాణవిషయ మింతవరకు జెప్పబడినది. రెండవది యగు న్యాయమును గూర్చి చెప్పబడుచున్నది. న్యాయమనియు, అన్వీక్షకియనియు బిలువబడు న్యాయ శాస్త్రము గౌతమ మహర్షిచే పంచాధ్యాయసహితముగ రచింపబడినది. ఆ శాస్త్రములో ప్రపంచమంతటిని ప్రమాణము, ప్రమేయము, సంశయము, ప్రయోజనము, దృష్టాంతము, సిద్ధాంతము, అవయవము, తర్కము, నిర్ణయము మొదలగు పదునారు పదార్థములుగ విభజించబడినది. పదార్థములను పరీక్షించి యుక్తిచే తత్త్వజ్ఞానమును సంపాదించుటయే యీ శాస్త్రము యొక్క ప్రయోజనము. ఇట్లే ప్రపంచమును ద్రవ్యగుణ కర్మ సామాన్యవిశేష సమవాయాభావములనియెడి సప్తపదార్థములుగ విభజించి పదియధ్యాయములతో గూడిన వైశేషికమను తర్కశాస్త్రము కణాదమునిచే రచింపబడినది. ఇదియు న్యాయ మనియే పిలువబడు చున్నది.

మీమాంసాశాస్త్రము కర్మమీమాంస యనియు, శారీరక మీమాంస యనియు రెండు విధములు. పంద్రెండధ్యాయములు గల కర్మ మీ మాంసాశాస్త్రము పూజ్యులగు జైమిన్యాచార్య మహర్షిచే రచియింపబడినది. ఇందు 1 ధర్మ ప్రమాణము, 2 ధర్మభేదాభేదములు, 3 శేషశేషిభావము, 4 ప్రయుక్తి విశేషము, 5 శ్రుత్యర్థ పఠనాదులచే క్రమభేదము, 6 అధికారవిశేషము, 7 సామాన్యాతిదేశము, 8 విశేషాతిదేశము, 9 ఊహ, 10 బాధ, 11 తంత్రము, 12 ప్రసంగము అను బ్రండెండధ్యాయములు గలవు. నాలుగధ్యాయములు గల సంకర్షణ కాండమను శాస్త్రముగూడ జైమిన్యాచార్యులు రచించినదే యయియున్నది. ఇందుపాసనవిషయము చెప్పబడియుండుటచే నదియు కర్మమీమాంస యందే యంతర్గత మని యూహించవలసి యున్నది. ఇక శారీరక మీమాంసావిషయము విచారింపబడుచున్నది. (శారీరక మీమాంస యనగా వేదాంత శాస్త్రమను సూత్రభాష్యము) జీవబ్రహ్మైకత్వబోధకమై నాలుగధ్యాయములుగల యీ శారీరక మీమాంసా శాస్త్రము పూజ్యులగు వ్యాస మహర్షిచే రచింపబడెను. సమస్త వేదాంత వాక్యములకు సాక్షాత్తుగ గాని, పరంపరగ గాని ప్రత్యగభిన్నాద్వితీయ బ్రహ్మమునందే తాత్పర్య మనియెడు సమన్వయము ప్రథమాధ్యాయమున జెప్పబడినది. ఇందలి ప్రథమ పాదమునందు స్పష్టబ్రహ్మలింగ వాక్యములు, ద్వితీయ పాదము నందు అస్పష్ట బ్రహ్మలింగ వాక్యములు (ఉపాస్యబ్రహ్మవిషయములు), తృతీయ పాదమునందు స్పష్టబ్రహ్మలింగములతో గూడిన జ్ఞేయ బ్రహ్మవిషయములు, నవ్యక్తాజాదిపదములు విచారించబడినవి. ఇట్లు వేదాంతములకు అద్వితీయబ్రహ్మమునందు సమన్వయము సిద్ధింపగా నందు స్మృతితర్కాది విరోధము కలుగు నను నాశంక రాగా తత్పరిహారము రెండవయధ్యాయమున చెప్పబడెను.

రెండవ యధ్యాయ ప్రథమపాదమునందు వేదాంత సమన్వయమునకు సాంఖ్యయోగాది మతముల వారిచే జెప్పబడు యుక్తులతో విరోధము, తత్తత్ స్మృతి విరోధమును పరిహరింపబడినవి. ద్వితీయ పాదమునందు సాంఖ్యాది మతములయందు దోషములు నిరూపించబడినవి. తృతీయ పాదమునందు పూర్వభాగమున మహాభూతాది సృష్టినిగూర్చి జెప్పెడు శ్రుతివాక్యముల పరస్పరవిరోధము

పరిహరించఁబడినది. నాలుగవ పాదమున ఇంద్రియ విషయక శ్రుతివాక్యముల విరోధము పరిహరించ బడినది మూడవ యధ్యాయమున సాధనములు నిరూపించబడినవి. ఇందలి మొదటి పాదమున జీవుని పరలోకగమనాగమన నిరూపణముచే వైరాగ్యము బోధింపబడినది. ద్వితీయపాదములో త్వం పదార్థ తత్ పదార్థములు శోధింపబడినవి. మూడవ పాదమునందు నిర్గుణబ్రహ్మ విషయమైన శాఖాంతరపఠిత పునరుక్తపదోపసంహారము చేయబడినది. (ప్రసంగవశమున సగుణబ్రహ్మ విషయమున శాఖాంతరపఠితగుణోప సంహారము చేయబడినదియని తెలియవలయు.) నాలుగవ పాదమున నిర్గుణబ్రహ్మవిద్యకు బహిరంగ సాధనములగు నాశ్రమ యజ్ఞాదులును అంతరంగ సాధనములగు శమదమాదులును శ్రవణనిదిధ్యాసనాదులును నిరూపింపబడినవి.

నాలుగవ యధ్యాయమున, సగుణనిర్గుణవిద్యలయొక్క ఫలములు నిర్ణయించబడినవి. అందు మొదటిపాదమున శ్రవణాద్యావృత్తిచే, నిర్గుణబ్రహ్మసాక్షాత్కారమును ఉపాసనావృత్తిచే సగుణ బ్రహ్మ సాక్షాత్కారము నొందిన వానికి పాపపుణ్య రహితత్వరూపమగు జీవన్ముక్త్యవస్థ విశదీకరింపబడినది. రెండవ పాదమున, మరణించువాని యుత్క్రాంతి ప్రకారము వివరింపబడినది. మూడవపాదమునందు సగుణ బ్రహ్మవేత్తకు మరణానంతరమున గలుగు మార్గము నిరూపింపబడినది. నాలుగవ పాదమునందు పూర్వభాగమున నిర్గుణబ్రహ్మవేత్తకు కైవల్యప్రాప్తియు, నుత్తర భాగమున సగుణ బ్రహ్మవేత్తకు బ్రహ్మలోక స్థితియు జెప్పబడెను. ఈ యుత్తరమీమాంసాశాస్త్రమే సర్వశాస్త్రములకు శిరోమకుటమని చెప్పదగియున్నది. మిగతా శాస్త్రము లన్నియు దీనికి లొంగియున్నవి యని వేరుగ చెప్పనక్కర లేదు. అందుచేతనే ముముక్షువు లందరును ఈ శాస్త్రమునే యనేక విధముల నాదరించ వలయునని రహస్యము.

వేదోపాంగముల నాల్గింటిలో పురాణము, న్యాయము, మీమాంస యను మూడుపాంగములను జెప్పడమయ్యెను. వేదమునకు నాలుగవ యుపాంగము ధర్మశాస్త్రము. ఇవి మను యాజ్ఞవల్క్య, విష్ణు, యమ, అంగిర, వసిష్ఠ, దక్ష, సంవర్త, శాతాతప, పరాశర, గౌతమ, శంఖ, లిఖిత, హారిత, ఆపస్తంబ, ఉశన, వ్యాస, కాత్యాయన, బృహస్పతి, దేవల, నారద, పైఠీనసిలు మొదలగు వారిచే వ్రాయబడి స్మృతుల రూపమున బరగుచున్నవి. వర్ణాశ్రమ ధర్మములిందు చర్చింపబడినవి. వ్యాసకృతమగు మహాభారతమును వాల్మీకి కృతమగు రామాయణమును, ధర్మ శాస్త్రము నందే యంతర్భావములు. నాలుగు వేదములకును ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వము, అర్థశాస్త్రము, అను నాలుగుపవేదములు గలవని యిదివరకే తెలిపియుంటిని. అందు ఆయుర్వేదమున కెనిమిది స్థానములు గలవు. 1 సూత్రము 2 శారీరము, 3 ఇంద్రియము, 4 చికిత్స, 5 నిదానము, 6 విధానము, 7 కల్పము, 8 సిద్ధి అని ఎనిమిదిస్థానములు. ఈ యాయుర్వేదము బ్రహ్మ, ప్రజాపతి, అశ్వినీ దేవతలు, ధన్వంతరి, ఇంద్రుడు, భరద్వాజుడు, ఆత్రేయులు, అగ్నివేశ్యులు మొదలగు వారచే నుపదేశింప బడినదియై చరక మహామునిచే సంగ్రహింపబడినది. పంచస్థానాత్మకమగు ప్రస్థానాంతరము సుశ్రుతునిచే వ్రాయబడినది. వాగ్భటాదులుకూడ నీ విషయమునే వేరువేరు విధములుగ రచించిరి. అంత మాత్రముచే శాస్త్రభేదము గాక యంతయు సమన్వితమై యొప్పియున్నది. కామశాస్త్ర మాయుర్వేదము నందలి భాగమయి యున్నది. సుశ్రుతుడు వాజీకరణరూపమగు కామశాస్త్రమును జెప్పియుండెను. విషయవైరాగ్యమే కామశాస్త్రముయొక్క ప్రయోజనమై యున్నది. శాస్త్రబోధితమార్గమున నయినను విషయ భోగమునందు దుఃఖమే ఫలముగాని సుఖము గాదని తెలుపుటకు కామశాస్త్రము ప్రవర్తించుచున్నది.

ఆయుర్వేదమునకు రోగ తన్నిదాన రోగనివృత్తి తత్సాధన జ్ఞానము ప్రయోజనము. ధనుర్వేదము విశ్వామిత్ర మహర్షిచే రచియింపబడినది. అందు నాలుగు పాదములు గలవు. 1 దీక్షాపాదము 2 సంగ్రహపాదము. 3 సిద్ధిపాదము, 4 ప్రయోగపాదము. మొదటి పాదమున ధనుర్లక్షణము అధికారినిరూపణము చెప్పబడినది. ధనుశ్శబ్దము రూఢ్యర్థముచే దనువని యర్థ మిచ్చునదియైనను ఇందలి ధనుశ్శబ్దము ఆయుధమని యర్థము నిచ్చుట కుపయోగింప బడినట్లు తెలియదగియున్నది. ముక్తము. అముక్తము ముక్తాముక్తము, యంత్రముక్తము- అని యాయుధములు నాలుగు విధములు. ముక్తము చక్రాదులు. అముక్తము ఖడ్గాదులు, ముక్తాముక్తము శల్యాదులు, యంత్ర ముక్తము, బాణాదులు ముక్తముగా వస్త్రమనియు, అముక్తమనగా శస్త్రమనియు సామాన్య వ్యవహారము.

అస్త్రములు బ్రహ్మ, వైష్ణవ, పాశుపత, ప్రజాపతి, ఆగ్నేయాది భేదములచే బహువిధములుగా నున్నవి. ఇవ్విధముగ నధిదేవతలతో గూడి సమంత్రకములగు నాయుధములయందెవరి కధికార ముండునో వారలుకూడ పదాతులని, రథికులని, గజారూఢులని, యశ్వారూఢులని నాలుగు విధములుగ నున్నారు.

సమంత్రకముగ నీచతుర్విధాయుధములతో బనిచేయుటకు క్షత్రియ కుమారులకు సంపూర్ణాధికారము కలదు. దీక్షాభిషేకాదులు ప్రథమ పాదమునందుఁ జెప్పబడినవి. ద్వితీయపాదమునందు శస్త్ర విశేష లక్షణము ఆచార్య లక్షణము సంగ్రహణ ప్రకారము నిరూపించబడినవి. గురు సంప్రదాయ సిద్ధములగు వివిధాస్త్ర శస్త్రాభ్యాసము మంత్ర దేవతా సిద్ధికారణము మూడవ పాదమునందు జెప్పబడినది. సిద్ధాస్త్రములనుఁ బ్రయోగించు విధానము నాలుగవ పాదమున బోధించబడినది. క్షత్రియులకు స్వధర్మమగు యుద్ధాచరణాదులచే దుష్టులవలన ప్రజలను రక్షించుచు ధర్మముగ పరిపాలనము చేయుట నేర్పుటయే ధనుర్వేదము యొక్క ప్రయోజనము.

మూడవ వేదోపాంగ మయిన గాంధర్వవేదము భరతమునిచే రచింపబడినది. ఈ శాస్త్రము గీత వాద్య నృత్తాది విశేషముల దెలుపుచు దేవతారాధనలయందుపయోగించుచు నిర్వికల్పక సమాధి సిద్ధియే ప్రయోజనముగా గలది.

నాలుగవ వేదోపాంగమయిన యర్థశాస్త్రము అనేక ఋషులచే రచింపబడినది. ఇందు నీతిశాస్త్రము, అర్థశాస్త్రము, శిల్పశాస్త్రము, సూపకార శాస్త్రము *చతుష్షష్టికళాశాస్త్రము, అనునవి యంతర్భాగములు. లోకసంగ్రహమే యీ శాస్త్రమునకు బ్రయోజనము. ఈ పైన జెప్పబడిన పదునెనిమిది విద్యలె త్రయీశబ్దముచే సంస్కృతమున దెలియజేయబడుచున్నవి. ధర్మశాస్త్రమునందంతర్భావము నొందగల సాంఖ్యపాతంజల పాశుపత శైవదర్శనములను గూర్చి యించుక వ్రాయబడుచున్నది. సాంఖ్యశాస్త్రము పూజ్యులగు కపిల మహర్షిచే రచింపబడెను. త్రివిధములగు దుఃఖములు నివృత్తి యగుటయే పరమపురుషార్థమని యిందు సాధింపబడినది. అయ్యది ప్రకృతి పురుషవివేక జ్ఞానముచే లభ్యమగు నని యీ శాస్త్రము యొక్క యుద్దేశ్యము. ఈ శాస్త్రము ఆరు అధ్యాయములు కలది.

పాతంజలమను యోగశాస్త్రము పతంజల మహామునిచే రచింపబడినది. ఇది నాలుగు పాదములు గలదు. మొదటి పాదమున యోగాభ్యాసము తత్సాధనము, రెండవ పాదమున చిత్త విక్షేపముగల వానికి యమనియమాద్యష్టాంగయోగములు నిరూపితము అయ్యెను. మూడవ పాదమున యోగ విభూతులు నాల్గవ పాదమున కైవల్యము చెప్పబడినది.

విజాతీయ ప్రత్యయరహిత మయిన నిదిధ్యాసనము సిద్ధించుటయే యీ శాస్త్రమునకు బ్రయోజనమై యున్నది.

వక్తా శాస్త్రవిదుత్తమః కపివర స్తద్యోగ్యతాయా స్సమం
త్వం చాప్యుత్తర మస్య దేహి విమలం ప్రశ్నానురూపం ద్రుతమ్,
నోచేన్మూఢతమౌ తు నా వయ మలం మన్యేత తస్మాద్భవా
న్నిర్దుష్టం వచనం ప్రియం చ వదతా త్సందేహవిచ్ఛిత్తయే. 37½

పాశుపత మను శాస్త్రము పశు పాశ విమోక్షమునకై అయిదధ్యాయములు గలదిగ పశుపతిచె రచింపబడినది పశువులనగా జీవులు. వారలకు పతి ఈశ్వరుడు. పశుపతి మతమున చిత్త సమాధానమే యోగము. అట్టి యోగముచే దుఃఖ నివృత్తి జేసికొనుటయే మోక్షము. ఇందుకు సాధనములు భస్మముచే త్రికాలములయందు స్నానాదులు చేయుట మొదలగు నవి చెప్పబడినవి. దుఃఖాంత రూపమైన మోక్షమే యీ శాస్త్రమునకుఁ బ్రయోజనమై యున్నది. ఇందున కార్యము, కారణము, యోగము, విధి, దుఃఖాంతము- అను విషయములు చెప్పబడినవి.

వైష్ణవ మని చెప్పబడు పాంచరాత్రము నారదాదులచే రచింపబడినది. ఇందు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధులను నాలుగు వ్యూహములు నిరూపింపబడినవి. పూజ్యు లగు వాసుదేవుడు సర్వకారణ మగు పరమేశ్వరుడు. వాసుదేవునివలన సంకర్షణ నాముడగు జీవుడుత్పన్న మగును. జీవునివలన ప్రద్యుమ్న నామమున నొప్పుచున్న మనస్సుదయించును. మనస్సునుండి యనిరుద్ధుడనే పేరు గల యహంకారము పుట్టును. జీవుడు మొదలుగా గల సకల ప్రపంచము సర్వేశ్వరుడగు వాసుదేవుని యంశము లగుటచే నతనినే మనోవాక్కాయములచే నారాధించి కృతకృత్యులు కావలయును.

ఇట్లు పైన బేర్కొనబడిన శాస్త్రప్రస్థానముల బరిశీలింప నన్నియు జగత్కారణమును నిరూపించుటలో మూడు మార్గముల బ్రవర్తించినట్లు తెలియబడును. ఈ మార్గములకు ఆరంభవాదమనియు, పరిణామవాదమనియు, వివర్తవాదమనియు బేర్లు కలిగి ఉన్నవి. తార్కికులును, మీమాంసకులును ఆరంభవాదులు. వీరి మతమున పృథ్వివ్యప్తేజోవాయువు లను నాలుగు విధము లగు పరమాణువులు బ్రహ్మాండపర్యంతము గల జగత్తును నిర్మించు ననియు,అసత్తే జగత్కారణమనియు, ఈశ్వరుడు తటస్థరూపుడై సాక్షిగ నుండు ననియు, సత్వరజస్తమో గుణాత్మకమగు ప్రధానమే జగత్కారణ మనియు, నదియే మహదహంకారాది క్రమమున జగత్తుగ బరిణమించు ననియు, సృష్టికి బూర్వమును సూక్ష్మరూపమున జగత్తు ప్రధానమం దిమిడియుండి యనంతర మభివ్యాప్తి నొందు ననియు జెప్పబడినది. రెండవవాదమున (అనగా పరిణామవాదమున) సాంఖ్య యోగ పాతంజల పాశుపతమతముల వారు వాదించెదరు. ఈశ్వరుని పరిణామమే జగత్తని వైష్ణవులవాదము, స్వప్రకాశ పరమానందాద్వితీయబ్రహ్మమే స్వమాయావశమున మిథ్యాజగదాకారమున భాసించు ననియెడి మూడవ వివర్తవాదమును వేదాంతులు వాదించెదరు.

ప్రస్థాన కర్తలగు ఋషుల కందరకు పరమేశ్వరుని యందే తాత్పర్య మయినను బహిర్విషయాసక్తులగు జనులకు పరమ పురుషార్థమందు సుగమ ప్రవేశము గలుగుట సులభసాధ్యము కాదని తలంచి రుచి భేదము ననుసరించి ప్రస్థానభేదముల రచించిరి. కాన నే మార్గము ననుసరించి యయినను పరమేశ్వరానుగ్రహమును సంపాదింప జనులు యత్నింపవలయును. ఇదియే ఋషుల యాశయము.

లక్ష్మణా! ఈ హనుమంతుడు మంచి వక్తయును, శాస్త్రములను బాగుగ దెలిసినవాడును, ఉత్తముడును, గాన వానియోగ్యతకుఁ దగినటులను, ప్రశ్నకు దగినటులను నిర్దుష్టముగ సమాధానమును జెప్పుము. అటుల నిర్దుష్టముగ మాట్లాడక పోయినచో మనము మూఢుల మని తలంచును. కాన నీవు ప్రియమయిన నిర్దుష్టవచనములతో నతని సందేహము తొలగు నటుల సమాధాన మిమ్ము

***సౌమిత్రే వద మారుతింప్రతి తు నా వత్రాగతేః కారణం**
విశ్వాసం తు యథాఽవయోస్తు కురుతే సోఽయం మరున్నందనః,
ఇత్యుక్తో రఘునందనేన ముదిత స్సౌమిత్రి రేవం తతో,
హేతుం స్వాగమనస్య వానరవరం ప్రత్యాహ వాతాత్మజమ్. 38½

* లక్ష్మణా! మన మిచ్చటకు వచ్చిన కారణమును హనుమంతు డెటుల మనలను విశ్వసించునో యటుల నతనికి సంగ్రహముగఁ జెప్పుము. ఇటుల రామచంద్రమూర్తిచేఁ జెప్పబడి లక్ష్మణుడు సంతసముతో వానరోత్తము డగు హనుమంతునితో నీ క్రింది విధముగఁ జెప్పదొడగెను.

సుగ్రీవదర్శనం కర్తు మిహావాం సముపాగతౌ,
న వాలిప్రేషితౌ త్వావాం యాథా తథ్యేన వచ్మ్యహమ్. 39½

ఓ వానరోత్తమా! మేము సుగ్రీవుని సందర్శించుటకు నిచటకు వచ్చినారము. వాలిచేఁ బంపబడి వచ్చినవారము కాము. ఆ భయమును వదలుము. యథార్థముగఁ జెప్పుచుంటిని.

తచ్ఛ్రుత్వా హనుమాం స్తుష్ట స్స్వాత్మన్యేవ మచింతయత్,
అస్మా త్సుగ్రీవకార్యం తు సఫలం హి భవిష్యతి,
లబ్దప్రాయ మభూ ద్రాజ్యం సదారస్తు భవేచ్ఛ సః,
ద్వాభ్యా మమీభ్యాం మనసా యద్యత్సంకల్పితం భవేత్,
తత్తత్సఫలతాం యాయా దితి మే నిశ్చితా మతిః,

---

*అత్రేద మవదేయం - రాజాన స్స్వయమాత్మచరితమన్య రాజమంత్రిణంప్రతి నవదేయు రితి రాజనీతి మనుసృత్య శ్రీ రామ స్స్వయ మాత్మవృత్తం హనుమతేఽనుక్త్వా తస్మై నివేదయితు మనుజం ప్రేరయామాసేతి వేద్యం

* హనుమంతునకు శ్రీరాముడు తన వృత్తాంతమును జెప్పకుండగ లక్ష్మణుని బ్రేరేపించుట యెందు కనగా, "రాజులు ఇతర రాజ మంత్రులతో స్వయముగ మాట్లాడ గూడ" దను రాజనీతి ననుసరించి శ్రీ రాముడు హనుమంతునితో స్వయముగఁ జెప్పక లక్ష్మణుని బ్రేరేపించె నని తెలియదగును.

పరంతు సూర్యపుత్రా త్తు భావ్యం కార్యం కిమేతయోః,
తత్త్వస్య సాధ్యం భవతి నవే త్యాలోచయా మ్యహమ్.
ఇత్యాలోచ్య రఘూత్తంస మేవ మాహ మరుత్సుతః. 41-43½

ఇట్లు లక్ష్మణుడు చెప్పుటతోడనే హనుమంతుడు సంతోషించి తనమనమునం దిటుల నాలోచించెను. ఇందు వలన సుగ్రీవుని కార్యము సఫలమగును. అతనికి రాజ్యము కూడ సంప్రాప్త మయిన దనే చెప్పవచ్చును. సుగ్రీవుడు తిరిగి భార్యను గూడ వీరి సాహాయ్యముచే సంపాదించుకొనును. వీర లిర్వురును సంకల్పించిన కార్యము తప్పక సఫల మగు నని నా నిశ్చయము. కాని, సుగ్రీవుని వలన వీరికిఁ గావలసిన కార్యమేదియై యుండునో తెలియదు. ఆ పని సుగ్రీవునికి సాధ్యమగునో, కాదో అని యాలోచించుచుంటిని. ఇట్లాలోచించి హనుమంతుడు తిరిగి శ్రీరామునితో నిటులఁ బలికెను.

స్వామిం స్త్వం త్వనుజేన సాక మటవీం భీమాం కిమర్థం శ్రితః
కావాఽఽవాసమహీ చ కౌను పితరౌ శ్రోతుం తదిచ్ఛా మ్యహమ్,
ఇత్యుక్తః పవనాత్మజేన నితరాం తుష్ట స్తదా రాఘవ
స్సౌమిత్రిం పవనాత్మజాయ గదితుం తం ప్రేరయామాస సః. 44½

స్వామీ! నీవు తమ్మునితోఁ గూడ భీకరారణ్యమునకు రాఁగతంబేమి? మీ నివాసస్థాన మెద్ది? మీ జననీజనకు లెవ్వరు? నేను బైవానిని వినఁ గుతూహలపడుచుంటిని - అని హనుమంతుడు పలుకగా, శ్రీరాముడును సంతసించి హనుమంతున కాత్మవృత్తాంతమును జెప్పుటకు లక్ష్మణునిఁ బ్రేరేపించెను.

ఇత్యాశ్చర్య రామాయణే కిష్కింధాకాండే తృతీయ స్సర్గ స్సమాప్తః.
ఆశ్చర్య రామాయణమున కిష్కింధాకాండమున మూడవసర్గ సమాప్తము.

★★★★★★

చతుర్థ స్సర్గః. - నాల్గవ సర్గ

[1]పశ్చా న్మారుతి మేవ మాత్మచరితం సౌమిత్రి రాహోఽదితః
పూర్వం కోసల దేశరా డ్దశరథో భూతానుకంపాన్వితః,
సత్యే ధర్మపథే రతోఽఖిలజనా న్పశ్య న్యథా స్వాత్మజాన్
సాకేతే నివస న్భువంతు సుచిరం సంపాలయామాస యః. 1

అనంతరము లక్ష్మణుడు తమ వృత్తాంత మాదినుండియు హనుమంతున కీ క్రింది విధముగఁ జెప్పదొడగెను.

ఆంజనేయా! పూర్వము కోసలదేశ ప్రభువును, భూత దయాపరుడును, సత్యధర్మములయందు నిరతుడును, సమస్త జనులను తన పుత్రులవలెఁ జూచువాడును అగు నే దశరథమహారాజు సాకేత పట్టణమునందు నివసించి ధర్మముగ భూమినిఁ బాలించెనో,

యో వై పంక్తిరథో విధాయ విధినా పాకాంస్తు సప్త క్రతూన్
పశ్చాత్సప్తహవీంషి భూరిభి రలంకృత్వా సఖే దక్షిణైః,
సోమాంశ్చాపి తతో విధాయ చ భువి ప్రాప్తప్రతిష్ఠోఽ భవ
త్తం భూపాలక మస్మదీయజనకం జానీహి వాతాత్మజ! 2

ఏ దశరథుడు సప్తపాక యజ్ఞములను, సప్తహవిర్యజ్ఞములను, నవ్విధముగనే సోమము లను (యజ్ఞములను) చేసి భూరి దక్షిణల నిచ్చి భూమిపై ప్రతిష్ఠ సంపాదించెనో, ఆ దశరథుడే మా తండ్రి యని తెలిసికొనుము.

జాతా స్తస్య చిరాయ దైవకృపయా పుత్రాశ్చతుస్సంఖ్యయా
తేషు జ్యేష్ఠతమో గుణైశ్చ జనుషా రామోఽయమార్య స్సఖే,
ద్వైతీయీక చతుర్థసోదరవరౌ సాకేతపుర్యాం స్థితౌ
వాయోర్నందన! మాం తృతీయసహజం విద్ధి క్రమాద్భ్రాతృషు. 3

హనుమంతా! మా తండ్రి యగు దశరథునకుఁ జిరకాలమునకు దైవ కృపచే నల్వురు పుత్రు లుద్భవించిరి. వారిలోఁ బూజ్యుడైన యీ రామచంద్రమూర్తియే సర్వవిధముల జన్మచేతను, గుణములచేతను జ్యేష్ఠు డయి యున్నాడు. రెండవ

1కవిః.

సోదరుడును, నాల్గవ సోదరుడును సాకేత పురము నందే యున్నారు. వాయునందనా! సోదరులలో నేను మూడవ వాడనని తెలిసికొనుము.

పిత్రాజ్ఞావశతో ఽటవీ ముపగతో రామ స్స్వయం మే ఽగ్రజః
కిం చాగా జ్జనకాత్మజా ఽస్య గృహిణీ సీతా ఽపి భర్త్రా వనమ్,
ప్రాజ్ఞ స్యోత్తమలక్షణస్య విపినావాసస్య రామస్య వై
సేవాం కర్తుముపాగతో ఽహ మనుజో నామ్నా ఽభవం లక్ష్మణః. 4

మా జ్యేష్ఠ సోదరుడైన యీ శ్రీ రాముడు పిత్రాజ్ఞావశముచే నీ యరణ్యావాసమునకు రావలసి వచ్చెను. ఇంతియే కాక, పతివ్రత యగు సీత యును భర్తయగు రామునివెంట నరణ్యమున కేతెంచెను. ప్రాజ్ఞుడును, ఉత్తమలక్షణ సహితుడును, వనవాసమున కేతెంచిన వాడునగు శ్రీ రామునకుఁ బరిచర్య చేయుటకు నేను గూడ నరణ్యమునకు వచ్చితిని. నన్ను లక్ష్మణుడని పిలిచెదరు.

ఆవాభ్యాం రహితం నిరీక్ష్య సమయం రాత్రించరః కశ్చన
ప్రాప్యాస్మద్వసతిం జహార గృహిణీ మేతస్య సీతాం శుభామ్,
సీతా సా ఽపహృతా చ యేన రజనీచారేణ తం రాక్షసం
దుర్గారణ్యతలే ష్వహం త్వయ ముభా వన్వేషయావో భృశమ్. 5

రామచంద్రమూర్తియు, నేను నిర్వ్వరము లేని సమయమును జూచి యెవ్వడో రాక్షసుఁడొకడు సీతాదేవి నపహరించెను. ఆ రాక్షసుని దుర్గారణ్యప్రదేశములో దిరుగుచు వెదుకు చుంటిమి.

మధ్యేమార్గ మరణ్యే తు కబంధో నామ రాక్షసః
గృహీత్వా నౌ నిహంతుం చ యదా ఽఽయతత వై తదా.
ఆవాభ్యాం భిన్న బాహు స్స న్దివ్యరూపధర స్తతః,
గచ్ఛ న్సుగ్రీవసఖ్యం నా వా ఽఽదిశ్య గతవా న్దివమ్. 6-7

ఇట్లు వెదకుచుండిన మేము కబంధుని చేతులలోఁ జిక్కగా వాడు మమ్ములను భక్షింప యత్నించినంతలో మే మిర్వ్వరము వాని చేతులను దెగఁగొట్టవాడు విగతజీవుఁడై దివ్యరూపముతో స్వర్గమున కేగుచు "మీరు సుగ్రీవుని మైత్రిని సంపాదింపు డని"మా కానతిచ్చి వెళ్ళెను.

కించ సూర్యసుతస్యాస్య యోగ్యతా బహుధా తు నౌ,
శబర్యా కథితా తస్మా ద్ద్రష్టు మావా మిహాగతౌ. 8

ఇదియునుంగాక, సూర్యపుత్రుఁడగు సుగ్రీవుని యోగ్యతను గూర్చి బహువిధములుగ శబరి కూడ మాకుఁ దెలియఁజెప్పెను. అందువలన మేము సుగ్రీవుని సందర్శించుటకు ఇచ్చటకు వచ్చితిమి.

[1]యస్య ప్రసాదే సతతం ప్రసీదేయు రిమాః ప్రజాః,
స రామో వానరేంద్రస్య ప్రసాద మభికాంక్షతే. 9

వాయునందనా! లోకములోని ప్రజలందరు నే రాముని యనుగ్రహమును గోరుచుందురో, ఆ రాముఁడు నే డొక వానరుని యనుగ్రహము సంపాదించు కొనవలసి వచ్చెను.

శోకాభిభూతే రామే తు శోకార్తే శరణం గతే,
కర్తు మర్హతి సుగ్రీవః ప్రసాదం హరియూథపః. 10

దుఃఖ పీడితుఁడై యున్న యీ రాముడు సుగ్రీవుని శరణు పొందుటకై వచ్చినవాడు కాన నతడుకూడ శ్రీ రాముని విషయమై యనుగ్రహము గలవా డగు నటుల నీవు చేయవలయును.

ఏవం బ్రువాణం సౌమిత్రిం కరుణం సాశ్రులోచనమ్,
సాంత్వయ న్నాహ వచన మనురూపం మరుత్సుతః. 11

ఇవ్విధముగఁ జెప్పుచుఁ గన్నీరు కార్చుచున్న లక్ష్మణుని నోదార్చుచు వాయుపుత్రుడగు హనుమంతుడు సౌమిత్రితో నిటులఁ బలికెను.

యువయో ర్దర్శనం కర్తుం స్వయం సూర్యతనూద్భవః.
సమేయా ద్దైవకృపయా యువా మత్రాగతా వహో. 12

లక్ష్మణా! మీ యిరువురను దర్శించుటకై సుగ్రీవుడే మిమ్ములను వెదకుచు రావలసిన స్థితిలో దైవకృపచే మీ రిర్వురే యతనికి దర్శన మిచ్చుట యతని భావి శుభసూచక మని చెప్పవలసి యున్నది.

ఇంద్రపుత్రేణ సుగ్రీవః ప్రాప్తవైరః పదచ్యుతః,
హృతదారో వనే త్యక్తో భ్రాత్రా వినికృతో భృశమ్. 13

1 వా|| రా|| 2. కవిః

కరిష్యతి స సాహాయ్యం యువయో ర్వానరాత్మజః,
సుగ్రీవ స్సహచాస్మాభి స్సీతాయాః పరిమార్గణే. 14

ఇంద్ర పుత్రు డగు వాలిచే సుగ్రీవుఁడు కలహించి పదభ్రష్టుఁడై యతనిచే నపహరింపఁబడిన భార్య గలవాఁడై యడవుల పాలై యున్నాడు. ఇట్టి సుగ్రీవుఁడు సీతను వెదకు విషయములో తప్పక మీకు సహాయము చేయును.

ఇత్యేవ ముక్త్వా హనుమాన్ శ్లక్ష్ణం మధురయా గిరా,
బభాషే సోఽభిగచ్ఛేమ సుగ్రీవ మితి రాఘవమ్. 15

ఈ ప్రకారము హనుమంతుఁడు మధురవాక్యములను జెప్పి మనమిక నాలస్యము చేయక సుగ్రీవుని సమీపమున కేగుద మని లక్ష్మణునితోఁ జెప్పెను.

ఏవం బ్రువాణం ధర్మాత్మా హనూమంతం సలక్ష్మణః,
ప్రతిపూజ్య యథాన్యాయ మిదం ప్రోవాచ రాఘవమ్. 16

ధార్మికుడగు లక్ష్మణుడు నివ్విధముగ ప్రేమపూర్వకముగఁ జెప్పుచున్న హనుమంతుని దగునటుల గౌరవించి పిమ్మట శ్రీరామచంద్రమూర్తితో నిటులఁ బలికెను.

కపిః కథయతే హృష్టో యథాఽయం మారుతాత్మజః,
కృత్యవా న్సోఽపి సంప్రాప్తః కృతకృత్యోఽసి రాఘవ. 17

అన్నా! ఈ వాయునందనుఁడు సంతోషముతో నిట్లు చెప్పుచున్నాడు ఇందువలన సుగ్రీవుడు నీవు గూడ కృతకృత్యు లైతిరి.

నానృతం వక్ష్యతే వీరో హనూమా న్మారుతాత్మజః,
ప్రసన్న ముఖవర్ణశ్చ వ్యక్తం హృష్టశ్చ భాషతే. 18

ఇతడు ప్రసన్నమైన ముఖవర్ణము గలిగి సుస్పష్టముగా మాట్లాడుచున్నాడు. కావున నీ హనుమంతుఁడు అనృత మాడువాడు గాడని నా నిశ్చయము- అని లక్ష్మణుడు చెప్పగా రామచంద్రమూర్తి వల్లెయని యూరకుండెను.

తతో హనూమా నారోప్య స్కంధయో స్స్వస్య రాఘవౌ,
ప్రావేశయ దృశ్యమూకే క్షణమాత్రేణ తౌ పునః. 19

పిమ్మట మహాప్రాజ్ఞుడగు హనుమంతుఁడు వీరులగు నా రామలక్ష్మణులను తన భుజముల మీద నెక్కించుకొని క్షణ మాత్రమున ఋశ్యమూక పర్వతముమీదఁ ప్రవేశ పెట్టెను.

గత్వా సుగ్రీవనికటం వృత్తం రాఘవయో శ్శనైః,
*వక్తు మేవం ప్రాక్రమత సుగ్రీవం హనుమత్కపిః. 20

పిమ్మట *హనుమత్కపి ఋశ్యమూక పర్వతమునకుఁ బ్రత్యంతపర్వతమునందున్న సుగ్రీవుని సమీపమునకుఁ దా నొక్కడు వెళ్లి రామ లక్ష్మణుల వృత్తాంతము నీ క్రింది విధముగఁ జెప్పదొడగెను.

అయం రామో మహాప్రాజ్ఞ స్సంప్రాప్తో దృఢవిక్రమః,
[1]*లక్ష్మణేన సహ భ్రాత్రా రామోఽయం సత్యవిక్రమః. 21

*హనుమత్కపిః-హనుమాన్నామజ్ఞానీత్యర్థః కపిర్నామ సూర్య ఇత్యర్థః. కం (జలం) పిబతీతి కపి రితి వ్యుత్పత్త్యా సూర్య ఇత్యర్థ స్సమాగచ్ఛతీతి గ్రాహ్యం. 'కపయోఽర్కేభవానరా' ఇతి. కప్యాస మితిప్రమాణే ద్రష్టవ్యే- తథా చ జ్ఞానీ యథా పామరాణా మజ్ఞానం దూరీకరోతి సూర్య స్తమో యదా నాశయతి తథా హనుమత్కపి రపి స్వసంభాషణాదిభి స్సుగ్రీవస్యాజ్ఞానం దుఃఖరూపం తమశ్చ దూరీకరిష్య తీతి తత్పదస్వారస్యేన వ్యజ్యతే. కించ కపిశబ్దప్రయోగేన పూర్వవటు రూపం విసృజ్య పునః కపి రూపం తేన ధృత మితి చావగమ్యతే. హనుమత్పదేన విజయ లక్ష్మీపరాక్రమాదిసంసూచక వ్రణకిణప్రకాశమానస్య దౌత్యం శుభసూచక మేవాభూదితి చ వ్యజ్యతే.

*హనుమత్కపి - హనుమంతు డన జ్ఞానియని యర్థము. కపియన సూర్యుడర్థము (క) సముద్ర జలమును (పి) త్రాగువాడు అను వ్యుత్పత్తిచే గూడఁ సూర్యుడని యర్థము వచ్చును. సూర్యుడు, ఏనుగు, వానరుడు కపిశబ్దమున కర్థములని నిఘంటువు గలదు.

కపిశబ్దమువకు సూర్యుడని "కప్యాస" మను శ్రుతికూడ ప్రమాణము (ఫలితార్థ మేమనగా) జ్ఞాని పామరుల యజ్ఞానమును బోగొట్టు నట్లును సూర్యుడు తమస్సును బోగొట్టు నట్లును హనుమంతుడు గాన (జ్ఞానికాన) సుగ్రీవుని యజ్ఞానమును బోగొట్టుననియు, కపి (సూర్య తుల్యుడు) గాన సుగ్రీవుని దుఃఖరూపతమస్సును బోగొట్టుననియు హనుమత్కపి పదముచే వ్యంగ్యమగుచున్నది. మఱియు, కపి యనుటచే పూర్వ వటురూపమును వదలెననియు, హనుమంతు డనుటచే విజయ సూచక వ్రణాంకితునియొక్క దూతభావము శుభసూచక మయ్యె ననియు భావము.

1*ఎతచ్ఛ్లోక మారభ్య శ్లోకత్రయపర్యంతం మారుతి ప్రబోధవచనపరిశీలనే, "సుగ్రీవ భవా న్రామలక్ష్మణౌ నిరీక్ష్య భీత స్తద్భయం విముచ్య తదంతికం గత్వా తావర్చ యే త్యర్థసమాగమేన జీవచరితం వర్ణితం భవతి. కథమితిచే దుచ్యతే -" యాదృ గస్మత్కృతం కర్మ తదనురూపం ఫలం భగవా న్దదాతీతి, భగవదాజ్ఞాఽస్మాభి రుల్లంఘితా చేత్తదపచారకృతో వయం భవేమేతి, భగవానస్మాన్ శిక్షయే దితి భీతస్య జీవస్యాంతిక మాగత్య గురుః " నిర్హేతుకం కిమర్థం భవా న్బిభేతి, భయం విముం" చేతి ధైర్య ముత్పాద్య భగవ దనుగ్రహసంపాదనార్థం తత్కల్యాణగుణా న్సంశ్లాఘ్య "

*సుగ్రీవా! ఈ రాముఁడు మహాప్రాజ్ఞుఁడు సుమా! (నీవు సందేహ పడు దోషము లీతని యందు లే వని భావము) ఇదియునుం గాక దృఢమైన పరాక్రమము గలవాడు, సత్య విక్రముఁడు కూడ నైయున్నాడు. ఇతఁడు తన తమ్ముడగు లక్ష్మణునితోఁ గూడ నిన్ను సందర్శించుటకు వచ్చియున్నాడు. నీవు వారివలనఁ గలిగిన భయమును వదలుము.

2*ఇక్ష్వాకూణాం కులే జాతో రామో ♦దశరథాత్మజః,
తస్యాస్య వసతోఽ రణ్యే నియతస్య *** మహాత్మనః,
రావణేన హృతా సీతా స త్వాం శరణ మాగతః,
భవతా సఖ్యకామౌ తౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ,
ప్రతిగృ హ్యార్చయ స్వైతౌ పూజనీయతమా వుభౌ. 22-23½

భవా నృగవదంతికం గత్వా సపరివారం భగవంత మర్చయేతి భవంతం సోఽభిరక్షిష్యతీతిచ బోధయే దిత్యాచార్య ప్రబోధ ఏవాత్ర శ్లోకత్రయే వర్ణితః. కించ నిర్మలే నాచార్యేణ ప్రబోధితాని వచనాని నిశమ్య తద్వచనశ్రద్ధాళు రంతేవాసీ జీవః స్వకర్మ జన్య శిక్షాభయ మతఃపరం స్వస్య నాస్తీతి సంతుష్య స్వామిన స్సమీపం ప్రతిగమన మపి వర్ణితం శ్లోకత్రయాంతర ఇత్యపి వేద్యం.

2*రామమాహాత్మ్య మత్ర హనుమతా సూచ్యతే - తథాహి- ఇక్ష్వాకూణాం కులే జాత ఇత్యనేన సూర్యవంశోద్భవోఽ యమిత్యర్థ స్సమాపతతి. తత స్తస్య సూర్యవంశత్వా త్తత్పుత్రేణ భవతా తద్రామ మైత్రీ కరణీయేతి సూచితం భవతి.

1* ఇది మొదలు మూడు శ్లోకముల పర్యంతము విచారించిన, రామ లక్ష్మణులను సందర్శించుట వలన సుగ్రీవా! నీవు పూర్వము భయపడితివనియు నా భయమును విడువుమనియు జెప్పి రామ లక్ష్మణులను బూజింపుమని హనుమంతుఁడు సుగ్రీవునకు బోధించిన కథచే జీవచరిత్రము వర్ణింపబడినది యగుచున్నది. (ఎట్లనగా) భగవంతుఁడు మన కర్మల కొలది ఫల మిచ్చునే; భగవదాజ్ఞను మన ముల్లంఘించినచో మనము భగవదపచారము చేసిన వార మగుదుమే; భగవంతుఁడు మనలను శిక్షించునే యని జీవుడు భయపడగా ఆచార్యుడు జీవునకు గలిగిన భయమును జూచి "నిష్కారణముగ నీ వేల భయపడెదవు" అని ధైర్యము చెప్పి భగవదనుగ్రహమును సంపాదింపఁ జేయుటకై జీవున కాచార్యుడు భగవద్గుణములను వర్ణించి చెప్పి "నీవు భగవంతునిఁ బూజించిన నతడు నిన్ను రక్షించు ననియెడి యాచార్యబోధ యిచ్చుట వర్ణితమని కూడఁ దెలియదగినది. మరియు, నిర్మలుడైన గురువుచే బోధింపబడిన వచనములను విని వానిమాటలయందు శ్రద్ధాళుడై శిష్యుడయిన జీవుడు తన కిటుపిమ్మట స్వకర్మ జన్యమయిన శిక్షాభయము లేదని సంతోషించి స్వామి సమీపమునకు వచ్చుట కూడ నీ మూడు శ్లోకములలో వర్ణిత మైనదియని తెలియదగు.

*సుగ్రీవా! ఈ రామచంద్రమూర్తి ఇక్ష్వాకు వంశీయుఁడును ♦దశరథ పుత్రుడును, $ మహాత్ముడు నైయున్నాడు పితాజ్ఞా పరిపాలన వ్రతమునకై భార్య యగు సీతతోడను, లక్ష్మణునితోడను నరణ్యమునందు నివసించుచుండగా వీరు లేని సమయమున రావణుఁడు రాముని బార్య నపహరింపగా నీ రక్షణమును గోరి యీ రాము డిచ్చటకు వచ్చెను నీ తోడి మైత్రిని గోరి వచ్చిన యీ రామలక్ష్మణు లిర్వురును పూజ్యులలో కెల్ల పూజ్యులు కావున నీవు వెళ్ళి వారిని బూజింపుము.

2* ఇచ్చట రాముని మాహాత్మ్యము హనుమంతుని చే వర్ణింపబడెను (ఎట్లన) ఈ రాముడు ఇక్ష్వాకు వంశియుడు అని చెప్పుటచే సూర్య వంశియుడను బావము వచ్చుచున్నది. రామ చంద్రమూర్తి సూర్యవంశియుడు గాన సూర్యపుత్రుడవగు నీవు ఆ రాముని మైత్రిని సంపాదించు కొనవలయునని సూచితమగు చున్నది

♦దశరదాత్మజ ఇత్యనేన సత్యధర్మబలేన షష్టి సహస్ర వర్ష పర్యంత మఖిలాం భువం భృశం పరిపాల్య లబ్దకీర్తేః, దశసు దిక్ష్వప్రతిహతరదగమనవతశ్చ రాజ్ఞో దశరదస్య పుత్రో ఽ యం నహి సామాన్యమానవో ఽయ మితి వ్యజ్యతే

దశరదపుత్రుఁడు - అని చెప్పుటచే సత్యదర్మముల బలముచే నరువదివేల సంవత్సరములు సమస్త భూమండలమును జక్కగఁ బరి పాలించి కీర్తిని గడించిన వాడును, దశదిక్కుల యందును, అడ్డులేని రధగమనము గలవాడునగు రాజుయొక్క పుత్త్రుడు సుమా! సామాన్య మానవు డెవ్వడో యితడు కాడని వ్యంగ్యమగుచున్నది

*** మహాత్మన ఇత్యనేన - "ఆత్మా యత్నధృతి స్వాంతస్వభావ పరమాత్మసు, జీవబుద్ధి శరీరేషు" ఇతి నై ఘంటికవచన ప్రామాణ్యేన ఆత్మన్శబ్ద స్యోపరి తనార్థబోధకత్వేన మహాత్మా నామ మహామనా ఇత్యర్థః తదా చాశ్రితరక్షణే దృడమనా ఇతి, న తు క్షుద్రమనా ఇతి చ సూచితం

యద్వా- మహాత్మా నామ జీవానా మప్యాత్మభూతః పరమాత్మేత్యర్థః యద్వా మహాత్మానామ అప్రాకృతదివ్య మంగళ విగ్రహా ఇత్యర్థః న తు ప్రాకృత శరీరః తాదృశం మానుషశరీరం నిరీక్ష్య " అవజానంతిమాం మూఢాః మానుషీం తను మాశ్రిత మితి వచనానుసారేణ మోహం మాగమ ఇతి చ సూచితం యద్వా- మహాత్మా నామ మహాప్రయత్న ఇత్యర్థః స్వభక్తజన రక్షణ దృఢప్రయత్న ఇతి యావత్

కించ స్వసంకల్పిత కార్యాపరిత్యాగీతి చ వ్యజ్యతే

యద్వా మహాత్మా నామ మహాబుద్ధి రిత్యర్థః న తు స్వల్పబుద్ధి రిత్యేవ మాదయో భావాః గ్రాహ్యాః.

$ మహాత్ముడు-ఆత్మ యను శబ్దమునకు ప్రయత్నము, ధైర్యము, మనస్సు, స్వభావము, పరమాత్మ, జీవుడు బుద్ధి, శరీరము, అర్థములు గాన మహాత్ముడనగా, గొప్ప మనస్సు గలవాడని యర్థము ఆశ్రిత రక్షణము నందే దృఢమనస్సు గలవాడని క్షుద్ర మనస్సు గలవాడు కాడనియు సూచిత మగుచున్నది లేక, మహాత్ముడు- జీవులకు గూడ నాత్మ భూతుడైన పరమాత్మయని యర్థము

శ్రుత్వా హనుమతో వాక్యం సుగ్రీవో హృష్టమానసః,
భయం చ రాఘవా ద్ఘోరం ప్రజహౌ విగతజ్వరః. 24½

హనుమంతుడు చెప్పినమాటలను సుగ్రీవుడు విని సంతుష్టాంతరంగుడై రామునివలని భయమును తజ్జన్యమయిన మనస్తాపమును విడిచెను.

తత స్సూర్యసుత శ్శీఘ్రం మానవాకృతి మాశ్రితః,
గత్వాతు రాఘవం [1*]నత్వా ప్రాహ తం సాంజలి ర్వచః.
భవా న్ధర్మవినీతశ్చ విక్రాంత స్సర్వవత్సలః,
గుణా స్తే కథితా స్సత్యం రామ! మారుతినాఽధునా. 25-26½

*పిమ్మట సుగ్రీవుడు వెంటనే మానవాకృతిని ధరించి రాముని సమీపించి యంజలి ఘటించి నమస్కరించి యిట్లు పలికెను. రామచంద్రా! నీవు ధర్మగుణము గలవాడవనియు, గొప్ప వీరుడవనియు, సకల జీవులయందు వాత్సల్యము గలవాడవనియు, మీ గుణములను హనుమంతుడు సత్యముగ నాకుఁ జెప్పెను.

తన్మమైవైష సత్కారో లాభశ్చై వోత్తమః ప్రభో,
వానరేణ మయా సఖ్యం కర్తు మిచ్ఛసిచే ద్భవాన్,
యది తేఽభిమతం సఖ్యం [2*]పాణిం గృహ్ణీష్వ పాణినా. 27-28

లేక, మహాత్ముడు- అప్రాకృత దివ్యమంగళ శరీరుడని యర్థము (ప్రాకృత శరీరము గలవాడు గాడనియు మనుష్య శరీరమును చూచి మూఢులు నన్నవమానించెద" రనియెడి భగవద్వచనానుసారముగ మానుషశరీరమును జూచి నీవు మోసము పొందకు సుమా యను భావము సూచిత మగుచున్నది.)

లేక, మహాత్ముడు - గొప్ప ప్రయత్నము గలవాడని యర్థము. స్వభక్త జనరక్షణ విషయమున దృఢప్రయత్నము గలవాడని భావము. మరియు తాను దలచిన కార్యమును సాధింపకుండ విడుచువాడు కాడనియు సూచిత మగుచున్నది.

లేక - మహాత్ముడు- గొప్ప బుద్ధి గలవాడని యర్థము. స్వల్ప బుద్ధి గలవాడు కాడనియు సూచిత మగుచున్నది. ఇంకనిట్టి భావములు గ్రహింప దగినవి.

1 ** న త్వేతి - అనేన కింవేద్యత ఇతిచే దుచ్యతే నిర్మలమనా ఏవ భగవదంతికం వ్రజేదితి గత్వాఽపి తూష్ణీ మతిష్ఠ న్నమస్కారాదిభి స్త మర్చయే దితి సూచితం భవతి.

1 ** ఇందువలనఁ దెలిసికొన దగినది యేమనగా, నిర్మల మనస్సు గలవాడై బగవంతుని సమీపింపవలయు ననియు, సమీపించియు నిల్వబడి యూరకుండక నమస్కారము మొదలయిన వానిచే బూజింపవలయు ననియు సూచితమగుచున్నది.

2*పాణిం గృహ్ణీష్వ పాణినేతి.

అభయహస్త కామనాయా మయ మాశయోగ్రాహ్యః. రామచంద్ర! చలచిత్తోఽహ మనవరత మవద్యాన్యేవ కుర్వన్భవామి. భవా న్రక్షిష్యతీతి త్వదంతిక మాగతోఽహం మద్దుర్గుణా న్సంస్మృత్యాఽయం

ఓ రామచంద్రా! వానరుడ నని సందేహింపక నాతోటి నీవు స్నేహము చేయఁదలచితివేని నా కింతకంటె గౌరవము, ఉత్తమమైన లాభము మఱియొకటి లేదు. నేను కృతకృత్యుడను.

రామచంద్రా! నాతో స్నేహము చేయుట నీకు సంపూర్ణముగ నభిమతమైన యెడల **నా చేతిలో నీ చేతినుంచుము. (నా కభయ హస్తము నిమ్మని భావము) ఇట్లు సుగ్రీవుడు పలుకగా సంతోషించి రామచంద్రమూర్తి యతని చేతిలో చెయ్యి వేసెను. (అభయ హస్తము నిచ్చెనని భావము.)

ఇత్యుక్తో రాఘవ స్తుష్ట స్తత్కరం పాణినాఽస్పృశత్,
తత స్సూర్యసుత స్తుష్టో గత్వా భిత్వా చ పాదపమ్,
తచ్ఛాఖా మాసనా యాథ రాఘవాయ ముదా దదౌ. 29-½

పిమ్మట సుగ్రీవుడు సంతోషముతో బోయి యొక చెట్టును పెకలించి యా చెట్టుకొమ్మ నొకదానిని రామచంద్రమూర్తి కాసనముగా నేర్పరచెను.

హనూమాంశ్చ సమానీయ వృక్షశాఖాం తు కాంచన,
విష్టరాయ దదౌ ప్రీత్యా లక్ష్మణాయ తు ధర్మవిత్.
[3]తతో హనుమా న్స మిథ శ్చానీయాగ్నిం విధాయ సః,
పుష్పై రభ్యర్చయామాస యథావిధి సమాహితః. 30-31½

పిదప హనుమంతు డొక చెట్టుకొమ్మను దెచ్చి లక్ష్మణున కాసనమునకై యచ్చటఁ బడవేసెను. పిమ్మట హనుమంతుడు కొన్ని సమిధలను దెచ్చి యగ్నిని బ్రజ్వలింప జేసి పూలచేఁ బూజించిన పిదప, సుగ్రీవుడును రామచంద్రమూర్తియును, బ్రజ్వరిల్లు చున్న యా యగ్నికిఁ బ్రదక్షిణము చేసి పరస్పరమైత్రిని, అగ్ని సాక్షికముగ దృఢపరచుకొనిరి. పిమ్మట సుగ్రీవుడు సంతసముతో రామచంద్రుని గూర్చి యిటులఁ బలికెను. రామచంద్రా! నీవు నా మనస్సునకు నచ్చిన స్నేహితుడవు దొరికితివి. ఇటు పిమ్మట మన యిర్వురకు సుఖము దుఃఖము సమానముగా నుండు గాక.

విచసహవాసః. మద్యోగ్యతాఽ నర్హః ఇతి యది భవా న్మనుతే, తదాఽహం సర్వధా భ్రష్టో భవేయ మతో మామకీనా స్నేహా నవిగణయ్య మదీయం పాణిం గృహ్ణీ ష్వేతిభావః.

** సుగ్రీవుడు తన కభయహస్తము నిమ్మని రామునిఁ గోరుట లోని భావ మేమనగా! రామచంద్రా నేను చలచిత్తుడను. నే నెల్లప్పుడు నింద్యమైన పనులనే చేయు స్వభావము గలవాడను. నీవు రక్షించెద వని నీ సమీపమునకు వచ్చితిని. నా దుర్గుణములను స్మరించుచు నీ నీచసహవాసము. నా యోగ్యతకుఁ దగినది కాదని నీవు తలచితివేని నే నన్ని విధముల భ్రష్టుడ నయ్యేదను. కాన నా దోషములను లెక్కింపక నా కభయహస్తము నిమ్మను భావము గ్రాహ్యము.

సప్తార్చిషం దీప్యమానం నమస్కృత్య యథావిధి
మిత్రభావం గతౌ తౌ ద్వౌ సుగ్రీవో రాఘవ శ్చ సః.
తత స్సూర్యసుత స్తుష్టః ప్రత్యువాచ రఘూత్తమమ్,
సఖాఽసి మమ హృద్య స్త్వం సుఖదుఃఖే చ నౌ సమే.
1 వాలినా నికృతో భ్రాత్రా హృతదారోఽస్మ్యహం విభో
సోఽహం త్రస్తో వనే భీతో వసా మ్యుద్భ్రాంతచేతసః,
కర్తు మర్హసి కాకుత్స్థ! భయం మే న భవేద్యథా. 33-35

సుగ్రీవుడు తనకుఁ బూర్వము వాలిచేసిన యపకారము నిట్లు జెప్పఁదొడగె. ఓ కాకుత్స్థా! నాయన్న యగు వాలి నాపైఁ గోపించి నా భార్య నపహరించి నన్ను రాజ్యమునుండి వెడలగొట్టగాఁ బ్రాణభయముచే నీ యడవులలోఁ గొండలలో మనోవైకల్యముతోఁ దిరుగుచుంటిని. కాన వాలి భయము లేకుండునట్లు చేసి నన్ను రక్షింపుము. (ఇచ్చట కాకుత్స్థా! యని రామచంద్రుని సంబోధించుటచే, దేవతలను గూడ రక్షించిన కకుత్స్థుని వంశమున జన్మించిన నీవు నన్ను రక్షింప సమర్థుడ వని సూచిత మగుచున్నది.)

ఏవ ముక్త స్తు తేజస్వీ ధర్మజ్ఞో ధర్మవత్సలః,
ప్రత్యభాషత కాకుత్స్థ స్సుగ్రీవం ప్రహస న్నివ. 36

ఇట్లు సుగ్రీవుడు చెప్పగా, మిత్రధర్మమును దెలిసినవాడును, శరణాగత రక్షణమునందుఁ బ్రీతిగలవాడు నగు రామచంద్రమూర్తి మందహాసము చేయుచు సుగ్రీవునితో నిటులఁ బలికెను. (రామచంద్రమూర్తి మందహాసము చేయుటకుఁ గారణ మేమనగా, ఈ యల్పకార్యమేనా నేను జేయునది.)

ఉపకారఫలం మిత్రం విదితం మే మహాకపే!
*త మద్య వాలినం పశ్య క్రూరై రాశీవిషోపమైః.
శరై ర్వినిహతం భూమౌ వికీర్ణ మివ పర్వతమ్,
స తు తద్వచనం శ్రుత్వా సుమహ ద్వాక్య మబ్రవీత్. 37-38

*అస్మిన్ శ్లోకే వాలివధస్య బీజం నిక్షి ప్తం భవతి. తత్కారణే ద్వే సూచితే - సుగ్రీవస్య పరమమిత్ర త్వేన, తత్ప్రాణరక్షణకరణ మేకం, వాలినో భ్రాతృజాయాపహృత్త్వేన ధర్మ విరుద్ధచరితత్వా త్తద్వధా త్సుగ్రీవస్యోపకృతౌ సత్యా మస త్యామపి వా స్వస్య దుష్టశిక్షణరూపావతార ప్రయోజన సాధన మపరం చేతీతి వేద్యమ్.

1కవిః. 1 వా॥ రా॥

సుగ్రీవా! *మిత్రుడను వాడుండుటకు ఫల మేమనగా నుపకారము చేయుటయే కదా. ఈ విషయము నేను బాగుగ నెఱుఁగుదును. కాన, సర్పతుల్యము లగు వాడిగల నా బాణములచే, నీ భార్య నపహరించిన వాలిని గొట్టగా నతడు పెనుఁగొండవలె భూమి మీదఁ బడుటను నీవు తొందరలోనే చూడగలవు- అని రామచంద్రమూర్తి చెప్పగా నా వాక్యములను సుగ్రీవుడు విని శ్రీరామునితో నిటులఁ బలికెను.

తవ ప్రసాదేన నృసింహ రాఘవ!
ప్రియాం చ రాజ్యం చ సమాప్నుయా మహమ్,
తథా కురు త్వం నరదేవ! వైరిణం
యథా నిహం స్యద్య రిపుం మమాగ్రజమ్. 39

ఓ రామచంద్రా! ఏ విధముగ వాలి శీఘ్రముగఁ జచ్చునో, ఆవిధమును నీవు చేసినచో నీ యనుగ్రహముచే నా భార్యను, రాజ్యలక్ష్మిని గూడ నేను తిరిగి పొంది సంతోషించెదను.

సూర్యాత్మజస్య రామస్య ప్రసంగసమయే ద్వయోః,
భూమిజావాలిపఙ్క్త్యాస్య వామాక్షీ ణ్యస్ఫుర న్ముహుః. 40

ఇట్లు రామసుగ్రీవులు ప్రసంగము చేయు సమయమున సీతాదేవికి వాలికి, రావణునకు నీ ముువ్వురకు నెడమకన్ను లదరెను. (సీత కెడమ కన్నదరుట శుభసూచకము. వాలి, రావణుల కెడమ కన్ను లదరుట యశుభసూచకము లని తెలియ దగును.)

ఇత్యాశ్చర్య రామాయణే కిష్కింధాకాండే చతుర్థ స్సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున కిష్కింధాకాండమున నాల్గవ సర్గము సమాప్తము.

★★★★★★

---

* ఇచ్చట వాలివధకు బీజము వేయబడెను. దానికిఁ గారణములు రెండుగ నున్నవి. సుగ్రీవుడు తనకుఁ బరమమిత్రుడుగాన నెవ్విధముగనైన నతనిప్రాణములను రక్షించుట యొకటియై యున్నది. వాలి సుగ్రీవుని భార్య నపహరించి యధర్మపరుడై యుండుటవలన వాని జంపుటవలన సుగ్రీవున కుపకారమున్నను లేకున్నను, దుష్టశిక్షణ రూప మగు నవతార ప్రయోజనమును సాధించుట యనునది రెండవది యని తెలియదగును.

పంచమస్సర్గః - పంచమసర్గ

సుగ్రీవ స్త మథాఽఽహ రాఘవ మిదం శ్రీ రామ వాతాత్మజో
మహ్యాం వేదితవా న్యువాం వనభువం ప్రత్యాగతౌ వై యతః,
సీతాం క్రూరనిశాచరోఽపహృతవా నిత్యాహ వాతాత్మజో
ముంచ త్వం వ్యసనం ద్రుతం త్వవనిజా మానీయ దాస్యా మ్యహమ్. 1

అనంతరము సుగ్రీవుడు శ్రీ రామునితో నిటులఁ బలికెను. ఓ రామ చంద్రా! మీరలు వనమునకు వచ్చిన కారణమును, సీతను క్రూరరాక్షసు డపహరించిన విషయమునుగూడ హనుమంతుడు నా కింతకుఁ బూర్వము చెప్పియుండెను. నీవిక నా వ్యసనమును విడుపుము. సీతను వెదకి తీసికొనివచ్చి నీకు సమర్పించెదను.

శ్రీ రామ! శ్రుణు మద్వచోఽసురపతి స్స్వైర్యైర్యుతో వాసురై
ర్నోజీర్ణాం ప్రభవే ద్విధాతు మమలాం త్వద్గేహినీం భూమిజామ్,
భుంజంతం విషమిశ్రితాని మనుజం నిఘ్నంతి భక్ష్యాణి వై
నో జీర్ణాని భవంతి రాఘవ కదాచి త్తాని భక్ష్యాణి తు. 2

ఓ రామచంద్రా! నా మాట వినుము. రావణుడు తన రాక్షసవర్గముతోఁ గూడుకొనియైనను పరమపతివ్రత యగు నీ భార్యయైన సీతను జీర్ణము చేసికొన లేడు. విషమిశ్రితమైన భక్ష్యములు వానిని భుజించినవాని కెప్పుడును జీర్ణము కానేరవుగదా!

ధైర్యేణాఢ్య! తవైవ మద్య కథనే హేతుం వదేయం శ్రుణు
క్రూరః పఙ్క్తిరథస్తు కాంచన బలా దానీయ నారీం పునః,
వేగా త్తేన పథా యయా వపి చ సా రామేత్యలం రోదనం
కుర్వంతీ మనుజేంద్ర మంత్రిభి రలం దృష్టా మయా చాంబరే. 3

మహాప్రభూ! నే నింత ధైర్యముగాఁ జెప్పుటకుఁ గారణ మేమనగా జెప్పెదను వినుము. దుర్మార్గు డగు రావణుఁడు కొలది కాలము క్రిందటనే యొక స్త్రీని బలత్కారముగా గగనమార్గమున దీసికొని పోవుచుండగా నామె 'రామా రామా' యని పలవించుచుండ నేను, నా మంత్రులగు హనుమదాదులును గూడ చూచి యుంటిమి.

సాఽసీతే త్యధునా వినిశ్చిత మిదం త్వం ముంచతా త్తచ్ఛుచం
హత్వా తం దనుజం ద్రుతం క్షితిసుతా మానీయ దాస్యామి తే,
ఏకైకోఽపి మదీయ మంత్రిషు పతిం హంతుం త్వలం రక్షసాం
నిర్గంతుం తు గిరే ర్బిభేమి నితరాం శక్రాత్మజాతా దహమ్. 4

ఆమెయె సీత యను విషయ మిప్పుడు నిశ్చయ మయ్యెను. కావున నీవు తద్విచారమును విడువుము. ఆ రాక్షసునిఁ జంపి సీతను శీఘ్రముగఁ దెచ్చి నీకు సమర్పించెదను. నామంత్రులలో నొక్కొకడు గూడ నా రావణునిఁ జంప సమర్థుడు. కాని నే నీ పర్వతము నుండి బయటకు బయలు దేరుటకు వాలి వలన భయపడు చుంటిని.

కించాన్యచ్ఛృణు భూమిజాఽత్ర వసతో దృష్ట్వాతు న స్సత్వరమ్
బధ్వా చాత్మతనుస్థ భూషణచయం స్వీయో త్తరీయే పునః,
రామేతి ప్రవదం త్యపాతయ దిహ ప్రక్షిప్త మద్రౌ రహ
స్తద్భూషాచయ మానయేయ మధునా పశ్యేద్భవాం స్తం విభో. 5

ఓ రామచంద్రా! మఱియొక విషయమును గూడఁ జెప్పెదను, వినుము. రావణునిచే నపహరింపఁబడి తీసికొని పోవునపుడు సీత యిచ్చట నున్న మమ్ములను జూచి వెంటనే తన యుత్తరీయమున తన యాభరణముల నన్నిటిని గట్టి 'రామా' యని పలుకుచు నిచ్చటఁ బడవేసెను. ఆ వస్తుసముదాయము రహస్యముగ నిచ్చట దాచియుంచబడినది. ఆ భూషణములను దెప్పించెదను. నీవు చూడుము.

ఇత్యుక్త్వా పవనాత్మజేన మహిజాభూషాచయం సూర్యజో
గుప్తం త్వద్రిగుహాంతరే ద్రుతతరం త్వానాయ్య తస్మై దదౌ,
శ్రీ రామోఽక్షిజలేన భూషణచయం సంసిచ్య తం త్వాత్మనో
నిక్షిప్యోరసి భూమిజాస్మృతివశా న్మూర్ఛాంజాగతోఽభూచ్చిరమ్. 6

ఇట్లు సుగ్రీవుడు చెప్పి పర్వతగుహయందు దాచబడిన వస్తువుల మూటను హనుమంతునిచేఁ దెప్పించి శ్రీ రామున కిచ్చెను. రామచంద్రమూర్తియు నా యాభరణములను జూచి తనకన్నీటి ధారలచే దడిపెను. (అశ్రుధార విడిచెను.) పిమ్మట వస్తువులను తన వక్షః స్థలమునందుంచుకొని సీత స్మృతికి రాగా కొంతసేపు మూర్ఛితుడయ్యెను. అనంతరము శ్రీరాముడు తెలివినొంది యలంకారములు గట్టిన యా యుత్తరీయమును జేతిలో నుంచుకొని పూర్వవిషయము స్మృతికి రాగా నీ క్రింది విధముగ నుత్తరీయము నుద్దేశించి పామరునివలె విలపింప సాగెను.

పశ్చా త్స్ప్రతిం గతో రామః కరే ధృత్వోత్తరీయకమ్,
సంస్మర న్పూర్వవృత్తాంతం విలలాపైవ మజ్జవత్.
[1]ద్యూతే పణః ప్రణయ కేళిషు కంఠ పాశః
క్రీడా పరిశ్రమహరం వ్యజనం రతాంతే,
శయ్యా నిశీథసమయే జనకాత్మజాయాః
ప్రాప్తం మయా విధివశా దిద ముత్తరీయమ్. 7-8

ఏ యుత్తరీయము సీతయు నేనును విలాసముగా జూదమాడు నపుడు పణము గాను (పందెము గాను), ప్రణయ కేళులయందు కంఠ పాశము గాను, రతిక్రీడలయందు శ్రమహర మగు వ్యజనముగాను (విసినకఱ్ఱగాను), నిశీథ సమయమున సీతకు శయ్యగా గూడ నయ్యెనో, ఆ యుత్తరీయము దైవవశముచే నాకుఁ బ్రాప్తించెను.

[2]తతో లక్ష్మణ మాహూయ ప్రాహేదం రాఘవో వచః,
సౌమిత్రే పశ్య వేత్సి త్వం కిం భూషణచయే తు కిమ్. 9

పిమ్మట రామచంద్రమూర్తి లక్ష్మణునిఁ బిలచి యిటులఁ బలికెను. లక్ష్మణా! ఈ యలంకారములలో నీ వేయే భూషణములను గుర్తించెదవో చూడుము. అనగా లక్ష్మణు డిటులఁ జెప్పెను.

భ్రాతః! కుండలయుగ్మ మేత దమలం నో వేద్మ్యహం తు ధ్రువమ్
కేయూరే చ న వేద్మ్యహం రఘుపతే! నో కంఠహారం త్విమమ్,
కిం త్వే త ద్రమణీయ నూపురయుగం కించాంగుళీ భూషణే
నిత్యం తత్పదకజంవందనవశా జ్జానామ్యహం రాఘవ. 10

అన్నా! ఈ యాభరణములలోఁ గుండలములను గాని, బాహువులకుఁ బెట్టుకొను భూషణములను గాని నే నెరుగను. నిశ్చయముగ నే నీ కంఠహారమును గూడ నెరుగను. ఈ భూషణములలో నేను గుర్తింప గలిగినవి రెండు వస్తువులున్నవి. (అవియేవనగా) కాలికిఁ బెట్టుకొనియెడి యందెలను, వ్రేళ్ళకుఁ బెట్టుకొనియెడి మట్టెలనుమాత్రము నిత్యము సీతయొక్క పాదములకు వందనము చేయువాఁడను గనుక గుర్తించితిని. (ఇందుచే లక్ష్మణుడు సీతను గన్నెత్తి జూడ లేదని వ్యంగ్య మగుచున్నది.)

1 అయమన్యకృతః శ్లోకః ॥ 2 కవిః॥ హ॥ రా॥

సంస్మృత్య భూమిజాం భూయో రామో వికలవృత్తితః,
విలలాపైవ మధికం సూర్యనందనసన్నిధౌ. 11

ఇట్లు లక్ష్మణుడు చెప్పిన పిమ్మట రామచంద్రమూర్తియు సీత స్మృతికి వచ్చుటచే వికలమైన మనస్సు గలవాడై సుగ్రీవుని సన్నిధానమున నీ క్రిందివిధముగ విలపించెను.

*అహహ జనకపుత్రీ వక్త్రముద్రా మపశ్య
న్వ్రజతి పరమహంసో నాక్షమో వాపి గంతుమ్,
తదురువిరహవహ్ని జ్వాలయా దగ్ధదేహః
కిముత పవనసూనో ర్భూషణైః స్తంభితో మే. 12

* నను సర్వజ్ఞేన సతా రామచంద్రే ణైవం సీతాంప్రతి విలాపకరణం న హి సమ్యక్త్వే నావగమ్యత ఇతి చే దత్రేదం సమాధేయం. దండకస్థిత చతుర్దశసహస్ర ఖరదూషణాది రాక్షసవధ శ్రవణసంజాత రోషావేశవశా ద్రామేణ యోద్ధుం వినిర్గచ్ఛంతం దశాననంప్రతి రామపరాక్రమం సాక్షాద్దృష్టవతా హతశేషే ణాకంపనే నైవం ప్రబోధితం. భో నిశాచరపతే! ముహూర్తమాత్రేణ చతుర్దశసహస్ర రక్షోవినాశనకృతా రామేణ యుద్ధ్వా విజయప్రాప్తి స్తవ దుర్లభా. తస్య సీతాలోలత్వేన తజ్జాయా రూపిణీవ శ్రీ ర్భూమిజా త్వయాఽపహృతా యది తద్వియోగదుఃఖేన స్వయమేవ వినశ్యేత్స రామ ఇత్యకంపనోపదిష్టేనైవ తేన భూమిజాఽపహృతా. అథాఽకంపనవచనప్రకారేణ రామపరిస్థితి ర్వర్తతే వా నవేతి జ్ఞాతుకామేన దశవదనేన ప్రేషితా స్తద్గూఢచారిణోఽపి నానారూపధారిణో భూత్వా తదదృశ్యా ఏవ మాయయా తన్నికట ఏవ సంచరంత స్తత్పరిస్థితిం పశ్యంతిస్మ. తద్విజానతా రామేణ తన్మోహనార్థం తదా తదా తత్ర తత్ర తథా విలపిత మితి వేద్యమ్. సీతావియోగదుఃఖం స్వయ మననుభవ న్నపి తదవగత్యై కేవలం తథా నటతిస్మేతి పర్యవసితమ్.

వస్తుతస్తు భగవదవతా రహస్యం జ్ఞానినాంఽమహతా మపి వేత్తుమగోచరం.బ్రహ్మాదయో ప్యస్మి న్విషయే ముహ్యంతి. కింపున రస్మదాదయో జీవాః? బ్రహ్మజ్ఞానినా మప్యవతారరహస్య విజ్ఞానం కఠిన మిత్యత్ర ఏకనాథ మహారాజ కృతాయాం భాగవతైకాదశ స్కంధటీకాయాం వ్యాధస్తుతిప్రసంగే తేనైవం కథితం. హే ప్రభో! త్వం గుణాతీతో దేహాతీతోఽపి కథం దేహ ధారణం కరోషీతి ప్రశ్నస్య బ్రహ్మాదయోఽ ప్యుత్తరం దాతుం నాల మిత్యత్ర న కోఽపి ద్వాపర. అవతారధారణం కథం కరోషి. కథ మవతారశరీరం త్యజసీత్యాది ప్రశ్నానాం రహస్యం బ్రహ్మాదయోఽపి న జానంతి. బ్రహ్మజ్ఞానినోఽపి తవ లీలాః పూర్ణతయా విజ్ఞాతుం న ప్రభవేయు రితి కథనేనాతిశయోక్తిః బ్రహ్మాదీనా మపరోక్ష జ్ఞానినా మప్యవతార ప్రారంభతత్త్యాగాపరిజ్ఞానే కిముత పరోక్షజ్ఞానినా మితి. కిం చ భావార్థ రామాయణే శివ రామాయణే చ విలిఖితస్య సతీ రామసంవాదస్య సందర్శనే పూర్వోక్త సంశయ నివృత్తి స్సుతరాం భవేత్. తథాహి భవానీం ప్రతి రామక ర్తృక వృక్షాలింగనాదిరూప సీతా వియోగ దుఃఖవర్ణనే శివేన కృతేసతి తదా సతీ దాక్షాయణీ పతిమేవం పృష్టవ త్యభూత్. నాథ యం సీతాపతిం భవాన్పూర్ణ బ్రహ్మ మనుతే సత్వయ మేవ వేతి. కిం చ భగవ ద్భక్తా వుభా వపి కాముకావేవేతి చ పరిహసతిస్మ - తచ్ఛ్రుత్వా శంకర స్సతీమేవ మవోచత్. ప్రేయసి! యద్యస్తి తే సంశయః గత్వాఽద్య భవతీ తం పరీక్షతా మితి తద్వచన శ్రవణోత్తర క్షణేవ భవాన్యపి రామాంతికం

*ఎంత ఆశ్చర్యము. సీత ముఖకమలము కన్పింపకపోయినను నా దేహమునుండి జీవుడు లేచిపోలేక, పోవుటకు శక్తత లేకయే పోలేకుండ నుండెను. (ఎందువలన నశక్తత యనగా) సీతా దేవి వియోగాగ్నిచే నా దేహము దగ్ధమయినందున లేచిపోవుటకు సమర్థుడు కాకపోయెనో, లేక హనుమంతుడు తెచ్చియిచ్చిన యీ యాభరణములను జూచి స్తంభితుడైపోయి పోలేక యుండెనో గదా (అనగా సీత కన్పడక పోయినను నేను జీవించియుండుట యెంత యాశ్చర్యమని భావము.)

సీతావేషేణ సముపేత్య తదక్షి విషయే సితా - తథాఽపి రామః వృక్షపాషాణాదీ నాలింగ్య పూర్వవత్సీతే సీతే ఇతి విలపతిస్మ. తదా సతీ "అహమత్రైవ వసామీతి తత్పురత స్సమాయయౌ. సమేత్య చైవం రాఘవ మవోచత్. అజ్ఞ ఇవ కిం రామ, భార్యా హేతో ర్వ్యిముహ్యాసి. పంచవటీం ప్రత్యాగచ్ఛ వనవాస కాలోఽపి స్వల్ప ఏవావశిష్టః. తమపి సుఖం గమయిత్వా సాకేతపురీ మావాం గచ్ఛావేతి సతీవచనాని శ్రుతవా న్రాఘవోఽపి ప్రహసం స్తామిద మవోచత్. మాత స్త్వచ్చరణసేవకోఽహం. భగవత శ్శంకరస్యాహమేకో దీన బాలకోఽభవం. తస్యానన్య కింకరోఽహం చ, భగవంత ముమా పతిం సంత్యజ్య సమేత్య చై కాకినీ త్వం మయా సహైవం కిమర్థం వ్యవహరసి. మన్మోహనా యైవం జానకీ రూపం ధృత్వా కిమర్థ మాగతా సీతి తద్వచనశ్రవణ సంజాత విస్మయా సతీ తదుత్తర క్షణఏవ విహాయ తద్రూపం విధృత్య చ నిజరూపం నిపత్య చ తచ్చరణయుగే త్వేవం వ్యజిజ్ఞపత్, శ్రీ రామః ప్రియా విరహ దుఃఖితోఽపి సర్వజ్ఞః పరమాత్మేవేతి భగవతా శంకరేణ విబోధితా ప్యహం తన్నిశ్చయార్థ మహం జానకీరూపం ధృతవతీ సమాగామ్. బ్రహ్మదయోఽపి మాం న విదుః.

తత్ర భవతో విజ్ఞాన మగాధం తావకీనా గతి శ్చాగమ్యైవ తవాగ్రే కిమపి ఛలం న ప్రసరేత్. రఘుపతే సీతా విరహ దుఃఖ ముత కామవాసనా వా, వస్తుతస్త్వయి నా స్తీతి భవాన్పూర్ణ బ్రహ్మైవేత్యహ మద్య వేద్మి-తద్విరహవేదనాభావేఽపి సీతే సీతే ఇతి ప్రతిభూరుహాలింగన విలాపకరణ రహస్యం మమ నివేదయతు భవా నితి తచ్చరణ కమలయో ర్వ్యపతత్. తతో రాఘవ స్తా మేవ మవోచత్. దేవి! మమలీలా శ్శివ ఏవ వేత్తి; నత్వన్యః. సేవావతార రహస్యం నివేదయిష్యతి. యస్య కస్యాపి వా జ్ఞానరహస్యకథనావశ్యకతా యా మధికారి పరీక్షాం వినా కథన మపి న సంభవేత్. శ్రోతృ నియమోఽస్తి. ఛలీ వివాదీ ధూర్తో వంచకో నాస్తికః కపట భాషీ చ విజ్ఞానరహస్యవిజ్ఞానే నార్హతి కింతు. శుద్ధసత్త్వప్రధానో విజ్ఞానసంపన్నోఽర్హతి జ్ఞానరహస్య శ్రుతౌ. విజ్ఞానాభిమానం త్వన్మానసే పూర్ణతయాస్తి. యా త్వం పతివచోఽ ప్యుల్లంఘ్య మాం ఛలయితు మాగతాఽసి తస్యా స్త్వపుంతోఽహ మద్య మద్రహస్య మహం కథం తే వదామీతి భగవత శ్శ్రీరామచంద్రస్య వచాంసి శ్రుతవతీ సతీ భృశం లజ్జితా చాత్మానం బహుధా వినింద్య పశ్చాత్తాపేన సంయుతా చ సా భృశం రురోద. పశ్చాద్రామేణాశ్వాసితా సైవ మవదత్. రామచంద్ర! తవదర్శనేన జ్ఞానాభిమానో దగ్ధోఽభవత్ శపథపూర్వక మహ మిదం వదామీతి సత్యనుతాప వచనైః కృపాసింధు ర్భగవా న్రామచంద్రోఽపి ద్రుతమనా స్తా మేవ మవోచత్. హే దేవి! భవత్యా పరిదృశ్యమానా స్తరుపాషాణాదయోఽ ప్యఖిలా ఇమే పూర్వ భవే మహర్షయ ఏవ. తే మత్ప్రాప్త్యై నిష్కామకర్మానుష్ఠానం చక్రుః. మచ్చరణ ప్రాప్తావేతేషాం సద్భావోఽస్తి. అత స్స్వాభిమానం విసృజ్య తరుపాషాణాదిరూపేణ స్థితాః. కేచి త్తృణరూపేణ చ స్థిత్వా మచ్చరణయో రధఃపతితు కామా స్సంతి. తదిచ్ఛా పరిపూర్త్యై తత్త దాలింగనం కరోమి. ఏతే సర్వేఽపి నిరభిమాన భక్తాః. భక్తాశయ మహ మవైమి. అహ మేకపదం వా న హి వ్యర్థం నిక్షిపేయం. పరమార్థ రహస్యం నివేదయామి. సర్వ భూతేషు భగవాన్ స్థిత ఇతి విజ్ఞాన మేవ స్వార్థేషు స్వార్థ భూతం, పరమార్థేషు ప్రధానం చ, జ్ఞానినః ప్రకృతి గుణాతీతత్వేన. స తు సర్వథా

నిర్లేప ఏవ. సమస్త దృశ్య మానవస్తు జాత మపి బ్రహ్మైవ. బ్రహ్మవృత్త్యా క్రియమాణం కర్మాఽపి బ్రహ్మైవ భవతి. సతాం మహిమా త్వగాధః. ఏతే తరుపాషాణాదయో మహర్షయ ఇత్యజ్ఞాతవత్యాసీతి శ్రీరామోపదేశ శ్రవణ సంజాత చిత్తనైర్మల్యా సతీ నిఖిల మపి బ్రహ్మరూప మవగతవత్యభూత్.

తతో రామోఽపి కృపాకటాక్షవీక్షణేన తా మవలోకయ న్నేవ మవోచత్. దేవి! మదీయా మిమాం విజ్ఞప్తి మవధారయ. న హి కదాఽపీతఃపరం శంకరవచన ముల్లంఘ్య కిం చ త్వమపరం మోహయితుం చ మా కురుతా దుద్యమమి త్యుక్త్వా సతీ భూయ స్తమేవ మాహ సప్రశ్రయం. దేవ! త్వద్దర్శనమాత్రేణైవ సర్వాఅపి దుష్టవృత్తయో వినష్టాః. త్వదుపదేశేన సాయుజ్యప్రాప్తి రపి మే భవిష్యతీ త్యుక్త్వా నత్వా చ తం, తతో వినిర్గతా, శంకరాంతిక మాగతా, పశ్చత్తాపేన లజ్జయా చాధోముఖీ నమస్కృత్య క్రమా చ్చివ మాత్మాపరాధం క్షమస్వేతి ప్రార్థయామాస. పశ్చాచ్ఛంకరోఽపి స్వజాయాం సతీదేవీ మేవ మవోచత్. దేవి! మదిష్ట దైవభూతం శ్రీరామం మోహయితుం భూమిజావేషేణ యత స్త్వమగా స్తత స్త్వం వినిందితాఽసి. పరంతు సీతా వేష ధారణహేతునా త్వమపి జానకీవ మమేతః పరం పూజ్యాఽసి. త్వయాతః పత్నీ భావం సంత్యక్తవా నహ మస్మీతి శంకరేణ కథితా దుఃఖవారిధినిమగ్నా శ్రీ రామావమానోత్పన్న సద్యఃఫల మనుబభూవ. తత శ్చిరాయ దక్షయజ్ఞనిమిత్తకం స్వశరీర త్యాగం విధాయ పున శ్శైలరాజస్య హిమవత స్త్వాత్మజా ప్రాదుర్భూతా, పార్వతీనామ్నా ప్రసిద్ధి ముపగతా. దుష్కరం తపో విధాయ శంకరం పునః పరిణీతవ త్యభూ దితి. (అనేన దుర్విజ్ఞేయ రామావతార రహస్యం విజ్ఞాతుకామా రామమోహనాయ సీతావేషం విధృత్య గతవతీ సతీ మరణాంతప్రాయశ్చిత్తవ త్యభూదితి వేద్యమ్).

ఇచ్చటనొక యాశంక పొడముచున్నది.

*సర్వజ్ఞుడగు రామచంద్రమూర్తి సీతను గూర్చి యిట్లు విలపించుట యుక్తముగ గన్పడ దను నాశంకకు సమాధాన మిట్లు తెలిసి కొనదగినది. రామచంద్రమూర్తి దండకవనమునఁ బదునాలుగువేల ఖర దూషణాది రాక్షసులను సంహరించిన పిదప హతశేషుఁ డయిన యకంపనుని వలన నా వార్త రావణుడు విని రోషావేశములు గలవాడై రామునితో యుద్ధము చేయుటకు రావణుడు బయలుదేరఁ బోవునంతలో నా యకంపనుడు స్వయముగ దండకవనమున రామపరాక్రమమును జూచినవాడు గాన రాముని మీదికి యుద్ధమునకు బోవుచున్న రావణుని గూర్చి యిటుల బోధించెను. ఓ రాక్షసాధిపా! ముహూర్త కాలములో పదునాలుగువేల రాక్షసులను సంహరించిన రామునితో యుద్ధము చేసి నీవు విజయమును బొందుట దుర్లభము. ఆ రాముడు సీతాలోలుడు గాన నతని భార్యను నీ వపహరించిన తద్వియోగదుఃఖముచే రాముఁడే స్వయముగ నశింపగలడు. ఇట్లు అకంపనునిచే బోధితుడై రావణుడు సీత నపహరించెను అకంపనుడు చెప్పిన విధముగనే రాముడు భార్యా వియోగ దుఃఖముచేఁ గృశించియుండెనా, లేదా యని తెలిసికొనుటకు రావణుడు గూఢచారులను బంపగా వారలు రాక్షసమాయచే మాఱువేషములతో నదృశ్యులుగ నుండి రాముని సమీపమున సంచరించుచు నాతని పరిస్థితులను గనుగొనుచుండిరి. ఆ సంగతినిఁ దెలిసికొని రాముడు వారలను మోహింపఁ జేయుటకై యచ్చటచ్చట నప్పుడప్పుడు వారలు సమీపించినపు డెల్ల సీతావియోగ దుఃఖము ననుభవించుచున్నటుల నభినయించుటయే కాని వాస్తవికము గాదని తెలియదగును.

వాస్తవికమున, భగవదవతార రహస్యము గొప్ప జ్ఞానులకుగూడఁ దెలియ నశక్యము. బ్రహ్మాదులుగూడ నీ విషయమున మోహము నొందుచుందు రన మన బోటి సామాన్యుల విషయమునఁ జెప్పునది యే ముండును? బ్రహ్మజ్ఞానులకు గూడ నవతార రహస్యము తెలియ నశక్య మను విషయమున ఏకనాథ మహారాజకృత భాగవతైకాదశ స్కంధ వ్యాఖ్యానమున వ్యాధస్తుతి ప్రసంగమున

నిటులఁ జెప్పబడెను. ఓ భగవానుఁడా! నీవు గుణాతీతుడవు, దేహాతీతుడవై యుండియు నెట్లు దేహధారణము చేయు చుంటివి యను ప్రశ్నకు బ్రహ్మాదులు కూడ సమాధాన మీయ జాలరనుటలో సందియము లేదు. నీ వవతారమెట్లు ధరించుచుంటివి? ఎట్లవతార శరీరమును విడుచుచుంటివి? యను ప్రశ్నల రహస్యము బ్రహ్మాదులకుఁ గూడ తెలియ నశక్య మనుటలో నతిశయోక్తి లేదు. అపరోక్షజ్ఞానులును నవతార ప్రారంభ తత్త్యాగములను తెలియజాల రన పరోక్షజ్ఞానుల విషయము చెప్పున దేమి?

భావార్థ రామాయణమునను, శివరామాయణమునను వ్రాయఁబడిన సతీ రామ సంవాదమును పందర్శించిన పూర్వోక్త సంశయ నివృత్తి యగును. అది యెట్లన పరమేశ్వరుడు తన భార్య యగు సతీదేవికి రామ వనవాస కథను జెప్పుచు రాముడు వృక్షాదుల నాలింగనము జేసికొని "సీతా, సీతా" యని సీతావియోగ దుఃఖము ననుభవించుచుండె నని వర్ణించుచుండ నామె భర్త నిటులఁ బ్రశ్నించెను. నాథా! ఏ సీతాపతిని నీవు పూర్ణబ్రహ్మనుగాఁ దలంచుచు ధ్యానించు చుంటివో సీతా విరహదుఃఖ మనుభవించువాడుకూడ నతడేనా యనియు, భక్తుడు, భగవంతుడు నిరువురును కాముకులే యనియు పరిహసింపగా విని శంకరుడు సతీదేవితో నిటుల బలికెను. ఓ ప్రేయసీ! నీకు రాముడు పరబ్రహ్మ యనుటలో సంశయ మున్నచో వెళ్ళి నీవు పరీక్షింపుము. అన విని యుత్తరక్షణమునే సతీదేవి వనము నందున్న రాముని సమీపమునకు సీతా వేషమును ధరించి వచ్చి రామునకుఁ బ్రత్యక్షముగా నిలువబడెను. అట్లైనను రాముడు పూర్వమువలె తరులతాపాషాణాదులను గౌగిలించుకొని హా సీతా - హా సీతాయని విలపించుచునే యుండెను. అప్పు డద్దేవి నేనిచ్చటనే యుంటి ననుచు రామునిముందుకు వచ్చి యిటుల బలికెను. రామా! నేనిచ్చటనే యుండినను నీవు పామరునివలె భార్యకై యేల యిటుల విలపించెదవు? పంచవటికి వెళ్లుదము రమ్ము, వనవాసములో గడపవలసిన కాలముగూడ నిక స్వల్పముగనే యున్నది. ఆ కాలమును గూడ సుఖముగ గడపి యయోధ్యకు మనము వెళ్ళుదము. అని సతీదేవి పలుకుచుండ నా వచనములను విని రామచంద్రమూర్తి మందహాసము చేయుచు నామెతో నిటులఁ బలికెను. తల్లీ! నేను నీ పాదసేవకుడను. భగవాను డగు శంకరుని దీనబాలకుడను. శంకరుని యనన్యకింకరుడను. అట్టి శంకరుని నీవు విడచి యొంటరిగా నిటుల వచ్చి నాతో నిటుల వ్యవహరించుట ధర్మము కాదు. నన్ను మోసగించుట కివ్విధముగ సీతావేషము ధరించి యేల వచ్చితివి? అను రామ వచనములను వినుటతోడనే సతీదేవి యాశ్చర్యము కలదియై యుత్తరక్షణముననే యా సీతా వేషమును విడచి నిజరూపమును ధరించి రాముని చరణ కమలములయందు బడి యిటు విన్నవించెను. ఓ రామచంద్రా! నీవు సీతా వియోగము ననుభవించుచున్న ట్లుండినను సర్వజ్ఞుడవు, పరబ్రహ్మవని భగవాను డగు శంకరుడు నాకు బోధించినను వినక దానిని దృఢపరచు కొనుటకు నేను జానకీ రూపమును ధరించివచ్చితిని. నేను నిజమైన సీతయనియే బ్రహ్మాదులుగూడఁ దలంచిరిగాని మాయాసీత యని వారలుగూడ గుర్తింపరైరి. రామా! నీవిజ్ఞాన మగాధము. నీ నడవడి యగమ్యము. నీ ముందు కపటమేమియు పనికిరాదు. ఓ రఘుపతీ! సీతా వియోగదుఃఖముగాని, కామవాసన గాని, నీ యందు వాస్తవికముగ లేదు. నీవు పూర్ణబ్రహ్మవని నేనిప్పుడు తెలిసికొంటిని. కాని, సీతావియోగ దుఃఖము వాస్తవికముగ లేక పోయినను "సీతా-సీతా యని ప్రతిచెట్టును ప్రతిరాతిని కౌగిలించు కొని విలపించుటలోని రహస్యము నాకు తెలియఁజేయవలయును. పిమ్మట రామచంద్రమూర్తి యా సతీదేవితో నిట్లు పలికెను. ఓ దేవీ! నా లీలలను శివుడొక్క డెరుగును గాని యన్యు డెరుగడు. శంకరుడే నా యవతార రహస్యమును నీకుఁ దెలియజేయగలడు. ఎవనికైనను విజ్ఞాన రహస్యమును జెప్పవలసిన యవసరము గలిగినచో నధికారి పరీక్ష చేయక చెప్పుట సంభవింపదు. శ్రోతల నియమమును వినుము. కపటియు, మోసగాడు, ధూర్తుడు, నాస్తికుడు, కపటభాషియును, జ్ఞానరహస్యముల దెలిసికొనుటకు అర్హులు కారు. శుద్ధ

సత్త్వ ప్రధానుడును, జ్ఞాన సంపన్నుడును, విజ్ఞానరహస్యమును వినుటకు నధికారు లగుదురు. జ్ఞానాభిమానము నీ హృదయమున సంపూర్ణముగ నున్నది. భర్తృవాక్యము నుల్లంఘించి నన్ను మోసగించుటకు వచ్చిన నీకు నేను నా యవతార రహస్యము నెట్లు చెప్పుదును?

అని శ్రీ రామచంద్రమూర్తి పలుక గా నా వాక్యములను సతీదేవి విని మిక్కిలి లజ్జపడి తనను దానే నిందించుకొని పశ్చాత్తాపపడి యేడ్వ నారంభించెను. పిమ్మట రామచంద్రమూర్తిచే నోదార్పబడి సతీదేవి యిట్లు పలికెను. రామచంద్రా! నీ దర్శనముచేత నా జ్ఞానాభిమానము దగ్ధమైనది. ఇందు విషయమై శపథ పూర్వకముగఁ జెప్పుచుంటిని యనియెడి సతి పరితాపవాక్యములను విని దయా సముద్రుడగు రామచంద్రమూర్తియు ద్రవీభూతమైన మనస్సు గలవాడై యామెతో నిటులఁ బలికెను. "ఓ దేవి! నీకుఁ గన్పడుచున్న యీ వృక్షపాషాణాదు లన్నియును పూర్వజన్మమున మహర్షు లయి యుండిరి. వీరలు నన్ను బొందుటకు నిష్కామ కర్మానుష్ఠానము చేసిరి. నా పాదపద్మములను బొందుటలో వీరికి సద్భావము గలదు. ఇందు వలన స్వాభిమానమును విడిచి తరుపాషాణాది రూపములతో నన్ను స్పృశించుటకై యిట్లున్నారు. మఱి కొందరు తృణరూపములలో నుండి నాచరణముల క్రింద పడుటకు గోరుచున్నారు. వారి యిచ్ఛాపరిపూర్తికై వారినిఁ గౌగిలించుకొనుచుంటిని. వీరలందరును నిరభిమానభక్తులు. భక్తుల యాశయము నాకు దెలియును. ఒక యడుగుగూడ వ్యర్థముగ నేను గదల్పను.

దేవి! నీకుఁ బరమార్థ రహస్యమును దెలియఁజేసెదను వినుము. సర్వ భూతములయందును భగవంతుడుండె నను విజ్ఞానము స్వార్థములలో కెల్ల స్వార్థమును, పరమార్థములలోఁ బ్రధానమునై యున్నది. జ్ఞాని ప్రకృతిగుణాతీతుడు గాన నతడు సర్వవిధముల నిర్లిప్తుడు. సమస్త వస్తుజాలము బ్రహ్మరూపమే యగును. సత్పురుషుల మహిమ యగాధము. ఈ తరుపాషాణాదులు మహర్షులని నీకుఁ దెలియదు" అని శ్రీ రాముడుపదేశింప నందుచే చిత్తశుద్ధి గలదియైన సతీదేవి సర్వమును బ్రహ్మ రూపముగాఁ దెలిసికొనిన దయ్యెను. పిమ్మట రామచంద్రమూర్తి కృపాదృష్టితో నామెను దిలకించుచు నిటులఁ బలికెను. దేవి! నా విన్నపము నాలకింపుము. నీ విక యెప్పుడును శంకరుని వచనముల నుల్లంఘింపకుము. ఇంక నెవనినీ మోసగించుటకుఁ బ్రయత్నింపకుము- అని పలుకగా సతీ దేవి తిరిగి రామునితో నిటుల బలికెను.

దేవా! నీ దర్శనముచేతనే నాదుష్ప్రవృత్తు లన్నియు నశించినవి. నీ యుపదేశముచే సాయుజ్యప్రాప్తి కూడ లభింపగలదు. అని చెప్పి నమస్కరించి యచ్చట నుండి శంకరుని సమీపమునకు వచ్చి పశ్చాత్తాపముచేతను, లజ్జ చేతను నధోముఖియై శంకరునకు నమస్కరించి తన యపరాధములను క్షమింపవలయు నని వేడుకొనియెను. అనంతరము శంకరుడు తన భార్య యగు సతీదేవితో నిటులఁ బలికెను. దేవీ! నా యిష్టదైవ మగు శ్రీ రామచంద్రుని మోసగించుటకు సీతా వేషమును ధరించి నీవు వెళ్ళిన కారణమున నీవు నిందితురాల వైతివి. కాని సీతా వేషమును ధరించిన కారణమున నీవు కూడ సీతవలె నిక పూజ్యురాలవు. నీయందిక పత్నీ భావమును వదలుకొను చున్నాడను- అని శంకరుడు చెప్పగా దుఃఖసముద్రములో బడి మునుగుచు శ్రీరాము నవమానించుట వలన గలిగిన సద్యఃఫలము ననుభవించినదయ్యెను.

పిమ్మటఁ గొంతకాలమునకు దక్షయజ్ఞ నిమిత్తముగ స్వశరీరమును విడిచి తిరిగి హిమవంతునకుఁ బుత్రికయై ప్రాదుర్భవించి పార్వతీ నామమునఁ బ్రసిద్ధిచెంది దుష్కర తపస్సు చేసి శంకరునిఁ దిరిగి వివాహము చేసికొనిన దయ్యెను. (ఇందుచే దుర్విజ్ఞేయ మగు రాముని యవతారరహస్యమును దెలిసికొనవలయు నను నూహతో రాముని మోసగించుటకై సీతా వేషమును ధరించి వెళ్ళిన సతీదేవికి మరణాంత ప్రాయశ్చిత్త మయ్యెనని తెలియదగును.)

పశ్చా ద్దేవ మువాచ సూర్యతనయం శ్రీరామచంద్ర ప్రభు
ర్భూజాతా ఽపహృతా ఽభవద్దశముఖే నేతి త్వయోక్తం ఖలు
త్వం తావ న్నిలయం తదీయ మథవా తం వా తదీయం కులం
*కిం జానాసి తదీయశౌర్య మపి వేత్యుక్తో ఽబ్రవీ త్సో ఽపి తమ్. 13

అనంతరము రామచంద్రమూర్తి సుగ్రీవునితో నిటులఁ బలికెను. సుగ్రీవా! రావణుడు సీత నపహరించెనని చెప్పియుంటివి గదా! రావణునిగాని, వాని నివాసమును గాని, వాని పరాక్రమమును గాని, వాని కుల శౌర్యములను గాని *నీవేమైన నెఱిగియుందువా? అని రామచంద్రమూర్తి ప్రశ్నింప సుగ్రీవు డీ క్రిందివిధముగ రామునకు సమాధానము జెప్పెను.

---

*కిం జానాసీ త్యత్ర కాచి దాశంకా సముదేతి-రామ స్సర్వజ్ఞో న వా. యది సర్వజ్ఞ స్తర్హి రావణనిలయాదీనా మాత్మనైవ విజ్ఞాతుం శక్యత్వా త్సుగ్రీవంప్రతి తత్ప్రశ్న కరణ మనుపపన్న మేవ భవేత్. యది రామో ఽ ప్యస్మాదృగివా ఽజ్ఞ స్తదా శ్రీ రామో భగవానితి కథన మసంగత మేవ. భగవా న్నామ షడ్గుణసంపన్న ఇత్యర్థః. షడ్గుణాశ్చ తే కే ఇతిచే దుచ్యతే. "ఉత్పత్తించ వినాశం చ భూతానా మాగతిం గతిం| వేత్తి విద్యా మవిద్యాం చ షణ్ణాం భగ ఇతీరితి" ఇతి వచనా దేతేషా మేవ షడ్గుణా ఇతి సమాఖ్యా. ఏతాదృశషడ్గుణ సంపన్న ఏవ భగవా నిత్యుచ్యతే. ఏతాదృశ భగవద్ధర్మో రామేన స్యాది త్యాశంకాయాం సమాధీయతే. రామేణ యద్య త్కృతం క్రియమాణం కరిష్యమాణం చ తత్సర్వమపి దేవతా రక్షార్థ మేవ. న తు స్వార్థ మతో భూమిజా లంకాయాం స్థితేతి రావణనివాసభూతా లంకేతి చ విజానతో ఽపి తస్య మాయా మానుషవిగ్రహత్వేన దేవకార్య సమీకరణాయ పామర ఇవావిజాన న్నివ వ్యవహరతి స్మాయ మితి వేద్యమ్. వస్తుతస్తు రామో మాయామానుషః, సీతావిమోహకమృగో మాయా మృగః, సీతానయనాయ రావణానీత రథో ఽపి మాయారథః, సీతాపహరణార్థ మాగతో రావణో ఽపి మాయాభిక్షుకః, రావణే నాపహృతా సీతా ఽపి మాయాసీతా, తథైవ శ్రీరామవ్యవహారో ఽపి మాయా వ్యవహార ఏ వేతి దుర్విజ్ఞేయ ఇతి చ సమాధేయమ్.

*"నీవేమైన నెఱిగియుందువా "అనుచోట నొక యాశంక పొడముచున్నది. రాముడు సర్వజ్ఞు డగునా కాడా, సర్వజ్ఞుడైనచో రావణ నివాసాదులను స్వయముగ దెలిసికొనినప్పుడు సుగ్రీవుని బ్రశ్నించుట యనుపపన్న మగును. లేక మనవలె రాముడు నజ్ఞుడే యనినచో రాముడు భగవంతుఁడని చెప్పుట యసంగత మగును. భగవంతు డనగా షడ్గుణములు గలవాడని యర్థము. షడ్గుణము లేవి యనగా, భూతముల యుత్పత్తి, వినాశము, భూతముల రాకపోకలు, భూతముల జ్ఞానాజ్ఞానములు - ఈ యారింటికే షడ్గుణము లనిపేరు. ఇట్టి షడ్గుణసంపన్నుడే భగవంతు డనబడును. ఇట్టి భగవద్ధర్మము రాముని యందు లేక పోవలయు. ఇటుల నాశంక గలుగగా సమాధానము చెప్ప బడుచున్నది.

రాము డేపనులు చేసినను చేయుచున్నను చేయబోవుచున్నను నవి యన్నియును దేవతారక్షణార్థములే కాని స్వప్రయోజనము గలవి కావు గాన సీత లంక యందున్నట్లు రామునకుఁ దెలిసినను రావణుని నివాసాదులు రామునకుఁ దెలిసినను మాయామానుషవిగ్రహుడు గనుకను దేవకార్యమును జిక్క పెట్టుటకును పామరుడువలె దెలియ నట్లుగా వ్యవహరించెను. వాస్తవికమున రాముడు మాయామనుష్యుడు. సీతను మోహింపజేసిన మృగమూ మాయామృగము. సీతను దీసికొని పోవుటకు రావణుడు తీసికొనివచ్చినరథమూ, మాయారథము-సీత నపహరించుటకు వచ్చిన రావణుడా మాయాభిక్షుకుడు. రావణునిచే నపహరింపబడిన సీతయూ మాయాసీత. అవ్విధముగనే రాముని వ్యవహారము గూడ మాయా వ్యవహారమనియు నెఱుగ శక్యము కాని దనియు సమాధానము చేసికొనదగినది.

*నాహం వేద్మి నిశాచరం త మథవా తస్యాలయం వా బలం
శక్తిం వా న హి వేద్మ్యహం రఘుపతే సత్యం బ్రవీ మ్యాధ్య తే,
త్వజ్జాయాపహరం తథాఽపి దనుజాధీశం తు హత్వా స్వయం
సీతామాశు సమర్పయేయ మధునా వైక్లబ్యముత్సృజ్యతామ్. 14

* నాహం వేద్మీతి - నను రావణనివాసాదీ న్నాహం వేద్మీతి సుగ్రీవేణ కథనం వక్ష్యమాణేన విరుధ్యతే. వక్ష్య త్యేవం సుగ్రీవ స్సీతాన్వేషణాయ వానరప్రేషణావసరే|| "సముద్రస్య పరేపారే ద్వీపోఽస్తి న హి రక్షసః| నివాస స్తంతు మార్గధ్వం దశాస్యస్య దురాత్మనః"ఇత్యాదీనాం సుగ్రీవేణ వక్ష్యమాణానాం వచసాం విచారణే రావణనివాసాదయ స్సుగ్రీవేణ జ్ఞాత పూర్వా ఏవేత్యవగమేనాత్ర న కించి దహ మవిద మితి సుగ్రీవేణ కథనం న హి కేవల మసంగత మేవ. కిం తు మిత్రద్రోహ కర మపీత్యవగమ్యతే. ఇత్యాశంకాయా స్సమాధాన మేవం గ్రాహ్యం. స్వకార్యే ప్రవర్తయితు మేవ ముక్తవా న్సుగ్రీవః న చైవ మాదావేవ మిత్రద్రోహః కృత ఇతి వాచ్యం. దూరదర్శినా సుగ్రీవేణైవం మనసి కృతం - యది మయా రావణ వృత్తాంతో జ్ఞాత ఇత్యుక్త స్స్యాత్తదా వ్యసనీ రామోఽయం సీతాన్వేషణే ప్రథమం మాం ప్రవర్తయేత్. తచ్చాయుక్తం వానరాణాం వాలివశంవద త్వే నాస్మదధీనత్వాభావాత్. కథంచి త్కేషాంచిద్వశీకరణేఽపి రావణేన కృతసఖ్యో వాలీ చాస్మన్మనో రథానురూపాం ప్రవృత్తిం కథం సహేత? తథా చోభయ కార్యభంగ ఇతి దూరమాలోచ్య సుమతి స్సుగ్రీవ స్త్వేవ మజ్ఞాన మభినీతవాని త్యవగంతవ్యం. న చైవం సతి వానర ప్రేషణ కాలిక సుగ్రీవవచనేన కథ మేతద్రామో నాశంక తేతి వాచ్యం. తారో క్తలక్ష్మణవచన శ్రవణేన రామస్య న హి తాదృశ శంకావకాశః. పూర్వ మయం న జానాతి, పశ్చాత్తారావచనై ర్జ్ఞాతవా నితి రామ ప్రతిపత్తి ర్భవే దితి వేద్యమ్.

* ఇచ్చట నొక యాశంక కలుగుచున్నది.

రావణుని నివాసమును గూడ నే నెరుగనని సుగ్రీవు డిచ్చటఁ జెప్పుట, ముందు సుగ్రీవుడు చెప్పబోవు వాక్యములకు విరుద్ధముగ గన్పడుచున్నది. (ఎట్లనగా) సుగ్రీవుడు వానరులను సీతను వెదకించుటకుఁ బంపునపుడు "సముద్రమున కవతలయొడ్డున శతయోజన దూరమున నొక లంక యున్నదనియు, అది దేవమానుషుల కగమ్య మనియు, ఆ లంక యంతట బాగుగ వెదుకవలయు ననియు సుగ్రీవుడు ముందుఁ జెప్పబోవు వచనమును విచారించినచో రావణ నివాసము మొదలగునవి సుగ్రీవునకు దెలిసియున్నటుల గోచరించుటచే నిచ్చట నే నేమియు నెరుగని సుగ్రీవుడు చెప్పుట యసంగతమే కాక మిత్రద్రోహముగ గూడ గన్పడుచుండెనను నాశంకకు సమాధాన మిటుల గ్రహింపనగును. సుగ్రీవుడు ప్రథమముననే తన పనిని జక్క పరచుకొనుటకై యిటులఁ జెప్పెనని తెలియవలయును. మొదటనే మిత్రద్రోహ ప్రయత్నము సుగ్రీవుడు చేయుట విరుద్ధముగ నున్నదని యనఁదగదు. (ఏల ననగా) సుగ్రీవుడు దూరదృష్టి గలవాడు కానఁ దన మనమునం దిటుల నాలోచించుకొనియెను.(ఏమన) రావణుని నివాసము మొదలగునవి నాకుఁ దెలిసియున్నవని రామునితో ముందుగ నేను జెప్పినచో సీతాలోలుడై తద్వియోగ దుఃఖముతో నున్న యీ రామచంద్రుడు సీతను వెదకుటకు మొదటనే నన్నుఁ బ్రేరేపించును. ఆ పని సమకూడ నేరదు. (ఎందువల్ల అనగా) వానరులందురు వాలి యధీనములో నుండుటవలనను నా యధీనములో నెవరును లేనందువలన నది సమకూడదని

రామచంద్రా! రావణుని గాని *వాని నివాసమును గాని వాని ప్రాబల్యమును గాని, వాని పరాక్రమమును గాని నే నెరుగను. నిజము చెప్పుచున్నాను. అయినను రాక్షస రాజును నీభార్య నపహరించిన వాడునగు నా రావణునిఁ దెగటార్చి నేను స్వయముగనే సీతను దీసికొనివచ్చి నీకు సమర్పింపగలను. అధైర్యమును విడువుము.

తత స్తత్సుహృదా ప్రోక్తై ర్భాషితై ర్ధైర్యసంయుతః,
ప్రతిశుశ్రావ రామోఽపి వధం శక్రసుతస్య తు. 15

తనకు మిత్రుడైన సుగ్రీవుడు చెప్పిన మాటలవలన రాముడు ధైర్యము గలవాడై పిమ్మట వాలి వధను గూర్చి ప్రతిజ్ఞ చేసెను.

నిర్వాసకారణం తస్య పప్రచ్ఛ చ రఘూత్తమః,
పశ్చాన్ముదాఽఽత్మవృత్తం తు యథావృత్తం రవేస్సుతః,
కీర్తయామాస రామాయ నిరామా యాత్మవిద్విషః. 16½

రామచంద్రమూర్తి సుగ్రీవుని వాలి పట్నము నుండి వెడల గొట్టిన కారణము నడుగగా సుగ్రీవుడు సంతసముతోఁ దనవృత్తాంతమును జరిగినది జరిగినట్లు శత్రుసంహారకు డగు రామునకుఁ జెప్పదొడగెను.

పురా మాయావినా మాఽభూ ద్దుందుభే స్తనయో బలీ,
కిష్కింధా మేత్య యుద్ధాయ త్వాహ్వయామాస వాలినమ్. 17½

రామచంద్రా! పూర్వము మహాబలవంతుడగు మాయావి యను దుందుభికుమారు డొకప్పుడు కిష్కింధకు వచ్చి వాలిని యుద్ధమునకుఁ బిలిచెను.

తెలియవలయును. ఏ కొలది వానరులో నా యధీనములో నున్నను, రావణునకు మిత్రుడుగా నున్న వాలి నేను జేయు ప్రయత్నమును నెట్లు సహించి యూరకుండగలడు? అప్పుడు రాముని కార్యము, నా కార్యముకూడ చెడి పోవును" అని యింతదూర మాలోచించి రావణుని నివాసము మొదలగునవి నాకుఁ దెలియవని చెప్పెనని తెలియవలయును. ఇట్లు చెప్పినచో నింకొక దోషము ప్రాప్తించును. (అది యేమన) సుగ్రీవుడు వానరులను బంపు సమయమున రావణుని నివాసమగు లంకలో బాగుగ వెదకుడని యా వానరులతో జెప్పునపుడు" నీ కిదివరకు రావణుని నివాసము తెలియదని చెప్పి యిప్పుడు తెలిసినట్లుగ నెట్లుచెప్పు చుంటి" వని రాముడు సుగ్రీవుని నెందుకై ప్రశ్నింపలేదను ప్రశ్నకు సమాధాన మేమనగా మొదట సుగ్రీవునకుఁ దెలియక పోయినను పిమ్మట సుగ్రీవునకు తార చెప్పియుండ వచ్చుననియు, తార మాటలను బట్టి సుగ్రీవుడు రావణు నివాసాదులను వానరులకు జెప్పి యుండెననియుఁ దలంచి రాముడు సుగ్రీవుని బ్రశ్నింప లేదనియు నూహింపనగును.

తత స్తేనాద్వితీయేన సమిత్యాం తు మయా సహ,
ద్వితీయేన పురా త్తూర్ణం వినిర్గత్య తు వాలినా.
నియుద్ధే తాడిత స్తూర్ణం పలాయనపర శ్చ సః,
గిరే ర్గుహాం తు మాయావీ వివేశ చ రసాతలమ్. 18-19½
సోఽపి తం త్వనుదుద్రావ తత స్తత్రైవ తిష్ఠతః,
మమాగ్రత శ్చిరాన్మాంసరుధిరౌఘః పపాత చ. 20½

అనంతరము యుద్ధములో నద్వితీయుడైన వాలి పట్నము నుండి వెంటనే నాతో గూడ బయలు దేరి బాహుయుద్ధము మాయావియను వానితో జేసి వానిని క్షుణ్ణముగాఁ జితక గొట్టగా నా మాయావి తప్పించుకొని పరుగిడి యొక పర్వతగుహలోఁ బ్రవేశించెను. వాలి యంతటితో విడువక మాయావిని వెంటనంటి గుహాంతరాళమున గూడ యుద్ధము చేయసాగెను. నేను నచ్చటనే (గుహద్వారముననే) యుంటిని. ఇట్లుండఁ గొన్ని దినములకు గుహలోపలనుండి రక్తమాంసములు బయటికి స్రవింపసాగెను.

వీక్ష్య తం భ్రాతరం మత్వా రక్షసా నిహతం పునః
నిరాశోఽహం తత శ్శోచ న్మహతా ప్రస్తరేణ తు
బిలద్వారం పిధాయాఽథ కిష్కింధా మాగతోఽభవమ్. 22½

పిమ్మట మాయావిచే వాలి హతుడయ్యెనని నేను తలంచి నిరాశుడనై దుఃఖపడుచు గొప్ప శిలను గుహద్వారమున కడ్డముగ వేసి కిష్కింధకు వచ్చితిని.

క్రమేణ జ్ఞాతవృత్తాంతై రభిషిక్త శ్చ మంత్రిభిః,
కిష్కింధాం పాలయం శ్చాహం వానరాణాం ప్రభుః స్థితః. 23½

మాయావిచే వాలి హతు డయ్యెనను వృత్తాంతము నా వలన తెలిసికొని మంత్రులు నాకుఁ బట్టాభిషేక మొనర్చిరి. ఇట్లు నేను పట్టాభిషిక్తుడనై కిష్కింధను బరిపాలించుచు వానర ప్రభువునై యుంటిని.

తతో బిలద్వారి మయాఽర్పితాం శిలా
మరత్ని కాగ్రేణ నిరస్య మేఽనుజః,
సమాగతః ప్రశ్రయ పూర్వకం మయా
నివేదితోఽ ప్యాప మయి ద్రుతం క్రుధమ్. 23½

పిమ్మట వాలియు గుహాంతరాళమున మాయావిని జంపి బిలద్వారము వద్దకు వచ్చి నా చేత నడ్డము వేయబడిన పర్వతాకారమైన గొప్ప శిలను బడద్రోసికొని బయటకు వచ్చి క్రమముగ కిష్కింధకు మహా కోపముతో వచ్చి నే నభిషిక్తుడైనట్లు వినుటచే నాగ్రహముగలవాడు కాగా నేను వాలిని బహువిధముల నంజలి ఘటించి ప్రార్థించితిని. కాని ప్రయోజనము లేదయ్యె. మహా క్రోధమును నా ముందు జూపెను.

కించాధికం మాం పరిభాష్య వాలీ, తతః పురా న్నిర్గమయాం చకార,
భూయోఽపి తేనాహ మనుద్రుతోఽహం, భూమిం పరిక్రమ్య సమంతతోఽథ! 25

ఇదియునుంగాక వాలి వచింపరాని దుర్భాషణములు నన్ను గూర్చి పలికి పురమునుండికూడ వెడలగొట్టెను. అంతటితో నన్ను విడువక భూమియందంతట వెంటాడి తరిమెను.

అనేన వాయో స్తనయేన తావ, త్సంస్మారిత స్స న్దివిజేంద్రసూనోః,
దుష్ప్రాప మేతం సమవాప మార్య, గిరిప్రదేశం మనుజాధినాథ! 26

నేను నివసించుట కాశ్రయ మెచ్చటను గన్పడక యల్లాడు సమయములో ఈ హనుమంతుడు ఋశ్యమూక పర్వతముమీదికి వాలి మతంగ మునిశాపముచేఁ బ్రవేశింపలేడను సంగతి నాకు జ్ఞాపకము చేయగా వాలికి దుష్ప్రాప్యమగు నీ గిరిప్రదేశమును బొంది యిచ్చట నివసించుచుంటిని.

రామచంద్రాస్య దేశస్య తదగమ్యత్వకారణమ్,
సావధానేన మనసా సమాకర్ణయతా ద్భవాన్. 27

రామచంద్రా! ఈ గిరి ప్రదేశమునకు వాలి చేరలేక పోవుటకుఁగల కారణమును జెప్పెదను; సావధానముగ నీవు వినుము.

దర్పోద్రేక సుదుర్ధమో దివిషదా ముద్దామభీదాయ కో
నాదాధఃకృతదుందుభి ర్విగతభీ ర్దైత్యో లులాయాకృతిః,
నామ్నా దుందుభి రాత్మనః ప్రతిభటం సంమార్గమాణః పురా
వీరం వాలిన మేత్య తేన నిహతస్సంగ్రామసీమ న్యభూత్. 28

1 స॥ రా॥ 2. కవిః

దర్పోద్రేకముచే సుదుర్దముడైన వాడును, దేవతలకు గూడ భయంకరుడును, దుందుభినిగూడ తన కంఠనాదముచే ధిక్కరించినవాఁడును, మహిషాకారుడు నయిన దుందుభి యను రక్కసు డొకడు తనకు సమానుడగు ప్రతి వీరు డెక్కడ నుండెనా యని వెదకికొనుచు తుదకుఁ గిష్కింధకు వచ్చి వాలిని యుద్ధమునకుఁ బిలచి వాలితో యుద్ధము చేసి యుద్ధరంగమున వాలిచే హతు డయ్యెను.

నిష్యందిక్షతజార్ద్ర కీకసచయః కాయ స్తతో దుందుభేః
క్రీడాకందుకవ త్సహేల మమునా రమ్యే మతంగాశ్రమే,
ప్రక్షిప్తో నిపపాత పూతి రభితః కోపో మునౌ వాలి ని
ద్రాక్శాపస్తదగమ్యతా చ నితరా మత్రర్శ్యమూకేగిరౌ. **29**

వాలి దుందుభిని జంపిన విధాన మెట్లనగా.

మహిషరూపముతో నున్న దుందుభియొక్క పాదములను బట్టుకొని గిరగిర ద్రిప్పి వాని శరీరమును నేలకు వేసి వాలి కొట్టుటవలన దుందుభి శరీరము రక్తమాంసములఁ జిమ్ముచు మతంగాశ్రమములో బడగా నారక్తమాంస దుర్గంధములచే దూషితమయిన తన యాశ్రమమును జూచి మతంగమహర్షి యీ పనిని జేసిన వాడు వాలి యని తెలిసికొని యాగ్రహము గలవాడై యీ క్రింది విధముగ శపించెను. ఈ యాశ్రమ ప్రదేశమునకు గాని, దీనికి నానుకొనియున్న ఋశ్యమూకము మీదికి గాని, వాలి ప్రవేశించినచో వెంటనే మృతినొందు గాక యనియు, దుందుభి శరీరమును నెవఁడు తన పాదాగ్రముచే నెత్తి దూరముగా పడవేయునో, వాని చేతిలో వాలి చచ్చు గాక! (యనియు మతంగ మహర్షి వాలిని శపించెను.)

అత్రస్య మత్రాపి వసన్ ద్విషంతం
మత్వా భవంతం మనుజేంద్ర! మోహాత్,
ఆఖ్యాయ ధీమా నయ మాంజనేయ
స్త్వా మార్త బంధుం సుఖయాం బభూవ. **30**

ఓ రామచంద్రా! భయపడుట కవకాశము లేక పోయినను నీవు శత్రువుచేఁ బంపబడినట్లు తలంచి మోహముచే భయమును నేను జెంద హనుమంతుడు మీ సమీపమునకు వచ్చి సంగతి యంతయుఁ దెలిసికొని నీ వార్తబంధువవు కాని శత్రువుచే బంపబడిన వాడవు కావని నాకు తిరిగి వచ్చి చెప్పి నన్ను సంతోష పెట్టెను.

వాలినస్తు యథా న స్యా ద్భయం మే త్వభయంకర
*తథా ప్రసీద భగవ న్మయా బద్ధోఽంజలిః పునః,
సాశ్రుపాతం తు కథితం సుగ్రీవేణ నిశమ్య సః
రఘువీరోఽపి తం పశ్చాదాశ్వా స్యేదం వచోఽబ్రవీత్. 31-32

ఓ యభయంకరా! రామచంద్రా! వాలివలన నాకెవ్విధమున భయము లేకుండ నుండునో, అవ్విధముగ నన్ను నీ వనుగ్రహింపుము. *నే నంజలి ఘటించి వేడుచున్నాడను, (నిన్ను శరణు పొందితినని భావము.)

ఇట్లు సుగ్రీవుడు కన్నీరు విడుచుచుఁ జెప్పిన దీనవాక్యములను రామచంద్రమూర్తి విని సుగ్రీవుని నోదార్చుచు మరల నిటులఁ బలికెను.

యావ న్నదృశ్యతే వాలీ త్వత్కళ త్రాపహృన్మయా,
స జీవే చ్ఛక్రతనయ స్తావదేవ న సంశయః. 33

---

*మయా బద్ధోఽంజలిః పునః, ఇత్యనేన శరణాగతిరుక్తా. అంజలిబంధో నామ శరణాగతి రేవ. సాచ సర్వఫలసాధనభూ తేత్యత్ర న కోఽపి విశయః. నహి కేవల మైహిక ఫలప్రదైవ సా న భవతి;కి త్వాముష్మిక ఫలసాధనభూతా చ. తథాహి "ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే" ఇతి శ్వేతాశ్వతరీ శ్రుతి వచనా దితి వేద్యం. ఏతదధికారిణోఽపి బహుధా స్థితాః. రామాయణే త్వస్మిన్నాదిత శ్చాంతపర్యంతం శరణాగతి రేవ వర్ణితా సందృశ్యతే. తథాహి "తత"స్త్వాం శరణం గతా ఇతి దేవశరణాగతి ర్బాలకాండే వర్ణితా. అయోధ్యా కాండే చ స"భ్రాతుశ్చరణౌ గాఢం నిపీడ్య రఘునందన" ఇతి సౌమిత్రి శరణాగతి ర్వర్ణితా. అత్రైవ. "శిష్యే పురస్తా చ్ఛాలాయా యావ న్మే న ప్రసీద తీతి" భరతశరణాగతి రపి వర్ణితా-కించాత్రైవ "త మేవ శరణం గత" ఇతి కాక శరణాగతి రపి వర్ణితా. ఏవమే వారణ్యకాండేఽపి "పాతుం త్వ మర్హోఽసి న "ఇతి మహర్షి శరణా గతి ర్వర్ణితా. కిష్కింధా కాండేఽపి "మయా బద్ధోంజలిః పునః" ఇతి సుగ్రీవశరణాగతి రియం వర్ణితా-సుందరకాండే "విదిత స్సహి ధర్మజ్ఞ శ్శరణాగత వత్సలః| తేన మైత్రీ భవతు తే యది జీవితు మిచ్ఛ" సీతి రావణం ప్రతి సీతయా రామశరణాగత్యుపాయ బోధనవర్ణనం కృతం. ఏవమేవ యుద్ధ కాండే "త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణం గత" ఇతి. విభీషణశరణాగతివర్ణనేన మోక్షరూప పరమపురుషార్థ సిద్ధయేపీయమేవ పరమసాధనతయా సందృశ్యతే.

యదీయం శరణాగతి రావశ్యకసర్వగుణ పరిపూర్ణే భవే త్తదా సఫలా భవేత్. అన్యథా శ్రీరామచంద్ర కృతసముద్ర శరణాగతిరివ నిష్ఫలా భవే దియ మపీతి వేద్యం. సర్వగుణ పరిపూర్ణే శ్రీరామచంద్రే న హి కదాపి కస్యాపి నిష్ఫలా శరణాగతి రభూ న్న భవతి న భవిష్యతి చేతి వేద్య మిత్యలం శాఖా చంక్రమణేన.

సుగ్రీవా! నీ భార్య నపహరించి నిన్ను వెడలఁగొట్టిన నీ యన్న యగు వాలి నా కంటికిఁ గన్పడునంత దనుక జీవించును. (అనగా నా కంటికిఁ గన్పడిన పిదప నా చేతిలో వానికిఁ జావు తప్పదని భావము.) ఇందునకు సందియము లేదు.

తారయిష్యా మ్యహం శీఘ్రం భవంతం దుఃఖసాగరాత్,
ప్రాప్నోషి నిఖిలా న్కామా న్దారా నపి సఖే ద్రుతమ్. 34

ఓ మిత్రమా! సూర్యనందనా! ఈ దుఃఖసముద్రమునుండి నిన్ను శీఘ్రములోనే నేను దరింపజేయుదును. నీవు సకల భోగములను రాజ్యమునుగూడ ననుభవింపఁ గలవు.

ఇత్యుక్తో హర్ష మాపన్న స్సుగ్రీవో రఘునందనమ్,
సంశ్లాఘ్య బహుధా ప్రాహ వచనం ప్రాంజలిః పునః. 35

---

* అంజలి ఘటించుట యనగా శరణాగతి యని యర్థము. ఆ శరణాగతి కంటె సర్వఫలసాదనము మఱియొకటి లేదనుటకు సంశయము లేదు. శరణాగతి కేవల మైహికఫలసాదనమే కాక, యాముష్మిక ఫల సాధనమై నటులఁ గూడ శ్వేతాశ్వతరోపనిషత్తు నందు "నేను మోక్షార్థినై దేవుని శరణు పొందుచున్నాను." అను వాక్యముచేఁ జెప్పబడినది యని తెలిసికొనవలయును. ఈ రామాయణమునందు మొదటినుండి తుదివరకు శరణాగతివర్ణనము విశేషముగ గన్పడును. (ఎట్లనగా) బాలకాండమున - దేవతలు "విష్ణు మూర్తిని శరణు బొందిరి" యని దేవతాశరణాగతి వర్ణింపబడినది.

అయోధ్యా కాండమున "లక్ష్మణుడు తన యన్న పాదములను గాఢముగఁ బట్టుకొని వేడుకొనెను"అని లక్ష్మణ శరణాగతి వర్ణింపబడినది. ఈ కాండముననే "రామచంద్రమూర్తి ప్రసన్ను డగు వరకు భరతుడు పర్ణశాలముందుఁ బ్రాయోపవేశము చేసె"నని చెప్పుటచే భరత శరణాగతి వర్ణింపఁబడినది "ఎచ్చటను శరణ్యము లేక రామచంద్రమూర్తినే కాకాసురుడు తిరిగి శరణుపొందెను" అని చెప్పుటచే కాకశరణాగతి వర్ణింపబడినది. ఇటులనే అరణ్యకాండమున "నీ దేశమునందున్న మమ్ముల నీవు రక్షింప నర్హుడవు "అని మహర్షి శరణాగతి వర్ణింపబడినది. కిష్కింధాకాండమున "అంజలిఘటించి వేడుచుంటిని" అని సుగ్రీవ శరణాగతి వర్ణితమయ్యెను. సుందర కాండమున "రావణా! నీవు శరణాగత వత్సలు డగు రామునితో మైత్రిచేసి కొంటివేని బ్రతుకుదువు" అను సీతా వచనముచే శరణాగతి బోధనవర్ణనము విదితమయ్యెను. యుద్ధకాండమున - "దారాపుత్త్ర ధనాగారములను విడిచి విభీషణుడు రాముని శరణుపొందెను" అనుటచే విభీషణ శరణాగతి వర్ణిత మయ్యెను. ఈ శరణాగతి సర్వగుణ పరిపూర్ణుని విషయములో సఫల మగును. లేనిచో సముద్రుని విషయమున రామశరణాగతి వలె నిష్ఫలమగు నని తెలియదగును. సర్వగుణ పరిపూర్ణుడగు శ్రీ రాముని విషయములో నెప్పుడు నెవ్వనికిని శరణాగతి వ్యర్థము కాలేదు, కాదు, కాబోదని తెలిసికొన దగినది. ఇక శాఖాచంక్రమణము చాలును.

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పుటవలన సుగ్రీవుడు సంతుష్టాంతరంగుడై రామచంద్రమూర్తిని ననేక విధములఁ గొనియాడి యంజలి ఘటించి యిటులఁ దిరిగి శ్రీరాముని గూర్చి పలికెను.

వాలినః పౌరుషం ధైర్యం వచ్మ్యహం తన్నిశమ్య తు,
యదత్రానంతరం కార్యం సమాలోచయ రాఘవ!
బ్రాహ్మే ముహూర్తే నిర్గత్య రవా వనుదితేసతి,
చతుర్భ్యోఽపి సముద్రేభ్య స్సంధ్యాం కృత్వా గృహం గతః. 36-37

ఓ రామచంద్రా! నేను ముందుగ వాలియొక్క బలపరాక్రమ ధైర్యములను గూర్చి కొంచెము నీకుఁ జెప్పెదను. నా మాటల నాలకించిన పిదప ననంతర కర్తవ్యమును గూర్చి యాలోచింపుము. వాలి బ్రాహ్మ ముహూర్తమున (అరుణోదయ వేళయందు) బయలుదేరి సూర్యోదయ మగులోపల నాలుగు సముద్రములలో సంధ్య వార్చి గృహమునకు జేరువాడు - వాని బల మాలోచింపుము.

సప్తతాలా స్త్విమే రామ! మహాంతోఽత్ర వసంతి హి,
నిష్పత్రయితు మేకైక మోజసా ఽలం బభూవ సః. 38

ఓ రామచంద్రా! ఇచ్చట గొప్ప సప్తతాలవృక్షము లుండెను. ఇంత గొప్ప వృక్షములను వాలి యల్లాడించి చెట్టున కొకయాకు లేకుండగఁ జేసినవాడు. (దీనినిఁబట్టి యతని బలమును నీవే యాలోచింపు మని భావము.)

శ్రీ రామానుపమాన మస్య తు బలం యత్రోక్త మాసీన్మయా
తాదృ కృక్రతనూద్భవం యుధి భవా న్హంతుం సమర్థః కథమ్,
ఏవం తం కథయంత మర్యమసుతం ప్రాహాథ రామానుజః
కస్మిన్కర్మణి తత్కృతే రిపువధే విశ్వాసవాం స్త్వం భవేః. 39

ఓ రామచంద్రా! నే నిపుడు చెప్పిన వాలి బలపరాక్రమ మేది గలదో యది నిరుపమాన మైనది యని తలంపుము. (ఏదో సామాన్యమైనది యని తలపవల దని భావము) అట్టి బలపరాక్రమశాలియైన వాలిని నీవు యుద్ధములో నెట్లు సంహరింపగలవు? అని యిట్లు చెప్పుచున్న సుగ్రీవునితో లక్ష్మణు డిటులఁ బలికెను. ఓ సూర్యనందనా! రామచంద్రమూర్తి యే పనినిఁజేసి చూపిన నితడు వాలి వధ చేయగల డని నీకు విశ్వాసము గలుగునో యా పనిని దెల్పుము.

ఇత్యుక్తో రవిసూను రాహ సుధియః సౌమిత్రి మేత ద్వచో
రామోఽయం యది దారయే ద్ధ్రువ మిమా నేకేన బాణేన వై
తాలా న్సప్తతు రామ మేత మతులం శక్తం చ తత్సంభృతౌ
మన్యేఽహం బలభిత్సుతా ద్ద్విషదోఽ ప్యస్మా ద్ధ్రువం బిభ్యతి. 40

ఇట్లు లక్ష్మణుడు పలుకుటతోడనే సుగ్రీవుడు సంతసిల్లి లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా! రామచంద్రమూర్తి యీ కన్పడు సప్తతాలములను నొక బాణముచే ఛేదించినచో నప్పుడు రామచంద్రుని వాలిసంహరణదక్షునిగాఁ దలచెదను. వాలి యనగా సామాన్యుడు కాడు సుమా! దేవతలు కూడ వాలి పేరు వినిన భయపడుదురు.

దుందుభ్యంగ మిదం మహాగిరినిభం పాదాగ్రతోఽయం పునః
ప్రోద్ధృత్యాథ ధనుశ్శతద్వయమితే దూరే క్షిపేచ్చే త్తదా,
మన్యే వాలివధం విధాతు మధికం శక్తం త్వహం రాఘవం
తచ్ఛక్రాత్మజ బాహువిక్రమవిదా త్వేత న్మయా ప్రోచ్యతే. 41

ఇదియునుంగాక, గొప్ప పర్వతమువలెఁ గన్పడు నట్టి దుందుభి కాయమును (శరీరమును) రామచంద్రమూర్తి తన పాదాగ్రముతో నెత్తి రెండువందల ధనువుల దూరములోఁ బడవేయ గలిగినచో నవశ్యము వాలిని శ్రీరామచంద్రమూర్తి సంహరింపఁ గలడని నేను గట్టిగ నమ్మెదను. వాలి పరాక్రమమును నేను బాగుగఁ దెలిసిన వాడ నగుటచే నింతగఁ జెప్పితిని.

న భీషయామ్యహం రామ త్వా మహం తులయే న చ,
తద్విక్రమేణ భీమేన భీతోఽహం వచ్మి రాఘవ! 42

ఓ రామచంద్రా నిన్ను భయపెట్టుటకుఁగాని, నీతో మఱియొకనినిఁ బోల్చుటకుఁ గాని నేనిట్లు చెప్పుటలేదు. ఇక నేమనగా, భయంకరమైన వాలి పరాక్రమమును జవిచూచి యుంటిని గనుక భయపడి యుండుటచే నిట్లు చెప్పుచుంటిని. (నీవు మఱియొక విధముగఁ దలంపకు మని భావము.)

ఇత్యుక్తో రాఘవ స్తూర్ణం దుందుభేః కాయ ముద్ధృతం,
దశయోజన దూరే తు పాతయామాస వై పదా. 43

ఇట్లు సుగ్రీవుడు చెప్పుచుండగా వానికి విశ్వాసమును గలుఁగ జేయుటకై వెంటనే రామచంద్రమూర్తి గొప్పదయిన దుందుభి శరీరమునుఁ దన పాదాగ్రముచే నొకమాఱు మీటగా నది పోయి పదియామడ దూరములోఁ బడెను.

తతో రాఘవ మాహేదం వచనం సూర్యనందనః
శుష్కం లఘు చ నిర్మాంసం కాయమేత త్సుదూరతః,
తవ పాతయత శ్శక్తి ర్నజ్ఞాతైతావతా విభో. 44½

పిమ్మట సుగ్రీవుడు రామచంద్రమూర్తితో నిట్లు పలికెను. రామచంద్రా! నీవిపుడు పాదాగ్రముచే దశయోజన దూరములోఁ బడవేసిన దుందుభి శరీరము ఎండి యెండి నిర్మాంసమై యున్నందున దేలికగా నున్నది. అందుచేత నది దూరములోఁ బడవచ్చును. ఇంతమాత్రముచేత నీ శక్తి, వాలి శక్తి నీ రెండిటిలో నెవరిశక్తి గొప్పదియో నిర్ధారణచేయ నశక్యము. (అనగా వాలి మాంస సహిత మయిన శరీరమును కొలది దూరములోఁ బడవేసినను, నీవు శుష్కమైన దానిని మరింత దూరములోఁ బడవేసినను సమానమే కావచ్చును. ఇంతమాత్రములో మీ యిర్వురిలోని తారతమ్యము తెలిసికొనుట శక్యము కాదని భావము.)

సప్తతాలేషు రామ త్వ మేకం వా తాలభూరుహమ్
భినత్సి యది తే శక్తే ర్వ్యక్తి ర్భవతి నాన్యథా. 45½

ఓ రామచంద్రా! నీ వీ సప్తతాలములలో నొక తాలవృక్షమును గాని బాణముచే ఛేదింపఁగలిగితివేని యప్పుడు నీ శక్తి సామర్థ్యములు వెల్లడియగును. మఱియొక విధముగ నీ శక్తి వ్యక్తము కానేరదనియెను.

ఇత్యుక్తో రాఘవ స్సద్య స్తథేత్యాదాయ వై ధనుః,
సాయకం తత్ర సంధాయ సౌమిత్రే శ్చరణం తతః.
*విమ ర్ద్యాత్మపదాంగుష్ఠమూలే నాహ శరంప్రతి. 46-47

*విమర్ద్యేతి - శ్రీ రామేణ సౌమిత్రి చరణ విమర్దనం స్వపాదాంగుష్ఠేన కృతమి త్యత్ర ఆనందరామాయణాదీతర రామాయణకథాఽత్రానుసంధేయా. తథాహి- పురా కదాచి న్మార్గే తు వాలీ తాలఫలాని వై| దృష్టాసప్తగృహీ త్వాతు సంగోప్య చ గుహాంతరే| సంధ్యా ముపాసితుం గత్వా కృత్వా సంధ్యా విధిం తతః| సమాగత్య పునస్తత్ర శక్రపుత్రో గుహాంతరే| దృష్ట్వా తాలఫలా ఘ్నంతు సర్పదష్టం క్రుధాన్వితః| శశాప తం మహావ్యాళ మేవం వాలీ తదా పునః| భోక్తుం మయార్పితా న్యత్ర సప్తతాలఫలాని తు| యతోఽదశ ద్భవాన్ సంతు సప్తతాలా స్త్వయి ధ్రువం|| తచ్ఛ్రుత్వా వాలినం చాపి శశాపైవం మహోరగః| మయి జాతాన్ సప్తతాలా న్యోఽభినత్తి కపీశ్వర| హంతా భవతు తే సత్యం న ఏవాత్ర సంశయః|| ఇతి భ్రాత్రే శేషద త్తం పూర్వశాపం విజానతా|| సూర్యపుత్రేణ రామోఽద్య తది జ్ఞాతుం పరీక్షితః| - ఇత్యాది వచనపరిశీలనే వర్తులాకారస్థిత శేషాంగస్థిత సప్తతాలఋజుతా కరణాయ రామేణ శేషాంశభూతసౌమిత్రిచరణ విమర్దనం కృత మితి వేద్యం. తథా చ సుగ్రీవేణ పున స్సప్తతాలపరీక్షాకరణం; సప్తతాలభేదనే రామ స్సమర్థ శ్చే దయం వాలినం నిహంతు మపి సమర్థ స్స్యాదితి విజ్ఞాతు మేవేతి

సుగ్రీవు డిట్లు పలుకుటతోడనే యటులనే యగుగాక యనుచు రామచంద్రమూర్తి వెంటనే తన ధనువునందు బాణమును సంధించి * లక్ష్మణుని పాదమును దన కాలి బొటనవ్రేలితో బాగుగ నదిమి పిమ్మట బాణము నుద్దేశించి యీ క్రింది విధముగఁ బలికెను.

వేద్యం కించ దుందుబి కాయతోలనేన రామస్య శారీరకబలం జ్ఞాతం; తదస్త్రబల విజ్ఞానాయ పునస్తాలబేదనపరీక్షా కృతేతి వా గ్రాహ్యం. కిం చ దుందుభిశరీర తోలయితా వాలినం సంహర్తుం క్షమోబవే దితి మతంగమునిశాపం విజానతా సుగ్రీవేణ రామః పరీక్షిత ఇతి, తథైవ సర్పశాపంవిజానతా చానేన తద్ధార్ఢ్యార్థం పున స్సప్తతాల పరీక్షాఽపి రామం ప్రత్యక్రియ తేతి చ వేద్య మితి సర్వ మనవద్యమ్.

*లక్ష్మణుని పాదమును తన కాలి బొటనవ్రేలితో బాగుగ రామచంద్రమూర్తి యదిమి మర్దించె నను విషయమున ఆనంద రామాయణము మొదలగు నితర రామాయణముల యందుఁ జెప్పబడిన యీ క్రింది కద యిచ్చట నపుసందేయ మయి యున్నది (ఎట్లన) పూర్వ మొకప్పుడు వాలి సంద్యావందనము చేసికొనుటకై నదికి వెళ్ళుచుండ మధ్య మార్గమున ఏడు తాటి పండ్లొకచోఁ బడయుండ వానిని గుహాంత రాళమున దాచి సంద్యావందనమునకై తాను వెళ్ళి సంధ్యవార్చి తిరిగి తాటిపండ్లు దాచియుంచిన గుహయొద్దకు వచ్చి చూడ నా పలములు శేషసర్పముచే దష్టములై యుండ నాగ్రహముతో నా శేషుని నీ క్రింది విధముగ వాలి శపించెను ఓ సర్పరాజమా! నేను భుజింపుటకుఁ దెచ్చి దాచుకొనిన యీ సప్తపలములను నీవు కొరికి దూషితములనుఁగాఁ జేసితివి కాన నీయం దీ సప్తతాలములు నిశ్చయముగ మొలచు గాక అని వాలి తనను శపింప, సర్పరాజును తన కిచ్చిన శాపమునకుఁ బ్రతిశాపము నీ క్రింది విదముగ వాలి కిచ్చెను ఓ యింద్రనందనా! నాయందు సప్తతాలములు మొలుచునట్లు నీవకారణముగ నన్ను శపించితివి గాన సప్తతాలములను నెవ్వడు చేదించునో, అతడే నిన్ను జంపుగాక యని తిరిగి శపించెను ఇట్లు సర్పరాజు తన యన్నయగు వాలి కిచ్చిన శాపవృత్తాంతమునుఁ దెలిసిన సుగ్రీవుడు సప్తతాలములను రాముడు చేదింప సమర్థుడగునో, కాడో, యని తెలిసికొనుటకే యిట్లు రామునిఁ బరీక్షించెనని తెలియఁదగును ఈ మొదలగు నితర రామాయణ వచనములను విచారించినచో వర్తులాకారముగ శేషుని శరీరమునందున్న సప్తతాళములను ఋజువులనుగాఁ జేయుటకై శ్రీ రామచంద్రమూర్తి శేషాంశ సంభూతుడగు లక్ష్మణుని పాదములను మర్దించెనని తెలియదగును సప్తతాలఛేదనపరీక్ష సుగ్రీవుడు రాముని గూర్చి చేయుటలోని యభిప్రాయ మేమనగా సప్తతాలములను చేదింప సమర్థుడైనచో నప్పుడు వాలినిఁ గూడ సంహరింప సమర్థు డగునని తెలిసికొనుట కని తెలియవలయును

ఇదియునుంగాక, దుందుబి శరీరమును దూరముగఁ బడవేయుట చేతను రాముని శారీరక బలమునుఁ దెలిసికొనినవాడయ్యును, రాముని యస్త్రబలమును గూడఁ దెలిసికొనుటకై తిరిగి సుగ్రీవుడు రాముని గూర్చి సప్తతాలఛేదన పరీక్ష చేసెనని తెలియదగును ఇదియునుంగాక, దుందుబి శరీరము నెవ్వడు తన పాదాగ్రముతో నెత్తి దూరమునఁ బడవేయునో వాని చేతిలో వాలికి మరణము గలుగు నటుల మతంగముని శాప మిచ్చియున్నందున నా సంగతిని దెలిసిన సుగ్రీవుడు దుందుబి శరీరమును నెత్తి దూరముగఁ బడవేయుమని రాముని పరీక్షించె నని కూడఁ దెలియదగును అటులనే సర్పశాపము సంగతి సుగ్రీవునకుఁ దెలిసియున్నందున తాలచేదన పరీక్షకూడ దృఢవిశ్వాసమునకై తిరిగి రామునిఁ జేసెనని తెలియదగును

*భావో ఽస్తి చేత్కౌశికనందనపాదయో ర్మే
యద్యస్మ్యహం ద్విజతిరస్కృతిరోషహీనః,
నా న్యాంగనాసు చ మన శ్చర సప్తతాలా
న్భిత్వా తదా ప్రవిశ భూతల మప్యగాధమ్. 48

ఓ బాణమా! నేను కౌశికుని పాదారవిందములయందు సద్భావము గలవాడ నైతినేని, మఱియు బ్రాహ్మణు లవమానించినను రోషము లేనివాడనైతినేని,

---

ప్రతిజ్ఞాపద్ధతిః

*భారతవర్షే త్వధునా ప్రాచీనప్రతిజ్ఞాపద్ధతి ర్విస్ఖలితాఽభూ దితి వక్తుం శక్యతే. అస్మిన్కాలే పరిదృశ్యమాన ప్రతిజ్ఞావిధిస్తు సర్వథా హేయఏవ. వైదిక కాలీనప్రతిజ్ఞావిధి స్త్వత్యంత రమణీయతయాఽవర్తత. రామాయణ మహాభారత కాలపర్యంత మ వ్యవికలతయా వర్తత ఇతి విజ్ఞాయతే.యదా భారతవర్షస్య పరచక్ర సంసర్గ స్సంబభూవ తదా ప్రభృతి ప్రాచీన పద్ధతి రథఃపతి తేతి వక్తుం న కో ఽపి ద్వాపర. యదా సమాజోపరి మర్యాదాప్రవర్తకో నిగ్రహానుగ్రహప్రవర్తకో నీతి సంచాలక శ్చ రాజా నాభూ త్తదా సదాచారరీతి నీతి ప్రతిజ్ఞాదిషు పరివర్తన మభూదితి వక్తుం శక్యతే. ప్రతిజ్ఞా తు పవిత్రేషు పవిత్రా, ప్రియేషు ప్రియా, సర్వదేశేషు సర్వజాతి ష్వప్యవిచ్ఛిన్న సంప్రదాయాగతా చ భవతి. అస్మి న్రామాయణే ప్రతిజ్ఞావిధిస్తు బహుషు స్థలేషు బహుధా సందృశ్యతే. సుందరకాండే - "యద్యస్తి పతిశుశ్రూషా యద్యస్తి చరితం తపః| యద్యస్తి చైకపత్నీత్వం శీతో భవ హనూమతే" ఇతి సీతాప్రతిజ్ఞా వచనాని హనుమద్వాలవహ్ని నిక్షేపవేలాయాం సందృశ్యంతే. తత్కాలీన లోకస్థితి గురుద్విజపతి భక్త్యాదయో యాదృగున్నతపదే స్థితా ఇత్యనేన విజ్ఞాయంతే. అధునా తాదృక్ఛీచపదే తే సర్వేప్యవర్తంత ఇతి కథనం విచారకర మిత్యలం పల్లవితేన.

*ప్రతిజ్ఞాపూర్వకముగా

భారత వర్షమున నిప్పుడు ప్రాచీన ప్రతిజ్ఞా పద్ధతి భ్రష్టమైన దని చెప్ప శక్యమగుచున్నది. ఈ కాలమునఁ గన్పడు ప్రతినలు కడు హేయములుగా నుండును. పూర్వకాలమున (అనగా వైదికకాలమున) ప్రతినలు కడు రమ్యములుగా నుండెడివి. రామాయణ మహాభారతాది కాలమువరకు గూడ నా ప్రతిజ్ఞా విధి మిక్కిలి యవిచ్ఛిన్నముగ నుండెడి దని చెప్పవచ్చును. మన భరత వర్షము పర రాష్ట్ర సంబంధ మెప్పుడు కలదయ్యెనో, అప్పుడే సదాచార సంపద యడుగంటెను. అందుచేతనే యాత్మ విశ్వాసమే లేనందున నిట్టి ప్రతిజ్ఞా పద్ధతికూడ నధః పతిత మయ్యెను.

ఎప్పుడు సమాజముపై మర్యాద, దండనీతి నిగ్రహానుగ్రహములను బ్రవర్తింపఁజేయు రాజుండడో అప్పుడే పూర్వాచార పద్ధతులలో మార్పు ప్రారంభమయ్యెను. ఆత్మవిశ్వాసమునకై యిట్టి ప్రతిజ్ఞ చేయుట యాచారమైనట్లు తెలియబడుచున్నది. ఈ ప్రతిన పవిత్రములలో కెల్లఁ బ్రియమును, సర్వదేశముల యందు, సర్వజాతులయందు నవిచ్ఛిన్న సంప్రదాయముగా వచ్చునదియు గూడ నై యున్నది. ఈ రామాయణములో విశేషముగా నిట్టి ప్రతినలు గన్పడును. సుందరకాండమున హనుమంతుని తోకకు నిప్పంటించినట్లు సీత తెలిసికొని యగ్ని దేవు నుద్దేశించి యిట్లు పలికెను.

ఇతర స్త్రీలయందు మనస్సు లేనివాడ నైతినేని, యీ సప్తతాలములను ఛేదించెదను గాక ఇంతియే కాక యీ పర్వతమును భూమినిఁగూడ ఛేదించి నా యమ్ములపొదిలోఁ దిరిగి ప్రవేశించెదవుగాక యని * ప్రతిజ్ఞా పూర్వకముగ శరము నుద్దేశించి రామచంద్రమూర్తి పలికెను.

ఇత్యుక్త్వా సప్తతాలేషు ప్రతిజ్ఞా పూర్వకం శరం
తత్యాజ రాఘవ స్సప్తతాలా న్భిత్వా శరోఽప్యథ,
భిత్వా తతఃపరం త్వద్రిం భిత్వా భూమిం సమేత్య తు
ప్రవివేశ చ రామస్య తూణీరే పూర్వవ ద్విభోః. 49-50

ఇట్లు రామచంద్రమూర్తి ప్రతిజ్ఞాపూర్వకముగ బాణమును సప్త తాలముల మీదను విడువగా నా బాణము మహావేగముగఁ బోయి సప్తతాల వృక్షములను చేదించుటయే కాక యా పర్వతమును గూడ ఛేదించుకొని యంతటితో విడువక భూమినిఁగూడ బ్రద్దలు చేసి తిరిగి వచ్చి రామచంద్రప్రభువు యొక్క యమ్ములపొదిలోఁ బ్రవేశించెను.

సుగ్రీవ స్తుష్టహృదయ స్సమాలింగ్య రఘూత్తమమ్,
సంశ్లాఘ్య బహుధా ప్రాహ పునరేవం మహామతిః. 51

పిమ్మట సుగ్రీవుడు సంతోషించి రామచంద్రమూర్తినిఁ గౌగిలించుకొని యనేక విధములఁ గొనియాడి యిట్లు పలికెను.

వాలినే సురనాథేన పురా దత్తాఽస్తి మాలికా
యాం దృష్ట్వా రిపవో యుద్ధే గతవీర్యా భవంతి హి. 52

రామచంద్రా! నీ విపుడు చేసిన ఘనకార్యముల వలన వాలిని జయింప గలవు. కాని చిన్న విన్నపమింకొకటి యున్నది. వాలి కంఠమున దేవేంద్రు డిచ్చిన సువర్ణమాలిక యొకటి యున్నది. ఆ మాలిక గొప్ప ప్రభావము గలది. ఆ మాలిక శత్రువులకు గన్పడిన వారలు నిర్వీర్యులు (తేజోహీనులు) అగుచుందురు.

"ఓ యగ్నిహోత్రుడా! నేను ప్రతివ్రతను, పతిశుశ్రూషా పరురాలున్ను, వ్రతపరురాలనైన పక్షమున హనుమంతుని విషయమున శీతలముగ నుండుము" అని ప్రతినజేసెను. దీనినిబట్టి విచారించిన నా కాలమున లోకస్థితి. సదాచారపరాయణత. పతిభక్తి, గురుభక్తి, బ్రాహ్మణభక్తి మొదలగునని యెంతయున్నత స్థితిలో నున్న వో అని యిప్పుడంత నీచ స్థితిలో నున్నవని చెప్పుట విచారకర మయి యున్నది

యా పురా కశ్యపే నైవ తపసా దుష్కరేణ చ,
శివాల్ల బ్ధాఽర్పితా పుత్త్ర మింద్రం తేనాపి వాలినే.
ప్రీత్యార్పితా మాలికా సా వాలీ కంఠే బిభర్తి తామ్,
తస్యాస్త్వం దర్శనా ద్రామ గతసత్త్వో భవిష్యసి.
తత్రోపాయం చింతయ త్వం యేన తేఽ ద్య జయో భవేత్. 53-54½

ఆ మాలిక వృత్తాంతము చెప్పెద వినుము. పూర్వము కశ్యప మహర్షి దుష్కరమైన తపస్సు చేయ నాతపమునకు శివుడు మెచ్చి యీ సువర్ణమాలికను శివుడు కశ్యపున కిచ్చెను. ఆ కశ్యపుడు తన పుత్త్రుడయిన యింద్రునకుఁ బ్రేమతో నీమాలిక నిచ్చెను. ఆ యింద్రుడు తన పుత్త్ర డయిన వాలియందున్న ప్రేమచే నితనికి దాని నిచ్చెను వాలి యింద్రునిచే నీయబడిన సువర్ణమాలికను కంఠమున నెప్పుడును ధరించుచుండును. అట్టి మాలికను నీవు చూచుటతోఁ దేజోవిహీనుడవు కాగలవు ఏ యుపాయముచే నీకు జయము సమకూరునో, ఆ యుపాయమును గూడ నద్దాని విషయములో నాలోచింపు మనియెను

తత్తస్య వచనం శ్రుత్వా స్మృత్వా సర్పం త మాహ సః,
య శ్శాపా న్మోచితోఽసి త్వం సప్త తాలభిదా మయా.
గత్వా త్వం మమ వాక్యేన కిష్కింధాం నిశి వాలినమ్
నిద్రావశం గతం వీక్ష్య హృత్వా తద్గళ మాలికామ్
సమాహరేతి కథితః కిష్కింధా మేత్య పన్నగః,
నిద్రావశం వాలినం తు నిరీక్ష్య చ శనైర్గతః.
తన్మంచక స్థితాం మాలాం గృహీత్వా చ సమాగతః,
రాఘవాయ దదౌ సోఽపి తేన తాం మాలికాం పునః,
ప్రేషయామాస దేవేంద్రం సర్వత్ర విజయ ప్రదామ్. 55-59

ఆ సుగ్రీవుని వచనములను రామచంద్రమూర్తి విని వెంటనే శేషసర్పమును స్మరింప నా సర్పరాజము వచ్చెను. పిమ్మట నా సర్పరాజముతో రామచంద్రమూర్తి యిటులఁ జెప్పెను ఓ సర్పరాజమా! నీయందు మొలచియున్న సప్తతాలములను నేను ఛేదించి నిన్ను శాపవిముక్తునిఁ జేసితిని. కావున నీవు నాకొక సహాయము చేయుము. (ఏమనగా) నీవు కిష్కింధకు వెళ్లి రాత్రి భాగమున వాలి నిద్రాపరవశుడై యుండగా వాని మెడలో నున్న సువర్ణమాలికను దీసికొని రమ్ము- అని శ్రీ రాముడు చెప్ప సర్పరాజు నట్లే చేయుదు నని చెప్పి కిష్కింధకుఁబోయి రాత్రి

కాలమున వాలి గాఢనిద్రలో నుండ మంచమునకుఁ దగిలించియున్న యా స్వర్ణమాలికను దీసికొనివచ్చి రామచంద్రున కిచ్చెను. రామచంద్రమూర్తియును బిమ్మట నా సర్వరాజము చేతనే జయప్రదమయిన యా మాలికను దేవేంద్రునకుఁ బంపెను.

తతో ముదంగత స్సూర్యనందనః ప్రాహ రాఘవమ్,
త్వమ్ సాక్షాల్లోకనాథోఽసి పరమేశో న సంశయః. 50

పిదప సుగ్రీవుడు బహుసంతోషముతో శ్రీరాముని గూర్చి యిటులఁ బలికెను. ఓ రామచంద్రా! నీవు సాక్షాల్లోకేశుడవు, పరమేశ్వరుడవునై యున్నావు. సందియము లేదు.

మత్పూర్వార్జితపుణ్యసంచయవశా దేవాహ మద్య త్వయా,
మైత్రీమానయ మస్మి రాఘవ! సదా త్వత్సేవకోఽహం ధ్రువమ్.
స్వామీ త్వం మమ తావకీన చరణద్వంద్వే రతిం మే సదా,
కుర్వీతాఢ్య! భవాన్సదాశ్రితజనానందాఽ స్తు తుభ్యం నమః. 61

ఓ రామచంద్రా! నా పూర్వార్జిత పుణ్య విశేషముచే నీ మైత్రి నాకు లభించెను. నేను నీ సేవకుడను. నీవు నాకు స్వామివి. నీ పాదారవిందములయం దనురాగమును నా కెల్లప్పుడు నుండున ట్లనుగ్రహింపుము. ఆశ్రితజనానందా! నీకు నమస్కారము.

ఇతి తం రాఘవం స్తుత్వా నత్వా రఘుపతిం పునః
ఆత్మరక్షణభారంతు రాఘవేఽనిక్షిపచ్చ సః. 62

ఈ ప్రకారముగ సుగ్రీవుడు రాముని స్తుతించి నమస్కరించియుఁ దన రక్షణ భారమును రాముని యందుంచెను.

రాఘవోఽప్యజయం తస్మై వితీర్య ప్రాహ తం పునః,
శక్రాత్మజస్య తే సూర్యపుత్రస్య చ కథం ద్వయోః.
యువయో ర్భాతృభావోఽభూ దితి శంకా ప్రజాయతే,
హనూమతోఽహం జ్ఞాస్యామి నాన్యథా శంక్యతాం త్వయా.
ఇత్యుక్త స్సోఽపి సంతుష్ట స్త థేత్యంగీచకార సః. 63-64½

రాముడును సుగ్రీవున కభయము నిచ్చుచు నిటులఁ బలికెను. ఓ సుగ్రీవా! నీవు సూర్యపుత్త్రుడవును వాలి యింద్రపుత్త్రుడును గదా, ఇట్టి స్థితిలో మీ యిర్వురును సోదరు లెట్లయితి రని నాకు సందియము గలదు. సందేహ నివృత్తికై మీ జన్మవృత్తాంతమును హనుమంతునివలనఁ దెలిసికొనియెదను. నీవు వేఱుగఁ దలంపకు మనియెను. సుగ్రీవుడు సంతసముతో నట్లనే కానిమ్మని యంగీకరించెను.

ఇత్యాశ్చర్య రామాయణే కిష్కింధాకాండే పంచమ స్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున కిష్కింధాకాండమున నైదవసర్గ సమాప్తము.

★★★★★★

షష్ఠ స్సర్గః - షష్ఠసర్గ

[1]సుగ్రీవజన్మవృత్తాంతం సర్వజ్ఞోఽప్యథ రాఘవః,
పప్రచ్ఛ వాయుతనయం మాయామానుష విగ్రహః. 1

పిమ్మట రామచంద్రమూర్తి తాను సర్వజ్ఞు డయినను మాయామానుష విగ్రహు డైనందునఁ దెలియనివానివలె సుగ్రీవుని జన్మవృత్తాంతము హనుమంతునిఁ బ్రశ్నించెను.

ఇత్యుక్తః ప్రాహ తం సోఽపి సుగ్రీవచరితం పునః,
మేరౌ స్వర్ణమయే పూర్వం కదాచి ద్దేవసంసది.
భగవద్భక్తిగోష్ఠ్యాం తు నేత్రాభ్యాం బ్రహ్మణ స్తదా,
ఆనందాశ్రు జలం దివ్యం యావ త్పతతి భూతలే.
తావత్కరే విధి ర్ధృత్వా సంచింత్య హృదయే క్షణం,
తత్యాజ తజ్జలం భూమ్యాం తస్మాజ్జాతో మహాన్కపిః. 2-4

ఇట్లు రామచంద్రమూర్తిచే నడుగబడి హనుమంతుడు సుగ్రీవుని చరిత్రను రామచంద్రమూర్తి కీ విధముగఁ జెప్పఁ దొడగెను. రామచంద్రా! పూర్వ మొకప్పుడు సువర్ణమయమై యొప్పుచున్న మేరు పర్వతమున దేవతాసభ జరుగుచుండెను. ఆ సభలో భగవద్భక్తి సంబంధమైన ప్రసంగము జరుగుచుండ తన నేత్రముల నుండి యానంద బాష్పములు స్రవించి భూమియందుఁబడఁ బోవుచుండ బ్రహ్మదేవుడు నా జలమును దన చేతిలోఁబట్టి క్షణకాలము మనస్సున ధ్యానించి భూమిపై విడువగా భూమిపైని యా రజస్సు (ధూళి) నుండి యొక వానరుడు పుట్టెను. (రజస్సు నుండి పుట్టుటవలన నా వానరుడు ఋక్షరజాడని పేరు గలిగెను.)

త మాహ ద్రుహిణో వత్స! త్వమస్మి న్నచలే వస,
ఇత్యుక్త స్సోఽపి తత్రైవ సుచిరం న్యవస ద్గిరౌ. 5

పిమ్మట బ్రహ్మదేవుడు నా వానరునితో వత్సా! నీ వీ మేరు పర్వత ప్రాంతముననే నివసించుచుండుము అని చెప్పగా నా వానరుడు తద్వచనానుసారముగా నా పర్వత ప్రాంతముననే నివసించుచుండెను.

---

1. కవిః.

ఏవం బహుగతే కాలే సతి ఋక్షరజాః పునః,
కదాచిత్పర్యట న్మేరౌ ఫలమూలార్థ ముద్యతః.
అపశ్య ద్దివ్యసలిలాం వాపీం మణిశిలాంచితామ్,
పానీయం పాతు మగమ త్తత్ర ప్రతికృతిం నిజామ్.
దృష్ట్వా ప్రతికపిం మత్వా ధర్తుం తమపత జ్జలే. 6-7½

ఇట్లు చిరకాలము గడచిన పిమ్మట ఋక్షరాజు ఒకప్పుడు, ఫల మూలాదులకై మేరు పర్వతమున సంచరించుచుండ మణులచేఁ గట్టబడిన సోపానములు గల యొక దిగుడు బావి కన్పడెను. అచ్చటకు నీరు త్రాగుటకై యేగి యందున ప్రతిఫలించిన తన ప్రతిబింబమును జూచి ప్రతివీరుడగు వానరు డెవడో మఱియొక డందుండె నని తలంచి వానినిఁ బట్టుకొనుటకు నందున దుమికెను.

తత్రాదృష్ట్వా ప్రతికపిం బహి రాగా త్కపిః పునః,
*క్షణే నాభూ త్కపి స్సోఽయం వానరీరూపవాం స్తతః. 8½

*ఆ జలమునం దెంత వెదకినను ప్రతికక్షి యని తనచేఁ దలంచబడిన మఱియొక వానరు డెవ్వడును గన్పడనందున వేసారి బయటికి వచ్చెను. పిమ్మట నుత్తరక్షణముననే యా వానరుడు స్త్రీ రూపము గలవాడయ్యెను తన పురుషవానర రూపము పోయిన దయ్యెను.

తద్వానరీం స్త్రియం రమ్యాం ఖే గచ్ఛ న్మఘవా పునః,
నిరీక్ష్య మోహిత స్తస్య వీర్యం వాలేఽ పత త్తదా,
తస్మా ద్వాలీ సమభవ చ్ఛక్రతుల్యపరాక్రమః.
మహేంద్రోఽపి స్వపుత్త్రాయ సమరే విజయప్రదామ్
సువర్ణ మాలికాం దత్వా వరా నన్యా న్దివం యయౌ. 9-10-11

దివ్యసుందర విగ్రహముతో నొప్పుచున్న యా వానర స్త్రీని, గగనమార్గమున నెచ్చటకో పోవుచున్న దేవేంద్రుడు చూచి కామ మోహితు డయ్యెను. ఇంతలో దేవేంద్రుని వీర్యము స్ఖలితమై యా వానర స్త్రీ వాలమునందుఁ బడగా

---

* పురుషవానరస్య ఋక్షరజసో వానర స్త్రీ రూపప్రాప్తి కారణం పార్వతీ శాప ఇతి వేద్యం

* పురుషవానరుడుగా నుండెడి యా ఋక్షరజు డను వానరుడు దిగుడు బావిలో దిగుటతోడనే వానర స్త్రీ రూపము గలవాడగుటకుఁ బార్వతీశాపము కారణమని తెలియదగును (పార్వతి యొకప్పుడు కొండొక కారణముచే నా బావిలోఁ బ్రవేశించిన పురుషుడు స్త్రీ యగుగాత యని శాపము పెట్టెనని తెలియవలెను)

నావాలమునుండి యొక వానరు డుద్భవించెను. వాలము నుండి పుట్టినవాడు గనుకనే వాలి యని యా వానరునకుఁ బేరు గలిగెను. దేవేంద్రుడు తన పుత్త్రుడగు వాలికి యుద్ధములలో జయము నొనగూర్చ సమర్థమగు నొక సువర్ణమాలిక నిచ్చి స్వర్గమున కేగెను.

సూర్యోఽపఽథ సమాగచ్ఛ న్గగనే తాం నిరీక్ష్య తు,
భూత్వా కామవశ స్సద్యో వీర్యం తత్యాజ వై నిజమ్.
తద్వీర్య మపత త్తస్యా గ్రీవాయాం తు తతః పునః
సుగ్రీవ ఇతి నామాఽయం సముద్భూతోఽ భవ ద్విభో. 12-13

పిమ్మట గగనమార్గమున సంచరించుచున్న సూర్యుడు, ఆ వానర స్త్రీనిఁ జూచుసరికి వీర్యస్ఖలన మయ్యెను. ఆ స్ఖలితమైన సూర్యుని రేతస్సు వానర స్త్రీ యొక్క చక్కని గ్రీవము నందు (కంఠమునందు) బడెను. పిమ్మట వానర స్త్రీ గ్రీవము నుండి యొక వానరు డుద్భవించెను. గ్రీవము నుండి (కంఠము నుండి) పుట్టినవాడు కాన సుగ్రీవుడని యా వానరునకు నామము కలిగెను.

దివాకరోఽపి సద్భక్తి మనుగృహ్యాత్మజాయ తు,
మాం పున ర్భావిసచివం ప్రోక్త్వా త్రిదివ మాప్తవాన్. 14

పిమ్మట సూర్యుడు తన పుత్త్రునకు దైవభక్తి యుండునట్లు వరమిచ్చుటయే కాక తన శిష్యుడనైన నేను సుగ్రీవునకు మంత్రిగాఁ గూడ ముందు నుండునట్లు చెప్పి స్వర్గమున కేగెను.

***పుత్రద్వయ మథాఽదాయ గత్వా సా నిద్రితా క్వచిత్,**
ప్రభాతేఽపశ్య దాత్మానం పూర్వవ ద్వానరాకృతిమ్. 15

పిమ్మట నా పిల్లల నిర్వురను దీసికొని యా వానర స్త్రీ యొక వనమున కేగి యచ్చట నిద్రించి ప్రాతః కాలమున లేచి చూచు కొనగాఁ దాను * పూర్వపు పురుష వానర రూపముతో నుండెను.

తద్వృత్తం తు విధి ర్జ్ఞాత్వా కిష్కింధా రాజ్య ముత్తమమ్,
దదౌ తద్వానరేంద్రాయ పుత్త్రాభ్యాం తత్ర సోఽవసత్. 16

---

* తద్వనేప్రవిష్టానాం సుందరీణాం పురుషరూపప్రాప్తి రస్త్వితి - కశ్చన తద్వనస్య శాపం దదా వితి జ్ఞేయం.

* ఆ వనమునఁ బ్రవేశించిన స్త్రీలు పురుష రూపము గలవారగు నటులఁ బూర్వమొక ముని యా వనమునకు శాప మిచ్చెనని తెలియదగును.

ఆ జరిగిన వృత్తాంతము నంతను బ్రహ్మ దేవుడు తెలిసికొని తన పుత్త్రుడగు ఋక్షరజు డనియెడి యా వానరునిఁ బిలచి కిష్కింధా రాజ్యము నతని కిచ్చి యా రాజ్యమును బరిపాలించు కొనుచుఁ బుత్త్రులతో నచ్చట నుండున ట్లానతీయ నా ఋక్షరజుడును బ్రహ్మ యానతిచే దన పుత్త్రులగు వాలి సుగ్రీవుల వెంటనిడుకొని కిష్కింధకు వచ్చి ప్రవేశించి కిష్కింధా రాజ్యమును బాలించు చుండెను.

> మృతేర్ర రజసి ప్రాప్య వాలీ పశ్చా త్కపీశతామ్,
> కిష్కింధాం పాలయ న్నాసీ ద్బహువానరసేవితః.
> **సుషేణ దుహితాం తారాం పరిణీ యేంద్రనందనః,
> అజయ్య స్సర్వభూతానాం వానరేశోఽవసత్పురే.
> అనంతరకథా వృత్తం సుగ్రీవేణ తవ ప్రభో!,
> కథితం చాభవ త్త్రోక్తం మయా ప్రశ్నానురూపకమ్. 17-18-19

ఋక్షరజుడు కొంతకాలమునకు మృతినొందగా వాని జ్యేష్ఠ పుత్త్రుడగు వాలి వానరరాజై **సుషేణుని కూతురగు తారను వివాహము చేసికొని యెవ్వరును జయింప నశక్యుడై యా కిష్కింధా పురమునందే నివసించుచుండెను. రామచంద్ర ప్రభూ! అనంతర కథా వృత్తాంతము సుగ్రీవుడు నీ కిదివరకే చెప్పియుండెను. (అనగా సుగ్రీవునకును వాలికిని గలిగిన వైర కారణమును సుగ్రీవుడు నీ కిదివరకు స్వయముగనే చెప్పియుండెను.) రామచంద్ర ప్రభూ! నీ ప్రశ్నకు వగినట్లు సమాధానము చెప్పితిని.

** సుషేణదుహి తేతి - నను సముద్రదుహితు స్తారాయాః కథం సుషేణదుహితృత్వ ముపపద్యత ఇతి చే ద్వాల్మీకి రామాయణ వ్యాఖ్యానకృద్భి రేవ మస్మి న్సమర్థితం. సముద్రదుహితరం రూపసౌందర్యమోహినీం తారాం నిరీక్ష్య వాలి తద్దక్షిణం కర మగ్రహీత్. సుషేణ స్తద్వామకరం గృహీతవాన్-అన్యోన్య వివాద స్తయో స్సమజని. తతో దేవై స్సుషేణదుహితృత్వం వాలినో జాయాత్వం చ వినిశ్చితం. దేవై స్సుషేణకలహే పుత్రీతి ప్రతిపాదితా| సుషేణో దుహితు స్తస్యా స్స్వయం వర మకల్పయత్ || ఇత్థ మూఢా కపీంద్రేణ తారా సర్వాంగ సుందరీ, సుగ్రీవ మేకదా రాత్రౌ రూపసాదృశ్యమోహితా న మమాయోనిజాయా స్స్వద్గ్రహితోఽనుభవః పరైః.ఇతి.

** సుషేణుని కూతురగు తారను - ఇచ్చట నొక యాశంక కలుగు చున్నది. సముద్రుని కూతురు తార యని ప్రతీతి యుండ నిచ్చట సుషేణుని కూతురు తార యని చెప్పుట యెట్లు సమంజస మగునని. ఆ యాశంకకు సమాధానము వాల్మీకి రామాయణమున తద్వ్యాఖ్యానకారులచే జెప్పబడినది. అదియే యిచ్చట జెప్పబడుచున్నది. సముద్ర మథన సమయములోఁ దార సముద్రము నుండి యుద్భవింప సౌందర్యాదులచే సర్వజన మోహినియై యున్న సముద్రుని కూతురగు తారను

తచ్ఛ్రుత్వా రాఘవ స్తుష్ట స్సుగ్రీవం త్వేవ మాహ సః,
హనుమజ్జన్మ వృత్తాంతం శ్రోతు మిచ్ఛాఽ స్తి మే సఖే!
యది జానాసి తద్వృత్త ముక్త్వా నందయ మాం ద్రుతమ్,
తచ్ఛ్రుత్వా వక్తు మారేభే తద్వృత్తం రవినందనః. 20-21

రామచంద్రమూర్తియు హనుమంతుడు చెప్పిన సుగ్రీవజన్మ కర్మ వృత్తాంతమును విని సంతసించి పిమ్మట సుగ్రీవునితో నిటులఁ బలికెను. ఓ మిత్రమా! హనుమజ్జన్మ వృత్తాంతమును గూడ వినఁ గుతూహలముగా నున్నది. ఎవని యాత్మకథను వాడు చెప్పుకొనుట సమంజసము కాదు కాన, నతని జన్మకర్మ వృత్తాంతము నీకుఁ దెలిసినచో నాకుఁ జెప్పి యానందింపజేయుము అని రామచంద్రమూర్తి యడుగ సుగ్రీవుడు హనుమజ్జన్మ కర్మ వృత్తాంతము నిట్లు చెప్ప నారంభించెను.

పురా కుంజరనామాఽభూ త్తత్సుతా త్వంజనాభిధా.
కేసరీనామ విఖ్యాతో వానర స్తాం నరాధిప!
పరిణీయ తయా సాకం భోగా న్భుక్త్వా చిరం తతః.
అసారభూతం సంసారం మత్వా గంతుం తపోవనమ్,
వినిశ్చిత్య తదా భార్యా మాహూ యేద మువాచ సః. 22-23½

రామచంద్రా! పూర్వము కుంజరు డను వానరోత్తము డొక డుండెను. అతని పుత్రిక యయిన, అంజనా దేవిని కేసరి యను వానరోత్తముడు వివాహమాడి యామెతో గూడఁ జిరకాలము గార్హస్థ్య భోగములు ననుభవించి, సంసారము నిస్సారమని పిదపఁ దలంచి తపోవనమున కేగఁ దలచి భార్యను పిలిచి యిటులఁ బలికెను.

వాలి చూచి తనకు గావలయు నని యామె కుడి చేతిని బట్టి లాగెను. నాకు గావలయునని సుషేణు డామెయొక్క యెడమ చేతిని బట్టి లాగెను. ఇట్లు వీర లుభయులు వివాద పడుచుండ నచ్చటనున్న దేవతలు వీరల తగవును మధ్యవర్తులుగా నుండి యిట్లు పరిష్కరించిరి. భర్తచే బట్టుకొనదగిన కుడిచేతిని వాలి పట్టుకొనుట వలన తారకు వాలి భర్త యనియు, సుషేణు డీమెకుఁ దండ్రిగా నుండుగాక యనియు నిశ్చయించిరి. పురాణాంతరమున గూడ నిట్లె కన్పడును. వాలి సుషేణుల కలహములో దేవతలు సుషేణునకుఁ దారను పుత్రికగాఁజెప్పిన కారణమున సుషేణుఁడామెను బుత్రికగా స్వీకరించి స్వయంవరమును గల్పింప నామె వాలిని వరించి నట్లును, ఇట్లు వాలిచే బరిణీతయైన సర్వాంగ సుందరి యగు తార యెుకప్పుడు సుగ్రీవుని సౌందార్యాదులచే మోహితురాలై నే నయోనిజురాలను గాన పరపురుష సంసర్గ దోషము నాకు లేదని సుగ్రీవునితో జెప్పినట్లు గన్పడుచున్నది.

తపః కర్తు మహం యామి యావదాగమనం మమ
ఆరాధయంతీ మరుతం దేవం గేహే వస ప్రియే
ఇత్యుక్త్వా కేసరీ చాథ తపఃకర్తుం వనం యయౌ. 24-25

ఓ ప్రేయసి! మనకు సంతానమా లేక పోయెను. సంసారమా నిస్సారము కానఁ గొంత కాలము తపస్సు చేసికొనుటకై నేను వెళ్ళుచుంటిని. నేను దిరిగి వచ్చువరకు గృహమునందే నివసించుచు వాయుదేవుని నీవారాధించుచుండుము అని చెప్పి పిమ్మట కేసరి తపోవనమున కేగెను.

భర్త్రాజ్ఞయాఽథ మరుత మర్చయన్తీం స్థితాంజనా,
కదాచి ద్వాయుదేవోఽపి నిజరూపం సమాశ్రితః.
దత్వా చ దర్శనం తస్యై మోహిత స్తా మువాచ సః,
ఆరాధయసి యం దేవి సోఽహం త్వాం ద్రష్టుమాగతః.
కించ తే పుత్రహీనాయాః పుత్త్రం దాతుమనా స్త్వహమ్,
సమాగాం వ్రతభంగ స్తే యథా తు న భవే త్తథా.
దత్వా వరం శైవవీర్యం నిక్షేపేయం త్వయి ప్రియే,
మయి గుప్తం రుద్రవీర్యం ధర్తు మంగీకురు ద్రుతమ్.
కించ రుద్రాంశసంభూతో భవిష్యతి సుత స్తవ
ఇత్యుక్త్వాతు తయా సద్య స్సంగమ్య పవన స్తదా,
తస్యాం నిక్షిప్య త ద్వీర్యం స్వస్మి న్గుప్తం తతోఽగమత్. 26-30½

అనంతరము భర్తయాజ్ఞాప్రకారము అంజనా దేవి వాయుదేవు నారాధించుచు గృహము నందే యుండగా నొకప్పుడు వాయుదేవుడు నిజరూపముతో నా యంజనా దేవికి దర్శన మిచ్చి తద్రూప సౌందర్య మోహితుడై యంజనా దేవితో నిటులఁ బలికెను. ఓ దేవి! నీ వే దేవుని భజించుచుంటివో, అతనినే నేను. నిన్ను జూచుటకై వచ్చితిని. నీవు సంతానహీనురాలవుగ నున్నావు. నీ కొక సత్పుత్త్రుని ననుగ్రహింపఁ దలచి వచ్చితి. నీకుఁ బాతివ్రత్యవ్రత భంగము కాకుండగ వరమిచ్చి నాయందు గుప్తముగ నున్న శివవీర్యమును నీయందుంచెదను. నాయందు గుప్తముగ నున్న శివవీర్యమును నీయందుంచుటకు నీ వంగీకరింపుము. ఇందుచే నీకుఁ బుట్టఁ బోవు పుత్త్రుడు రుద్రాంశ సంభూతుడు కాగలడు అని చెప్పి యామె నొప్పించి వెంటనే వాయుదేవుడు తనయందు గుప్తముగా నున్న రుద్రవీర్యము నామెయం దుంచి పిదప నదృశ్యుడయి పోయెను.

సా సద్యో గర్భిణీ భూత్వా కుమారం దేవసన్నిభమ్
*ప్రాసూత సద్యో బాల స్తు కదాచి దుదితం రవిం
ఫలభ్రాంత్యా సముత్ప్లుత్య భక్షితుం చ సముద్యతః
యోజనానాం పంచశతం వాయు వేగేన మారుతిః. 31-32½

ఆ యంజనాదేవియు వెంటనే గర్భవతియై *దేవతుల్యుడైన పుత్త్రునిఁ గనెను ఆ బాలు డొకప్పుడు ఉదయించుచున్న సూర్యుని జూచి పండను భ్రాంతిచే గగనమార్గమున నయిదువంద లామడదూర మెగిరి సూర్యుని భక్షించుట కుద్యమించెను.

రాహు స్తస్మిన్దినే దర్శే సూర్య మత్తుం సమాగతః,
రవిం భక్షితు మాయాంత మముం దృష్ట్వా భయాన్వితః
ముక్త్వా రవిం ద్రుతం శక్ర ముపేత్య ప్రాహ వై వచః. 33-34

ఆ దినము సూర్యగ్రహణ దిన మగుటచే రాహువు కూడ సూర్యునిఁ బట్టుట కచ్చుటకు వచ్చి సూర్యుని భక్షింప నుద్యమించు చున్న యీ హనుమంతునిఁ జూచి భయపడి సూర్యుని విడిచి దేవేంద్రుని సమీపించి రాహు విటుల దేవేంద్రునితోఁ బలికెను.

మహేంద్రాస్మి న్దినే దర్శే సూర్య మత్తు మహం గతః
యః కోఽపి వానర స్త్వేత్య రవి మత్తుం సముద్యతః,
ఇతః పురా త్వయైవార్కో భక్ష్యత్వేన వినిశ్చితః.
ప్రతిబంధోఽద్య సమభూ త్తవ పీడాం కరో మ్యహమ్,
అథవాఽద్య సముత్పన్నం విఘ్నం వా త్వం నివారయ. 35-36½

---

* వైశాఖే కృష్ణపక్షే తు దశమ్యాం సమజాయత| హనూమా న్కేసరీపుత్రో వాయుపుత్ర ఇతి క్రమాత్|| రుద్రాంశజ ఇతి ప్రోక్తో లోకేఽయం భవతి ప్రభుః|| య స్త్వేతం జన్మదివసే పూజయే ద్బహుధా నరః|| సర్వకార్యార్థసిద్ధి స్స్యాత్తస్య నాస్తి గ్రహ ద్భయమితి.

*హనుమంతుడు వైశాఖ బహుళ దశమీ దినమున జన్మించి హనుమంతు డనియు, కేసరీ పుత్త్రుడనియు, వాయు పుత్త్రుడనియు, రుద్రాంశజు డనియు లోకమునఁ బిలువబడుచుండె ననియు, నెవ రీ హనుమంతుని జన్మ దినమున ననేక విధములుగ నీ వాయునందనుని నర్చించెదరో వారికి గ్రహ బాధ వలని భయ ముండ దనియు, సర్వ కార్యములు సిద్ధించు ననియుఁ జెప్పబడినది యని తెలియదగును.

ఓ మహేంద్రా! ఈ దినము గ్రహణదినము గాన నేను సూర్యునిఁ బట్టుకొనుటకు వెళ్ళగా, నెవ్వడో యొక వానర బాలకుడు వచ్చి సూర్యుని మ్రింగఁబోవుచుండెను. ఇదివరలో నీవే కదా సూర్యుని గ్రహణ దినమున నాకు భక్ష్యమునుగా నేర్పరచితివి. ఇప్పుడందునకు బ్రతిబంధము గలిగినందున నిన్ను భక్షించెదను. లేదా యిప్పుడు నాకుఁ గలిగిన ప్రతిబంధము నైనను వచ్చి తొలగింపుము.

ఇత్యుక్త్వో మఘవా సద్య స్సమారుహ్యా గజోపరి,
దేవై ర్వృతో యయౌ వేగా ద్దదర్శ చ మరుత్సుతమ్.
దృష్ట్వా వజ్రేణ మఘవా తాడయామాస మారుతిమ్. 37-38

ఇట్లు రాహువు చెప్పుటతోడనే దేవేంద్రుడు వెంటనే గజారూఢుడై దేవతలచేఁ బరివేష్టితుడై వేగముగ హనుమంతుని సమీపమునకు వచ్చి సూర్యుని బట్టుకొనబోవుటను జూచి తన వజ్రాయుధముచే హనుమంతునిఁ గొట్టెను.

వజ్రఘాతా న్మరుత్సూనుః పపాత గిరిసన్నిధౌ,
తతో భగ్న హను స్సోఽయం హనూమా నితి కథ్యతే. 39

ఇట్లు దేవేంద్రుడు వజ్రాయుధముచేఁ గొట్టుటవలన వాయు పుత్త్రుడు భూమియం దొక పర్వత ప్రాంతమునఁ బడెను. వజ్రాయుధవు దెబ్బచే భగ్నమైన హనువు(చెక్కిలి) గలవాడు కనుక హనుమంతుడని యితడు చెప్పబడుచుండెను.

తతో వాయు స్సుకుపితః స్తబ్ధోఽభూ ద్భువనత్రయే,
వాయు స్తంభా జ్జనా స్సర్వే నిపేతు ర్ధరణీతలే,
త్రైలోక్యం చ శవప్రాయం హాహాకారోఽభవ ద్దివి. 40½

ఇట్లు హనుమంతుఁడు వజ్రాయుధఘాతముచే మూర్ఛితుడై పడిపోయి యుండుటచేఁ వాయుదేవుడు మిక్కిలి కోపము నొంది యెచ్చటను వాయు సంచారము లేకుండగ స్తంభించెను. ఇట్లు వాయువు స్తంభించుటవలన ముల్లోకముల యందలి వారందరును ప్రాణవాయు సంచారము లేనందున నెచ్చటివార లచ్చటనే పడి యుండిరి. త్రిలోకముల వారును శవ ప్రాయులైరి. దేవలోకమున హాహాకారము బయలుదేరెను.

తదా ధిక్కృత్య దేవేంద్రం వేధా శ్చ మరుదంతికమ్,
సమేత్య బహుధా వాయుం ప్రార్థయామాస తం త్వితి. 41½

అప్పుడు బ్రహ్మదేవుడు జరిగిన వృత్తాంతము నంతను దెలిసికొని దేవేంద్రుని బహువిధముల దూషించి హనుమంతుని సమీపమునందున్న వాయు దేవుని సమీపమునకు వచ్చి యీ క్రింది విధముగ వాయు దేవునిఁ బ్రార్థించెను.

దేవేంద్ర స్యాపరాధం త్వం క్షంతు మర్హసి మారుత!
తవ పుత్త్రాయ దాస్యామి వరానస్య సుదుర్లభాన్ 42½

వాయుదేవా! దేవేంద్రుడు చేసిన తప్పును నీవు క్షమింపుము. ఇతర దుర్లభము లయిన వరములను నీ పుత్త్రుడగు హనుమంతునకు నే నిచ్చెదను.

తత స్తుష్టో వాయుదేవ శ్చలనం కృతవా న్మునః,
సంజీవిత మభూ త్సర్వం త్రైలోక్యం క్షణమాత్రతః. 43½

వాయుదేవుడు బ్రహ్మ వాక్యములకు సంతసిల్లి తిరిగి చలింపసాగెను. వాయు సంచారముచేఁ దిరిగి త్రిలోకములు క్షణమాత్రమున జీవించి నట్లయ్యెను.

తతో దదౌ వరా న్బ్రహ్మ మారుతిం పురతః స్థితమ్.
భవిష్యసి త్వ మమరో వజ్రదేహో వరాన్మమ.
అకుంఠితా గతి శ్చాస్తు సర్వత్ర తవ మారుతే,
భవిష్యతి హరౌ భక్తి స్తవ నిత్య మనుత్తమా. 44-45½

పిదప బ్రహ్మదేవుడు తన పురోభాగము నందున్న హనుమంతుని గూర్చి యీ క్రింది విధముగ వరము లిచ్చెను. ఓ వాయునందనా! నీవు వజ్రదేహుడవును, మరణరహితుడవును నా వరముచేఁ గాగలవు. ఇంతియే కాక, నీ గమనమున కెచ్చట నడ్డు లేకుండు గాక. నీకు విష్ణుభక్తి కలిగి యది యచంచలమై యుండుగాక.

ఇత్యుక్త్వా వజ్రకవచం కుండలే రత్న భూషితే,
వితీర్య ప్రాహ తం బ్రహ్మ యో వేత్తిమాని మారుతే.
తత్సేవాం కురు తస్మా త్తే శ్రేయః కీర్తి శ్చ సంభవేత్,
న తావ దన్యదుర్జ్ఞేయా న్యేతా న్యాభరణాని తే.
ఇత్యుక్త్వా బ్రహ్మలోకం తు గతవాం శ్చతురాననః. 46-48

ఇట్లు హనుమంతునకు బ్రహ్మ వరము లిచ్చుటయే కాక వజ్ర కవచమును రత్న కుండలములను గూడ నిచ్చి యిటులఁ జెప్పెను. ఓ వాయునందనా! నీ కిచ్చిన కవచకుండలములు నీ శరీరము నందున్నను నితరుల కదృశ్యములుగ నుండును. ఇవి యెవనికి గోచరము లగునో, అతడు నీకు స్వామి. అతని సేవను నీవు చేయుము అని చెప్పి బ్రహ్మ తనలోకమున కేగెను.

తతో ఽ ర్కసవిధం ప్రాప్య ప్రాహ తం పవనాత్మజః,
నమస్తే భాస్కరాహం తు విద్యార్థీ భవదంతికం.
సమాగతో ఽహ మామ్నాయ శాస్త్రసారం రవే వద,
మారుతస్య సుతో ఽహం తు సవిధే తవ భాస్కర!
విద్యాభ్యాస మహం కర్తు మనా స్త్వాగాం జగద్గురో. **49-50½**

పిమ్మట హనుమంతుడు సూర్యసమీపమునకు వెళ్ళి యిట్లు పలికెను. ఓ దివాకరా! నీకు నమస్కారము. నేను విద్యాభ్యాసమునకై నీ సమీపమున వచ్చితిని. కాన వేదశాస్త్రములను నాకుఁ జెప్పుము. నేను వాయుపుత్త్రుడను. నీ సమీపమునకు విద్యాభ్యాసము చేయవలయునను కోరికతో నుంటిని. నీవు జగద్గురుడవు అని వచ్చితిని

ఇత్యుక్త స్తమువాచేదం వచనం భాస్కరః పునః,
ఆమ్నాయానాం రహస్యం తే వక్తు మిచ్ఛా మమాప్యభూత్.
యత స్త్వం పాత్రభూతో ఽసి విద్యాదానాయ మారుతే!
కింత్వహం సర్వదా లోకే సంచరామి కథం తవ,
వదిష్యామి కథం త్వం చ శ్రోష్యసీ త్యస్తి సంశయః. **51-52½**

ఇట్లు హనుమంతుడు చెప్పుటతోడనే సూర్యుడు హనుమంతునితో నీ క్రింది విధముగఁ బలికెను. వాయునందనా! విద్యాదానమునకుఁ దగిన పాత్రభూతుడవు. నీవు వచ్చితి వనియు, వేదశాస్త్ర రహస్యములను నీకుఁ జెప్పవలయు. ననియు నాకును గోరిక యున్నది. కాని నే నొక చోటున నుండువాడను గాను. నే నెప్పుడును గగనమార్గమున సంచరించువాడను. నీకు నే నెట్లు చెప్పగలను? నీ వెట్లు వినగలవు? - అని సంశయము కలుగుచున్నది.

ఇత్యుక్తః ప్రాహ తం భూయో మారుతి ర్భాస్కరం ప్రతి,
ఉదయాద్రే ర్వినిర్గత్య పశ్చిమాద్ర్యంత మేవ వై.
భవాం శ్చరతి నిత్యం తు జానామ్యహ మిదం పునః,
పాద మేకం వినిక్షిప్య పూర్వాద్రా వపరం పదం,
పశ్చిమాద్రౌ తు విన్యస్య శ్రోష్యామి భవదీరితమ్. 53-54-55

ఇట్లు సూర్యుడు చెప్పిన వెంటనే తిరిగి హనుమంతుఁడు సూర్యునితో నీ క్రింది విధముగఁ జెప్పెను. దివాకరా! నీవు ఉదయాద్రి నుండి బయలుదేరి యస్తాద్రివరకు సంచరించెద వను విషయము నాకుఁ దెలిసినదే. అందునకు నే నొకపని చేయుదును. ఉదయాద్రి మీద నొక కాలును, అస్తాద్రి మీద నింకొక కాలును బెట్టి నీవు చెప్పున దంతయు వినగలను.

ఇత్యుక్తోఽర్క స్తు సంప్రాప్య విస్మయం త మథాహ సః,
తథా స్త్వితి మరుత్సూనుః ప్రోక్త స్తేన తతః పరం
తథా కృత్వాఽర్కసవిధే విద్యాభ్యాస మథాఽకరోత్
నవ వ్యాకరణాన్యాన పాండిత్యం వేద శాస్త్రయోః
దాక్ష్యం సంపాదయామాస స్వల్పకాలే రవేస్తు సః. 56-57½

ఇట్లు హనుమంతుడు చెప్పుటతోడనే సూర్య భగవాను డత్యాశ్చర్యము నొంది తథాస్తని చెప్పెను. వెంటనే హనుమంతుడు ఉదయాద్రి పైనొక పాదమును, అస్తాద్రి పైనొక పాదము నుంచి సూర్యు డెటు తిరిగిన నటు తిరుగుచు సూర్యుని యొద్ద విద్యాభ్యాసము చేయుచుండెను. కొలది కాలములో నవ వ్యాకరణముల యందు బాండిత్యమును, వేద శాస్త్రములయందు దక్షతను సంపాదింప గలిగెను.

స్వగురో ర్దక్షిణార్థాయ సూర్యపుత్రస్య మే పునః,
సచివోఽయం సహాయశ్చ బభూవ రఘునందన!. 58½

రామచంద్రా! గురు దక్షిణకు బదులుగా సూర్యపుత్త్రుడ నైన నాకు మంత్రిగా నుండి సహాయభూతుడై యుండెను.

*హేత్వంతరా దయం స్వీయం బలం నో వేత్తి రాఘవ!. 59

* ఏకదా హనుమా న్బాల్యే మహర్షీ ణా మాశ్రమేషు బహుశో విచరం స్తత్తద్వల్కలాపహరణాదిభి స్తదీయ బాలక పీడనాదిభి శ్చ బహుధా తన్మునిజనా నపీడయత్. తత స్తే మునయో హ్యేత మాత్మబలవిక్రమ విస్మృతిరూపశాప మాత్రం దదుః తత స్తే ప్రసాదితాః పరకృతాత్మ స్తవశ్రవణేన తత్స్మృతి రుప గతా భవే ది త్యనుజగృహు రితి పౌరాణికీ కథాఽత్రానుసంధేయా---

* కారణాంతరము వలన నితని బల మితనికిఁ దెలియదు.

త స్యైతస్య బలం బుద్ధే ర్వర్ణితుం న హ్యహం క్షమః
విక్రమం బుద్ధి మేధాం చ పాండిత్యం జ్ఞాన సంపదమ్
వర్ణితుం చాస్య శక్తోఽ స్తి వినా క శ్చతురాననమ్. 60½

ఈ హనుమంతుని బుద్ధిబలమును వర్ణించుటకు నే నశక్తుడను.

ఈ హనుమంతుని పరాక్రమమును గాని, బుద్ధి మేధను గాని, పాండిత్య విజ్ఞానములను గూర్చి గాని వర్ణించుటకు చతుర్ముఖుడు తప్ప నితరు డశక్తు డని చెప్పవచ్చును.

తుచ్ఛ్రుత్వా రాఘవ స్తుష్ట స్సమాలింగ్య తు మారుతిమ్,
సంశ్లాఘ్య చ తతః ప్రాహ సుగ్రీవం వచనం త్విదమ్. 61½

సుగ్రీవుడు చెప్పిన హనుమజ్జన్మ కర్మాది వృత్తాంతమును రామచంద్రమూర్తి విని విస్మయానందముల నొంది హనుమంతునిఁ గౌగిలించుకొని యనేక విధములఁ గొనియాడి పిమ్మట సుగ్రీవునితో నిటులఁ బలికెను.

అలం విలంబతో ఽద్యైవ కిష్కింధానగరం భవాన్,
గత్వాఽఽహ్వాయ రిపుం యోద్ధుం నిర్గచ్ఛేమ వయం ద్రుతమ్,
ఇత్యుక్త్వా ప్రేరయామాస నిర్గంతుం తం రఘూత్తమః! 62-63

ఓ సూర్యనందనా! ఇంక నాలస్యమేల? కిష్కింధానగరమునకు నీవు వెళ్లి నీ శత్రువుగా నున్న వాలిని యుద్ధమునకుఁ బిలువుము. మేము కూడ వెంటనే బయలు దేరెదము అని చెప్పి సుగ్రీవుని రామచంద్రమూర్తి ప్రోత్సహించెను.

ఇత్యాశ్చర్య రామాయణే కిష్కింధాకాండే షష్ఠ స్సర్గ స్సమాప్తః.
ఆశ్చర్యరామాయణమున కిష్కింధాకాండమున షష్ఠసర్గము సమాప్తము.

★★★★★★

* కారణాంతమున - బాల్యమునం దొకప్పుడు హనుమంతుడు మున్యాశ్రమముల సంచరించుచు నాయా మునుల నారచీరలు మొదలగు వాని నపహరించి చెట్టు కొమ్మలయందు బెట్టుట, చింపుట మొదలగు పనులు చేయుటచేతను, మునిబాలకులను బాధించుట మొదలగు చిలిపి పనులు చేయుచుండుటచే మునిజనులు కుపితులై హనుమంతునకు తన బలము తనకుఁ దెలియకుండ నుండునటుల శాపమిచ్చిరి. పిమ్మట మునిజనమును బ్రార్థింప వారలు ప్రసన్నులై యితరులు స్తుతించిన మీఁద దన బలమును తాను దెలిసికొను గాక యని తిరిగి శాప విముక్తి ననుగ్రహించి రను పౌరాణిక కథ యిచట ననుసంధేయము.

సప్తమ స్సర్గః - సప్తమ సర్గ

[1]పశ్చాత్సూర్యతనూద్భవం రఘుపతిః ప్రాహోఽథ వాక్యం త్విదం
గచ్ఛే మార్యమపుత్త్ర పత్తన మిత స్సర్వే వయం వాలినః,
ఇత్యుక్తోఽర్యమసూను రాత్మసచివై ర్వాతాత్మజాద్యైస్తథా
శ్రీ రామేణ సలక్ష్మణేన సహిత స్తస్మా ద్గిరే ర్నిర్యయౌ. 1

పిమ్మట రామచంద్రమూర్తి సుగ్రీవునితో నిటులఁ బలికెను. ఓ సూర్యనందనా! ఇప్పటి నుండి మనమందరము బయలు వెడలి కిష్కింధకుఁ బోవుదము, బయలుదేరు డని చెప్పుటతోడనే సుగ్రీవుడు తన మంత్రులగు హనుమదాదుల తోడను, రామలక్ష్మణులతోడను ఋశ్యమూక పర్వతము నుండి బయలుదేరెను.

అగ్రే సూర్యజలక్ష్మణౌ తదను తే వాతాత్మజాతాదయః
పశ్చాద్రామవిభు ర్ధనుశ్శరధరో యాంతి స్మ తే వైరయాత్,
ఏవం తేషు పథా వ్రజత్సు తరుభిః ప్రాకారవ త్సంస్థితం
దుర్గమ్యం ద్రుమషండ రూపవిపినం మధ్యేఽధ్వనోఽదృశ్యత. 2

ముందుభాగమున సుగ్రీవుడును, లక్ష్మణుడును, వీరి వెనుక హనుమదాదులును, వారి వెనుక ధనుర్బాణములను ధరించి రామచంద్ర ప్రభువును వేగముగఁ బోవుచుండిరి. వీరలందరు నివ్విధముగ వెళ్ళుచుండ మార్గ మధ్యమున ద్రుమషండమను నొక యడవి గన్పడెను. అవ్వనము వృక్షములచే దట్టముగ వ్యాప్తమై ప్రవేశింప శక్యము గాకుండ నుండెను.

పశ్చా చ్చిత్రవిచిత్రభూరుహలస త్తత్కాననం రాఘవో
దృష్ట్వా విస్మయ మా ప్తవా న్రవిసుతం ప్రత్యాహ వాక్యం త్విదమ్,
సుగ్రీవాద్భుతభూరుహై స్తు విలసత్యే తద్వనం కిం భవే
దిత్యుక్త స్త మువాచ తద్వనకథా మేవం తత స్సూర్యజః. 3

అనంతరము చిత్రవిచిత్రము లయిన వృక్షములచే నొప్పుచున్న యీ వనమును రామచంద్రమూర్తి చూచి యాశ్చర్య మొంది సుగ్రీవునితో నిటులఁ బలికెను. ఓ మిత్రమా! అద్భుతమైన యీ మహా వృక్షములచేఁ బ్రకాశించుచున్న యీ వనమేదై యుండును? అని ప్రశ్నింపగా సుగ్రీవు డా వన వృత్తాంతము నీ క్రింది విదముగఁ జెప్ప నారంభించెను.

---

[1] కవిః||

2 అత్ర సప్తజనా నామ మునయ స్సంశ్రితవ్రతాః
సప్తైవాస న్నధశ్శీర్షా నియతం జలశాయినః.
సప్త రాత్ర కృతాహారా వాయునా వనవాసినః,
దివం వర్షశతై ర్యాతా స్సప్తభి స్సకళేబరాః. 4-5

ఓ రామచంద్రా! సప్తజనులను మహర్షు లేడ్గురు పూర్వ మిచ్చట శిరస్సును నేలమోపి నియమముతోఁ దపస్సు చేయుచు నేడుదినముల కొకపర్యాయము వాయుభక్షణము చేయుచు నెల్లప్పుడు జలాధివాసము చేయుచు నేడువందల సంవత్సరము లిట్లు చేసి యనంతరము సశరీరులై స్వర్గమున కేగిరి.

తేషామేవం ప్రభావానాం ద్రుమప్రాకార సంవృతమ్
ఆశ్రమం సుదురాధర్ష మపి సేంద్రై స్సురాసురైః.
పక్షిణో వర్జయం త్యేత త్తథాఽ న్యే వనవాసినః,
విశంతి మోహా ద్యే తత్ర నివర్తంతే న తే పునః. 6-7

అట్టి మహాప్రభావము గల యా మహర్షుల యాశ్రమ మిది. వృక్షములు దట్టముగఁ బ్రాకారమువలె నల్లుకొని యున్నవి. ఇంద్రాది దేవతలు కాని, యసురులు కాని యిందుఁ బ్రవేశింప భయపడుదురు. ఇదియునుం గాక, పక్షులు కాని యితర యడవి జంతువులు కాని యిందునఁ బ్రవేశింపవు. ఎవరైన నివ్వనమునఁ దెలియక ప్రవేశించినచో వార లిక తిరిగి బయటికి రా నేరరు.

విభూషణరవా స్తత్ర శ్రూయంతే సకలాక్షరాః,
తూర్యగీతస్వనా శ్చాత్ర గంధో దివ్యశ్చ రాఘవ.
కురు ప్రణామం ధర్మాత్మన్! తా న్సముద్దిశ్య రాఘవ!
ప్రణమంతి చ యే తేషా మశుభం తు న జాయతే. 8-9

ఓ రామచంద్రా! అలంకారముల చప్పుడును, గీతవాద్యధ్వనులును స్ఫుటముగ వినబడుచున్నవి, వినుము. దివ్యమైన పరిమళము గూడ వేయుచున్నది. వారల నుద్దేశించి నీవు నమస్కరింపుము. ఎవ్వరైతే వారలకుఁ బ్రణమిల్లుదురో వారి కశుభములు కలుగవు. (మహర్షులు బొందితో స్వర్గమున కేగినను నప్పుడప్పుడు దివ్యవారాంగనలతో నిచ్చటకు వచ్చి విహరించుచుందు రని తెలియబడుచున్నది. లేక పోయినచో నిచ్చట సంగీతముల ధ్వనియు, దివ్యసుగంధ ముండుట కవకాశ

2 అత్ర సప్త జనా ఇతి శ్లోక మారభ్య స్త శ్లోకా ఏవ వాల్మీకి కృతాః. అస్మిన్సర్గేఽవశిష్టా స్సర్వేఽపి కవికృతా ఏ వేతి వేద్యం.

ముండదని తెలియదగు. ఆ సమయములో మహర్షులు కూడ నచ్చట నుండుట తెలిసియే సుగ్రీవుఁడు రామునితో నమస్కరింపు మని చెప్పెనని తెలియదగును.)

తతో రామ స్సహభ్రాత్రా తా నృషీ నభ్యవాదయత్
తే గత్వా దూర మధ్వానం తస్మా త్సప్తజనాశ్రయాత్
వదృశు స్తాం దురాధర్షాం కిష్కింధాం వాలి పాలితామ్. 10½

ఆనంతరము రామచంద్రమూర్తి లక్ష్మణ సమేతుడై యమ్మహర్షులకు నమస్కరించెను. ఆ సప్తజనాశ్రమ వనము నుండి వార లందరు బయలుదేరి కొంత దూర మేగుసరికి వాలిచేఁ బరిపాలింప బడుచున్న కిష్కింధా నగరము గానవచ్చెను.

సర్వే తే త్వరితం గత్వా కిష్కింధాం వాలిపాలితామ్,
వృక్షై రాత్మాన మావృత్య వ్యతిష్ఠ న్గహనే వనే. 11

వార లందరు శీఘ్రముగఁ గిష్కింధా పుర ప్రాంతమున కేగి యచ్చట మామిడితోపులోఁ జెట్ల చాటున నుండిరి.

1తతో గత్వా రవిసుతో యోద్ధుం శక్ర సుతం పునః,
సమాహ్వాయ త్తదా భీమం సింహనాదం విధాయ సః. 12½

పిమ్మట సుగ్రీవుడు మాత్రము కిష్కింధా పురములోని కేగి సింహ నాదము చేయుచు వాలిని యుద్ధమునకై యాహ్వానించెను.

తతో నిశమ్య నినదం సుగ్రీవస్య హరీశ్వరః,
వినిర్యయా వతిక్రుద్ధో వాలీ యోద్ధుమనా ద్రుతమ్. 13½

వానరరాజయిన వాలి సుగ్రీవుని సింహనాదమును విని మిక్కిలి మండిపడుచు సుగ్రీవునితో యుద్ధము చేయ బయలు వెడలెను.

పశ్చా చ్ఛక్రతనూద్భవార్కసుతయో ర్యుద్ధం తలై ర్ముష్టిభిః
పాషాణై స్తరుభి శ్చ సంకుల మభూ ద్భీమాతిభీమం తదా,
సాదృశ్యాత్తు తయో ర్ద్వయో రపి రవేస్సూనుం చ వా వాలినం
విజ్ఞాతుం తు విశిష్య నాశక దతో రామోఽత్యజ న్నో శరమ్. 14½

1 కవిః.

పిమ్మట వాలి సుగ్రీవు లిర్వురును గలిసి ద్వంద్వ యుద్ధము చేయ నారంభించిరి. పరస్పరము నొకరినొకరు పిడికిలి పోట్లతోను, చేతి దెబ్బలతోను, రాళ్ళతోను, జెట్లతోను మిక్కిలి భయంకరముగ సంకుల యుద్ధము చేయుచుండ వార లిర్వురు నాకారముచే సమానులుగా నుండిన కారణమున నెవ్వడు వాలియో, యెవడు సుగ్రీవుడో తెలిసి కొనుటకు వీలు కన్పడనందున రామచంద్రమూర్తి చెట్టుచాటున నుండి చూచుచుండెనే కాని వాలి మీద బాణము విడువ వీలుచిక్క పోయెను.

భ్రాత్రా క్షుణ్ణతను స్తతో ఽర్కతనయో దుద్రావ చాద్రిం నిజమ్
వాలీ తం సమనుద్రుతో ఽద్రినికటం గంతుం భియా శాపతః,
పశ్చాన్నిర్గతవా న్వివేశ చ పురం స్వీయం తతో రాఘవ
స్సౌమిత్ర్యాదియుతో ఽద్రిసన్నిధి మగా ద్యత్రావస త్సూర్యజః. 15½

ఆ ద్వంద్వ యుద్ధములోఁ గ్రమముగ సుగ్రీవుడు వాలిచే క్షుణ్ణముగ నలుగఁగొట్టబడి శరణ్యములేక యతని చేతినుండి యెట్లో తప్పించుకొని ఋశ్యమూక పర్వతమునకు బరుగిడుచుండ వాలియు సుగ్రీవుని వెంబడించి ఋశ్యమూక పర్వత సమీపమువరకు వెళ్ళి మతంగముని శాపభీతిచే నప్పర్వతము నెక్క వీలు లేక వెనుకకుఁ దిరిగి తన పురమును బ్రవేశించెను. రామచంద్రమూర్తి యును లక్ష్మణ హనుమదాదులతోఁ గలిసి సుగ్రీవుడు ప్రవేశించిన ఋశ్యమూక పర్వతమునకుఁ జేరెను.

రక్తోత్సిక్తతనుః ప్రహారశిథిలీ భూతాంగకో ఽర్కాత్మజో
దృష్ట్వా రామ ముపాలభ న్నతితరాం క్రుద్ధ స్తతో నిశ్వసన్,
శత్రో రాగమశంకయా ఽతిచకితః పశ్య న్దిశ స్సర్వతో
హ స్తస్పర్శనలాలనాదిభి రభూ దాశ్వాసిత స్స్వామినా. 16½

ఆ సమయమున సుగ్రీవు డెట్లుండె నన - రక్తముచేఁ దడుపబడిన శరీరము గలవాడై, వాలి ముష్టిప్రహారములచే శిథిలమైన యవయవములు గలవాడై, శత్రు వింకను వచ్చుచుండెనేమో యను శంకచే నలు దిక్కులు భయముచే పరికించి చూచుచుండగా నింతలో రామచంద్రమూర్తి తన సమీపమునకు వచ్చుచుండె. మిక్కిలి కోపముతో, దుఃఖముతో సుగ్రీవుడు రాముని నిందింప మొదలిడగా రామచంద్రమూర్తి తన చేతితో సుగ్రీవుని శరీరమును నిమురుచు లాలన చేయుచు నోదార్చు చుండెను.

పశ్చా ద్రామ మిదం వచో ఽర్కతనయః ప్రాహాతిదుఃఖాన్విత
స్సంయుక్తౌ తు గిరౌ యదా ప్రథమతస్త్వావామభూమా ఽఽర్యహో,
తత్కాలే తు కిమర్థ మాద్య భవతా నో క్తం న హన్మీతి తం
నూనం కిం ఫల మార్జితం ను భవతా మాం ఘాతయిత్వా ఽరిణా. 17½

పిమ్మట రామచంద్రమూర్తితో సుగ్రీవు డిటుల దుఃఖించుచుఁ బలికెను. ఓ రామచంద్రా! ఋశ్యమూక పర్వతమున మన మిర్వురము మొదటగఁ గలిసికొని నపుడే వాలిని నేనుఁ జంపలేనని చెప్పి యుండిన నెంత బాగుండెడిది. శత్రువుచేత నన్ను క్షుణ్ణముగాఁ గొట్టించి నీవు సంపాదించిన ఫలమేమి?

తచ్ఛ్రుత్వా ఽథ రఘూత్తమో ఽవదదిదం సుగ్రీవ! సంశ్రూయతాం
వేషాలంకృతిరూపసామ్యవశతో ఽన్యోన్యం యువాం సన్నిభౌ.
తస్మా న్నోజ్ఝితవానహం శర మరం శక్రాత్మజాతే ధ్రువం
మూలచ్ఛేదకరో భవేయ మహ మిత్యాలోచ్య తూష్ణీం స్థితః. 18½

పై విధముగ సుగ్రీవుడు పలుకగా రామచంద్రమూర్తి విని తిరిగి సుగ్రీవునితో నిటుల పలికెను. ఓ మిత్రమా! నేను జెప్పున దంతయు ముందు విని పిమ్మట నన్ను దూరుము. మీ యన్నదమ్ము లిర్వురును వేషముచేత, నలంకారము చేతను గూడ సమానులుగఁ గన్పడిన కారణముచే వాలిమీదను బాణమును వదల జాలనైతి. అట్లు వదలినచో మూలచ్ఛేద మగు నేమో యని భయపడి యూరకుంటిని. కాన వేఱుగా దలఁపకుము.

కిం చేదం శృణు సూర్యనందన! వయం సర్వే త్వదాయత్తకాః
కించాస్మి న్మరణం వనే మమ పునర్నాప్యన్య దస్తి ధ్రువమ్,
తత్కిం త్వాం ఛలయేయ మర్కజ పున ర్గత్వా పురీం వాలినో
భూయో ఽప్యాహ్వయ యోద్ధు మాశు దివిజాధీశాత్మజాతం పునః. 19½

ఓ సూర్యనందనా! ఇంకొక విషయము వినుము. మే మందరము నీ యధీనులమై యున్నవారము. ఇచ్చట మాకు నీవు దక్క వేఱొండు శరణ్యము లేదు. అట్టి స్థితిలో నిన్ను నే నెందులకై మోసగించెదను? నీవే చెప్పుము. కాన నీవు తిరిగి కిష్కింధ కేగి వాలినిఁ దిరిగి యుద్ధమున కాహ్వానింపుము.

కించ త్వం గజపుష్ప గుచ్ఛరచితం ధృత్వా గళే మాలికాం
భేదజ్ఞానకృతే తతో ద్రుత మరిం యోద్ధుం పునశ్చాహ్వాయ,
తచ్ఛ్రుత్వా వచనం ద్రుతం వనభువం గత్వా సుమిత్రాసుత
శ్చానీయాఽశు సుమాని తాని కృతవా న్పుష్పైస్తు తై ర్మాలికామ్. 20½

సుగ్రీవా! ఈ పర్యాయము భేదము తెలియుటకై గజపుష్పమాలికను కంఠమునందు ధరించి వెళ్ళి వాలిని యుద్ధమున కాహ్వానింపుము అని రామచంద్రమూర్తి చెప్పుటతోడనే లక్ష్మణుడు వనమున కేగి గజపుష్పములను దీసికొని వచ్చి మాలిక గ్రుచ్చెను.

తత స్స్వయం లక్ష్మణస్తు సుగ్రీవస్య గళే పునః
విన్యస్తవా న్మాలికాం తాం శుశుభే రవిజ స్తయా,
తతః ప్రీతమనా స్తేన విశ్వస్త స్స మహాకపిః,
యోద్ధు మాహూతవా నేత్య కిష్కింధాం వాలినం పునః. 21-22½

పిమ్మట స్వయముగా లక్ష్మణు డా మాలికను సుగ్రీవుని కంఠమునం దుంచగా నా మాలికచే సుగ్రీవుడు మిక్కిలి ప్రకాశించు చుండెను. పిమ్మట రామచంద్రమూర్తిచే నమ్మింపబడి సుగ్రీవుడు తిరిగి యుద్ధమునకు కిష్కింధ కేగి సింహనాదము చేయుచు వాలిని యుద్ధమునకు నాహ్వానింప దొడగెను.

సుగ్రీవం పునరాగతం పరిసరే గర్జంత మాకర్ణ్య తం
రోషా ల్లోహితలోచనోఽర్కజవధం నిశ్చిత్య చిత్తే తత,
శ్శుద్ధాంతా త్ప్రహస న్వతా త్ప్రచలిత స్తద్భార్యయా తారయా
వాలీ వారిత ఏవ మాశు గదిత శ్చాభూచ్చ సప్రశ్రయమ్. 23½

సుగ్రీవుడు తిరిగి పురమునకు వచ్చి సింహనాదము చేయుచున్నట్లు విని వాలి రోషావేశముతోఁ గన్ను లెఱ్ఱ చేసి మండిపడుచు నీ పర్యాయము సుగ్రీవుడు చచ్చువాడే యని నిశ్చయించి యంతఃపురమునుండి మందహాసము చేయుచు బయలుదేరగా వాలి భార్యయైన తార తన భర్తను నివారించుచుఁ జేతులు జోడించి యిట్లు వాలితోఁ బలికెను.

నాథ త్వం శ్రుణు మామకీనవచనం నేదం తు మత్కల్పితం
పుత్రోక్తం తు నిశమ్య వచ్మి వచనం తేఽహం ధ్రువం భీకరమ్,
త స్యారణ్య ముపేత్య పత్తన మిదం భూయ స్సమాగచ్ఛతో
మధ్యే కైశ్చన గూఢచారిభి రిదం వృత్తం త్వభూ ద్భావితమ్. 24½

నాథా! నేను జెప్పబోవు విషయము వినుము. ఈ విషయము నేను గల్పించి చెప్పినది కాదు. మన పిల్లవాడయిన యంగదుడు చెప్పిన విషయమే నీకుఁ జెప్పుచుంటిని. అంగదుడు వనమునకు వెళ్ళి తిరిగివచ్చుచుండగా మధ్య మార్గములో గూఢచారులు అంగదునకుఁ జెప్పగా నతడు నాకుఁ జెప్పెను. అంగదుడు కూడ కల్పించినది కాదు.

సాకేతాధిపతే స్సుతౌ రఘుకులే జాతౌ వజేయౌ తథా
వీరౌ రాఘవలక్ష్మణౌ నృపసుతౌ సుగ్రీవమైత్రీకృతౌ,
వర్తేతేఽద్య తు ఋశ్యమూకనికటే జ్యేష్ఠ స్తయోస్తు ధ్రువం
శత్రూణాం యమసన్నిభోఽపి చ మహాకీర్తి ప్రతాప స్త్వితి. 25½

ఆ విషయ మేదియో చెప్పెద వినుము. అయోధ్యాధిపతి యయిన దశరథుని పుత్రులగు రామలక్ష్మణులను మహావీరులు సుగ్రీవునితో మైత్రి చేసికొని ఋశ్యమూక పర్వత సమీపమున నివసించుచున్నట్లును, వార లిర్వురిలోఁ బెద్దవాడైన రామచంద్రమూర్తి శత్రువుల పాలిట యము డనియును, గొప్ప కీర్తి ప్రతాపము గలవాడనియు విని యుంటిని.

*సాధూనాం తు నివాసయోగ్యవిటపీభూతో విపన్నాశ్రయ
శ్చారానాం తు పరాగతి స్సుయశస స్సత్పాత్రభూత శ్చ సః,
జ్ఞానీ సర్వగుణాస్పదో పితృవచ స్సంపాలనా యాటవీం
ప్రాప్తైతాదృశరాఘవేన కలహ శ్శ్రేయస్కర స్తే న హి. 26½

సాధూనా మితి శ్లోకస్య విశేషార్థః.

*యథా సుగ్రీవస్య సహాయ ఏవం మమాపి కుతో న స్యాదిత్యత్రాహ-సాధూనా మితి. సాధూనా మేవ నివాస యోగ్యవిటపీ భూత ఇతి. వృక్ష ఇతి కథనేన గృహాదీనా మధికారిసద్భావా త్తదభిమతా నేవాంతస్సమానయేత్. వనస్థిత వృక్షా వా మార్గస్థిత వృక్షా వా యజమానా భావాత్స ర్వేషా మపి సంసేవ్యా ఇతి భావోఽభివ్యజ్యతే. అనేన శ్రీ రామోఽపి సర్వ జనసంసేవ్య ఇతి భావ.

కించ వృక్ష ఇత్యనేన యథా జాత్యాదివివక్షాం వినా సర్వవర్ణానా మపి స్సంసేవ్య స్తథా శ్రీ రామచంద్రోఽపి వర్ణాశ్రమాదిభేదం వినా సర్వైరపి సంసేవనీయ ఇతి వ్యజ్యతే. సాధూనాం నివాసవృక్ష ఇత్యనేన, స్వచ్ఛాయాపేక్షిణా మనుకూలానా మేవ యథా వృక్ష స్స్వచ్ఛాయాం దదాతి, తథా ప్రథమాశ్రితస్యత వేతి వ్యజ్యతే. కిం చ సుగ్రీవస్య సాధుత్వా దేవ స తు త మాశ్రితః. భవాంస్తు సాధువిరోధీ. తతస్త్వాం న రక్షేదితి వ్యజ్యతే. నను సోఽపి కథం సాధు రభూదితిచే దుచ్యతే. యదా సుగ్రీవో రాఘవ మాశ్రిత స్తథా సూర్యసుత స్సాధు రేవ. భగవదాశ్రయణబుద్ధే స్సాధూనా మేవ సంభవాత్. తదైవ భగవతోక్తం--

*నాథా! శ్రీ రామచంద్రమూర్తి! సాధువులకు నివాసయోగ్యమైన వృక్షమైనవాడును, ఆపన్నుల కాశ్రయమైన వాడును, ఆర్తులకు బరమగతి యయినవాడును, కీర్తిపాత్రుడును; జ్ఞానియును; సర్వగుణాఢ్యుడు నయి యుండెను. అట్టి శ్రీ రాముడు పిత్రాజ్ఞాపాలనమునకై యడవికి వచ్చెను కాని వేఱుకాదు. అట్టి శ్రీరామునితో నీకుఁ గలహము శ్రేయస్కరము కానేరదు.

"అపిచే త్సదురాచారో భజతే మామనన్యభాక్ సాధు రేవ స మంతవ్య స్సమ్య గ్వ్యవసితో హి సః" ఇతి. ఏవం సుగ్రీవస్య తదాశ్రితత్వేన న తు సాధు రే వేతే, తద్విరోధీ భవా నసాధు రేవేతి భావః. భవా నప్యాశ్రిత శ్చే త్తదా త్వా మపి రామో రక్షిష్యతీతి చ భావః. కేచిద్వృక్షా ఏకదా ఛాయాం దదతి, కదాచి న్న దదతి సోఽయం వృక్షస్తున తాదృగితి వ్యజ్యతే నివాసవృక్ష ఇత్యనేన. యథా శాఖా స్థితపక్ష్యాదీనాం సర్వదా వృక్ష శ్ఛాయాం దదాతి, తథా సర్వదాపి సర్వేషామపి రామ శ్శరణ్యో భవతీతి వ్యజ్యతే. అభేదాధ్యవసాయేన సర్వథా సాదృశ్య ముచ్యతే. యథా వృక్షః ప్రథమం తాప మపహృత్య పుష్ప ఫలప్రదానాదినా సర్వేంద్రియతర్పణ స్తథాఽయ మపీత్యర్థః. నివాస ఇత్యనేన కాదాచిత్క చ్ఛాయాతరు వ్యావృత్తి. తథాఽభియుక్తోక్తి రప్యస్తి. తథాహి. "వాసు దేవతరుచ్ఛాయా నాతిశీతా న ఘర్మదా, నరకాంగారశమనీ సా కిమర్థం న సేవ్యత" ఇతి. సుగ్రీవద్రోహకరణేన నా స్మాకం సాధుత్వలేశ ఇత్యాశయః సాధూనా మేవం (విపన్నాశ్రయః) " యోగక్షేమం వహామ్యహ" మిత్యుక్తరీత్యా ఆశ్రితవిషయే ఉపాయదశా ప్రభృతి ఫలపర్యంతక సర్వకార్యకరణక్షమ ఇత్యర్థః.

(ఆర్తానాం పరమాగతిః) ఆశ్రితేష్వపి ఆర్తానాం తు సర్వదా సమీచీనపరమాశ్రయః. సర్వకార్యనిర్వాహక శ్చేత్యర్థః. భవత్వేవం మమాపి కశ్చి దాశ్రయో భవిష్యతీత్యత్రాహ సుయశస ఇతి. `ఆశ్రితరక్షక' ఇతి కీర్తిమాన్స ఏక ఏవ. ఏవంవిధరక్షకోఽన్యో నా స్తీత్యర్థః. అత్ర "చతుర్విధా భజంతే మాం జనా స్సుకృతినోఽర్జున| ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ" ఇత్యుక్తా శ్చతుర్విధాధికారిణ ఉచ్యంతే. సాధూనా మిత్యనేన జిజ్ఞాసూనాం కైవల్యకామానా మిత్యర్థః. విపన్నా శ్రయ ఇత్యనేన అపూర్వైశ్వర్య కామానా మాశ్రయ ఇత్యర్థః. ఆర్తానా మిత్యనేన భ్రష్టైశ్వర్య కామానా మిత్యర్థః. యశస ఇత్యనేన 'జ్ఞానీ త్వాత్మైవ మే మత' మిత్యుక్త యశోయుక్త ఇత్యర్థః. యద్వా సాధూనా ముపాసకానాం, విపన్నానాం 'సకృదేవ ప్రపన్నా' యే త్యుక్తరీత్యా ఈషత్ప్రపన్నానాం, ఆర్తానా మార్తప్రపన్నానా మిత్యర్థః. యశస ఇత్యనేన ఏవం భూతోఽన్యో నా స్తీత్యుచ్యతే. జ్ఞానీ త్యనేన, ఆశ్రితరక్షణోపయోగి జ్ఞాన సంపన్న ఇత్యర్థః. జ్ఞానసంపద ముక్త్వా అనుష్ఠానసంపద మాహ పితృ వాక్యపాలక ఇతి. గుణీత్యనేన సమస్త కల్యాణ గుణసమృద్ధిమా నిత్యర్థ ఇత్యల మతివిస్తరేణ

విశేషార్థము.

* రామచంద్రమూర్తి సుగ్రీవునకు సహాయుడైనట్లు నాకును సహాయు డేల కాడని యనియెదవేమో? సాధువులయిన వారికే నివాస వృక్షమని (తార చెప్పుచున్నది). వృక్షమని చెప్పుటచే, గృహము మొదలగు వానికి యజమాను డొక డుండుటవలన వానికిష్టమైన వారినే యా యజమానుడులోనికి రానిచ్చును గాని యితరులను రానీయ డనియు వనములోని చెట్లుకాని, మార్గములోని చెట్లు కాని వానికి యజమానుడు లేక పోవుటవలన నందరికి సేవింప దగినవి యనియు వ్యంగ్య మగుచున్నది. దీనిచే శ్రీరామచంద్రమూర్తియు సర్వజనులకు సేవనీయు డని భావము. ఇదియునుం గాక; వృక్షమని

చెప్పుటచే జాతిమత భేదము లేక యందరికిని వృక్షము సేవింపదగినటుల రామచంద్ర మూర్తియును, వర్ణాశ్రమాది వివక్ష లేక యందరికి సంసేవ్యు డని భావము వ్యంగ్య మగుచున్నది. సాధువులకు నివాసవృక్ష మనుటచే, తన నీడ నపేక్షించిన వారికే వృక్షము నీడ నిచ్చునట్లు ముందుగ నాశ్రయించిన సుగ్రీవునకె రాము డాశ్రయ మిచ్చును గాని యనాశ్రితుడ వగు నీకు శరణ్యుడు గాడని తోచబడుచున్నది. ఇదియునుం గాక, సుగ్రీవుడు సాధువు కావునచే యా రాముని నాశ్రయింపగలిగెను. నీవు సాధు విరోధివి గాన నిన్నతడు రక్షింపడనియు భావము వ్యంగ్య మగుచున్నది. సుగ్రీవు డెట్లు సాధువయ్యెనని యనెదవేమో? ఎప్పుడు సుగ్రీవుడు రాము నాశ్రయించెనో యప్పుడే యతడు సాధువయ్యెను. భగవంతుని నాశ్రయించవలయు నను బుద్ధి సాధువులకే సంభవించును. భగవంతుడు కూడ నటులనే చెప్పెను. "దురాచార వంతుడైనను నన్ను భజించినచో నతడు సాధువనియే తలచవలయు"నని (భగవద్గీతా వాక్యము). ఇవ్విధముగా సుగ్రీవుడు రాము నాశ్రయించుటవలన సాధువే. నీ వతనికి విరోధివి కాన నసాధువువే యని భావము. నీవును రాముని నాశ్రయించిన యెడల నిన్ను గూడ రామచంద్రమూర్తి రక్షించుననని భావము. కొన్ని వృక్షములు నీడ నొకప్పు డిచ్చును, ఒకానొకప్పుడు నీడ నివ్వక పోవచ్చును. కాని యీ రామచంద్రమూర్తి యను వృక్షము మాత్ర మట్టిది కాదని తోచబడుచున్నది. నివాస వృక్షమనుటచే కొమ్మలయందున్న పక్షులు మొదలగు వానికి నెల్లప్పుడును వృక్షము నీడ నిచ్చునట్లు రామచంద్రమూర్తియును నెల్లప్పుడు నందరికి శరణ్యు డని కూడ వ్యంగ్య మగుచున్నది. నివాసవృక్షమునకు వృక్షమునకును నభేదాధ్యవసాయముచే సర్వవిధముల సాదృశ్యము చెప్పబడుచున్నది. (ఎట్లన) చెట్టు తన నాశ్రయించిన వారి తాపమును ముందుగఁ బోగొట్టి పిదప పుష్పములు ఫలములు మొదలగు వాని నిచ్చి వారి సర్వేంద్రియములకుఁ దృప్తినిఁ గలుగ జేసినటుల రాముడు నటులనే చేయు నని భావము వ్యంగ్యమగును. నివాస మనుటచే, నొకానొకప్పుడు నీడ నిచ్చు వృక్షము కాదనియుఁ దెలియుచున్నది. అటులనే యభియుక్తవచనము గన్పడును. " వాసుదేవ వృక్షము మిక్కిలి వేడిచేయునది కాని, మిక్కిలి శీతము చేయునది కాని కాదనియు, నరక మనియెడి యంగారము నుపశమింప జేయుననియు, దాని నేల సేవింప రా" దనియు జెప్పబడినది. సుగ్రీవునకు ద్రోహము చేయుటచే మన కట్టి సాధుత్వలేశముకూడ లేదని పర్యవసానమై యున్నది. ఇది సామాన్య సాధు విషయమై యున్నది. ఇక నాపన్నులై యాశ్రయించినవారి విషయమై చెప్పబడుచున్నది. (అపన్నుల కాశ్రయు డని) " యోగ క్షేమములను నేను గనుగొనుచుందును" అను భగవద్వాక్య ప్రకారము ఆశ్రితుల విషయమై యుపాయ దశ మొదలుకొని ఫలసిద్ధిపర్యంతము సర్వ కార్యములను జేయుట యందు సమర్థు డని యర్థము.

ఇక నితరులచే బాధింపబడుచున్న యార్తుల విషయమై చెప్పబడుచున్నది. (ఆర్తులకుఁ బరమగతి యని) అనగా నాశ్రితులలోఁ గూడ నార్తులయి యాశ్రయించినవారికిఁ బరమాశ్రయ మని, సర్వ కార్యనిర్వాహకు డని యర్థము. నాకుఁగూడ నేదియో యొక యాశ్రయము కావచ్చు నని వాలి యనునెమో యని తార క్రింది విధముగఁ జెప్పుచున్నది. (కీర్తి కొక పాత్రయైనవాడని) అనగా నాశ్రితరక్షకుడను కీర్తి యతని కొకనికే చెల్లుననియు, నివ్విధముగ రక్షించు వాడితరుడు లేడనియు భావము "ఆర్తుడు, జిజ్ఞాసువు, అర్థార్థి, జ్ఞాని- యీ నలుగురు నన్ను సేవించుచుందు" రని యెడి భగవద్గీతా వచనమునఁ జెప్పబడిన చతుర్విధభక్తులు నీ శ్లోకములోఁ జెప్పబడిరని తెలియవలయును. (ఎట్లన)

సాధువుల కని చెప్పుటచే, జిజ్ఞాసువులకు నని యర్థము. ఆపన్నుల కనుటచే, నపూర్వైశ్వర్యమును గోరు నర్థార్థుల కని యర్థము. ఆర్తుల కనుటచే భ్రష్టైశ్వర్యమును లగు నార్తుల కని యర్థము.

త్వం వీరోఽసి తథాఽపి భు వ్యసదృశా నైకే భవ త్సన్నిభాః
వీరా శ్చాపి వసేయు రిత్యపి హృదా సంచింత్య తాం వై త్వయా,
తస్మా త్తేన సమం విరోధకరణం క్షేమంకరం తే న హి
క్షిప్రం తస్య తు యౌవరాజ్య మధునా దత్వాఽనుజం మానయ. 27½

మహావీరుడనగు నాకేమి భయమని తలంపవద్దని తార చెప్పుచున్నది. నాథా! నీవు మహావీరుడవే కాని భూమిలో నీకంటె గొప్పవారలు నీతో సమానులునగు వీరులు కూడ నుందురని మనములో నీవు తలంచు చుండుము. అందువలన నా రామచంద్రమూర్తితో నీకు విరోధము క్షేమకరము కాదు. కాన నీవు వెంటనే నీ సోదరుడగు సుగ్రీవునకు యౌవరాజ్య మిచ్చి గౌరవించిన రామునితో విరోధము తప్పి పోవును.

ముంచ త్వం త్వనుజేఽర్కజేఽశుభకరం వైరం తదా రాఘవ
స్త్వాం న ద్వేష్టి తవైక ఏవ సహజ స్సోఽప్యుత్తమ స్సద్గుణః,
కించ త్వం శ్రుణు యేఽత్ర బాంధవజనా స్సర్వే వధూబంధవో
నై కోఽప్యత్ర తు దేహబంధు రథ వా పిత్ర్యోఽథవాతం వినా. 28½

నాథా! సుగ్రీవుని విషయమై విరోధ భావమును విడువుము. అప్పుడు రామునకు నీయందు ద్వేష ముండదు. ఇదియునుం గాక సుగ్రీవు డొక్కడే కదా నీకు సహోదరుడు. అతడు కూడ నుత్తముడును గుణవంతుడే కాని చెడ్డవాడు కాడు. ఇదియునుం గాక యింకొక విషయము వినుము. నీకిప్పు డిచ్చట నున్న బంధువు లందరును వధూ బంధువులే (నీ భార్యా సంబంధికులే) కాని ఆత్మబంధువు, పితృ సంబంధికు డని చెప్పుకొనదగిన వాడు సుగ్రీవుడు దక్క వేఱొండు లేడు. (అట్టి దేహబంధువుతో నీకు శాశ్వత విరోధము తగదని భావము.)

యశస్సు కొక పాత్రభూతు డనుటచే, "జ్ఞాని నా యాత్మ" యను భగవద్గీతా వచన ప్రకారము చెప్పబడిన కీర్తయుతు డని యర్థము గ్రాహ్యము. లేక సాధువుల కనుటచే, నుపాసకుల కనియు, విపన్నుల కనుటచే "ఒక పర్యాయము నన్ను సేవించిన మాత్రమున నభయమిచ్చెద" నను భగవద్గీతా వచన ప్రకారము ఒక పర్యాయము శరణన్న వారికి నని యర్థము. ఆర్తుల కనుటచే నార్తులయి యాశ్రయించిన వారి కని యర్థము. యశస్సున కొక పాత్రభూతు డనుటచే నిట్టివాడు మఱి యొకడు లేడనియు భావము వ్యంగ్యము. జ్ఞాని యనుటచే, ఆశ్రిత రక్షణమున కుపయోగపడు జ్ఞాన సంపద గలవాడని చెప్పబడినది. జ్ఞాన సంపదను జెప్పి యనుష్ఠాన సంపదను జెప్పుటకై పితృాజ్ఞా పాలనమునకై వచ్చిన వాడని చెప్పబడెను. గుణి యనుటచే సకల కల్యాణగుణ పరిపూర్ణు డని యర్థము మొదలగునవి గ్రాహ్యములు. అతి విస్తరము చాలును.

తారయా వారతోఽప్యేవం బోధితోఽపి పరాఙ్ముఖః,
వాలీ కాలవశం ప్రాప్య తారా మేవ మువాచ సః. 29½

ఇట్లు నివారించి బోధించినను వాలి కాలవశముచే నామాటలను బెడచెవినిఁ బెట్టి తారతో నిటులఁ బలికెను.

వీరపత్న్యాస్త వాస్యా ద ప్యేవం భయవచోఽధునా
నిరగా దితి యద్దేవి తద్విచిత్ర మభూ ద్ధ్రువమ్,
న కదా పీదృశం వాక్యం త్వన్ముఖా దాగతం ప్రియే
విచారితేఽపి తే వాక్యే భయహేతు ర్న దృశ్యతే. 30-31½

ప్రేయసి! వీరపత్నియగు నీనోటివెంట నిట్టి భీతివాక్యములు నేడు బయలు వెడలుట మిక్కిలి యాశ్చర్యముగా నున్నది. ఎప్పుడును నీ విట్టి పిరికిమాటలని యుండలేదు. నీ వచనములను బరిశీలించినచో భీతి హేతు వెద్దియు గన్పడుట లేదు.

త్వదుక్తిరీతి మాశ్రిత్య రామస్తు రవిజన్మనః,
సహాయకరణాయాఽద్య కిమర్థం నాగతోఽభవత్. 32½

నీవు చెప్పిన విధము నాశ్రయించి చూచినను నిజముగ శ్రీ రామచంద్రమూర్తి సుగ్రీవునితో మైత్రి చేసికొనిన యెడల సుగ్రీవు డింతకుఁ బూర్వము నాతో యుద్ధముచేసి దెబ్బలు తిని నప్పు డా రాముడెందులకై వచ్చియుండడు? (కాన శ్రీరాముడు సుగ్రీవునకు సహాయుడై యున్నమాట యసత్యముగాఁ గన్పడు చున్నదని భావము.)

కిం చారిణా సమాహూతో వీరో యోద్ధుం న చేద్వ్రజేత్,
తదాగతాపకీర్తే స్తు మరణం శ్రేయ ఏవ హి. 33½

ప్రేయసి! వీరుడైనవాడు శత్రువుచే యుద్ధమునకై పిల్వబడి వెళ్ళక పోయెనేని నందువలన వచ్చెడి యపకీర్తి కంటె మరణమే శ్రేయస్కరమని పెద్దలు చెప్పెదరు.

భీతిం మాకురు మానసే తు సుదతి త్వం వీరపత్ని యతో
గత్వాఽహం రవినందనం వ్యసు మరం కృత్వాఽవ్రజేయం ధ్రువమ్,
రామ స్తస్య సహాయతార్థ మధునా యద్యాగత శ్చే దహం
సద్య స్తం శరణం వ్రజేయ మబలే సూర్యాత్మజాతో యథా. 34½

అందువలన నీవు మనస్సున లేనిపోని భయము పెట్టుకొనకుము. ప్రేయసి! నీవు వీరపత్నివి యగుటచే నీ కీ పిరికితనము తగనిది. నేను వెళ్ళి క్షణములో సుగ్రీవుని ప్రాణములఁ దీసి వచ్చెదను. నీవు చెప్పిన విధముగ నిజముగ రామచంద్రమూర్తి సుగ్రీవునకు సహాయుడై వచ్చినచో వెంటనే సుగ్రీవుని వలె నేనును రాముని శరణము నొందెదను. (అప్పుడు నాకేమియుఁ బ్రాణ భయ ముండదని భావము)

ఇత్యుక్త్వాఽఽలింగ్య చాశ్వాస్య తారా మింద్రసుతః పునః,
కాలేన చోదిత స్తూర్ణం నిర్గత్య సమరావనిమ్,
ప్రాప నిర్ధాయ మార్గే తు దుర్నిమిత్తా న్యపి ద్రుతమ్. 35-36

వాలి యిట్లభయవాక్యములచేఁ దార నోదార్చి కౌగిలించుకొని మృత్యువుచేఁ బ్రేరితుడై వెంటనే యుద్ధభూమికిఁ బోవుచుండ మధ్య మార్గమున దుశ్శకునములు కలిగినను వానిని సరకుగొనక సుగ్రీవుని సమీపించెను.

గత్వాఽన్యోన్య ముపాగతౌ పునరుభౌ జ్యేష్ఠానుజౌ సంగరే
విక్రాంతౌ దృఢముష్టిభి ర్నిజతలై స్సాలై శ్శిలాభి శ్చ తౌ,
యుద్ధం చక్రతు రంబ రేఽర్కశశివ ద్దృశ్యౌ చ తౌ ద్వౌ పున
స్సామ్యేనైవ చిరం మహేంద్రతనయ శ్చార్కాత్మజోఽపి ధ్రువమ్. 37

పిమ్మట వాలి సుగ్రీవు లిర్వురును దారసిల్లి దృఢమైన పిడికిలిపోట్ల తోను, రాళ్ళతోను, చెట్లతోను పరస్పరము సమముగ యుద్ధము చేయుచుండ, ఆకాశమున సూర్యచంద్రుల వలె వార లిర్వురును గన్పడిరి.

పశ్చాదింద్రసుతో ఽర్కజాభిముఖతో గత్వాఽఽత్మ ముష్టిం పున
శ్చోద్యమ్యాఽశు మహాక్రుధా రవిసుతం సంతాడయామాస సః,
తస్యాఘాతవశేన శోణితసముద్గారీ తత స్సూర్యజ
శ్చోత్పాట్యాశు సుసాల మాశు హతవాం స్తే నేంద్రజాతం పునః. 38

అనంతరము వాలి సుగ్రీవున కభిముఖముగా నేగి, తన పిడికిలి నెత్తి మహాకోపముతో సుగ్రీవుని గొట్టగా నా దెబ్బచే సుగ్రీవుడు రక్తమును గ్రక్కుచుఁ గొంతసేపటికిఁ దెప్పరిల్లి కోపముతో నొక చెట్టును బెల్లగించి దానితో వాలినిఁ గొట్టెను.

ఏవం శక్రసుతస్య భాస్కరసుతస్యాపి ద్వయో ర్యుధ్యతో
స్సుగ్రీవః క్రమశస్తు వాలినిహత స్స న్భగ్నదర్పో హ్యభూత్,
పశ్చా ద్రామవిభు స్స్వమిత్రవిపదం సంస్థాయ గుల్మాంతరే
పశ్యన్ప్రాణహరం ముమోచ చ శరం శక్రాత్మజాతోరసి. 39

ఈ ప్రకారము వాలిసుగ్రీవు లిర్వురును యుద్ధము చేయుచుండ గ్రమముగ వాలి పిడికిలి పోట్లచే సుగ్రీవుడు భగ్నదర్పు డయ్యెను. (అహంకార ముడిగినవా డయ్యెను) పిమ్మట రామచంద్రమూర్తి తన మిత్రుని యాపదను బొదమాటున నుండి చూచుచుఁ బ్రాణములఁ దీయునట్టి యొక బాణము నెక్కు పెట్టి వాలి వక్షఃస్థలమునఁ గొట్టెను.

తచ్ఛరాభిహతో వాలీ పపాతాశు మహీతలే,
తథా నిపతిత స్యాపి వాలినో దేహ మస్య తు,
తేజ శ్శ్రీ రసవో నాపి తత్యజు శ్చ మహాత్మనః. 40

ఆ బాణముచేఁ గొట్టబడి వాలి భూమియందుఁ బడెను. అట్లు పడినను తేజస్సు ముఖశోభ ప్రాణములు నింకను వాలిని విడువకుండెను.

జ్యేష్ఠే మాసి తు పూర్ణిమాభిధతిథౌ శ్రీ రాఘవో వాలినం
త్వే కేనైవ చకార భూమిపతితం బాణేన వై లీలయా,
నిస్సంజ్ఞోఽపి ముహూర్త మాశు కపిరా డున్మీల్య నేత్రే పున
స్సంవీక్ష్యాథ పురస్థితం రఘుపతిం ప్రోవాచ తం గర్హయన్. 41

జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమా తిథియందు రామచంద్రమూర్తి యిట్లు వాలిని నొక కోలచే నవలీలగ భూమిపైఁ గూల నేసెను. వాలి భూమిపైఁబడి ముహూర్త కాలము నిస్సంజ్ఞుడై పడియుండి పిదప నేత్రములను దెఱచి తన ముందుకు వచ్చియున్న శ్రీరాముని నిందించుచు నిటులఁ బలికెను.

శ్రీ రామాఽద్య మయా తు కిం న్వపకృతం యస్మా త్త్వయాఽహం హతో
యత్కార్యం త్వనుజేన మే తవ విభో కర్తుం తు శక్యం హ్యభూత్,
తత్కర్తుం త్వహ మక్షమోఽస్మి కిమహో దోషం వినాఽహం హతో
రాజాఽపి త్వ మరాజధర్మవిదసి ప్రాజ్ఞైర్వినింద్యోఽస్యలమ్. 42

ఓ రామచంద్రా! నన్ను నీ విట్లు చంపుటకు నీకు నే నేమి యపకారము చేసియుంటినో చెప్పుము. నా తమ్ముడైన సుగ్రీవునివలనఁ గాదగిన పనిని నేను

చేయలేక పోతినా? తప్పులేకుండగ నన్ను జంపితివేమి? నీవు రాజపుత్త్రుడ వైనను రాజధర్మము తెలియని వాడవు. కనుకనే మహనీయులచే నిందింపఁదగినవాడ వైతివి.

* అజ్ఞాత్వా నృపధర్మ మప్యనుచితం కర్మ త్వయా కిం కృతం
త్వం తావన్నృపసత్తమస్య భువనే ఖ్యాతస్య సూను ర్నృపః,
తేజస్వీ గుణవా న్బలీ రఘుకులే జాతో౽సి నూనం విభో
ప్రాప్తః కోనుగుణః పరాఙ్ముఖవధం కృత్వా త్వయా రాఘవ! 43

* రాజధర్మము తెలియక యనుచితమైన కార్యమును చేసితివి. నీ వైతే రాజశేఖరుడగు లోకవిఖ్యాతుడైన దశరథునికి జన్మించిన వాడవు, రాజవు, తేజస్వివి, గుణవంతుడవు, బలవంతుడవు, రఘువంశమున జన్మించినవాడవై యుండియుఁ బరాఙ్ముఖుడ నగు నన్ను వధించి దుష్కృత్య మాచరించితివి. ఇందువలన నీవు సంపాదించిన ఫలమేమి?

---

* వాలివధౌచిత్యం ప్రతి కించి దత్ర విచార్యతే.

ఏతాదృ గ్వాలినిందావచనాలంబనేన పురుషోత్త మస్య భగవత శ్శ్రీ రామచంద్రస్య చరిత్రే, వాలివధకరణమూలకం కించిత్కళంకమాపాదయంతి కేచిదనభిజ్ఞాః. అతో౽స్మిన్విషయే కించిద్విచారకరణ మావశ్యక మే వేతి ద్యోత్యతే.

అవతార దృష్ట్యా ప్రథమం విచార్యతే.

శ్రీరామచంద్రం పరంబ్రహ్మ పరమాత్మానం చ మత్వా వాల్మీ క్యాదయ స్తస్యావతార భూతతా మవధార్య చ తచ్చరిత్రచిత్రణం చక్రుః. ఏవం స్థితే యే చ శ్రీరామచంద్ర మవతార పూరుషం మానయంతి త ఏవ వాలివధ విషయే యది సంశయ మాపద్యేరం స్తర్హి తాన్ప్రతి మయేదం పరిపృచ్ఛ్యతే. నను భగవత శ్శ్రీరామచంద్ర స్యైతస్మి న్నేకఏవ ఉతైవం సర్వకార్యే కారణ విచారో భవద్భిః క్రియతే వా? నాద్యః. సర్వకార్య కారణ విచారాభావే సత్యేత స్యైకస్య విచారాసహత్వాత్. న ద్వితీయః. అచింత్యాపరిమితశక్తి మతో భగవత శ్శ్రీరామచంద్రస్య సర్వకార్యాణాం తత్తత్కారణ విచారణస్య పాంచతత్త్వికాస్మత్క్షుద్ర బుద్ధిభిః కర్తు మశక్యత్వాచ్చ. యది శక్యత ఇతి మన్యతే. భవద్భి ర్మదనుయు క్తస్యైతస్య సమాధేయం. గర్భే శిశుః కిమర్థ మధోముఖ శ్శేతే? పత్రేషు చిత్రాతివిచిత్రాణి రేఖాది చిహ్నాని కిమర్థం భగవతా సృష్టాని? ఏవమాదీనాం సర్వేషాం కారణ విచారణే భవతాం శక్తిరస్తి కిం? నా స్తీత్యే వాంగీకార్యం. తత ఇదం నిశ్చీయతే. భగవత్కార్యేషు సంశయ కరణం వా కారణ విచారణం వా౽సమీచీనమే వేతి.

కిం చ యత్కార్యం యత్కాలికం తత్కార్యం తత్కాల దృష్ట్యా ద్రష్టవ్యం. న తు కాలాంతర దృష్ట్యా. తత శ్శ్రీరామచంద్రేణ త్రేతాయుగ కాలే కృతం వాలివధరూపం కార్యం తత్కాలదృష్ట్యా యది విచార్యతే తత్సమీచీనమేవ భవేత్. కలికాలదృష్ట్యా౽ద్యవిచారితే తత్కథం సమీచీనతయా సందృశ్యతే ? తతస్సమయానుసారతో భగవత స్సర్వాణ్యపి కార్యాణి సమీచీనాన్యే వేతి. న హి

శాంతిర్దాంతిధృతీ క్షమా ఋతవచో ధర్మస్తథా భూపతే
దండశ్చాప్యపరాధిని ధ్రువ మమీ సత్పార్థివానాం గుణాః,
నత్వాఽధర్మరతం తు వేద్మ్యహమహో ధర్మధ్వజస్త్వం ధ్రువం
త్వంతావద్భువివర్తనే తృణవృతః కూపో యథా రాఘవ!. 44

కదాపి భగవతాఽసమీచీనం క్రియత ఇతి చ వేద్యం. కించ తస్య సర్వకార్యాణ్యప్యస్మా దృశా మల్పమతీనా మగోచరాణి భవంతి. అన్యథా తదచింత్యా పరిమితశక్తి మత్తారూపగుణస్యైవ వ్యాఘాతః ప్రసజ్యే తేతి చ వేద్యం. కించైకదాఽ సమీచీనతయా మన్యమానస్య కార్యస్య కాలాంతరే సమీచీనతాభాసం భవతి. యథా ఏసుక్రీస్తో శ్శూలారోపణసమయే తత్కాలీనా స్తన్మహత్త్వస్య న్యూనతా మాపాదయన్. కాలాంతరే తత్సహనమేవ తన్మహ త్త్వసూచక మమన్యంతాధునికాః. తథైవ పురా సమీచీనతయా మన్యమానం కాలాంతరే త్వసమీచీన మేవ మన్యంతే.

యథా బాల్యవివాహాదయః పురా సమీచీనతయా మన్యమానా అధునాతనానా మసమీచీనతయా సందృష్టా భవంతి. కిం చ శ్రీరామచంద్ర స్సాక్షాత్పురుషోత్తమావతార ఇతి యదా మన్యతే, తదా తచ్చరిత్రోపరి సంశయకరణం నితరా మసంగత మేవ భవేత్, కేచి దేవం వదంతి. వాలివధ విషయే సముపేతస్య కళంకస్యాపనోదనాయ వాల్మీక్యాదయ స్తూపర్యుపర్యాచ్ఛాదక సమాధానవచాం స్యాహురితి. తన్మనన మవిచార పేశల మేవ పూర్వో క్తహేతుభిరితి వేద్యం. వస్తుతః రామే కపట దోషారోపణం సర్వప్రథమం కేన కృత మిత్యాలోచితే వాలి నైవ కృత మిత్యవగమ్యతే. స తు మరణోన్ముఖ దశాయాం వికలమనా అభూత్. తతో వాలి దృష్ట్యాఽస్మదాభిరపి తస్మి న్దోషారోపణకరణం సమీచీనం వా న వే త్యాలోచనీయం. శాస్త్రదృష్ట్యా విచార్యతే. వాలివధ విషయక ప్రసంగోపరి విచారః వాల్మీకినా ప్రసంగవశా త్కృతఏవ, కించ మనుస్మృతి ప్రమాణవచనాని చ తేన తత్ర దత్తాని. యథా వాల్మీకియే కిష్కింధాకాండే 18 సర్గే. శ్లో|| తదేత త్కారణం పశ్య యదర్థం త్వం మయా హత, భ్రాతు ర్వర్తసి భార్యాయాం త్యక్త్వా ధర్మం సనాతనం. అస్య త్వం ధరమాణస్య సుగ్రీవస్య మహాత్మనః, రుమాయాం వర్తసే కామా త్స్నుషాయాం పాపకర్మకృత్, న చ తే మర్షయే పాపం క్షత్రియోఽహం కులోద్భవః. ఔరసీం భగినీం వాపి భార్యాం వా ప్యనుజస్య యః, ప్రచరేత నరః కామాత్తస్యదండో పదస్మృతః, ఇత్యాది వాక్యైర్ధర్మ త్యాగం కృతవతోఽనుజ భార్యావమర్శినశ్చ ప్రాణదండ ఏవ విదేయ ఇతి సందర్శితం మహర్షిణా వాల్మీకినా. కిం చ, మనుః. యావా నవధ్యస్య వధే తావా న్వధ్యస్య మోక్షణే, అధర్మో నృపతే ర్దృష్టో ధర్మస్తు వినియచ్ఛతః, ఇతి, అధార్మికం త్రిభిర్న్యాయై ర్నిగృహ్ణీయా త్ప్రయత్నతః, నిరోధనేన బంధేన వివిధేన. వధేన చ|| నిగ్రహేణ హి పాపానాం సాధూనాం సంగ్రహేణ చ, ద్విజాతయ ఇవేజ్యాభిః పూయంతే సతతం నృపా" ఇతి.

కించ|| అదండ్యా న్దండయ న్రాజా దండ్యాం శ్చైవాప్యదండయన్| అయశో మహదాప్నోతి నిరయం చాపి గచ్ఛతి|| ఇత్యాది మనుస్మృతివచన పర్యాలోచనే అనుజ భార్యావమర్శినోఽధర్మపరస్య వాలినో హననం దోషావహ మితి న కేపి వదేయుః.

కింతు ప్రచ్ఛన్నేన తేన వాలివధకరణం తద్గౌరవపౌరుష యో ర్నోచితమితి, తదేవ రామచరిత్రే కళంకాపాదక మభూదితి యే కేచి దనభిజ్ఞా మన్యంతే తదాక్షేపకాస్సాధక బాధక విచారశూన్యా ఏవ తథా వదేయురితివక్తుం శక్యతే. వధ్యస్య వధస్తు యేన కేనాపి ప్రకారేణ కృతోఽపి న దోషావహ ఇతి సర్వేఽపి నృపా ఉరరీచక్రు రేవ. గోస్వామ్య ప్యేవ మేవ కథితవాన్|| అనుజవధూ భగినీ సుతనారీతాహివధే కుఛ్ పాప నహోయీ|| ఇతి. ప్రచ్ఛన్నేన వాలివధకరణేఽన్యాయ ఏవ స్థిత స్తదా న మే తత్ర

ఓ రామచంద్రా! రాజుల కుండవలసిన గుణములు శమము, దమము, ధైర్యము, ఓర్పు, సత్యము, ధర్మము, అపరాధియందు దండమునై యున్నవి (కాని నిరపరాధిని దండించుట రాజధర్మము కాదని భావము) నీవు పైకి ధర్మవేషముతో నుండిన యధర్మపరుడ నని తెలిసికొనలేకపోతిని. నీవు సత్యముగఁ బచ్చికచే నావరింపబడిన పాడు నుయ్యి వలె నుంటివి.

మనస్తాపో న మన్యు ర్హరియూథ పేతి రామోఽపి న కథయే దేవ. అపి చ వాలిన శ్శాఖామృగత్వేన యేన కేనాపి విధినా వధకరణే ధర్మలోపో నా స్తీతి ద్యోత్యతే. భారతేఽ ప్యేవ మేవ ప్రతిపాదితం. తథాహి|| శత్రూణాం యా వధే వృత్తిస్సా మృగాణాం వధే స్మృతా| రాజ్ఞాం మృగ సమాం మోహాత్త్వం గర్హయితు మర్హసి | యచ్ఛద్మనా మాయయాచ మృగాణాం వధ ఇష్యతే| స ఏవ. ధర్మో రాజ్ఞాంతు యద్వి త్వం కింను గర్హసే, ప్రమత్త మప్రమత్తం వా వివృతం ఘ్నంతి చౌజసా | ఉపాయైర్వివిధై స్తీక్ష్ణైః కస్మాన్మృగ విగర్హసే "ఇతి. కిం చ రామకృత వాలివధరూపం కార్య మధర్మ్య మేవ స్యా ద్యది "ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథి ర్యది|పౌరుషే చాప్రతిద్వంద్వ శ్శరైనం జహి రావణి" మిత్యాది లక్ష్మణ శపథవచనం వ్యర్థం భవేత్. తతోఽపి రామో ధర్మాత్మే వ్యక్తం భవతి. అపి చ రామోక్త సమాధాన శ్రవణానంతరం వాలి నైవం కథితం. వా|| రా||ణే-417 సర్గే. న దోషం రాఘవే దధ్యౌ ధర్మేఽధిగత నిశ్చయః| ప్రత్యువాచ తతో రామం ప్రాంజలి ర్వానరేశ్వరః | యన్మమాత్థ నర శ్రేష్ఠ తత్త థైవ న సంశయ" ఇతి. న దోషో రాఘవ ఇతి యదా వాలినైవ కథితం తదాస్మాకం తచ్ఛరి త్రోపరి దోషారోపణ కరణే కథ మస్మాక మధికారః? యదా వాలీ స్వయమేవ నిరుత్తర మాత్మాన మమన్యత తదాస్మాకం తదు త్తరానుసంధానావశ్యకతా వా వస్తుతో న కాప్యస్తి. తథాఽపి లోకశంకా పరిహారాయై వాన్యథాచైవం సమాధీయతే. శ్రీరామచంద్ర స్స్వమిత్రభూత సుగ్రీవ దుఃఖ మన్వీక్ష్య "శరేణై కేన. వాలినం నిహన్మీతి" ప్రతిజ్ఞాతవాన్. యది ప్రకాశత ఏవ రామః స్థిత స్తదా వాలీ శరణంగతో భవేత్. తదభయదానా కరణే "సకృదేవ ప్రపన్నాయే" త్యేవంవిధ త్రిలోకవిశ్రుత శరణాగతరక్షణ వ్రతభంగ స్స్యాత్. తదభయదాన కరణే సుగ్రీవకృతే హనుమదాదిసమక్షే స్వేనకృతా "వాలినం హన్మీతి" ప్రతిజ్ఞా భగ్నాస్యాత్, కించ|| రామోద్విర్నాపి భాషత ఇతి త్రైలోక్య విశ్రుతా సత్యసంధతా చ భజ్యేత. అపి చ యది రామః ప్రకాశత ఏవ స్థిత స్తదా వాలీ స్వవానరసేనా మాత్మ సాహాయ్యకృతే సమానీతవా న్యది తదా నిరాగసా మపి తేషాం వధ స్సంభవేత్. న హి తద్రామస్యోద్దిష్టం భవతి. యది రామః ప్రకాశత ఏవస్థిత స్తధా తం నిరీక్ష్య భయేన వాలీ కిష్కింధాం గత శ్చే త్తదా పురగ్రామాద్యప్రవేశదీక్షితేన రామేణ గ్రామా ద్బహిః కియద్దినాని తూష్ణీ ముపవిశేత్? అథవా వాలి ప్రేషితయా తాం యా పతిభిక్షాం రామః ప్రార్థిత శ్చే త్తదాపి సర్వమైనాశికత్వమేవ స్యాత్. కిం చ వాలిని జీవతి రామకార్యం సుగ్రీవకార్య మవతారప్రయోజనం చ సర్వమపి వినష్టం భవేత్. కించ రామసుగ్రీవయో రివ వాలి రావణయోరపి మైత్ర్యస్తి. ఖలు "భవాన్స్వకీయసేనయా సమేతు, అహమప్యాత్మసేనయా సముపైమీతి" వాలినా రావణంప్రతి వార్తాప్రేషణే సచాప్యాగ మిష్యతి. తదా వాలిసేనయా రావణసేనయా చ లంకాయా ముత కిష్కింధాయాం వా రామలక్ష్మణ సుగ్రీవాదయః పంచ కియత్కాలం యుధ్యేయుః? సీతాగతి స్తత్ర తదా కావా భవేత్? తస్మా త్ప్రచ్ఛన్నతయాఽవస్థాయ వాలివధకరణమే వోచితమితి ద్యోత్యతే. ఏతాదృగేవ భారతయుద్ధేఽపి ప్రావర్తత. సైంధవవధదినే భూరిశ్రవా స్సాత్యకిం పాతయిత్వా తచ్ఛిర శ్ఛేదనం కర్తు ముద్యత స్తత్సమయే. ప్రచ్ఛన్నత యావస్థాయ స్థితో ధనంజయో భూరిశ్రవసో బాహుం చిచ్ఛేద. తదా భూరిశ్రవా అర్జునం వాలీ రామమివైవం నినింద. "నృశంసం తవ కౌంతేయ కర్మేదం కృతవానసి.

దేశే వా నగరేఽథవా తవ మయా నో జాత్వవద్యం కృతం
కిం చాహం తు వనేచరో మృదుఫలాద్యాహారవా న్సాత్త్వికః,
మజ్జాతేః ప్రకృతి ర్బభూవ సతతం సేయం స్థితిస్సాత్త్వికీ
రామత్వం త్వధునా నిరాగసమిమం కిం మాం వృథా చావధీః. 45

అపశ్యతో ఽవిషక్తస్య యన్మే త్వం బాహు మచ్ఛిదః" ఇతి.తదాఽర్జునో ప్యేవ ముత్తర ముక్త వాన్ "సంగ్రామాణాం హి ధర్మజ్ఞ, సర్వశాస్త్రార్థపారగః నచాధర్మ మహం కుర్యాం జానం శ్చైవ హి ముహ్యసే. యద్యహం సాత్యకిం దృష్ట్వా తూష్ణీ మాసిష్య ఆహవే, తత స్తేన వియోగశ్చ ప్రాప్యం నరక మేవ హి " ఇతి. కించ యదా శ్రీరామచంద్రః ప్రప్రథమ మాంజనేయం దదర్శ. తదైవ స్వకార్యమాంజనేయా త్సేత్స్యతీతి విజ్ఞాతవాన్. రామస్య తేన స్వకార్యకారయితృత్వం కథం సంభవేత్? సత్యస్వతంత్ర స్సుగ్రీవవశంగతః తదాజ్ఞాం వినా కి మప్యాచరితుం నాలం భవతి పవనాత్మజః. యది తత్సాహాయ్య మావశ్యకం సుగ్రీవ సఖ్య మప్యావశ్యకం, యది సుగ్రీవసఖ్య మావశ్యకం, తదా వాలి వధోఽత్యంతానివార్య ఏవేతి వేద్యమ్.

కించ, రామచంద్రో వాలిభయా త్సమ్ముఖే యోద్ధు మశక్తః ప్రచ్ఛన్నతయాఽవస్థాయ తం హతవానితి కేషాంచి త్కథన మప్యవిచారపేశల మేవ భవేత్. కుత ఇతి చే ద్రామ స్సమ్ముఖే సమాగత శ్చే ద్వాలీ కిం కరిష్యతి? ఏతావద్వాలీ ద్వంద్వయుద్ధే జయమాప్తవానపి ధనుశ్శరాదిభి ర్యుద్ధ్వా కుత్రాపి విజయం న ప్రా ప్తవా నేవేతి విజ్ఞాయతే. ద్వంద్వయుద్ధే తత్సంస్పృష్ట స్యార్థ బలగ్రహణసామర్థ్యేపి తద్దేహాస్పృశదర్థబల గ్రహణసామర్థ్యం నాస్తీ త్యేవ వక్తవ్యం. బ్రహ్మాస్త్ర నారాయణాస్త్ర పాశుపతాస్త్రాదీనాం పురత స్తద్బలం కీదృగితి సమ్యగాలోచ్యతాం. బాహుబలే అస్త్రబలే చ రామో నిరుపమ ఇతి సుగ్రీవోఽ ప్యతఃపురా రామం పరీక్ష్యైవ నిశ్చితవాన్. తస్మా దపి రాఘవో వాలినో బలహీనో న భవతీతి చ జ్ఞాయతే. కించ, రామోఽపి నైకః, స్వసదృశో లక్ష్మణోఽప్యస్తి, అపి చ హనుమదాదయోఽపి సంతి, ఏతేభ్య స్సర్వేభ్యోఽపి వాలీ బలీయాన్వా, న భవతి. స్వబలసంపత్తి సహాయసంపత్తిమాన్రామో వాలినో భీతవానితి కథనా దన్య ద్బాలభాషణం నాస్తి. కించ, రామేణ వాలిని ప్రయుక్త శ్శరోఽపి స్వల్పః కోలాభిత శ్శర ఏవ, న తు ప్రథమకక్ష్యాసంబంధీ త్యుత్తరవాక్యేన నిశ్చేతుం శక్యతే. యుద్ధకాండే రామకుంభకర్ణ యుద్ధే రామేణ వాలిని ప్రయుక్త శ్శరః కుంభకర్ణే విఫలోఽభూద్దితివర్ణిత మితి. తతో రాఘవేణ ప్రచ్ఛన్నతయాఽవస్థాయ వాలి వేధనేఽ పరం కారణం స్థేయం. యది సౌమిత్రి హనుమదాదిభిస్సమం రామః ప్రకాశతాం గత స్తదా వాలీ భక్త్యా భయేన వా సప్రశ్రయం శరణం వ్రజేచ్చే చ్ఛరణాగతరక్షణవ్రతం పరిపాల నీయం వా? త్యాజ్యం వేతి విచారితే, వ్రత పరిపాలన మేవ కార్యం. తదా తత్కృతపాపస్య శిక్షా శరణాగతసుగ్రీవస్య సాహాయ్యం చ న సంభవేతా మేవ. స్వకార్యసాధనం చ న సిద్ధ్యే దేవ. స్వకార్య మిత్రకార్య దేవకార్యాది వినాశకర స్తదా రామో భవేత్. ఏక కార్యకరణస్య మార్గద్వయసద్భావే సర్వావినాశకమాంస్యై వానుసరణీయత్వేన రామానుసృత ద్వితీయ మార్గ ఏవ శ్రేయా నితి వేద్యతే.

ఏతావదాలో చ్యైవ రామః ప్రచ్ఛన్నతయావస్థాయ వాలినం హతవాన్. వస్తుతస్తు "త్వత్తోఽహం వధ మాకాంక్ష న్వార్యమాణోఽపి తారయేతి" వాల్మీకి రామాయణ వచన పరిశీలనే రామహస్తే స్వమరణం భవత్విది వాల్యేవ మన స్యకామయ తేతి విజ్ఞాయతే. సర్వాంతర్యామినా భగవతా శ్రీరామచంద్రేణ తన్మనోరథం విజానతా సఫలీకృత మేవ మితి వేద్యం. రాజనీత్యా విచారయామః. స్వపత్న్యపహ ర్తదశాననివాసస్య సముద్ర పారంగతత్వేన తన్మారణవిషయే యస్య కస్యచి త్సహాయ

ఓ రామచంద్రా! నీ దేశములో గాని, నీ పట్టణములో гాని యొకప్పుడు నేనెట్టి తప్పు పనియుఁ జేసియుండనైతి. ఇదియునుం గాక మన యిర్వురికి దేనిలోను సామ్యము కన్పడదు. నేనేమో వనచరుడను. సాత్త్వికమైన ఫలాద్యాహారము భుజించువాడను. ఇట్టి సాత్విక స్థితి నా కొకనికే గాక మా జాతికంతను నిదియే స్వభావము. ఇట్టి స్థితిలో నిరపరాధుడ నగు నన్ను నీ వేల వ్యర్థముగఁ జంపితివి?

తావశ్యకీతి సందృశ్యతే. సుగ్రీవ స్సర్వేభ్యోఽప్యాదౌ సహాయతా మాపన్నః తద్రక్షణార్థమేవ వాలినం హతవానితి నైకమేవ కారణం. అపరం కారణమపీదం విజ్ఞాయతే. రామేణ చిత్రకూటా దయోధ్యాం ప్రతి భరతప్రేషణావసరే స్పష్టత యైవం ప్రతిపాదితం. "త్వం రాజా భరత భవ స్వయం నరాణాం. . . అహమపి రాజరా డ్భవేయ" మితి వచన పరిశీలనే రాజ్ఞః రాజరాజస్య చ మహదంతర మస్తి. సతి జీవతి వాలిని రాజ్య స్థాపనం దండకే రాజరాజత్వం వా న సంభవేదేవ. కించ సుగ్రీవమైత్రీ దార్ఢ్యార్థ ముత రాజ్యస్థాపనార్థం వా రామేణానిహతేఽపి వాలిని సముద్ర పారస్థితస్య దశాననస్య సబలస్యాక్రమణకృతే వాలి రాజ్య ఏవ సర్వోద్యోగః కరణీయః. తదా రావణబంధు ర్మహావీరో వాల్యపి స్వమిత్రవిరుద్ధరణసన్నాహం కదాపి న సహేత. సంధిసూత్రానుసారేణ రావణశత్రో ర్వాలిశత్రుత్వాత్ అతఏవ రావణేన సహ యుద్ధకరణా త్పూర్వం వాలినా యుద్ధకరణం రామస్య సంభవేదేవ. శ్రీరామ స్తతఏవ రాజనీత్యా పూర్వాపరవిచారం కృత్వా వానర సాహాయ్యేన స్వకార్యసాధనాయ సుగ్రీవేణ మైత్రీం వాలివధప్రతిజ్ఞాం చ కృతవాన్. అవశ్యక ర్తవ్యేషు పూర్వోక్తరీత్యా వాలివధస్య ప్రథమ కర్తవ్యత్వాత్, అన్యథా జీవతి వాలిని సముద్రోపరి సేతుబంధనాది కార్యకరణం తస్య దుర్లభ మేవ. సీతోద్ధరణార్థ మేవం వాలివధోఽత్యంతావశ్యక ఇతి వాలివధరహస్య మితి వేద్యం. కేచి దేవ మనభిజ్ఞా మన్యంతే. ప్రచ్ఛన్నతయా స్థిత్వా వాలి వధకరణే కారణం సమ్ముఖే యుధ్యతోఽర్ధ బలగ్రహణోవర సద్భావేనేతి. తదవిచార పేశలమేవ, న హి భగవత శ్రీరామచంద్ర స్యేచ్ఛాంయహం యస్యకస్యచిద్వరస్య శాపస్యానాఽప్రతిబంధక త్వాత్, వాలిన స్త్వితరమానవార్ధబలగ్రహణసామర్థ్యేఽపి చతుర్దశ భువనాధీశ్వరస్య తస్యార్ధబల మాదాతు మశక్తత్వాత్. న హి కోఽపి సముద్రజల మఖిల మప్యేకఘటే స్థాపయితు మలం భవేత్. కించాధునిక రాజనీతి విచారణే జాగ్రతోఽజాగ్రత స్సమ్ముఖా న్పరాఙ్ముఖా న్సుప్తా న్సుప్తా స్త్రీస్త్రీబాల వృద్ధాం శ్చ నైకధా మారణయంత్రాదిభి ర్మారయితారో నైకే సందృశ్యంతే. తదుపరి దోషారోపణకృదేవ న దృశ్యతే. వస్తుతస్తు వాల్మీకి రామాయణే శరణాగతరక్షణవిషయక రామ వచనాని నైకత్ర సందృశ్యంతే. యథా విభీషణశరణాగతి సమయే తత్తదాశయ విజ్ఞాతుకామేన రాఘవేణ పరిపృష్టా స్సుగ్రీవాదయ స్సర్వేఽ ప్యరిపక్షాగత విభీషణ పరిత్యాగమేవ సముచిత మమన్యంత తదా రాఘవ స్స్వమత మేవం సుగ్రీవం ప్రతి కథితవాన్. మమ సర్వస్వనాశేఽపి శరణాగత మహం న త్యజేయ మపి చ రావణోఽపి శరణం వ్రజతు తస్యాప్యభయం దాతవ్య మేవ మయా. "దదామ్యేతద్వ్రతం మమే త్యుక్తవాన్-ఏవ మరణ్య కాండేఽపి. రామేణ మునిజన సమక్షే రాక్షస వధ ప్రతిజ్ఞాకరణానంతరం నిరపరాధ నిశాచరవధప్రతిజ్ఞా కరణం తవ నోచిత మితి సీతయాఽఽక్షిప్త శ్రీరామ స్తా మేవ ముక్తవాన్. "సంశ్రుత్య చ న శక్ష్యామి జీవమానః ప్రతి శ్రవం, అప్యహం జీవితం జహ్యాం త్వాం వా సీతే సలక్ష్మణా మితి" -సుందరకాండేఽపి "మమ ప్రతిజ్ఞా సుగ్రీవ శరణాగత పాలన మితి" -ఏవం స్థితే శరణాగత సుగ్రీవ మయం కథం త్యజేత్.

లోకేవిగ్రహకారణాని ధరణీ ర్నారీ సువర్ణం ధ్రువం
తాదృగ్విగ్రహకారణేషు తవ మే నైకం తు వా దృశ్యతే,
హత్వా మాం తు నిరాగసం భువి సతాం మధ్యే తు కిం వక్ష్యసి
త్వంతావద్రఘువంశ కీర్తిలతికా మల్లీలవిత్రం ధ్రువమ్. 46

సుగ్రీవత్యాగే శరణాగతరక్షక ఇతి కోను విశ్వసితి? సత్యసంధతాం వా కో వా స్మరేత్? తుష్యతు దుర్జన ఇతి న్యాయేన ప్రచ్ఛన్న వాలి వేధనే యత్కించిద్దోష సత్వాంగీకారేఽపి తాదృశదోషో బలీయా న్వా శరణాగతరక్షణ సత్యసంధతారూప భగవద్ధర్మోబలీయా న్వా? ఇతి విచారితే శరణాగత రక్షణ రూపధర్మస్య భగవన్నిజాశానసత్వాత్తదసాధారణ ధర్మత్వాచ్చ తస్య తదితరనియమాపవాదకత్వం వక్తవ్యమేవ. అనేన భగవతా భక్తరక్షణాయ స్వీయైశ్వర్యపూర్ణత్వ దేవత్వ బ్రహ్మత్వాదయోఽపి న గణ్యంత ఇతి వేద్యమ్. తత స్తాత్పర్య మిద మవధ్యేయం శరణాగతరక్షణ సత్యసంధత్వ ప్రతిజ్ఞారక్షణ సాధుపరిత్రాణాది భగవద్ధర్మాన్యే న విజానంతి తఏవ భగవదుపరి కపటచ్ఛలాదిదోషా నారోపయేయు రితి మదాశయః తత ఆధునిక సమాలోచకా నేవమహం ప్రార్థయే సహృదయ సద్భావత స్త్వీశ్వరావతార చరిత్రే విచారకరణం దోషావహ మితి. తద్రహస్యం స ఏవ వేత్తీత్యలం పల్లవితేన.

* (వాలి వధౌచిత్యమును గురించి యిచ్చట కొంచెము విచారించ బడుచున్నది.)

ఈ వాలి నిందావాక్యముల నాధారము చేసికొని వాలి వధ మూలకముగ పురుషోత్తముడును, భగవంతుడునగు శ్రీరామచంద్రుని చరిత్రమునందు మూఢజనులు కొందఱు కొంచెము కళంక మాపాదించుచుండుటవలన నీ విషయములోఁ గొంచెము విచారణ చేయుట యావశ్యకమని తోచబడుచున్నది. మొదట నవతార దృష్టిచే విచారింపబడుచున్నది. వాల్మీక్యాది మహర్షులు శ్రీరామచంద్రునిఁ బరమాత్మగాఁ దలంచియు, నవతార పురుషుడని నిశ్చయించియు రామ చరిత్రను జిత్రించిరి. ఇట్లుండ, నెవ్వరు శ్రీరామచంద్రుని నవతార పురుషునిగా మన్నించెదరో, వారలే వాలి వధ విషయమై సంశయమును బొందిరేని వారలను గూర్చి యొక విషయ మడుగ వలసియున్నది. భగవంతుడైన శ్రీ రామచంద్రుని యొక్క యీ యొక కార్యములోనే కారణ విచారణము చేయ సమకట్టితిరా? లేక ఆయనచేఁ జేయబడిన సర్వ కార్యములయందును గారణ విచారము మీరు చేయ సమకట్టితిరా? మొదటి పక్షములో, నన్ని కార్యములలోఁ గారణవిచారము చేయనపు డీ యొక కార్యములోఁ గారణవిచారము చేయఁదలచుట యయుక్తము. రెండవ పక్షము నింతకంటె నయుక్తముగఁ గన్పడును. (ఏలనన) అచింత్యాపరిమిత శక్తివంతుడగు భగవంతుడైన శ్రీ రామచంద్రుని యొక్క సర్వ కార్యములలోఁ గారణవిచారము చేయుట మనబోటి క్షుద్ర బుద్ధులకుఁ జేయ నశక్యమైనది. శక్యమని మీరు తలచినచో నేనడుగ బోవు విషయములకు సమాధాన మిండు. భగవంతుడు గర్భములో శిశువు నెందుకై యధోముఖునిగా శయనింపఁజేయును? ఆకులకుఁ జిత్రవిచిత్రములైన రేఖలను భగవంతు డెందునకుఁ గల్పించెను? ఈ మొదలగు ప్రశ్నల కన్నిటికిని గారణవిచారము చేయుటయందు మీకు శక్తిగలదా? లేదనియే యంగీకరింపవలయును. కాన భగవత్కార్యములలో సంశయము చేయుట కాని, కారణవిచారము చేయుట కాని యయుక్తమని నిశ్చితమగుచున్నది. ఇది యునుంగాక ఏ కార్య మే కాలమునందు జరిగినదో, ఆ కార్య మాకాలదృష్టితోనేఁ జూడదగినది కాని కాలాంతర దృష్టిచేఁ జూడదగినది కాదు. అందువలన శ్రీరామచంద్రమూర్తి త్రేతాయుగములోఁ జేసిన వాలి వధ రూపమగు కార్యము నా కాలదృష్టితో విచారించినచో నది మంచిదిగానే గోచరించును. కలికాల దృష్టిచే నిప్పుడు విచారించిన నెట్లు మంచిదిగాఁ గన్పడును? కన్పడదు.

రామచంద్రా! లోకములో విరోధ కారణములు నిశ్చయముగ మూడే యైయున్నవి. అవియేవన 1 భూమి, 2 స్త్రీ, 3 సువర్ణము. అట్టి విరోధ కారణములలో నొక్కటిగూడ మన యిర్వురకుఁ గన్పడదు. అట్టి స్థితిలో నిరపరాధుడ నగు నన్నుఁ జంపి సత్పురుషుల మధ్య కేగి యేమని తలయెత్తి మాట్లాడెదవు? నీవు రఘువంశ కీర్తి యను లతకుఁ గొడవలివలె దాపరించినావు. ముమ్మాటికి నిశ్చయము.

అందువలన సమయానుసారముచే భగవత్కార్యము లన్నియు సమీచీనములే యనియు నొకప్పుడును భగవంతు డయోగ్యమైన పనినిఁ జేయడనియుఁ దెలిసికొనవలయును. ఇదియునుంగాక, భగవంతుని సర్వకార్యములు మనబోటి యల్పమతులకు గోచరింపవు. అట్లు గోచరించినచో నచింత్యా పరిమితశక్తిమత్త్వరూప భగవద్గుణమునకే వ్యాఘాతము గలుగును. మరియు, పూర్వ మొకప్పుడు అయుక్తముగాఁ గన్పడిన కార్యము కాలాంతరమున యుక్తముగాఁ దోచబడ వచ్చును (ఎట్లనగా) పూర్వము ఏసుక్రీస్తును శూలమునకుఁ గ్రుచ్చినప్పుడు తత్కాలమందున్న వారలు ఏసుక్రీస్తుని యందు మహిమ లేదని యాపాదించిరి. కాలాంతరమున నిప్పుడు దానిని సహించి ఏసుక్రీస్తుండుట చేతనే యతడంత మహాత్ముడు లేడని యిప్పటి వారలు తలచుచున్నారు. అటులనే పూర్వము యుక్తముగా గన్పడినది కాలాంతరమున నయుక్తముగఁ దోచబడ వచ్చును. (ఎట్లన) పూర్వమందు బాల్యవివాహము మొదలగునవి యా కాలపు వారికి మంచివిగాఁ గన్పడెను. ఆ బాల్యవివాహములే యిప్పటి వారికి నయోగ్యములుగఁ గన్పడు చున్నవి. ఇదియునుంగాక శ్రీ రామచంద్రమూర్తి సాక్షాత్పురుషోత్తమావతారమని తలపబడు చున్నప్పుడు తచ్చరిత్రమునందు సంశయము చేయుట మిక్కిలి యసంగతము. కొందరీ విధముగ వాదించెదరు. (ఏమన) వాలివధ విషయమై శ్రీరామునకు వచ్చిన కళంకమును బోగొట్టుటకు వాల్మీక్యాది మహర్షులు పైపై గప్పిపుచ్చు సమాధానములను వ్రాసి పెట్టినారని (కొందరు తలంచెదరు) అట్లు వారలు తలంచుట యవిచార పేశలముగాఁ బైహేతువులచేఁ గన్పడు చున్నది. వాస్తవికమున రాముని యందుఁ గపట దోషారోపణము మొట్టమొదటఁ జేసిన వారెవరని విచారించిన వాలి చేసినట్లు స్పష్టపడు చున్నది. అత డేస్థితిలో నుండి రాముని యందు దోషారోపణము చేసెనని విచారించిన మరణాసన్న దశయందుఁ జేసెను. ఆ సమయములో నతడెట్లుండెను?వికలమనస్కుడై మరణవేదనతో నుండినవాడు. అందువలన వాలిదృష్టిచే నస్మదాదులు కూడ రామునియందు దోషారోపణము చేయుట మంచిదా కాదా? అని యాలోచించు కొనవలయును.

ఇక శాస్త్ర దృష్టితో విచారించుదము.

వాలివధ విషయ సందర్భమున వాల్మీకి మహర్షి ప్రసంగవశముగఁ గొంత విచారణ చేయుటయేకాక మనుస్మృతి ప్రమాణ వచనములను గూడఁ గొన్నిటిని నిచ్చెను.

వాల్మీకి రామాయణమున కిష్కింధా కాండమున 18సర్గ "తదేత త్కారణం పశ్య" అను శ్లోకము మొదలు రామునిచేఁ జెప్పబడిన వాలివధ కారణములను నీ క్రింది విధముగ వాల్మీకి చెప్పెను"ఓ యింద్రనందనా! నిన్ను నేను జంపుటకుఁ గల కారణములను జెప్పెదను వినుము. నీ సోదరుడగు సుగ్రీవుడు జీవించియుండగనే సోదరునికి భార్యయు, నీకుఁ గోడలితో సమానురాలు నగు రుమతోఁ గలిసియున్న కారణమున నీవు పాపము చేసిన వాడవైతివి. క్షత్రియుడనైన నేను నీ పాపమును సహింపను. పుత్రికను గాని, సోదరినిగాని, సోదర భార్యనుగాని యెవడు కామముచే

గోఘ్నః ప్రాణివధేరతశ్చ నిరతం చౌర్యక్రియాలాలసో
బ్రహ్మఘ్నో నృపహా చ నాస్తికజనో గుర్వంగనాగామ్యపి
మిత్రద్రోహికదర్యతాశ్రయజనౌ ద్వౌ, సూచక స్తే పున
స్సర్వే పాపకృతాం వ్రజంతి నిలయం నద్వాసరోస్త్యత్ర హి. 47

స్పృశించునో, వానికి, బ్రాణదండనమే (మరణమే) విధింప బడినది" ఈ మొదలగు వాక్యములచే ధర్మమును విడచి భ్రాతృ భార్యను భోగించిన వానికి మరణ దండనము విధేయమని మహర్షి యగు వాల్మీకి చూపించెను.

మనువాక్యము లివ్విధముగఁ గన్పడుచున్నవి. (ఏవన) వధింప దగనివానిని వధించిన నెంత యధర్మమో, వధింపఁదగిన వానిని విడచినను నంత యధర్మమే రాజునకుఁ గలుగుననియు, "అధర్మము చేసిన వానిని నిరోధించి (అనగా కారాగృహములో నిరోధించి) బంధించి యనేక విధములుగ వధించి యీమూడు విధములచే శిక్షింపవలయు"ననియు గన్పడు చున్నది. మరియు, "బ్రాహ్మణులు యజ్ఞాదులచేఁ బవిత్రులైనట్లు రాజులు దుష్టశిక్షణ శిష్టరక్షణములచేఁ బవిత్రులగుదు"రని కన్పడుచున్నది. మరియు దండింపఁదగని వారిని దండించినను దండింపఁదగిన వారిని విడచినను రాజీ లోకమున నపకీర్తి పాలగుటయే కాక నరకమునుగూడఁ బొందును" ఈ మొదలగు మనుస్మృతి వాక్యములను విచారించినను భ్రాతృ భార్యా సంసర్గ రూపమగు నధర్మమును జేసిన వాలినిఁ జంపుట దోషావహమైన దని యెవ్వరును జెప్పసాహసింపరు. ఇక నేమన వాలినిఁ జంపితే చంపవచ్చుగాని చాటున నుండి రామచంద్రమూర్తి చంపుట వలన రాముని గౌరవమునకుఁ బౌరుషమునకుఁ దగినది కాదనియు, అదియొకటియే రామచరిత్రమునకుఁ గళంకాపాదక మయ్యెననియు నేకొందరు తెలియని వారు చెప్పుదురో వారలు సాధక బాధకములను జక్కగ విచారించి చెప్పియుండరని చెప్పుటకు వీలగుచున్నది.

వధింప దగినవాని నెవ్విధముగ వధించినను దోషము లేదని రాజు లందరు నంగీకరించిన విషయమే. గోస్వామి కూడ (తులసీదాసు) నివ్విధముగనే చెప్పెను. "సోదర భార్యను సోదరినిఁ గోడలిని భోగించిన వానిని నెవ్విధముగ వధించినను గొంచెము పాపము కూడ లేదని" నిజముగఁ జెట్టుచాటున నుండి వాలిని వధించుటలోఁ బాపమే యున్నచో, వాలి తనను అనేక విధముల దూషించునపుడు "నీవు నిందించినను నేను చేసినది యధర్మము కాదు గనుక నా కే విధముగను మనస్తాపము లేదని" యెటు రామచంద్రమూర్తి వాలితోఁ జెప్పును? (అధర్మము చేసిన వానికి మనస్తాపము లేకుండ నుండునా?) ఇదియునుంగాక, వాలిశాఖామృగమగుటచే నెవ్విధముగ వధించినను ధర్మ లోపము లేదని తోచబడుచున్నది. భారతమున గూడ నివ్విధముగనే చెప్పబడినది (ఎట్లన) "రాజులు శత్రువులను వధించు విధమున మృగములను జంపవచ్చునని కన్పడు చుండ మృగమా! మోహముచే నన్ను నిందింపఁ దగదు. మోసగించి గాని, మాయచేత గాని మృగములను జంపుట రాజులకు ధర్మమై యుండ నెందున్నై నీవు వ్యర్థముగ నిందించెదవు? ఓ మృగమా! అజాగ్రతతో నున్నను, జాగ్రతతో నున్నను, జాటుగ నున్నను ననేకోపాయములచే మృగములను జంపవచ్చు నని" భారతమునఁ జెప్పబడినది. ఇదియు గాక, రాముడు చేసిన వాలివధ రూప కార్యము ధర్మవిరుద్ధ మైనచో, " రాముడు ధర్మాత్ముడును సత్య సంధుడను బౌరుషమున నిరుపమానుడు నైనచో బాణమా నీవు వెళ్లి యింద్రజిత్తును సంహరింపు మను" లక్ష్మణశపథము వ్యర్థమే కావలసి వచ్చును. అందువలనను రాముడు ధర్మాత్ముడనియే చెప్పవలసి యున్నది. మఱియు, రామచంద్రమూర్తి చెప్పిన సమాధానవచనము లను వినిన పిమ్మట వాలి యివ్విధముగ నొప్పుకొనెను. వాల్మీకి రామాయణమున

రామా! గోహత్య చేసినవాడును, ప్రాణివధయందే యెల్లపు డాసక్తిగలవాడును, చోరుడును, బ్రహ్మ హత్య చేసినవాడును, రాజ హంతకుడును, నాస్తికుడును, గురు భార్యా గామియును, మిత్రద్రోహియును, కుచ్చితుడును, సూచకుడును - (చాడీలు చెప్పువాడును) ఈ చెప్పబడినవార లందరును పాపలోకములను బొందుదురు. సందియము లేదు. (వానరరాజునగు నన్నుఁజంపిన నీవును పాపలోకమును బొందుదువని భావము.)

కిష్కింధాకాండమున 17 సరమున "న దోషం రాఘవే దధ్యౌ" అను శ్లోకమున దోషమంతయు తనదే యనియు రాముని యం దే దోషము లేదనియు వాలి నిశ్చయించుకొని చేతులు జోడించి రామచంద్రుని నివ్విధముగఁ బ్రార్థించెను.

ఓ రామచంద్రా! నీవు చెప్పిన దంతయు నిజము. నేను దెలియక నిన్ను దూషించితి క్షమింపు"మని. ఈ మొదలగు వచనములను పరిశీలించిన రామునియం దే దోషము లేదని వాలియే యంగీకరించి నప్పుడు మనకు రామచరిత్ర మీద దోషారోపణము చేయు నధికార మెట్లు కలుగును? ఎప్పుడు వాలి నిరుత్తరు డయ్యెనో అప్పుడు వాలి ప్రశ్నలకు సమాధానము చెప్పవలసిన యవసరము లోక శంకాపరిహారమున కై మఱియొక విధముగా గూడ సమాధానము చెప్పబడుచున్నది. శ్రీ రామచంద్రమూర్తి తన మిత్రుడయిన సుగ్రీవుని దుఃఖమును జూచి జాలిపడి "సుగ్రీవా! నీవు దుఃఖపడకుము. ఒక బాణముచే వాలినిఁ జంపివేసెద నని" యభయపూర్వకముగ ప్రతిజ్ఞ చేసెను. ఇట్లుండ, రాముడు చాటున నుండక బహిరంగముగనే యున్నచో వాలి శరణు పొందవచ్చును. వాలి కభయమిచ్చి రక్షింపకపోయిన ముల్లోకముల యందు విశ్రుతమైన "సకృదేవ ప్రపన్నాయ" యను శ్లోకమున జెప్పబడిన శరణాగత రక్షణవ్రతము భగ్నమగును. వాలి కభయ మిచ్చినచో హనుమదాదుల యెదుట జేసిన "వాలిని జంపెద"నను ప్రతిజ్ఞ భగ్నమగును. ఇదియునుంగాక "రామునిది యొకటే మాట" యను త్రిలోకవిశ్రుతమైన రాముని సత్యసంధత్వమునకు భంగము గలుగును.

మరియు, రాముడు బహిరంగముగ నుండినచో వాలి రామునిఁ జూచుటతోడనే వానరసైన్యము నంతను తనకు సాహాయ్యము చేయుటకు రప్పించినచో నపుడు నిరపరాధు లగు వానరుల నందరినిఁగూడ రాముడు చంపవలసివచ్చును. నిరపరాధులను జంపుట రాముని యుద్దేశము కాదు. ఇదియునుం గాక రాముడు బహిరంగముగ నుండినచో వాలి రామునిఁ జూచుటతోడనే భయపడి కిష్కింధకుఁ బరుగిడినచో నప్పుడు పురమును గాని, గ్రామమును గాని ప్రవేశింప నని దీక్ష వహించిన రామచంద్రమూర్తి యెన్ని దినము లని కిష్కింధకు వెలుపల నూరక యుండగలడు? లేక వాలి పట్టణము లోనికిఁ బరుగిడి తారను బంపునని యనుకొనియెదము. అప్పుడు తార వచ్చి రామునిఁ బతిభిక్షను వేడినచో సర్వవైనాశికత్వము (కార్యమంతయు జెడిపోవుట) సంభవించును గదా! ఇదియునుఁగాక వాలి జీవించియుండ రామ కార్యము సుగ్రీవ కార్యము అవతార ప్రయోజనము మొదలగు నని యన్నియుఁ జెడిపోవును. మఱియు, రాముడు బహిరంగమున నుండినచో, రామసుగ్రీవులకు వలె వాలి రావణులకును బరస్పర మైత్రి యుండినందున "నీ సేనతో నీవు రమ్ము, నా వానరసేనతో నేను వచ్చెదనని వాలి రావణునకు వార్త పంపినచో రావణుడు కూడ రాక్షస సైన్యముతో రావచ్చును. ఉభయ సేనలతోఁ గిష్కింధలోనో లంకా సమీపముననో యుద్ధము జరిగిన రామ లక్ష్మణ సుగ్రీవ హనుమదాదులు అయిదుగురు ఎంత కాలమని వారలతో యుద్ధము చేయగలరు? సీత గతి యచ్చట నేమి కావలెను? అందువలనఁ బ్రచ్ఛన్నముగ నుండి వాలి వధ చేయుటయే యుచితమని తోచబడుచున్నది. ఇట్టిదియే

భారత యుద్ధములో గూడ జరిగి యున్నది. సైంధవ వధ రోజున భూరిశ్రవుడు సాత్యకిని బడవేసి వాని శిరస్సును ఛేదించుటకు నుద్యమింపగా నా సమయమునఁ బ్రచ్ఛన్నముగా నుండి చూచుచున్న యర్జునుడు భూరిశ్రవసుని చేతినిఁ దెగగొట్టెను. అప్పుడు భూరిశ్రవుడు రాముని వాలి దూషించినటులనే యర్జునుని నీ క్రింది విధముగ దూషించెను. "ఓ యర్జునా! నీవు బహు ఘాతుకమయిన పని చేసితివి. నేను జూడకుండ నున్న స్థితిలో (అనగా నీవు దాగియుండి) నా చేతిని నరుకుట క్రూరమైన పని"యని భూరిశ్రవుడు తనను దూషింప నర్జును డీ క్రింది విధముగ సమాధానము చెప్పెను. యుద్ధధర్మములను దెలిసిన వాడా! సమస్త శాస్త్రపారంగతుడైన భూరిశ్రవుడా! నే నధర్మము చేసియుండలేదు. తెలిసియుండియు నీవు మోహ పడుచున్నావు. నీవు సాత్యకినిఁ జంపుచుండ నేను వానిని జూచుచు నూరుకుంటి నేని నా పక్షమున నున్న సాత్యకి యొక్క వియోగమే కాక నరకముగూడ నాకు లభించు" నని (చెప్పెను). ఇదియును గాక శ్రీ రామచంద్రమూర్తి యాంజనేయునిఁ బ్రప్రథమమునఁ జూచినపుడే తన కార్య మీ యాంజనేయుని వలన సిద్ధింప గలదని తెలిసికొనెను. ఆ యాంజనేయునిచేఁ దనకార్యము చేయించుకొనుట యెట్లు వలనుపడును? అతడు సుగ్రీవుని యధీనము నందున్న వాడు కాని స్వతంత్రుడు కాడు. సుగ్రీవాజ్ఞ లేక యేమి చేయుటకును సమర్థుడు కానేరడు. హనుమత్సాహాయ్య మవసర మైనచో సుగ్రీవుని సఖ్య మావశ్యకము. సుగ్రీవుని సఖ్య మవసరమేని వాలి వధ యనివార్యమని తెలియఁదగును.

రామచంద్రమూర్తి వాలిభయమువలన సమ్ముఖముగ నుండి యుద్ధము చేయలేక చాటున నుండి కొట్టెనని కొందరు చెప్పుదురు. కాని యది కూడ సమంజస మయినది కాదు. (ఎందువలన ననగా) రాము డెదురుగ నుండినచో వాలి యేమి చేయగలడు? ఇంతవరకు వాలి ద్వంద్వ యుద్ధములో జయమును బొందఁగలిగినను ధనుర్బాణములను చేత ధరించి యుద్ధము చేసి జయమ్మును నెచ్చటను బొందియుండ లేదని తెలియబడుచున్నది. ద్వంద్వ యుద్ధములో నతనిని స్పృశించిన వాని యర్ధబలమును గ్రహించు సామర్థ్యము లేదనియే చెప్పవలసి యున్నది. బ్రహ్మాస్త్రము నారాయణాస్త్రము పాశుపతాస్త్రము మొదలగు నస్త్రములముందు వాలి బల మేపాటిది? అని యాలోచింపుడు. బాహుబలములో నస్త్ర బలములో రాముడు నిరుపమాను డని సుగ్రీవు డింతకుఁ బూర్వము పరీక్షించి నిశ్చయించి యుండెను. అందువలన గూడ రామచంద్రమూర్తి వాలికంటె బలహీనుడు కానేరడని తెలియచున్నది.

ఇంతియే కాక, రాముడొకడే లేడు. రామునితో సమానబలుడగు లక్ష్మణుడు కూడ నచ్చటనే యుండెను. మఱియు హనుమదాదులు గూడ దగ్గర నుండిరి. వీరలందరి కంటెను వాలి బలవంతుడా? కాడు. కాన స్వబలసంపద సహాయ సంపద గూడ కలిగియున్న రామచంద్రమూర్తి వాలికి భయపడి చెట్టుచాటున నుండి కొట్టెనని చెప్పుట కంటె బాలభాషణ మింకొకటి యుండదు. ఇదియునుం గాక వాలి మీద రామచంద్రమూర్తి ప్రయోగించిన బాణము కూడ గొప్ప బాణము కాదు. సామాన్యమైన కోల యని చెప్పబడు బాణమే కాని మొదట తరగతికిఁ జెందినది కానట్లు ముందు వాక్యముచేఁ దెలియబడును. వాల్మీకి రామాయణమున యుద్ధకాండమున రామ కుంభకర్ణుల యుద్ధవర్ణనమున రాముడు వాలి మీద బ్రయోగించిన బాణము కుంభకర్ణుని మీదఁ బ్రయోగింపగా విఫల మయ్యెనని వర్ణింపబడెను.అందువలన రాముడు ప్రచ్ఛన్నముగా నుండి వాలినిఁ జంపుటలో భయపడె నను కారణము కంటె నితర కారణముండ వలయును.

రామ లక్ష్మణ హనుమదాదులు చాటున నుండకుండగ బహిరంగముగ నుండినచో వాలి వీరినందరినిఁ జూచి భయముచేతనో భక్తి చేతనో రాముని శరణుపొందెనేని వారి కథయ మాయవలయునా? విడువవలయునా? అని విచారించినచో శరణాగత రక్షణవ్రత పరిపాలనమే చేయవలసియున్నది.

అప్పుడు వాలి చేసిన పాపమునకు శిక్ష యేమి చేసినట్లు? ఇంతియే కాక, స్వకార్యముకూడ సిద్ధింపనే సిద్ధింపదు. స్వకార్యము మిత్ర కార్యము దేవ కార్యము మొదలగు కార్యముల నన్నిటిని శ్రీ రాముడు పాడుచేసిన వాడగును. ఒక కార్యము చేయుటకు రెండు మార్గము లున్నప్పుడు సర్వము పాడుకాని మార్గము ననుసరించుట మంచి పని గాన శ్రీరాముడు త్రొక్కిన రెండవ బాటయే (అనగా ప్రచ్ఛన్నముగా నుండి కొట్టుటయే) సర్వవినాశ కరము కాని శ్రేయస్కరమైన మార్గమని తెలియునగును.

ఇంత పర్యంత మాలోచించియే రామచంద్రమూర్తి ప్రచ్ఛన్నముగా నుండి వాలినిఁ గొట్టెను. వాస్తవికమున "రామా! తార యెన్ని విధముల నన్ను నివారించినను వినక నీ చేతిలో నాకు మరణము గలుగు కాక"యని తలంచియె వచ్చితి" నను వాల్మీకి రామాయణ స్థితమయిన వాలి వాక్యమును విచారించినచో రాముని చేతిలో మరణము తనకుఁ గలుగు గాక యని కోరివచ్చినట్లును సర్వాంతర్యామియును భగవంతుడునగు రామచంద్రమూర్తి వాలియొక్క యంతర్భావమును దెలిసికొని వాలినిఁ జంపినట్లు గూడ స్పష్టమగుచున్నది.

ఇక రాజనీతి దృష్టితో విచారింతము - తన భార్య నపహరించిన రావణుని నివాసము సముద్రపు టవతలి యొడ్డున నున్నందున వానినిఁ జంపు విషయమై యే యొకని సాహాయ్యమైన నవసరమని కన్పడును- సుగ్రీవు డందరికంటెను ముందు సహాయపడెను. సుగ్రీవుని రక్షణమునకై వాలినిఁ జంపెనను కారణ మొకటియే కాదు, ఇతర కారణము కూడఁ గలదని తెలియబడు చున్నది.

(అది యేదన) చిత్రకూటమునుండి యయోధ్యకు భరతునిఁ దిరిగి రాముడు పంపించు సమయమున నిది స్పష్టపడినది. "ఓ భరతా! నీవు కోసల దేశపు ప్రజలకు రాజుగా నుండుము. నేను నిచ్చట రాజరాజుగా నుందును." అను వాల్మీకి రామాయణ వచనమునుఁ బరిశీలించినచో రాజునకును రాజరాజునకు మహదంతరమున్నది. వాలి జీవించియుండగా దండక వనములో రాజ్యస్థాపనముగాని, రాజరాజత్వము (సార్వభౌమత్వము) గాని రామునకు సంభవింపనేరదు. ఇదియునుం గాక సుగ్రీవుని మైత్రి దృఢపడుటకు కాని, లేక రాజ్యమును స్థాపించుకొనుటకు గాని, వాలిని రామచంద్రమూర్తి చంపక పోయినను సముద్ర పారమునందున్న రావణుని సమూలకముగా నశింపజేయవలయుననిన వాలి రాజ్యమునందుండియే సర్వ ప్రయత్నము చేయవలసియున్నది. అప్పుడు రావణమిత్రుడగు మహా వీరుడైన వాలియుఁ దనమిత్రునకు (రావణునకు) విరుద్ధముగాఁ జేయు యుద్ధసన్నాహము నెప్పుడును జూచి సహించియుండడు. వాలి రావణులు పూర్వము చేసికొనిన సంధి ననుసరించి రావణశత్రువే వాలి శత్రువు గనుక నని తెలియఁదగును.

కనుకనే రావణునితో యుద్ధము చేయక పూర్వము వాలితో రామచంద్రమూర్తి యుద్ధము చేయక తప్పదు. అందువలననే రామచంద్రమూర్తియు రాజనీతిచేఁ బూర్వాపరవిచారము చేసి, వానర సాహాయ్యముచేఁ దన కార్యము చక్క బెట్టకొనుటకు సుగ్రీవుని మైత్రిని వాలివధ ప్రతిజ్ఞను జేసెను. అవశ్య కర్తవ్యములైన కార్యములలో బూర్వోక్తరీతిగ వాలివధ ప్రథమ కర్తవ్యమని తేలుచున్నది, అట్లు కాకపోయిన, వాలి జీవించియుండ సముద్రము మీద సేతువు కట్టుట మొదలగు పనుల చేయుట రామునకు దుర్లభమే యగును. సీతోద్ధరణార్థము వాలివధ యివ్విధముగ నత్యంతావశ్యకమని వాలి వధ రహస్యమై యున్నది. రామచంద్రమూర్తి ప్రచ్ఛన్నుడుగా నుండి వాలిని గొట్టుటకుఁగల కారణమున గొంద రివ్విధముగఁ జెప్పెదరు. తన కెదురుగ నుండి యుద్ధము చేయువాని బలములో సగము బలమును గ్రహించునుగాన చెట్టుచాటున నుండెనని చెప్పుట యనాలోచితమై యున్నది.

ఒకని వరముక్గాని యింకొకని శాపముగాని భగవంతుడగు శ్రీ రామచంద్రుని యిచ్చకుఁ బ్రతిబంధకము కానేరదు. కాన బ్రహ్మవరముచే నితర సామాన్యమానవుల సగబలమును గ్రహించు సామర్థ్యము వాలికున్నను, బదునాలుగు లోకములకుఁ బ్రభువైన శ్రీరామచంద్రుని బలములో సగబలమును గ్రహించు సామర్థ్యము వాలియందు లేదు సముద్రములోని జలమంతయు నొక కుండలో నింపుటకు నెవనితరము? ఇదియునుం గాక, అధునిక రాజనీతి విచారించినచో జాగ్రత్తగ నుండు వారిని, నజాగ్రతగ నుండు వారినిఁ, బరాఙ్ముఖులను, సమ్ముఖులను, దాగియున్న వారిని, నిద్రించు వారిని, స్త్రీలను, బాలురను, వృద్ధులను, బహువిధములగు మారణయంత్రాదులచే మారణము చేయు వార లనేకు లీ కాలమునఁ గన్పడుచున్నారు. వారిమీద దోషారోపణము చేయువాడే కన్పడడు. వాస్తవికమున నా యభిప్రాయ మేమనగా, వాల్మీకి రామాయణమున శరణాగత రక్షణ విషయకములగు రామ వాక్యము లనేకములు కన్పడును. (ఎట్లన) విబీషణ శరణాగతి సమయమున నాయా వానరుల యభిప్రాయమును తెలిసికొనుటకై రామచంద్రమూర్తి సుగ్రీవాది వానరులను ప్రశ్నింపగా వారలందరును నైక కంఠ్యముగ శత్రు పక్షీయులగు విభీషణుని పరిత్యాగమే యుచితమని చెప్పగా రామచంద్రమూర్తి తన యభిప్రాయము నిట్లు చెప్పెను. సుగ్రీవా! నా సర్వధనమును పోయినను నొప్పుకొనియెదను కాని శరణాగత రక్షణ వ్రతమును మాత్రము నేను విడుచునది లేదు. రావణుడు వచ్చి శరణుపొందినను వానికిఁగూడ నభయము నివ్వవలసినదే "ఇది నా వ్రతము" అని చెప్పెను. ఇవ్విధముగనే అరణ్య కాండమున గూడ గన్పడును. రామచంద్రమూర్తి మునిజన సమక్షమున సర్వ రాక్షసవధ ప్రతిజ్ఞ చేయగా సీతా దేవి రామచంద్రమూర్తితో నిటులఁ బ్రశ్నించెను. నాథా! నిరపరాధులగు రాక్షసులను వధించెదనని నీవు ప్రతిజ్ఞ చేయుట యోగ్యముగా లేదని యాక్షేపింప రామచంద్రమూర్తి సీతతో నిట్లు చెప్పెను ప్రేయసి! నేను జేసిన ప్రతిజ్ఞను నా జీవితములో నెన్నడును విడువను. అవసరమైనచో నిన్నైనను, లక్ష్మణునైనను విడిచెదను. (అని చెప్పెను)

ఇటులనే సుందరకాండమునందును "సుగ్రీవా! శరణాగత రక్షణ వ్రత పరిపాలనము నా ప్రతిజ్ఞ యయి యుండెను" (అని రామచంద్రమూర్తి చెప్పెను.) ఇదంతయు నిట్లుండ శరణాగతుడైన సుగ్రీవుని రామచంద్రమూర్తి యెట్లు విడుచును? సుగ్రీవుని విడిచినచో రాముడు శరణాగతరక్షకుడని యెవడు లోకములో విశ్వసించును? రాముని సత్య సంధత్వమును మాత్ర మెవడు స్మరించును? "తుష్యతు దుర్జన" యను న్యాయము ననుసరించి వితండవాదుల మతము నంగీకరించి ప్రచ్ఛన్నముగా వాలివధ చేయుటలో యత్కించి ద్దోషమున్నదని యంగీకరించినను, ఆ దోషము బలవత్తరమైనదా? శరణాగత రక్షణ సత్యసంధత్వాది రూపమగు భగవద్ధర్మము బలవత్తర మైనదా యని విచారించినచో శరణాగత రక్షణ రూపమైన ధర్మము భగవచ్ఛాసన రూప మైనదియును, భగవదసాధారణ ధర్మము నగుట వలన నీ భగవద్ధర్మము తదితర నియమాపవాదక మని చెప్పవలసి యుండును.

ఈ వాలివధవలనఁ దేలిన సారాంశ మేమనగా భగవంతుడు భక్త రక్షణమున్కై తనయైశ్వర్యమును గాని తనపూర్ణత్వ బ్రహ్మత్వ దేవత్వాదులను గాని లెక్కింపడని తేలుచున్నది. ముఖ్య తాత్పర్య మేమనగా, శరణాగత రక్షణ సత్యసంధత్వ ప్రతిజ్ఞారక్షణ శిష్టరక్షణాది భగవద్ధర్మముల నెవరు తెలిసికొనలేరో, వారలు భగవంతుని మీద కపటదోషాద్యారోపణము చేయుదు రని నా యాశయము. అందువలన నాధునిక సమాలోచకుల నేను బ్రార్థించున దేమనగా సహృదయసద్భావముతో నీశ్వరావతార చరిత్రమునందు విచారణము చేయుట దోషావహమనియు వాని రహస్యము భగవంతు డెరుగును గాని నితరులకు దెలియదనియు (నా యాశయము). శాఖా చంక్రణము చాలును.

కించాధార్యతమాని సద్భి రఖిలై శ్చర్మాస్థిరోమాణి నో
*భక్ష్యాః పంచనఖా మృగా మయి తవౌదాసీన్యయుక్తే బలమ్
యచ్చాభూద్భవతా ప్రకాశితమలం తత్సాపరాధేష్వహం
నోపశ్యామి భవాన్సమక్ష మధునా యుధ్యేద్యది త్వం హతః. 48

ఇదియునుంగాక, సత్పురుషు లయిన వారలందరును వానరచర్మమును గాని వానరుల యెముకలను గాని, వానరుల రోమములను గాని ధరింపరు. కాన నా చర్మమునకై కాని, రోమముల కై కాని, బొమికలకైకాని నన్ను జంపితి వని యనుటకు నవకాశము లేదు. నా మాంసమును గోరి జంపితి వనుట కంతకంటె నవకాశము గన్పడదు. అయిదు గోళ్ళుగల యయిదు మృగముల మాంసము నే భక్షింప వలయును కాని యితర మాంసమును భక్షింపగూడదని శాస్త్రము చెప్పుచున్నది. ఆలోచించితే నీ బలపరాక్రమములు నిరపరాధియు నుదాసీనుడునగు నావంటి వానియందు బ్రకటింపవలసినదే కాని యపరాధిజనము విషయమై యుపయోగపడవని తలంచెదను. నా యెదుట నుండి నీవు యుద్ధము చేసినచో నిప్పటికిఁ దప్పక చచ్చినవాడ వగుదువు.

కార్యేఽస్మిన్యదిపూర్వమేవ భవతాఽహం ప్రేరిత శ్చేద్ధ్రువం
త్వేకాహేఽవనిజా మహం తవ సమానీయార్పయేయం విభో,
సుగ్రీవప్రియవాంఛితేన భవతా చాహం యదర్థం హత
స్తం రక్షోధిపతిం నిహత్య నిహతం దద్యామ్యహం తే ధ్రువమ్. 49

రాఘవా! నీ వే కారణమున సుగ్రీవుని కోరికను దీర్చుటకై నన్ను జంపితివో, ఆ దుర్మార్గుఁ డగు రావణుని హతమార్చి వాని నిక్కడకుఁ దెచ్చి నీ ముందుంచువాడను కదా! ఇంతియే గాక యీ కార్యమునకు నన్నుఁ బూర్వమే ప్రోత్సహించి నట్లయిన నొక దినములో సీతను దెచ్చి నీకు సమర్పించు వాడను గదా! నీవు చేసిన పని గోటితోఁ గాదగినది గొడ్డలితోఁ జేయ సమకట్టినట్లున్నది.

---

*భక్ష్యాః పంచనఖా స్త్వేతే గోధాకచ్ఛపశల్యకాః ఖడ్గశ్చశశక శ్చైవ తా న్హత్వా తు చరే ద్వ్రత మితిశంఖః.

* అయిదు మృగములు -1 ఆళువము, 2 ఏదుబంది, 3 తాబేలు, 4 ఉడుము, 5 చెవులపిల్లి యని తెలియదగు.

*పూర్వం వై మధుకైటభాసుర హృతాం ప్రావేశితాం వారిధౌ
శ్వేతా మశ్వతరీం శ్రుతిం హరి రివానీయా ఽహ మేకాహ్ని తే.
సీతాం చాపి సమర్పయేయ మసురాధీశం నిహత్య ద్రుతం
దూరాలోచన మేవ నో విరచితం నూనం త్వయా రాఘవ! 50

*పూర్వము శ్వేతాశ్వతరి యను శ్రుతిని మధుకైటభులను రాక్షసులు హరించి సముద్రములో దాచగా హయగ్రీవమూర్తి యా రాక్షసులను జంపి యా శ్రుతిని తిరిగిఁ దెచ్చినట్లు రావణునిఁ జంపి సీతను దెచ్చి నీ కొక దినములో సమర్పించెడి వాడను గదా! రాఘువా! నీవు దూరాలోచనము చేయకపోతివి.

సుగ్రీవ స్తు మృతేః పరం మమ కులాచారాగతం పైతృకం
రాజ్యం ప్రాప్తుమకార్య మాచరతిచే త్తత్తస్యయు క్తం భవేత్,
తాదృక్సంగవివర్జిత స్త్వమవధీ ర్య న్మా మితీదం పున
స్తే ఽధర్మాభిరతిం చ తామసగుణం చాన్యాయ మావేదయేత్. 51

రామా! సుగ్రీవుడు నా మరణానంతరము వంశపరంపరాగతమైన రాజ్యమును బొందు నుద్దేశముతో దుష్కృత్యమును జేసినను నదియొక పక్షమున యుత్తమమైతే కావచ్చును. కాని యెట్టి సంబంధము లేని నీవు నన్ను జంపుట యనునది నీ తామసగుణమును నీ యధర్మ ప్రవర్తనను దెలియఁ జేయుచున్నది.

---

* ఏకాహ్నీతి--ఏకాహ్ని సీతామానీయ సమర్పయేయమితి, రావణం చ తే సమర్పయేయ మితి చ వాలినా యదు క్తం తద్గర్వ పూరిత వచనమే వేతి ద్యోత్యతే - పురా శక్రసుత స్త్వద్వితీయాగతం దశాననం నిగ్రహితుం ప్రాభవత్. న తు స ద్వితీయం, కించ హస్తాహస్తి యుద్ధే మహేంద్ర దత్త మాలికా ప్రభావేన వాలిన శ్శత్రుజయ సామర్థ్యేఽపి గగన మార్గే యుధ్యంత మింద్రజితం, శస్త్రాస్త్రైర్యుధ్యతో ఽతికాయాదీన్వా విజేతుం కథం సమర్థతా సంభవేత్? అపి చ కుంభకర్ణం వా సో ఽయ మింద్రసుతః కిం కరిష్యతి? సర్వే ఽపి తే రాక్షసా మిళిత్వా త్వేకవారమేవ యోద్ధు మాగతా శ్చేత్సర్వైరపి తై ర్వాలీ యోత్స్యతి కిం? దశాననానయనం వా తస్య సుకరం కిం? తదానయనే తద్వధేవా సర్వై కిం తూష్ణీం వసేయుః? సీతా నయన మపి వాలీ సుకర మమన్యత, తదప్యనుపపన్న మేవ. తదప్రియే సతి తాం చాలయితుం న కేప్యలమితి మంతవ్యం. తస్మా ద్వాలివచనం గర్వపూరితవచన మితి వేద్యమ్.

* రావణునిఁ జంపి సీత నొక దినములోఁ దెచ్చి నీకు సమర్పించెడి వాడను గదా - ఈ వాలి వచనములు విచారించితే గర్వపూరితములుగఁ గన్పడును. (ఏల ననగా) పూర్వము వాలి తనయొద్దకు నొంటరిగా వచ్చిన రావణుని బంధించెను. గాని యితర సహాయముతో వచ్చిన రావణుని బంధించి యుండలేదు.

ఇదియునుం గాక, హస్తాహస్తి యుద్ధములో (చేతులుచేతులు కలిపి చేయు యుద్ధములో) దేవేంద్రునిచే నివ్వబడిన మాలిక యొక్క ప్రభావముచే వాలికి శత్రువును జయించు సామర్థ్యమున్నను

శ్రీరామక్షితి మండలేఽజని కృతస్స ర్వేఽద్యఽవా శ్వోఽథవా
ప్రాప్స్యం త్యేవ మృతిం తతో మమ మృతేర్నో చింతయామి ధ్రువమ్,
శూరాణాం సమతీత్య ధర్మమధునా యచ్చావధీ న్మాం భవాన్
శోచా మ్యద్య నృపాత్మజస్య భవతోఽతద్ధర్మవి త్త్వంప్రతి. 52

ఓ రామచంద్రా! భూమిలో జన్మించిన వారలందరు, నేడో రేపో మృతినొందువారలే కాన నా మరణమును గూర్చి నేను నిశ్చయముగ విచారపడుట లేదు. కాని నీవు శూరుడవై యుండి శూరధర్మము నతిక్రమించి నన్నుఁ జంపినందుకు విచారపడు చుంటిని. మఱియు, రాజపుత్రుడవై యుండి రాజధర్మమును దెలిసికొన లేకుండుటకు విచార పడుచుంటిని.

పరస్పరం తు విజ్ఞాన మావయోర్నా స్త్యతః పురా,
కించావయోః పరిచయో నా స్త్యతః పూర్వమేవ హి,
గృహ క్షేత్రసువర్ణ స్త్రీ వివాదో నాస్తి చావయోః. 53½

ఓ రాఘవా! ఇంతకుఁ బూర్వము మన యిర్వురికిఁ బరస్పర విజ్ఞానము కాని పరిచయము కాని యేమియు లేదు. ఇంతియేగాక, గృహ వివాదము కాని, భూమి తగవుకాని, లేక ధనమును గూర్చిన వివాదము కాని, లేక స్త్రీ వివాదము కాని మనకు లేదు.

మదీయవచసాం రామ దాతు ముత్తరమద్య తే. 54
యదిశక్తి ర్భవే త్తూర్ణ ముత్తరం దాతు మర్హసి
ఇత్యుక్తో రాఘవః ప్రాహ ప్రహసన్వాలినం ప్రతి. 55

ఓ రాఘవా! ఇంక పలుమాటలేల? నే నడిగిన ప్రశ్నలకు సమాధానము చెప్పగల శక్తి నీ కుండినచో నుత్తరము చెప్పుము - అని వాలి పలుకుటతోడనే రామచంద్రమూర్తి మందహాసము చేయుచు వాలితో నిటులఁ బలికెను.

నాకాశమార్గమున యుద్ధము చేయు నింద్రజిత్తును శస్త్రాస్త్రములతో బోరాడు నతికాయుని నెటుల జయింప సమర్థు డగును? మఱియు, కుంభకర్ణుడు మొదలగు వారిని మాత్రము వాలి యేమి చేయగలడు? ఆ రాక్షసులందురు గలసి యొకే పర్యాయము యుద్ధము చేయుటకు వచ్చినచో నందరితో వాలి యుద్ధము చేయగలడా! రావణునిఁ జంపుచుండ నందరు చూచి యూరకుందురా? రావణునిఁ జంపి తీసుకొని వచ్చుట వాలికి సులభమైన కార్యమా? సీతను దీసికొని వచ్చుట వాలి సులభముగాఁ దలచెను గాని యదియు సమకూడనిదే. సీతకు నిష్టము లేనిదే యామెను గదల్చుటకు నెవ్వరును సమర్థులు కా రని తెలియదగును. కాన వాలి వచనములు గర్వపూరితము లని తెలియదగును.

త్వజ్ఞాతే శ్చపలత్వతః కపిపతే మాం దూషయ స్యద్య హా
వృద్ధా న్బుద్ధిమతశ్చ సద్గురువరా నాపృచ్ఛ ధర్మం పునః,
అజ్ఞాత్వా సమయం చ ధర్మ విషయం బాల్యా ద్బ్రువా న్మాం పున
స్స్వేచ్ఛాధీనమవోచ దుత్తరమహం వచ్మి ధ్రువం త్వద్గిరామ్. 56

ఓ వానరరాజా! నీ జాతి చపలత్వముచే నన్నిప్పుడు దూషించితివి. వృద్ధులను, బుద్ధిమంతులను, గురువులను, ధర్మసూక్ష్మముల నడిగి తెలిసి కొనుము. ఆచారమును, ధర్మమును దెలియకయే నీవు స్వేచ్ఛగా మాట్లాడితివి. నీ మాటలకు సమాధానము చెప్పెదను వినుము.

భూరేషా నిఖిలా సశైలవిపినా త్వైక్ష్వాకవీ వస్తుత
స్తద్వంశ్యోఽద్య భువం త్విమా మవతి మే భ్రాతా కనిష్ఠో యతః,
తస్మా న్నో భవతి ప్రభుత్వమఖిలే భూమండలేఽనర్గళం
కించానుగ్రహనిగ్రహౌచ భవతోఽస్మాకం సమస్తోపరి. 57

ఓ వానరాధిపా! కొండలతోను అడవులతోను గూడిన యీ భూమి యంతయు నిక్ష్వాకు వంశీయు లగు రాజులచేఁ బరిపాలింపఁ బడుచున్నది. ఇప్పుడును తద్వంశీయుడును నా కనిష్ఠ భ్రాతయు నగు భరతునిచే భూమి యంతయు బరిపాలింప బడుచుండుటచే సమస్త భూమియందును ప్రభుత్వము మా కున్నది. అందరి పైనను నిగ్రహానుగ్రహ సామర్థ్యము మా కున్నది.

ధర్మజ్ఞే భరతే భువంతు నిఖిలాం సంపాలయ త్యద్య కః
కర్తుం ధర్మ వినిగ్రహం భువిజనః ప్రాప్నోత్యుద్యమ స్స్యా ద్ధ్రువమ్,
*తస్యాజ్ఞావశతో బహుత్ర విచర న్ధర్మధ్వజాం స్త్వాదృశా
న్హంతుం యత్న మహం కరోమి నితరాం ధర్మానభిజ్ఞో భవాన్. 58

ధర్మాత్ము డగు భరతుడు సమస్త భూపరిపాలనము చేయుచుండగా నెవ్వడు భూమియం దధర్మమును జేయ నుద్యమింపగలడు? (భరతుడు రాజైనచో నతడు

* తస్యాజ్ఞావశత ఇతి-నను భరతేననాదేశఃకృతః, కథమత్ర తస్యాజ్ఞావశత ఇత్యసత్య ముక్తం రామేణేతి చేన్నేదే మసత్యం భవేత్. యథా కథంచి ద్భరతేన రాజ్య భరణస్య స్వీకృతత్వా త్తదన్యేషాం తత్కులీనానాంచ తదాదిష్టత్వం సిద్ధమితి హృదయం. కథం కనిష్ఠేన జ్యేష్ఠ నియోగ ఇత్యాశంకాం పరిహరతి ధర్మానభిజ్ఞో భవా నితి.

* భరతుని యాజ్ఞాప్రకారము:- ఇచ్చట నొక యాశంక కలుగుచున్నది. (ఏమన) దుష్టులను శిక్షింపు మని భరతుడు రాముని కాజ్ఞ యిచ్చియుండలేదు గదా? అట్టిస్థితిలో నిచ్చట భరతుని యాజ్ఞాప్రకార మని రాము డెట్లు అసత్యము చెప్పె నని యాశంక రాగా సమాధానము చెప్పబడుచున్నది. రాముడు చెప్పినది యసత్యము కాదు.

శిక్షింప నర్హుడు కాని నీ వెవ్వడ వని యెదవేమో చెప్పెదను వినుము.) *ఆ భరతుని యాజ్ఞాప్రకారము నే ననేక స్థలములయందు సంచరించుచు నధర్మపరులను వెదకి శిక్షించు చుందును. నీవు రాజధర్మము తెలియని వాడవు.

కిం చైతచ్ఛృణు శక్రనందన! భవా న్కామప్రధాన స్తతో
ధర్మం సుష్ఠు న వేత్తి వైదిక మపి జ్యేష్ఠోఽనుజో వై పితా
విద్యా దానకర స్త్రయోఽపి పితరో జ్ఞేయా స్సతాం సత్పథే
శిష్య శ్చాత్మసుత స్తథాత్మ సహజోఽప్యేతే సమా ఏవ హి. 59

నీకు ధర్మము తెలియని కారణమును చెప్పెదను వినుము. ఓ యింద్రనందనా! నీవు కామ ప్రధానుడవు. అందుచే నీకు వైదిక ధర్మము తెలియదు. కాన నేను జెప్పెదను వినుము. సన్మార్గమున బ్రవర్తించు వారికి ముగ్గురు తండ్రు లుందు రని చెప్పబడినది. వారిలో 1 కన్న తండ్రి. 2 జ్యేష్ఠభ్రాత. 3 విద్యాదాత యని, అటు లనే కన్న కొడుకు, తమ్ముడు, శిష్యుడు, ఈ ముప్వురు పుత్రులుగా శాస్త్రములయందుఁ జెప్పబడిరి.

ధర్మశ్చే దనవ ర్త్యతేఽద్య భవతా వచ్మి ధ్రువం తే తు తం
*నోచే న్నైవ సతాం తు ధర్మవిషయ స్సూక్ష్మాతిసూక్ష్మో యతః
తే విజ్ఞాతు మశక్య ఏవ చపలస్వాంతస్య ధర్మస్త్వయం
య త్త్వం చంచలవానరై స్సహ సదా తిష్ఠస్యత స్త్వం చలః. 60

ఓ శక్రనందనా! నీవు ధర్మము ననుసరించి మాట్లాడదలచితి వేని నేను ధర్మసూక్ష్మమును నిశ్చయముగ నీకుఁ జెప్పెదను. ధర్మము ననుసరింప వేని నేను జెప్పను. నాకేల ధర్మసూక్ష్మము తెలియదని యనియెదవేమో * ధర్మవిషయము బహుసూక్ష్మము. అందువలన నీవంటి చలచిత్తునకు దెలియ శక్యము కాదు. నేను చలచిత్తుడ నెందులకైతిని యంటివేని చలచిత్తు లగు కోతులతో సహవాసము నీవు చేయుచున్నందున నీవు చలచిత్తుడవైతివి.

---

* ధర్మవిషయ స్సూక్ష్మాతిసూక్ష్మ ఇతిమహాభారతే వ్యక్తం సూక్ష్మాగతిర్హి ధర్మస్య దుర్జ్ఞేయాహ్యకృతాత్మభిః ఇతి. కించ

అధర్మరూపో ధర్మోహి కశ్చిదస్తి నరాధిప
ధర్మశ్చాధర్మరూపోస్తి తచ్చ జ్ఞేయం విపశ్చి తేతి.

* ధర్మవిషయము బహుసూక్ష్మము - మహాభారతమునఁ గూడ నిట్లే చెప్పబడెను. ధర్మగతి మిక్కిలి సూక్ష్మమనియు నది సంస్కార రహితమయిన మనస్సులు గలవారికిఁ దెలియ సాధ్యము కాదనియుఁ జెప్పబడెను. మఱియు, గొన్ని యధర్మములవలెఁ బైకిఁగాన వచ్చినను వాస్తవములో నవి ధర్మములే యనియు, కొన్ని పైకి ధర్మముల వలెఁ గన్పడినను వాస్తవములో నవి యధర్మములే యనియు జెప్పబడెను.

జాత్యంధో భువి జాత్యంధ సహితో మనుజో ధ్రువమ్
నకించి దపి జానీ తే తథా త్వమపి వేత్సి నో. 61

గ్రుడ్డివాళ్లతోఁ గూడిన గ్రుడ్డివాని కేమియు దెలియనట్లు చలచిత్తులతో గూడిన చలచిత్తుఁడ వగు నీకును నేమియు దెలియదు.

భవా న్మాం గర్హయంశ్చాపి న మే దుఃఖాయ కల్పతే,
యన్మయా నిహతోఽసి త్వం తదహం వచ్మి సంశ్రుణు. 62

నీవు నన్ను నిందించినను నందువలన నా కేమియు దుఃఖము లేదు (నేనేమైన నధర్మము చేసినచో నాకు దుఃఖము కాని నేను జేసినది ధర్మమైనప్పుడు నీ దూషణమువలన నాకేమియు దుఃఖము లేదని భావము) ఓ శక్రనందనా! నిన్ను నేను జంపిన కారణ మేదియో చెప్పెదను వినుము.

*త్వం తావ త్సుచిరంతనంతు నితరాం సంత్యజ్య ధర్మం యతో
జీవత్యేవ తవానుజే స్పృశసి తజ్జాయా మత స్త్వం ఖలః,
కామా త్త్వం నహి వేత్స్యధర్మమపి తం సా తే స్నుషా హి ధ్రువం
తత్సంస్పర్శకృతో వధో నిగదితో దండస్తు మన్వాదిభిః. 63

---

* జీవత్యేవేతి తస్యాయ మాశయః. నను భ్రాతృ భార్యావమర్శనం సుగ్రీవస్యాపి సమానమేవేతిచే న్న. సుగ్రీవో మాయావినో బిలాంతర్గత మధ్యే త్వన్మరణం నిశ్చిత్య తారాయా మవర్తిష్ఠ. త్వంతు తజ్జీవనం జ్ఞాత్వాపి రుమాయాం వర్తస ఇతి వైషమ్య మస్తీతి జీవత్యేవ తవానుజే సతీత్యుక్తం. అనేన జీవతో భ్రాతు స్తజ్జాయా న గ్రాహ్యా. మృతస్య తు గ్రాహ్యేతి తత్కులధర్మ ఇతి ప్రతీయతే. అత ఏవ సుగ్రీవస్య తారా పరిగ్రహణం రామో న నిందితవాన్. అత ఏవాంగదో వక్ష్యతి.

శ్లో|| భ్రాతుర్జ్యేష్ఠస్య యో భార్యాం జీవతో మహిషీం ప్రియాం,

ధర్మేణ మాతరం యస్తు స్వీకరోతి జుగుప్సత ఇతి.

** నీ తమ్ముడు జీవించియుండగా - దీని భావమేమనగా, సుగ్రీవుని భార్యను నేను స్పృశించినట్లే నా భార్యను సుగ్రీవుడిదివరలో స్పృశించె గదా. భ్రాతృ భార్యావమర్శము సుగ్రీవునకు సమానమే గదా యని యనెదవేమో చెప్పెద వినుము. మాయావియను రాక్షసునివలన నీవు కొండగుహలోఁ జచ్చితి వని సుగ్రీవుడు తలచి నీ భార్యతో సుగ్రీవుడు క్రీడించెను. సుగ్రీవుడు జీవించియున్నట్లు తెలిసియు నీవు సుగ్రీవుని భార్యతోఁ గ్రీడించుచుంటివి కాన మీ యిర్వురికి భేదమున్నది యని తెలియజేయుటకే, నీ తమ్ముడు జీవించియుండగా నని రామునిచేఁ జెప్పబడినది. ఇందుచేఁ

శక్రనందనా! సనాతనధర్మమును వదలి ** నీ తమ్ముడు జీవించియుండ నీకుఁ గోడలితో సమానురాలగు నతని భార్యను నీవు భోగించితివి గాన నీవు పాపివి. కామాంధతచే నధర్మమును గూడఁ దెలిసికొన లేకుండ నుంటివి. సాక్షాత్తుగ నామె నీకుఁ గోడలగును. కోడలిని స్పృశించిన వానికి మరణదండనము మన్వాదులు విధించియున్నారు.

తత్తే ఽధర్మపరస్య శాస్త్రవిధితో దండాత్పరం నిగ్రహం
నో పశ్యామి నృపాత్మజః కథమిదం తే ఽఘం సహేత ధ్రువమ్,
భార్యాం వా ప్యనుజస్య వా ఽ ఽత్మతనుజామాత్మానుజాం వానరః
కామాద్యస్స్పృశతి స్మృతో ఽస్య మునిభిర్దండో వధ శ్శాస్త్రతః. 64

ఓ వానరరాజా! ఇట్టి యధర్మపరుడ వైన నీకు మరణ దండనము కంటె వేఱు కానరాదు. నన్ను దండించుటకు నీ వెవ్వడ వనియెదవేమో, నేను క్షత్రియుడను (ధర్మము క్షతము గాకుండ (చెడిపోకుండగ) కాపాడు వాడే క్షత్రియు డని భావము.) ధర్మ రక్షణము నా పుట్టుకతోడనే వచ్చిన దని వ్యంగ్యమగుచున్నది. కాన క్షత్రియుడైన వాడు నీ పాపము నెట్లు సహించును? సోదర భార్యను కన్నకూతురిని, సోదరిని నెవ్వడు కామమోహితుడై స్పృశించునో, వానికి మరణదండనమే యని ధర్మశాస్త్ర కారులగు మునులు శాస్త్రములయందు నిర్ణయించిరి.

కైకేయీ తనయే ఽనుజో మమ మహీపాలో ఽద్యతస్యావతిం
కుర్వాణో విచర న్వనే పునరహం దండ్యాన్పున స్త్వాదృశాన్,
సంత్యక్తాన్వయ జాతిధర్మనిచయా నన్విష్య తన్నిగ్రహం
కుర్వే త్వామపి ముక్తధర్మమధునా చాశిక్షయం ధర్మతః. 65

నా తమ్ముడగు భరతుడు భూమినంతను బాలించుచుండ నతని యాజ్ఞాప్రకారము నేను దండకారణ్యము మొదలగు స్థలముల సంచరించుచు,

దెలిసికొన దగిన దేమన సోదరుడు జీవించియుండ వాని భార్యను గ్రహించుట దోషమనియు, జచ్చిన పిమ్మట వాని భార్యను గ్రహించుట వానరకుల ధర్మమనియుఁ దెలియదగును.

వ్యా|| కావుననే సుగ్రీవుడు తారను బరిగ్రహించినట్లు తెలిసినను రాముడతనిని నిందింపకుండ నుపేక్షించెను. కావుననే, అంగదుడు సుగ్రీవుని నిందించుచు నిటుల జెప్పెను. "తల్లితో సమానురాలగు తారను సుగ్రీవుడు తనయన్న బ్రతికియుండగనే భార్యగా గ్రహించిన నీచుడు నన్నుపేక్షించునా యని" వానరులతో జెప్పెను. ఈ యంగదుని వచనము విచారించినను సోదరుడు జీవించియుండ వాని భార్యను గ్రహించుట దోషమనియు మృతిపొందిన వాని భార్యను గ్రహించుట కులధర్మ మైనట్లు తేటపడుచున్నది.

జాతి ధర్మములను, గులధర్మములను విడిచి పెట్టిన నీవంటి వారలను వెదకి దండించుటయే నా పని. నీవును సనాతన ధర్మమును విడిచి యిట్టి యధర్మపరుడ వైనందున నిన్ను కూడ శిక్షించితి. క్షత్రియ కులమునందు బుట్టినంత మాత్రముననే దుష్టులను దండించు నధికార మున్నది. అందునను రాజాజ్ఞ కూడ నున్నది గాన నిన్ను దండించుటలో నా తప్పేమియు లేదని భావము.

ఆదౌ తేఽనుజ ఏవ మా ముపగతోఽ భూద్దార రాజ్యార్థ్యసౌ
సఖ్యం చాగ్ని సమక్షమాచరితవా న్దీనోఽర్కజాతో మయా
దత్తా వానరసన్నిధౌ కిలమయా తస్మై ప్రతిజ్ఞా పురా
త్యక్తుం ధర్మవిదా మయా కథమియం శక్యా ప్రతిజ్ఞాతు సా. 66

శక్రనందనా! నీ తమ్ముడగు సుగ్రీవుడు భార్యార్థియై వచ్చెనో లేక రాజ్యార్థియై వచ్చెనో కాని ముందుగ నన్ను వచ్చి గలిసి యగ్ని సాక్షికముగ నాతోటి సఖ్యమును జేసికొనెను. నేను గూడ నతని కష్టములను విని హనుమదాది వానరుల సమక్షమున వాలి వధ చేయుదునని ప్రతిన జేసియుంటిని. సర్వధర్మములను దెలిసిన నేను బూర్వము చేసిన ప్రతిజ్ఞ నెట్లు విడువవచ్చునో నీవే చెప్పుము.

స్వమిత్ర శత్రుభూతస్య సదా కార్యోఽహి నిగ్రహః,
పశ్యతా ధర్మసూక్ష్మం తు సజ్జనేన హరీశ్వర! 67

(సుగ్రీవునకు శత్రువునైతే నేను కావచ్చును కాని నీకు శత్రువును కాను గదా! యెట్లు నన్ను జంపితివని యాశంకించునని ముందుగనే రామచంద్రమూర్తి యందునకు సమాధాన మిట్లనుచుండెను.) ఓ వానరరాజా! నా మిత్రునకు నీవు శత్రువగుట వలన నాకును నీవు శత్రువే, కాన ధర్మసూక్ష్మములను దెలిసిన సజ్జనుడైనవాడు తన మిత్రునకు శత్రువును గూడ దండింపవలసినదే.

త్వద్వధస్య భవత్పాప ప్రాయశ్చిత్తత్వతస్త్వయా,
న కార్యా తద్వ్యథా స్వాం తే భవాం స్త్రా మనుమన్యతామ్. 68

నీవు నాచే శిక్షింపబడుటచే నీకే క్షేమమున్నదని చెప్పుచున్నాడు. ఓ వానరరాజా! భ్రాతృ భార్యావమర్శరూపమైన పాపమునకు నీ వధయను ప్రాయశ్చిత్తము జరిగినది గాన నింక నరకభీతి యుండదు గాన నీవు వ్యథ పడక యామోదించుము. (అనగాఁ జేసిన పాపమునకు నిచ్చటనే రాజదండన జరిగిన యెడలఁ దిరిగి పరలోకమున యమదండన యుండదని శాస్త్రము చెప్పుచున్నది గాన వాలీ!

నీకు రాజదండన మిచ్చుట జరిగినది గాన నరకభీతి లేదని రాముడు చెప్పెనని భావము)

గీతం మానవికం వదేయ మమలా శ్రావ్యా త్వయా సా పునః
పాపాని ప్రచరంతి యే నృపతిభి స్తే శిక్షితాశ్చే దిహ,
ప్రాప్యాత్యంతవినిర్మలత్వ మపి తే సత్పుణ్యవంతో యథా
స్వర్గం ప్రాప్య సుదుర్లభా న్భువి మహాభోగాంశ్చ భోక్ష్యంతి హి. 69

(నేను పైనజెప్పిన విషయము స్వయముగఁ గల్పించినది కాదని చెప్పుచుండెను.) ఓ వానరరాజా! నేను జెప్పినదానికిఁ బ్రమాణముగా మనువచనమును జెప్పెదను. వినుము. ఎవ్వ రీలోకమున పాపములను జేయుదురో వార లిచ్చట రాజుచే శిక్షింపబడినయెడల బాపవిముక్తు లగుటచే నత్యంత నిర్మలులై పుణ్యవంతులవలె స్వర్గము నొంది దుర్లభములైన మహాభోగముల ననుభవించెద రని (మనువు చెప్పెను).

ఆచారోఽపి తథాఽ స్తి తం శ్రుణు యథా పాపం త్వయాభూత్కృతం
పాపే తు శ్రమణేన కేనచిదలం పూర్వం కృతే సత్యథో
మద్వంశీయ నృపాలకోత్తమవిభు ర్మాంధాతృనామా పున
స్తస్మిన్ఘోరతమం తు దండ మదదా దాచార ఏవం స్థితః. 70

(కేవల శాస్త్రము ననుసరించియే నేను నిన్ను శిక్షించి యుండలేదు. ఆచారముకూడ నిటులనే యున్నదని చెప్పుచుండెను) ఓ వానరరాజా! ఆచారము కూడ నివ్విధముగనే యున్నది. పూర్వమొక శ్రమణకు డిట్టి పాపము చేయగా నా వంశీకులలోఁ బూర్వుడగు మాంధాత మహారాజు నా శ్రమణకునకు ఘోరమైన శిక్షను విధించెను. కానఁ బూర్వాచారమును బట్టికూడ నేను జేసితిని (నిన్ను వధించుటలో నా తప్పేమియు లేదని భావము.)

తస్మాత్తే పరితాపతోఽల మహమ ప్యాచారత శ్శాస్త్రతో
దండం తేఽకరవం న చాత్మవశగోఽభూవం త్వహం కిం త్వహమ్,
శాస్త్రస్యైవ వశంగతోఽ భవ మతో మన్యుర్మయి త్యజ్యతాం
త్వం చాప్యాత్మని సుష్ఠుచింతయ వచోజాతం తు మే హేతుమత్. 71

ఓ యింద్రనందనా! నీవు పరితాప పడవలసిన పనిలేదు. నేను శాస్త్రమును బూర్వాచారమును గూడ విచారించి నీకు శిక్ష విధించితిని గాని మనస్సునకుఁ

దోచినట్లు చేసి యుండలేదు. నేను శాస్త్రమునకు బద్ధుడనై యుండువాడను. కాన నీవు నామీద నాగ్రహపడిన ప్రయోజనము లేదు. నేను జెప్పిన మాటలు సహేతువులుగా నున్నవా లేవా యని బాగుగా మనస్సునం దాలోచించుము.

*సంధ్యోపాసన రాజ్యపాలనకర స్త్వం శాస్త్రవశ్యో యత
శ్శాస్త్రాలంబనతోఽహ మప్యవద మేతావత్పరస్తా దితః,
త్వచ్ఛాఖామృగతావలంబనకరస్తే తూ త్తరం వచ్మ్యహం
మన్యుర్నాస్తి మమ త్వయి ప్రకటిత క్రోధేఽపి శక్రాత్మజ! 72

ఓ యింద్రనందనా! నీవుకూడ సంధ్యావందనము రాజ్యపాలనము మొదలగునవి చేయుచున్న వాడ వగుటచే శాస్త్రమునకుఁ గట్టుబడిన వాడ వను తలంపున నింతదనుక శాస్త్రాధారము చేత నేను చెప్పితిని. (నేను శాఖా మృగమును గదా, నీవు చెప్పిన ధర్మము లన్నియు మనుష్యులకు వర్తించును గాని నా కెట్లు వర్తించునని యను నేమో యని ముందు దానికిఁ దగినట్లు చెప్పుచుండెను) నీశాఖామృగత్వము నాలంబనముగా జేసికొని యిటుపిమ్మట సమాధానము చెప్పెదను. * నీవు కోపగించినను నాకు నీయం దెట్టి క్రోధమును లేదు.

ప్రచ్ఛన్న వేధనం రాజ్ఞాం మృగే స్వాభావికం యతః,
దోషలేశోఽపి మే నా స్తి తత శ్శక్రతనూద్భవ. 73

ఓ యింద్రనందనా! మృగములను రాజులు వేటాడునపుడు ప్రచ్ఛన్నముగా నుండియే వేటాడుదురు. కాన నిది రాజు లందరికి ప్రచ్ఛన్న వేధనము (చాటుగా నుండి మృగములను జంపుట) స్వాభావికము కాన నట్లు విచారించినను నిన్ను జెట్టుచాటుననుండి కొట్టుటలో నాకు దోషము లేశము లేదు.

నృపాః పాశైశ్చ కూటైశ్చ వాగురాభిర్బహూన్మృగాన్,
జాగ్రతో ఽజాగ్రతశ్చాపి హనిష్యంతి పరాఙ్ముఖాన్. 74

మృగములు జాగ్రతతో నుండినను పరాకుగ నుండినను పెడముఖము పెట్టి యున్నను నెట్లున్నను మృగములను వలలు నురులు కోలలు మొదలగు వానిచే రాజులు చంపుచుందురు గదా.

* మన్యుర్నా స్తీతి యమసదన ప్రాపణోక్తి ప్రచ్ఛన్న వేధన నిందోక్తి విషయే మే మన్యు ర్నాస్తి శాఖా మృగస్య తవాలక్ష్యత్వా దితి భావః.

* నాకు నీ యందెట్టిక్రోధము లేదు. నా కెదురుగనుండి నీవు యుద్ధము చేసినచో యమలోకమును నిన్నుఁ బొందించువాడ నను మొదలగు నిందావాక్యములు నీవు పలికినను నీవు శాఖామృగ మవుటచే లక్ష్యము కానివాడ వగుటచేఁ గోపము లేదని భావము.

పురా రాజర్ష యో నై కే మృగయాం చక్రు రేవ తాన్,
మయా బాణేన నిహత స్తత స్త్వ మపి శక్రజ! 75

పూర్వ రాజర్షులు సైతము మృగములను వేటాడియుండిరి అటులనే నేనును నిన్ను వేటాడితిని (నీ శాఖామృగత్వమునుబట్టికూడ నేను చేసిన దానిలో దోషము లేదని భావము)

నావిష్ణుః పృథివీ పతి స్స్వితి వచస్స్మృత్వా పున ర్దేవతా
రూపస్యక్షితిపస్య హేళన మధిక్షేపం వృథా మా కురు,
భూపేఽ నర్థకరత్వబుద్ధిమపి చ త్యక్త్వా ననిందే ద్భవా
న్పాపం నోపరుషం వదే ద్భువి చరే ద్దేవో మనుష్యాకృతిః. 76

విష్ణ్వంశము లేకుండగఁ బృథివీపతి (రాజు) కానేరడను శాస్త్రము నను సరించి రాజు దేవతాస్వరూపుడు గాన వ్యర్థముగ రాజైన నన్ను దూషింపకుము. రాజు అనర్థము చేయు ననియెడి తలంపును గూడ విడువుము. దేవుడే దుష్టశిక్షణాది కార్యముల నిర్వహించుటకై మనుష్యాకృతితో రాజుగ భూమిపై సంచరించుచుండును.

ధర్మాధర్మ విధిస్వరూప సుపరిజ్ఞానేన హీనో భవా
న్ప్రాచీనక్షితిపాశ్రితే పథి సతాం ధర్మేచ సంస్థం తు మామ్,
రోషాద్దూషితవా న్మదు త్తరవచాం స్యేతాని సంచింత్య వా
నిష్కాలుష్య ముపైషిచే త్త్వ మధునా శ్రేయోఽస్తి తేఽముత్ర వా. 77

ధర్మాధర్మ స్వరూప వివేకము లేని నీవు పూర్వపు రాజులు నడచిన బాటనే సంచరించుచున్న నన్ను రోషమే ప్రధానముగా జేసికొని దూషించుచుంటివి. నేను జెప్పిన సమాధానము లన్నియు నాలోచించుకొని యిప్పుడైనను నిష్కల్మషుడ వైతివేని నీకుఁ బరమునందైనను శ్రేయస్సు సమకూరును.

ఇత్యుక్తో రామచంద్రేణ శక్రసూను ర్నిరుత్తరః,
నిశ్చిత్య సర్వదోషం చ స్వీయమే వాఽహ తం పునః. 78

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పగా వాలి నిరుత్తరుడై దోషమంతయు స్వకీయమని నిశ్చయించుకొని రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను.

యదుక్తం రామ! భవతా తత్తథైవ న సంశయః,
యత్త్వమాదా న్మయైతావ త్ప్రోక్తం తత్షమ్యతాం త్వయా. 79

ఓ రామచంద్రా! నీవు చెప్పినదంతయు సత్యము. నేను ప్రమాద వశమున నిన్ను గూర్చి పలికిన దుర్వచనములను నీవు క్షమింప వలయును.

సాత్మానం ప్రతివా నబాంధవజనాం స్తారాం న శోచా మ్యహం
పుత్త్రో మేఽస్తి గుణాధికోఽంగద ఇతి ప్రఖ్యాతనామా విభో!
బాల్యాత్ప్రీతిపురస్సరం సకరుణం సంలాలితోఽయం మయా
నూనం మద్విరహేన యాస్యతి శుచం త్విత్యద్య శోచామ్యహమ్. 80

రామచంద్రా! నన్నుఁ గూర్చి గాని, బంధుజనమును గూర్చి గాని, తారను గూర్చి గాని నేను దుఃఖపడుటలేదు (ఇక నెందుకై దుఃఖించుచుంటి ననగాఁ జెప్పెద వినుము) మిక్కిలి గుణవంతుడయిన అంగదుడను కుమారు డొకడున్నాడు. బాల్యము నుండి ప్రేమతోను, కరుణతోను లాలింపబడిన యతడు నా వియోగముచే దుఃఖముల పాలగునని నేను దుఃఖించుచుంటిని.

రామచంద్ర! నమస్తుభ్యం దీనం మత్సుత మంగదమ్
సర్వధా రక్షతు భవా న్బాలకం సేవకం కురు,
యద్వృత్త్యా వర్తసే రామ! భరతే లక్ష్మణేఽపి వా
సుగ్రీవేవాఽద్య తాం వృత్తి మంగదే కురు రాఘవ! 81-82

రామచంద్రా! నీకు నమస్కారము. దీనుడగు నా పుత్త్రుని సర్వ విధముల రక్షింపవలయును. నా పిల్లవానినిఁ గూడ నీ సేవకునిఁ జేసికొనుము. ఇదియే నా తుది ప్రార్థన. రామచంద్రా! వేయిమాట లేల? నీవు భరతునియందు లక్ష్మణునియందు సుగ్రీవునియందు నెట్టి భావము జూపుచుందువో, అట్టి భావము అంగదునియందు గూడఁ జూపు చుండుము.

మద్దోషా ద్రవినందనోఽయ మధిప! ప్రాణప్రియాం మే యథా
తారాం నాప్యవమన్యతే పర మితో వాచ్యస్త్వయా మేఽనుజః,
సోఽయం సూర్యసుతో ద్రుతం తు సచివైః పట్టాభిషిక్తో భువం
ధర్మేణావతు తే ప్రసాదవశతో నిష్కంటకం రాఘవ! 83

ఓ రామచంద్ర ప్రభూ! నాకుఁ బ్రాణాస్పదురాలయిన తారను నా దోషమువలన సుగ్రీవు డవమానింపకుండ నుండునట్లు సుగ్రీవునితో నీవు చెప్పుము. సుగ్రీవుడు మంత్రులచేఁ బట్టాభిషిక్తుడై నీ యనుగ్రహమున నిష్కంటకముగఁ గిష్కింధా రాజ్యమును బరిపాలించుగాక.

ఇత్యుక్తో రాఘవ స్తస్య పరితాపం నిరీక్ష్య సః,
ప్రసన్నో జ్ఞానదృష్టిం చ దత్వా ప్రాహ వచః పునః, 84

ఇట్లు వాలి చెప్పగా రామచంద్రమూర్తి వాని పరితాపమును జూచి జాలినొంది ప్రసన్నుడై జ్ఞానదృష్టినిఁ గలుగఁజేసి యిటులఁ బలికెను.

వినశ్వర మిదం దేహం కదా వా శక్రనందన!
త్వ మేత న్మా శుచ స్త్వం చ యది జీవితు మిచ్ఛసి,
దదామి జీవితం తేఽద్య మాశుచ స్త్వం సుతాదికాన్,
కతిదారాః కతిసుతాః పురాఽభూవం శ్చ తే పునః.
కః కస్య తనయ స్సృష్టు విచారే నాస్తి కశ్చన,
ఇతి ప్రబోధిత స్తేన విహా యైహిక చింతనమ్,
మత్వా తం పరమాత్మానం తత్పదాబ్జయుగం హృది
ధ్యాతుం క్షణం మీలితాక్షో బభూవ విగతజ్వరః. 85-88

ఓ యింద్రనందనా! యీ దేహము ఎప్పుడైనను నశించు నదియే. ఈ వినశ్వరమైన దేహమును గూర్చి నీవు చింత పడకుము. నీకు జీవింపవలయునను నిచ్ఛ యుండినచో నీకు జీవితము నిచ్చెదను. పుత్త్రులను గూర్చి కాని, భార్యను గూర్చి కాని చింతింపవలసిన పని యంతకంటె లేదు. ఇంతకుఁ బూర్వము నీ కెందరు భార్యలైరో, యెందరు పుత్త్రులయిరో యాలోచించుకొనుము. ఎవ్వడెవ్వనికిఁ గుమారుడు? బాగుగ విచారించినచో నెవ్వడెవ్వనికిని లేడు. ఇట్లు రామునిచే బోధింపబడి వాలి యైహికమును వదలి శ్రీరామునిఁ బరమాత్మనుగాఁ దెలిసికొని తదీయపాదారవింద చింతనమునకై క్షణకాలము నిమీలితలోచనుండై యుండెను.

ఆశ్చర్యరామాయణే కిష్కింధాకాండే సప్తమస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున కిష్కింధా కాండమున సప్తమసర్గము సమాప్తము.

★★★★★★

అష్టమ సర్గః - అష్టమసర్గ

పశ్చాదింద్రసుత స్తదీయవచనై ర్నిష్కల్మషాత్మా తతో
జ్ఞాత్వా తంతు పరాత్పరం చ విమలం నిశ్చిత్య చాత్మన్యలమ్
కృచ్ఛ్రాదాత్మనిమీలితాక్షి యుగళం తూన్మీల్య చాగ్రేస్థితం
భాస్వత్కోటి సమప్రభం రఘుపతిం పశ్యన్ముదా ప్రాహ తమ్. 1

అనంతరము వాలి రామచంద్రుని వచనములచే దోషమంతయుఁ దనదేయని తెలిసికొని రామునిఁ బరాత్పరునిగా నిశ్చయించి శ్రమచే మూసికొని పోయిన నేత్రముల నతి కష్టముచేఁ దెరచి తన ముందు భాగమున కోటి సూర్య ప్రభా భాసమానుడై యొప్పుచున్న రామచంద్రమూర్తిని నిరీక్షించి యిట్లు పలికెను.

ఏతావ దహ మజ్ఞానా ద్యద్యత్త్వా మవదం వచః,
క్షమస్వ తత్త ద్వచనం రామచంద్ర! నమోఽస్తు తే. 2

ఓ రామచంద్రా! ఇంత పర్యంతము నిన్నుఁ దెలిసికొనలేక పలికిన నా దుర్భాషణములను క్షమింపుము. రామచంద్రా! నీకు నమస్కారము.

భో రామచంద్ర! జగదీశ! దయాసముద్ర!
శ్రీదివ్యమంగళతనో! నవనీరదాభ!
సాక్షా ద్భవాం స్తు భగవా న్న హి సంశయ స్త్వ
ముద్ధర్తు మేవ భువి మా మవతీర్ణవాంశ్చ. 3

ఓ రామచంద్రా! జగదీశా! దయాసింధూ! దివ్యమంగళ విగ్రహా! నీలమేఘశ్యామా! నీవు సాక్షాద్భగవంతుడ వనియు నన్నుద్ధరించుటకు భూమిపై నవతరించిన వాడవనియుఁ దెలిసికొంటిని.

త్వత్తోఽఖిలం జగదిదం సముదేతి నూనం
త్వయ్యేవ సంస్థితిలయౌ లభతే చ విశ్వమ్,
రాగాదిదోష రహితోఽసి చిదాత్మకోఽసీ
త్యేవం వదంతి సుధియోఽధిప! రామచంద్ర! 4

ఓ రామచంద్రా! నీ వలననే యీ జగమంతయు నిశ్చయముగ నుద్భవించెను. నీ వలననే యీ జగమంతయుఁ బాలింపబడుచున్నది. నీయందే యీ ప్రపంచమంతయు లయమును బొందుచున్నది. (అనగా సృష్టి స్థితి లయములకుఁ గారణభూతుడవు నీవే యని భావము) నీవు రాగాది దోషరహితుడవును చిద్రూపుడవు నని తెలిసిన వారలు చెప్పుదురు.

సూర్యాత్మజే త్వదనుర క్తి విశేషత శ్చ
విద్వేషత శ్చ మయి తేఽద్య రఘూత్తమ! త్వమ్,
రాగాదిదోషయుతవ త్ప్రతిభాసి నూనం
త్వచ్చిత్స్వరూప విషయే సముదేతి శంకా. 5

ఓ రామచంద్రా! సుగ్రీవుని యందనురాగమును, నాయందు ద్వేషమును నీ విపుడు కన్పరచుటచే నీవుకూడ రాగాదిదోష సహితునివలెఁ గన్పడుచుంటివి. నీ చిత్స్వరూప విషయమై పై హేతువు వలన సందియము గలుగుచున్నది.

రాగాదిదోష సహితోఽసి యది త్వ మాధ్య
త్వం చిత్స్వరూప్యసి కథం న్వితి సంశయోఽ స్తి,
ఆధ్యాత్మికైస్తు వచనై రపనుద్య హృత్స్థం
సందేహ మాధ్య కురు మే హృదయం ప్రసన్నమ్. 6

రాగాది దోషములు గలవాడవు నీవు నిజముగ నయినచో నీవు చిత్స్వరూపుడ వెట్లగుదువని నాకు సంశయము గలదు. ఆధ్యాత్మిక మయిన వచనములచే నా హృదయగతమైన సంశయమును బోగొట్టి నా మనస్సును బ్రసన్నమునుగాఁ జేయుము.

ఇతి తద్వచనం శ్రుత్వా ప్రహస న్రాఘవః పునః,
ప్రత్యువాచ తతో వాక్యం వాలినం తత్త్వశీలినమ్. 7

ఇవ్విధముగ వాలి పలుకగా విని రామచంద్రమూర్తి మందహాసము చేయుచు తత్త్వమును దెలియ గోరిన వాలితో నీ క్రింది విధముగఁ బలికెను.

భో శక్రాత్మజ! విశ్వమేత దఖిలం త్వం విద్ధి మద్రూపకం
తస్మాన్మే న హి కుత్ర చిత్ప్రభవితా రాగోఽథవా క్రుద్ధతా
సంసారోఽయ మభూ ద్ధ్రువం మమ పున శ్శ్రీ నాట్యరంగో మహా
నేకోఽస్మి న్విషయే మమాఽ స్తినియమ స్తం వచ్మ్యహం త్వం శ్రుణు. 8

ఓ యింద్రనందనా! యీ ప్రపంచమంతయు మద్రూపమునుగాఁ (నా స్వరూపమునుగా) దెలిసికొనుము. అందువలన నాకొకనియందు రాగముగాని యొకనియందు ద్వేషము గాని యుండదు. నిశ్చయముగ నా కీ సంసారమంతయు (ప్రపంచమంతయు) నొక గొప్ప నాట్య రంగ స్థలము. ఈ విషయములో నాకొక నియమము మాత్రమున్నది. దానినిఁ జెప్పెదను వినుము.

సర్వం దృశ్యమిదం మదాత్మకమితి జ్ఞాత్వా తు మోహార్ణవం
తర్తుం సర్వజనా నిరీక్షణ కృతో నిత్యం వసేయు స్త్వితి,
ముఖ్యోఽయం నియమో మమాస్తి కతి చిచ్చాన్యేఽప్రధానా మమ
ప్రాజ్ఞైస్సేవ్యతమాస్తు, సంతి నియమా స్తా న్వచ్మ్యహం త్వం శ్రుణు. 9

సమస్తమయిన యీ దృశ్యపదార్థ మంతయు నా రూపమని తెలిసికొని సర్వజనులు మోహసముద్రమును దాటుటకుఁ బ్రయత్నించు చుండవలయు ననునది నా నియమములలో కెల్ల ముఖ్యనియమమై యున్నది. ఈ నియమము ప్రధానమయినది. అప్రధానమైన నియమములు కూడ ప్రాజ్ఞులచే సేవింపఁదగినవి కొన్ని యున్నవి. వానినిఁగూడఁ జెప్పెదను వినుము.

తేష్వాద్యం తు భవే ద్గురూపసదనం తత్పూజనం శ్రద్ధయా
ద్వైతీయీక మథాశ్రమోచిత కులీనాచార సంసేవనమ్,
మత్పూజానిరతి ర్మదాశ్రితజనాసక్తి ర్భవే ద్యస్య వై
తేఽమీ మన్నియమానుపాలనకృతస్సర్వే ప్రియా మే ధ్రువమ్. 10

అప్రధానము లగు నియమములలో మొదటిది గురూపసత్తి (గురువును బొందుట) రెండవది శ్రద్ధచే గురుపూజ చేయుట 3 వారి వారి యాశ్రమములకు వారి వారి వర్ణములకుఁ దగిన యాచార ధర్మములను సేవించుట.4 నన్నుఁ బూజించుటయం దాసక్తి. 5 నా యాశ్రిత జనమునం దనురాగము. ఈ మొదలగు నా నియమములనుఁ బరిపాలించువార లందరును నిశ్చయముగ నాకుఁ బ్రీతిపాత్రులుగా నుందురు.

నియమాన్మే ప్రియతమా న్య స్తూల్లంఘయ తే జనః,
స తు ద్వేష్యో భవేన్మేఽలం స్వదోషాన్నశ్యతి క్రమాత్. 11

ఓ యింద్రనందనా! నాకుఁ బ్రియమైన పూర్వోక్త నియమములను నెవ్వ డుల్లంఘించునో, వాడు నాకు శత్రువు. వాడు క్రమముగ స్వీయదోషము చేతనే నశించును.

వివస్వ దుదయేఽ క్ష్ణాం తు ప్రకాశోఽస్తమితే రవౌ
యథాఽ ప్రకాశశ్చ భవేదక్ష్ణాం వానర సత్తమ!
చిద్రూప మత్ప్రకాశాత్తు సంప్రాప్యాత్మా ప్రకాశతామ్
పరమానందభరితం భవేచ్ఛక్రతనూద్భవ! 12-13

సూర్యోదయ మగుటతోడనే నేత్రములకుఁ బ్రకాశము. సూర్యుడస్తమించుట తోడనే నేత్రముల కప్రకాశము నెట్లు కలుగునో, అట్లే యింద్రనందనా! చిద్రూపుడగు నా ప్రకాశము వలన నాత్మ ప్రకాశత నొంది పరమానందభరిత మయిన దగును. (నా ప్రకాశ మెవనియందుండదో వాని యాత్మ ప్రకాశత నొంద దని భావము.)

మనసో వశ్యతాం ప్రాప్య యస్తు సంచరతి క్షితౌ,
గాఢాంధకారే సంలగ్నో దుఃఖీ స్యా త్సతు మానవః. 14

ఎవ్వడు మనస్సునకు వశ్యుడై (అనగా నింద్రియ వశుడై) భూమిపై సంచరించునో, ఆ మానవుడు గాఢాంధకారములో మునిగి దుఃఖముల పాలగును.

న హి కస్మిన్నపి జనే రాగద్వేషౌ మమ ధ్రువమ్,
త త్కారణ మహం వచ్మి యాథాతథ్యేన త చ్ఛృణు. 15

నిశ్చయముగ నా కెవ్వనియందును రాగద్వేషములు లేవు. యథార్థముగ దానికిఁ గారణమునుఁ జెప్పెదను వినుము.

ఉదితే మయి లోభ స్తు వినశ్యే ద్ధ్రువ మంజసా,
సంతోషో విజయం యాతి మత్ప్రభావ మిదం కిల. 16

నే నుదయించుట తోడనే (అనగా వివేకము కలుగుట తోడనే) లోభము వెంటనే నశించును. సంతోషమునకు జయము గలుగును. ఇది నా ప్రభావము (నేను వివేకరూపుడను, నీవు లోభరూపుడవు. నేను దరికిఁ జేరినపుడు లోభము నశించక యెట్లుండును? సంతోష రూపుడగు సుగ్రీవునకు జయము కలుగక యెట్లుండును? అని భావము.)

ప్రేమ స్వీయసుతేషు తిష్ఠతి పితు స్సామ్యేన శక్రాత్మజ!
యస్స్వాజ్ఞాం సమతీత్య తేషు తనయః కార్యే నిషిద్ధే రతః,
తస్య క్షేమ కృతే పితా స్వతనయం శత్రుం యథా దండయే
త్తస్మా త్స్వీయసుతే పితుః కపివర ద్వేషోఽస్తి కిం మే వద. 17

ఓ యింద్రనందనా! లోకములోఁ దండ్రికిఁ బుత్రులయం దందరియందును ప్రేమ సమానముగానే యుండును. ఎవ్వడు తన యాజ్ఞను మీరి నిషిద్ధమైన పనులయం దాసక్తిగలవా డగునో, వాని క్షేమమునకై తండ్రి తన పుత్త్రుని శత్రువును దండించినట్లు దండించును. అంతమాత్రమున తండ్రికిఁ బుత్త్రునియందు ద్వేష మున్నట్లు చెప్పవచ్చునా? చెప్పుము.

సర్వో మే సమ ఏవ శక్రజ! జనో యో వై మదాజ్ఞాత్మకా
న్పూర్వోక్తా న్నియమాన్మమ ప్రియతమానుల్లంఘయేద్భూతలే,
సోఽయం తత్సమతిక్రమేణ జనితం దుఃఖం ధ్రువం భోక్ష్యతి
స్వీయాజ్ఞాన వశాజ్జనస్తు మనుతే మామాత్మశుక్కారణమ్. 18

ఓ యింద్రనందనా! సమస్త జనము నాకు సమానమే! ఏయే జనుడు నా యాజ్ఞా రూపము లయిన నాకుఁ బ్రియము లైన పూర్వోక్త నియమముల నుల్లంఘించునో, ఆయా జనుడు నా యాజ్ఞారూపములగు నియమముల నుల్లంఘించుట వలనఁ గలిగిన దుఃఖమును ననుభవించును. కాని యజ్ఞానముచేఁ దమ దుఃఖములకుఁ గారణమును నన్నుగాఁ దలచెదరు.

తథాకృతి ర్మమ కపే నోద్దేశోఽపి కదాచన,
తస్మా త్ప్రయోజనం నాస్తి రాగద్వేషద్వయాచ్చ మే. 19

ఓ వానరరాజా! అట్లు దుఃఖమును గలుగఁ జేయు నుద్దేశ మెప్పుడును నాకుండదు. అట్లు దుఃఖము కలుగజేయుట వలన నాకుఁ గలిగెడు ప్రయోజనము లేదు. ఒకనియందు రాగము, నొకనియందు ద్వేషము నుండుటవలనఁ గూడ నాకుఁ గలిగెడు ప్రయోజనము లేదు.

పుత్త్రస్య దుఃఖకారిత్వే నోద్దేశో వా పితుర్భవేత్,
కుమార్గా త్తన్నివర్త్యాశు సత్పథే తత్ప్రవేశనమ్.
పితురుద్దేశ ఏవస్యా త్పితా స్వాత్మసుత స్సదా,
సన్మార్గే నివసేదేవం చింతయే దాత్మని ధ్రువమ్.
స్వాత్మజాతః కుమార్గే తు సంచరే దితి తత్పితా,
స్వప్నేఽపి వా కదాచిద్వా హృదయే న సమీహతే. 20-21-22

తండ్రికిఁ బుత్రుని దుఃఖముల పాలు చేయవలయునను నుద్దేశ మెప్పుడు నుండదు. ఇక నేమనగా దనకుమారునిఁ గుమార్గమునుండి మరలించి సన్మార్గమున

ప్రవేశ పెట్టుటయే తండ్రి యుద్దేశమై యుండును. తండ్రి యెల్లప్పుడు తన కుమారుడు సన్మార్గము నందుండవలయుననియే యాలోచించుచుండును. ఇది నిశ్చయము. తన కుమారుడు కుమార్గమున సంచరించవలయునని యెప్పుడును స్వప్నములోఁ గూడ మనమునందుఁ గోరడు.

సర్వే జనా నికృష్టాని కర్మాణ్యాశు విసృజ్యతు
సుఖం సంప్రాప్నువం త్వేవం సమీహే హం నిరంతరమ్. 23

జనులందరు నికృష్టమైన కర్మలను విడచి సుఖపడవలయు ననియే నేను నిరంతరము కోరుచుందును.

పిత్రాజ్ఞాపాలనం ధర్మ ఇతి మత్వా సుతస్తు యః
స్వపితు స్త్వాచరే దిష్టం నానిష్టం తు సమాచరేత్,
తాదృ క్పుత్రస్య దుఃఖం తత్పితా పశ్యతి నో యథా
తథా మన్నియమాన్పాతు ర్దుఃఖం పశ్యామ్యహం న చ. 24-25

పిత్రాజ్ఞాపాలనము ధర్మమని యేకొడుకు తండ్రియొక్క యిష్టము నాచరించుచు ననిష్టము నాచరింపకుండ నుండునో, అట్టి కుమారునకు దుఃఖము గలుగుటను తండ్రి యెటుల జూడలేడో; అవ్విధముననే ఆ నియమములనుఁ బాలించువానియొక్క దుఃఖమును గూడ నేను జూడలేను.

సూర్యాత్మజేఽనురాగశ్చ త్వయి ద్వేషోఽ ప్యభూదితి,
మననం భ్రాంతిమూలం స్యా న్న మే ద్వేష్యోఽథవా ప్రియః. 26

సుగ్రీవునియం దనురాగమును నీ యందు ద్వేషము నాకుండెనని తలంచుట భ్రాంతి మూలకమే యగును. నాకుఁ బ్రియమైన వాడు కాని, ద్వేషింపఁ దగినవాడు కాని యెవ్వడు నుండడని తెలిసికొనుము.

రాగద్వేషౌ మమాపి స్త ఇతి సంచింతనస్య తే,
విద్ధి కర్మఫలం బీజ మన్య ద్వచ్మి శ్రుణు స్థిరమ్. 27

నాకుఁ గూడ రాగద్వేషము లున్నవని నీవు తలంచుట నీ కర్మఫలము గాని వేరు గాదు. మఱియొక కారణమును గూడఁ జెప్పెదను, వినుము.

దుష్కర్మ నిరత స్త్వం తు దీర్ఘజీవిత మిచ్ఛసి,
పరం తు తత్తవాసాధ్య మసంభావితమేవ తత్.
పాపకార్యరత స్యాశు మృతి శ్శ్రేయస్కరీ భవేత్,
యావజ్జీవ మసౌ లోకే యతో దుష్కర్మకృ ద్భవేత్.
కిం చ తద్యోగిన శ్చాపి తద్ద్రష్టా చ నిరంతరమ్,
పాపకార్య రతా స్తేస్యు స్తస్మాత్త న్మరణం శుభం. 28-29-30

దుష్కర్మ నిరతుడవగు నీవు దీర్ఘ జీవితము నిచ్ఛయించుట యనునది నీకు సాధ్యము కానిదియు నసంభావితమును (సంభవింపనిదియును) అయియున్నది. పాప కార్యములయం దాసక్తి గలవాడు తొందరగ మృతి నొందుటయే శ్రేయస్కర మైనది. ఎందువలన ననగా నతడు జీవించి యున్నంతకాలము దుష్కర్మలనే చేయును, కాన నెంత తొందరగఁ జచ్చిన నంత మేలని చెప్పితిని. ఇదియునుగాక, వానికి సంబంధించిన వారలును, వానినిఁ జూచు వారలు కూడ వానిని దృష్టాంతముగాఁ జూచుకొని పాపకార్యములనే చేయుచుందురు. అందువలనఁగూడ నతడు శీఘ్రముగఁ జచ్చుటయే శుభము.

యావద్భవేత్సుదీర్ఘం చ ధార్మికస్య తు జీవితమ్,
తావ త్సుఖకరం లోకే భవేత్త జ్జీవితం ధ్రువమ్.
సదా స్వపరకల్యాణకృతే తు ప్రయతేత సః,
తస్మా త్తద్బంధుమిత్రాద్యాః ప్రయతంతే చ సత్పథే.
కించ త త్పురుష శ్రేష్ఠ ధార్మికస్యోపదేశతః,
వసేయు స్సత్పథే సర్వే జనా ఇతి మదాశయః. 31-32-33

ధార్మికుని జీవితమెంత దీర్ఘముగ నున్నచో నంత లోకములో సుఖకరముగ నుండునని చెప్పబడినది. ఇది నిశ్చయము. ఎందువల్లననగా, ధార్మికుడు తన మేలును, నితరుల మేలును గూడ గోరి ప్రయత్నించుచుండును. అతని మూలమున నతని బంధుమిత్రాదులు మొదలగువారు సన్మార్గమునఁ బ్రయత్నించుచుందురు. ఇదియునుంగాక, ఆ ధార్మిక పురుషోపదేశముచే ననేక జనులు సన్మార్గమునఁ బ్రవేశించెదరని నా యాశయము.

తత శ్చిద్రూపరామస్య వాక్యామృత నిషేవణాత్,
చిత్తశాంతి రభూత్తస్య లోభరూపస్య వాలినః.
తతో నిస్సంశయో వాలీ సాక్షాత్తం శ్రీహరిం పునః
జ్ఞాత్వా స్తుత్వా శ్రమా న్నేత్రయుగం మీలిత వాన్పునః. 34-35

ఇట్లు రామచంద్రమూర్తి యుపదేశింపగా చిద్రూపు డయిన రామచంద్రుని, యా యుపదేశవాక్యామృత పానముచే లోభరూపు డగు వాలికి చిత్తశాంతి యయ్యెను. అందువలన వాలి సంశయరహితుడై శ్రీరాముని సాక్షాచ్ఛ్రీ హరిగాఁ దెలిసికొని మనమునందు శ్రీరాముని స్తుతించి శ్రమచే నేత్రయుగమును మూసికొనెను.

అక్ష్ణా రాఘవదివ్యమంగళతనుం పశ్య న్హృదా రాఘవం
ధ్యాయ న్ప్రాసుచయం విసృజ్య తు రఘూ త్తంసే విలీనో ఽభవత్,
చిద్రూపస్య తు దర్శనా ద్రఘువరస్యోత్కృష్టగర్వాంచితో
లోభో నాశ ముపైష్యతీతి విబుధై ర్నీతి స్స్వతో గృహ్యతామ్. 36

పిమ్మట వాలి తన నేత్రములను దెరచి కన్నులార రామచంద్రుని దివ్యమంగళ విగ్రహమును జూచుచు మనస్సులో నా శ్రీరాముని ధ్యానించుచుఁ బ్రాణములను విడిచి శ్రీరామునియందు లీనుడయ్యెను. ఆధ్యాత్మికముగా వాలివధవలనఁ దెలియదగిన నీతి యేమనగాఁ జిద్రూపుని సందర్శనమువలన గర్వభూయిష్ఠమై యున్న లోభము నాశనము నొందుననియే (నీతియయి యున్నదని గ్రహింప వలయును).

ఇత్యాశ్చర్య రామాయణే కిష్కింధాకాండే అష్టమస్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున కిష్కింధా కాండమున ఎనిమిదవ సర్గము సమాప్తము.

******

నవమసర్గః - నవమసర్గ

శ్రుత్వా వాలివధూ స్స్వభర్తృమరణం భూమ్యాం పతిత్వా క్షణం
నిశ్చేష్టా స్మృతిమ త్యథో మృతపతిం ద్రష్టుం సఖీవేష్టితా,
నిర్గత్యాఽశుసమాగతా భువి వినా సంజ్ఞాం పతిత్వా స్థితం
దృష్ట్వా శక్రసుతం రురోద బహుధాఽఽత్మానం వినిందం త్యలమ్. 1

అనంతరము వాలి భార్యయగు తార తన భర్తృ మరణమును విని భూమిపై మూర్ఛితురాలై పడి క్షణకాలము చేష్టదక్కి పిమ్మట స్మృతిగలదై మృతినొందిన పతినిఁ జూచుటకై చెలికత్తెలతోఁ గూడ బయలుదేరి రణభూమికి వచ్చి చైతన్యము లేక భూమిపైఁ బడియున్న తన పతికళేబరమును జూచి తన దౌర్భాగ్యమును గూర్చి నిందించుకొనుచు ననేక విధముల విలపింపసాగెను.

రుదంతీం బహుధా తారాం వీక్ష్యాఽశ్వాసయితుం పునః,
సౌమిత్రిం ప్రేషయామాస రామస్తద్వ్యసనార్దితః. 2

అనేక విధముల రోదనము చేయుచున్న తార నోదార్చుటకై యామె దుఃఖమును జూచి వ్యసన మొందుచున్న రామచంద్రమూర్తి లక్ష్మణునిఁ బ్రేరేపించి పంపెను.

భ్రాత్రాజ్ఞయా సమేత్యాశు లక్ష్మణ స్తా మువాచ సః,
మాశుచ స్త్వం వృథా తారే వీరస్వర్గగతం పతిమ్. 3

అన్న గారి యాజ్ఞను శిరసావహించి లక్ష్మణు డామె సమీపమునకు వచ్చి తారతో నిటులఁ బలికెను. ఓ తారా! వీరస్వర్గము నొందిన భర్తను గూర్చి వ్యర్థముగ దుఃఖింపకుము.

కిం త్వం శోచసి చింతితే సతి న తే శోకావకాశోఽబుధే
శోకః కం ప్రతి తేఽభవద్వద సముద్దిశ్యాస్య దేహం తు వా,
ఆత్మానం ప్రతి వా న చాఽద్యవిషయే తస్యార్థ మాలోచయ
నాత్మా వై మ్రియతే కదాచన యతో నో జాయతే జాతు సః. 4

ఓ తారా! నీవు దేనిని గూర్చి దుఃఖపడుచున్నావు? విచారించినచో నీవు దుఃఖపడుట కవకాశము లేదు. నీవు దుఃఖించుట యెవని నుద్దేశించియో చెప్పుము.

నీ భర్తయొక్క దేహము నశించినదనియా? లేక భర్తృ శరీరాంతర్గతమైన యాత్మ నశించినదనియా? దేహము నశించిన దని దుఃఖించుట వెఱ్ఱితనము. (ఎందువలన ననగా) దేహమను పదములోని యర్థము విచారించినచో (దహ్యాత, ఇతిదేహః) అనగాఁ దగుల పెట్టబడునది యని దేహమను పదమున కర్థము. కాన వినశ్వర మైనది యనియెడి యర్థము దేహ మను పదములోనే యున్నది. నశించు స్వభావము గలదియని తెలిసినపుడు దానిని గూర్చి దుఃఖించుట యజ్ఞానము గదా. ఆత్మ నశించినది యని దుఃఖించుట యంతకంటె వెఱ్ఱితనము. ఏది పుట్టునో యది నశించునుగాని పుట్టనిది నశింపదు గదా. ఆత్మ పుట్టునది కాదు గనుక నశించదు. నాశనము లేనిది గనుక నిత్యము. అట్టి నిత్యముండు దానిని గూర్చి దుఃఖించుట యజ్ఞానమే గదా.

వార్ధౌ నిమజ్జమానస్య దైవా దేకప్లవే తదా
కరాగతేఽపి మౌర్ఖ్యా ద్వై త మనాలంబ్య వారిధౌ,
నిమజ్జనోన్మజ్జనయోః కరణం మౌర్ఖ్య మేవ హి
తథా తవ స్థితి శ్చాపి వర్తతే వాలివల్లభే! 5-6

ఓ తారా! సముద్రములో మునిగిపోవుచున్న వానికి దైవవశమున నొక తెప్ప చేతికి దొరికినను నా తెప్పకొయ్యను బట్టుకొనక సముద్రములో మునుగుచుఁ దేలుచుండుట మూర్ఖత్వమే గదా! అవ్విధముగ నీ స్థితి యున్నది. (ఎందువలననో చెప్పెదను వినుము.)

తారే దుఃఖమయే విమోహజలధౌ సత్యం నిమజ్జ స్యలం
తద్వార్థే స్తవ తారణే పటుతమే నౌకాత్మకే భామిని!
శ్రీరామే తవ సంస్థితేఽపి పురత స్తం త్వాశ్రితుం త్వం పునః
కిం నేచ్ఛస్యథ దుఃఖవారిధితలే కిం మజ్జసి త్వం వృథా. 7

ఓ తారా! దుఃఖమయమైన మోహమను సముద్రములో నీవు మునిగిపోవు చుండగా నా సముద్రము నుండి దరికి జేర్పగల రాముడను దృఢమైన నావ నీకు లభించినను నాశ్రయింప నిచ్ఛగింపక వ్యర్థముగ దుఃఖసముద్రములో నెందున్నకై మునిగెదవు?

బ్రహ్మాది దేవేడ్య రఘూ త్తమాఢ్య పాదాబ్జసాన్నిధ్య గతాఽప్యఽభాగ్యే,
సమూలదుఃఖస్య వినాశనార్థ మజ్ఞే కిమర్థం యతసే న చ త్వమ్. 8

ఓ దురదృష్టురాలా! బ్రహ్మాది దేవతలచే స్తుతింపదగిన శ్రీ రాముని పాదారవింద సాన్నిధ్యము నొందికూడ దుఃఖము యొక్క, కారణమైన యవిద్య యొక్క నాశనమునకై యెందునకై నీవు ప్రయత్నింపవు? నీ వెంత యజ్ఞానురాలవు?

తారే! త్వం తు విచారితే సతి మహాభాగ్యాఽసి నోచే త్తవ
శ్రీరామస్య భవాబ్ధితారణపటో స్సందర్శనం స్యా త్కథమ్,
సోపానం మనుజాంగ మాద్య మమలే శ్రీముక్తి సౌధంప్రతి
ప్రాప్యం తచ్ఛ్రమ మంతరా క్షితితలే మర్త్యస్య దేహం న హి. 9

ఓ తారా! బాగుగ విచారించితే నీయంత యదృష్టవంతురాలు కూడ లేదని తోచును. నీ వదృష్టవంతురాలవే కానిచో సంసార సముద్రమును దాటింప సమర్థు డగు శ్రీ రాముని దర్శన భాగ్యమెట్లు నీకు లభించును ? ముక్తి సౌధమునకు మనుజదేహము సోపానము వంటిది. ముక్తి పొందనిచో దేహమునకు ప్రయోజనము లేదు.

కఠోరతపసా లభ్యం మ ర్త్యజన్మ న చాన్యథా,
తాదృశం జన్మ లబ్ధ్వాఽపి విజ్ఞానం లభ తే న యః.
స తు భూమే ర్భారభూత స్తస్య జన్మ నిరర్థకమ్. 10½

నరజన్మ పూర్వమం దెంతయో కఠిన తపస్సు చేసియుండినగాని లభింపదు. అట్టి నరజన్మ లభించినను విజ్ఞానము నెవడు సంపాదించుకొనడో, వాడు భూమికి భారమైన వాడని తెలియఁ దగును. వాని జన్మము నిరర్థక మనియే చెప్పవలయును.

యద్విజ్ఞానాయ సతతం మహర్షి ప్రముఖా స్తపః
కఠోర మాచరంతి స్మ తద్విజ్ఞానస్వరూపవాన్,
శ్రీరామో రాజతే తేఽగ్రే న చ త్వం వేత్సి తం విభుమ్,
మిథ్యావస్తుకృతే త్వం తు కేవలం దుఃఖితాఽస్యహో. 11-12½

మహర్షులు మొదలగు వా రే విజ్ఞానము సంపాదించుకొనుటకై కఠినమైన తపస్సు చేయుచుందురో, ఆ విజ్ఞాన స్వరూపుడగు రామచంద్రమూర్తి నీముందు ప్రకాశించుచున్నాడు. నీవు తెలిసికొన లేకుంటివి. మిథ్యావస్తువు కొఱకై కేవలము దుఃఖపడుచుంటివి. ఎంత యాశ్చర్యము!

జీవం ప్రత్యవకాశఏవ న భవే త్తే శోచితుం త చ్ఛృణు
జీవాత్మా జనుషో మృతేశ్చ సుతరాం తారేఽస్త్యతీతో ధ్రువమ్,
సత్యానంద చిదాత్మకస్య జననం జీవస్య మృత్యు శ్చ వా
దుఃఖం వాఽప్యథవా సుఖం కథ మిమా న్యాలోచితే సంతి వై. 13½

ఓ తారా! జీవుడు పోయెనని జీవునిగూర్చి దుఃఖించుట కవకాశమే లేదు. కారణము చెప్పెదను వినుము. జీవాత్మయు జనన మరణముల కతీతమైన వాడు. వస్తు తత్త్వమున సచ్చిదానంద రూపుడైన జీవునకు జననము కాని, మరణము కాని, సుఖము కాని, దుఃఖము కాని యెట్లుండును?

శరీరం పంచభూతానాం కార్యం జడ మిదం ధ్రువమ్,
వినశ్వరం చ భవతి కిం ను శోచసి త ద్వృథా. 14½

శరీరమును గూర్చి విచారించుదము. శరీరము పాంచభౌతికము, జడము, నిశ్చయముగ వినశ్వరము నగుచున్నది. శరీర నాశనమునకై వ్యర్థముగ నేల దుఃఖించెదవు?

త దిదం దేహ ముద్దిశ్య యది త్వం శోచసి ధ్రువమ్
త్వ త్సమ్ముఖే స్థితం దేహం నావకాశ శ్శుచో భవేత్. 15½

నిజముగ నీవు శరీరము నుద్దేశించియే దుఃఖించు చుంటివేని నీ భర్తృ శరీరము నీ ముందే యున్నది గదా. అప్పుడు కూడ నీకు దుఃఖమున కవకాశమే లేదు.

ధ్రువం మృతే ర్జన్మన శ్చ మర్మ య త్త్వం న వేత్సి తత్,
శోచసి త్వం వృథా మోహా త్పురందరసుతం ప్రతి. 16½

నిశ్చయముగ నీవు జనన మరణముల యొక్క రహస్యమును దెలిసికొనక పోవుట వలన మోహముచే వాలిని గూర్చి వ్యర్థముగ దుఃఖించుచుంటివి.

జన్మ కిం మరణం కిం ను కస్య సంభవత స్త్వమే
న సంభవేతాం కస్యైతే ఇతి త్వం చింతయే ద్యది
సుఖదుఃఖే తదా నూనం త్వం తు నానుభవే ద్ధ్రువమ్. 17-18

జన్మ మనగా నేమి? మరణ మనగా నేమి? ఆ జన్మమరణము లెవ్వనికి గలుగుచున్నవి? ఎవనికిఁ గలుగవు? అని నీవు బాగుగ విచారించినచో సుఖ దుఃఖానుభవము నీకుఁ గలుగక పోవును.

యదా భవతి సంయోగ స్థూలసూక్ష్మాంగయోః పునః
బుధా స్తం జననం ప్రాహు ర్వియోగం చ తయో ర్మృతిమ్.
తస్మా జ్జన్మమృతిశ్చాపి సత్పదార్థో న చాభవత్
అనాదికాలతో జన్మమరణే ద్వే ప్రవాహతః
స్థితే హి తజ్జన్యసుఖదుఃఖే ద్వే భ్రమమూలకే. **19-20½**

(జనన మరణ శబ్దార్థములను నేను జెప్పెదను వినుము) స్థూల శరీరమునకు, సూక్ష్మ శరీరమునకు సంయోగము గలుగుటకు జనన మనియు, నా రెండిటికి వియోగము గలుగుటకు మరణమనియుఁ బండితులు చెప్పిరి. అందువలన జననము మరణము సత్పదార్థము కాదు. అనాదికాలము నుండి జననమరణములు ప్రవాహరూపముగా నున్నవి. జనన మరణముల వలనఁ గలిగెడి సుఖ దుఃఖములు భ్రమమూలకములు.

తారే త్వ మద్య చిద్రూప శ్రీరామ పదపంకజే,
ఆశ్రిత్యాఽఽత్మార్పణం కృత్వా కృతార్థా భవ సత్వరమ్. **21½**

ఓ తారా! నీవు చిత్స్వరూపు డగు శ్రీరాముని పాదారవిందముల నాశ్రయించి వెంటనే యాత్మార్పణము చేసి కృతార్థురాలవు గమ్ము.

కాఽహ మేవం చింతయ త్వం తితిక్షారూపిణీ త్వసి,
శీతోష్ణసుఖదుఃఖాదిసహనం త్వత్స్వభావజమ్.
తాదృశీ త్వం శుచా యుక్తా యది త్వాం కోఽనుసేవతే,
త్వదాశ్రితః కథం ప్రాప్య త్వద్రూపం సుఖ మాప్స్యతి. **22-23½**

నే నెవతెనని నీవు విచారించుకొనుము. నీవు నిజముగ తితిక్షా రూపిణివి. శీతోష్ణములు సుఖదుఃఖములు మొదలగు ద్వంద్వములను సహించుట నీకు స్వభావసిద్ధమైన గుణము. అట్టి నీవు దుఃఖించు చుంటివేని నిన్నెవడు సేవించును? నిన్నాశ్రయించినవాడు నీ రూపమునొంది యెట్లు సుఖించును? (తితిక్ష యనగా శాంతమని గ్రహింపనగును)

పావనీ త్వ మత స్త్వాం తు య స్త్వాశ్రయతి పూరుషః,
అత్యంతపావనో భూత్వా ముక్తో భవతి సత్వరమ్.
పావనీ! త్వం లోభరూపవాలిన స్సహవాసతః,
అజ్ఞానవ త్యభూ ర్ద్వంద్వసహనం తే న చాభవత్. **24-25½**

నీవు తితిక్షారూపిణివి యగుటచేఁ బరమ పవిత్రురాలవు. నిన్నాశ్రయించిన పురుషుడుకూడ నత్యంత పావనుడై ముక్తి నొందగలడు. ఇట్టి పరమ పావనివి యగు నీవు లోభరూపుడగు వాలి యొక్క సహవాసముచే నజ్ఞానవంతురాల వైతివి. అందుచే ద్వంద్వ సహనము (సుఖదుఃఖముల సహనము) నీకు లేకపోయెను. (నీ స్వరూపమును నీవు తెలిసికొనినచో సుఖదుఃఖాది ద్వంద్వ సహనము కలుగునని భావము.)

త్వం తు భాగ్యవతీ తస్మా దద్య లోభస్వరూపిణః,
వాలిన స్తు విముక్తా౽సి రామదర్శనవ త్యసి.
చిదాత్మకం రాఘవం త్వ మపశ్య శ్చ యదృచ్ఛయా,
అనేక యుగపర్యంతం తపస్తప్తవతా మపి,
ద్రష్టుం సుదుర్లభో రామ స్తవాగ్రేతు విరాజతే. 26-28

నీవు చాల నదృష్టవంతు రాలవు. అందువలననే లోభరూపుడైన వాలి నుండి విముక్తురాల వైతివి. శ్రీరామ దర్శన భాగ్యము గల దానవు కూడ నైతివి. చిద్రూపు డగు శ్రీ రాముని యాదృచ్ఛికముగ జూడ గలిగితివి. అనేక యుగముల పర్యంతము తపస్సు చేసిన వారికి సయితము దర్శించుటకు దుర్లభుడగు వివేక రూపుడైన శ్రీరామచంద్రమూర్తి నీ ముందు విరాజిల్లుచుండెను.

ఇతి తద్వచనం శ్రుత్వా శోక మోహౌ విసృజ్య సా,
గత్వా చిదాత్మకం రామం నత్వా ప్రాహ సగద్గదమ్. 29

ఇవ్విధముగ లక్ష్మణుఁ డుపదేశింప తార శోక మోహముల విడిచినదై చిద్రూపు డగు రాముని సమీపించి నమస్కరించి గద్గద స్వరముతో నిటుల రామునితో పలికెను.

జగదీశా౽పదుద్ధార హరే పతితపావన,
దీనబంధో కృపాసింధో రక్ష మా మగతిం విభో. 30

ఓ లోకేశ్వరా! ఆపదుద్ధారకా! ఓ శ్రీహరీ! ఓ పతిత పావనా! ఓ దీనబంధూ! ఓ కృపాసింధూ! మహాప్రభూ! దిక్కులేని నన్ను రక్షింపుము.

దర్శనా త్తే౽భవ జ్జన్మ సఫలం మమ రాఘవ,
మాయాతీతం నిరాకారం నిర్గుణం చ నిరంజనమ్.
వాచా మగోచరం చేతి యద్రూపం తే౽వద న్బుధాః,

తవైతద్రూప మధునా దృష్టవ త్యహ మస్మ్యహో.
ధన్యాఽస్మ్యహ మతో భాగ్యం కి మస్తి భువనే మమ. 31-33

నీ దర్శనమువలన నా జన్మము సఫల మయ్యెను. ఓ రామచంద్రా! ఏ నీరూపమును మాయాతీతమునుగ, నిరాకారమునుగ, నిర్గుణమునుగ, నిరంజనమునుగ, బండితులు చెప్పెదరో, అట్టి నీ రూపమును నేను సందర్శింప గలిగితి! నేనెంతధన్యురాలను! ఇంతకంటె నాకుఁ గావలసిన భాగ్యము లోకమునం దేమి యున్నది?

సాధుపుంగవ! కల్యాణకృతే త్వం భూమి మండలే,
తదా తదాఽవతీర్ణోఽసీత్యహం వేద్మి రఘూత్తమ!
పరం తు విశ్వమోహిన్యా మాయయా తవ రాఘవ!
ఆచ్ఛాదిత మభూ ద్జ్ఞాన మేతావ న్మమ రాఘవ. 33-35

రామచంద్రా! నీవు సాధుకల్యాణమునకై భూమియం దవతరించితి వని తెలిసికొంటిని. కాని లోక సంమోహినియగు నీ మాయచే నా జ్ఞానమంతయు నింతదనుక కప్పబడి పోయెను.

దేహాభిమానీ! లోకేశ న హి త్వాం జాతు పశ్యతి,
త్వత్కృపా ప్రసరే ద్యస్మి న్స తు త్వాం వేత్స్యతి క్రమాత్. 36

ఓ లోకేశా! దేహాభిమానము గలవా డొకప్పుడు నిన్నుఁ జూడలేడు. ఎవనియందు నీ దయారసము ప్రసరించునో, వాడే నిన్నుఁ గ్రమముగఁ దెలిసికొనగలడు.

శ్రీ రామచంద్ర! భవదీయ సుపాదపద్మ
భక్త్యన్వితో నరవరోఽపి చ వేత్స్యతి త్వామ్,
యావజ్జనో భవతి సజ్జనసంగహీన
స్సంమోహితో భవతి తావకమాయయా వై. 37

శ్రీ రామచంద్రా! నీ పాదారవిందముల యందు భక్తి భావము గల మనుష్యుడును నిన్నుఁ దెలిసికొన గలడు ఎంత పర్యంతము జనుడు సత్సాంగత్య రహితుఁ డగునో, అంతవరకు నీ మాయచే మోహితు డగుచుండును.

సత్సంగానుభవా ద్భవే త్త్వయి పరా భక్తి స్తతః కీర్తనమ్
సేవాసంస్మరణార్చనాదిషు రతి శ్చాపి క్రమా త్సంభవేత్,
ఏవం త్వత్సముపాసకస్య సతతం దీప్త శ్చిదగ్ని ర్భవే
త్తస్మా త్కామవికారజాత మఖిలం దగ్ధం భవే ద్రాఘవ! 38

రామచంద్రా! సత్సంగ ప్రభావమున నీయందు గొప్పభక్తి యేర్పడును. అందువలన నీ నామ సంకీర్తనము, నీ సేవయు, నీ స్మరణము, నీ యర్చనము మొదలగునవి క్రమముగ సంభవించును. ఇవ్విధముగ నెల్లప్పుడు నిన్ను నుపాసించు వానికి జ్ఞానజ్యోతి ప్రదీప్త మగును. అందువలన కామాది వికారము లన్నియు దగ్ధము లగును.

తదా తేఽనుగ్రహా ద్రూపం వాస్తవం తవ రాఘవ!
గోచరం స్యా దన్యథా తు తవ రూప మగోచరమ్. 39

అప్పుడు నీ యనుగ్రహము వలన నీ వాస్తవ రూపము గోచర మగును. రామచంద్రా! యితరవిధముగ నీ రూపము గోచరింపని మాట సత్యము.

శ్రీరామచంద్ర! భవబంధవిముక్తయే తు
త్వత్పాదభక్తి మచలా మపహాయ నూనమ్!
సౌఖ్యప్రదో న హి పరః పరమోఽ స్తి మార్గ
స్త్వత్పాదభక్తి రహితో న హి యాతి ముక్తిమ్. 40

శ్రీ రామచంద్రా! సంసారబంధ విముక్తికై నీ పాదారవిందములయం దచంచల భక్తిని విడిచి సౌఖ్యప్రదమైన పరమమార్గ మింకొకటి లేదు. నీ పాదారవిందముల యందు భక్తి లేని వా డెప్పుడును ముక్తి నొంద లేడు.

శ్రీరామ! త్వయి భక్తిమా న్ప్రథమత స్తే నామ సంకీర్తయ
న్నన్యాంశ్చాపి తథావిధాంస్తు సుజనా న్కర్తుం సమర్థో భవేత్,
పశ్చా న్నిర్గతవాసన స్తవగుణా న్గాయంశ్చర న్భూతలే
సర్వాన్పూతతమా న్విధాయ మనుజా న్ముక్తా న్కరిష్యత్యహో. 41

శ్రీ రామచంద్రా! నీయందు భక్తి గలవాడు మొదట నీ నామమును గీర్తించుచు నితరులను గూడ నట్టి తనవంటి సుజనులనుగాఁ జేయ సమర్థు డగును. పిమ్మట వాసనారహితుడై నీ గుణములనే గానము చేయుచు భూమిపై సంచరించి యందరను బవిత్రులనుగా జేసి ముక్తులనుగాఁ జేయఁగలుగుచున్నాడు. ఎంత యాశ్చర్యము!

ఏవం చిదాత్మకం రామం స్తుత్వా తారా తతః పరమ్,
తత్పాదపద్మయో ర్నమ్రా సాష్టాంగం నిపపాత సా. 42

ఈ ప్రకారము చిత్స్వరూపుడగు శ్రీరాముని తార స్తుతించి పిమ్మట రాముని పాదపద్మములకుఁ బ్రణమిల్లుచు సాష్టాంగముగఁ బడెను.

దయానిధీ! రామచంద్ర! ప్రసన్న స్తా మనిందితామ్,
ఉత్థాప్య తస్యా శ్శిరసి జగద్రక్షణకృత్కరమ్,
నిక్షిప్య ప్రాహ పుత్రి! త్వం వరం వరయ వాంఛితమ్,
ఇత్యుక్తా వాలిజాయా సా సాంజలిః ప్రాహ రాఘవమ్. 42-44

దయాసముద్రుడగు రామచంద్రమూర్తి తార విషయమై ప్రసన్నుడై యనిందితురాలగు నా తారను లేవనెత్తి యామె శిరమున లోకరక్షణము చేయు తన హస్తము నుంచి "పుత్రీ!నీ కభీష్టమైన వరమును గోరుకొనుము" అని రామచంద్రమూర్తి చెప్ప తార చేతులు జోడించి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను

ఆదిమధ్యాంతరహిత! సచ్చిదానందరూపక!
రామచంద్ర! దయాసాంద్ర! త్వత్పరాభక్తివారిధౌ,
లవం యా లభతే స్త్రీ ర్వా పురుషో వా పరేశ! యః
బ్రహ్మలోకం సుఖం చాపి మనుతే తుచ్ఛ మేవ సః 45-46

ఓ యాదిమధ్యాంతరహితా! సచ్చిదానంద స్వరూపా. ఓ రామచంద్రా! దయాసాంద్రా! నీ పరాభక్తియను సముద్రములో నొక లేశము బొందిన పురుషుడు కాని స్త్రీ గాని బ్రహ్మలోక సుఖమును గూడఁ తుచ్ఛముగాఁ దలంచును.

తస్మా దతఃపరం భాగ్యం కి మాప్యం భువనే మమ,
త్వత్పాదపద్మయో ర్భక్తి ర్నిశ్చలా మేఽనుగృహ్యతామ్,
దినే దినేఽపి సా భక్తి ర్యథా వృద్ధిమతీ భవేత్,
తథా దేహి వరం దేవ న వృణో మ్యపరం విభో! 47-48

స్వామీ! నా కీలోకమున నింతకంటెఁ బొందదగిన భాగ్య మేమున్నది? నీ పాదారవిందములయందు నిశ్చలభక్తి నా కనుగ్రహింపుము. నాకుఁ గలిగెడి భక్తి దినదిన ప్రవర్ధమానముగ నుండునట్లు మాత్రము నన్ననుగ్రహింపుము. స్వామీ! నాకితరముతోఁ బనిలేదు.

స్వామి న్నయం బాలక స్తు భవద్దాసానుదాసకః,
తద్భక్తిభిక్షా మేతస్మై దత్వాఽముం సేవకం కురు.
ఇత్యుక్త్వా సా పున స్తారా స్వాత్మజం బాల మంగదమ్,
పాతయామాస రామస్య పాదపద్మయుగే విభోః. 49-50

రామచంద్రా! యింకొక మనవి యున్నది. నాయీ పిల్లవాడైన యంగదుడు నీ దాసానుదాసుడుగా నుండు నట్లంగీకరించి వీనికి భక్తిభిక్షము బెట్టుము. నీ సేవకునిగాఁ జేసికొనుము- అని చెప్పి తార తన పిల్లవాడైన యంగదుని రామపాదారవిందముల పెఁ బడవేసెను.

తత స్త మంగదం రామ స్సముత్థాప్య తు సాదరమ్,
వితీర్య చాభయం తస్మై పున స్తారామువాచ సః. 51

పిమ్మట రామచంద్రమూర్తి యా యంగదుని లేవదీసి యాదరముతో నతని కభయ మొసంగి తిరిగి తారతోనిట్లు పలికెను.

నిష్కల్మషా త్వభూ ద్భక్తి స్తేఽమందానందవా నహమ్,
తస్మా త్తవేప్సితం యద్య త్సఫలం తత్తద స్త్వరమ్.
ఇత్యుక్త్వా సాంత్వయిత్వా తాం తద్గృహం ప్రతి రాఘవః,
ప్రేషయిత్వా చ దాసీభి స్సహ శక్రసుతప్రియామ్,
తత స్సుగ్రీవ మాశ్వాస్య దుఃఖితం భావికర్మణి,
ప్రేరయామాస బహుధా విగతాసో స్తు వాలినః. 53-54

ఓ తారా! నీ భక్తి నిష్కల్మషమైన భక్తి. అందుచే నే నమందానందము నొందితి. అందువలన నీ యభీష్టము లన్నియు సఫలమగు గాక అని చెప్పి తార నోదార్చి యామెను గృహమునకు దాసీజనసహితముగాఁ బంపి పిమ్మట దుఃఖితుడై యున్న సుగ్రీవు నోదార్చి మృతుడైన వాలికి భావికృత్యములను జరుపుటకై బహువిధములఁ బ్రేరేపించెను.

ఇత్యాశ్చర్య రామాయణే కిష్కింధా కాండే నవమ స్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున కిష్కింధా కాండమున నవమసర్గము సమాప్తము.

★★★★★★

దశమసర్గః - దశమసర్గ

పశ్చాత్త్సూర్యసుతోఽవనీశవచసో గత్వా కులాచారత
స్స్వభ్రాతుః పరలోకకృత్య మఖిలం తత్కారయిత్వాంగదాత్,
కృత్వా శౌచ నిమజ్జనం తు సచివై ర్గత్వాఽథ రామాంతికం
ప్రాహేదం వచనం ముదా రవిసుత స్సప్రశ్రయో రాఘవమ్. 1

అనంతరము సుగ్రీవుడు రామచంద్ర ప్రభుని మాట విని వెళ్ళి తన యన్నయగు వాలి యొక్క పరలోక కృత్యము లన్నిటినిఁ దత్పుత్రుడైన యంగదునిచే చేయించి యశౌచస్నానము చేసి పిమ్మట మంత్రులతో గూడ శ్రీరాముని సమీపించి చేతులు జోడించి యిట్లు పలికెను.

రాజ్యం శాధి సమృద్ధిమ ద్రఘుపతే! త్వం వానరాణాం విభు
స్త్యక్త్వా సంగ మహం త్వదీయపదయోః కుర్వ న్సపర్యామలమ్,
స్థాస్యామీహ మమా స్తిఽనో ప్రభుపదస్వీకార వాంఛా ధ్రువం
దాసో లక్ష్మణవ ద్వసామ్యహమపి త్వం మాం తథాఽంగీకురు. 2

ఓ రామచంద్ర ప్రభూ! సర్వ సమృద్ధిచే నొప్పుచున్న యీ వానర రాజ్యమును బరిపాలింపుము. నేను సర్వసంగ పరిత్యాగము చేసి నీ పాదసేవ చేయుచు నుండెదను. నా కీ ప్రభు పదవిని స్వీకరింపవలయునను వాంఛ లేదు. లక్ష్మణునివలె నేను కూడ నీకు దాసుడనై యుందును. నన్ను గూడ నటుల ననుగ్రహింపుము.

దారాపుత్ర ధనాదీని మనోవాక్కాయ కర్మభిః,
త్యక్త్వాఽద్యైవ భవత్పాదసేవాసక్తో భవామ్యహమ్. 3

దారాపుత్ర ధనాగారాదులను త్రికరణశుద్ధిగ నిప్పుడే విడిచి నీ సేవ కుద్యమింతును.

లోకే శతీ సహస్రం చ సోఽపి లక్షాధికారితామ్,
సోఽపి కోటీశ్వరత్వం చ సోఽపి భూపత్వమీహతే.
భూపోఽపి సార్వభౌమత్వం సోఽపీంద్రత్వం సమీహతే,
తతో రాఘవ! నాస్త్యంతః ప్రవృత్తే రిత్యహం పునః.
విచారా ద్జ్ఞాతవానస్మి త న్నివృత్తి మహం లభే. 4-5½

రామచంద్రా! ఆశకు మితి లేదు. లోకములో నూరురూపాయ లున్న వాడు సహస్రమును (వెయ్యింటిని) గోరుచుండును. వెయ్యి రూపాయలున్న వాడు తాను లక్షాధికారి కావలయునని కోరుచుండును. లక్షాధికారి కోటీశ్వరు డగుటకు గోరుచుండును కోటీశ్వరుడు రాజుగా నుండుటకు గోరును. రాజు చక్రవర్తిత్వము గోరును. చక్రవర్తి యింద్రత్వము రావలయునని కోరును. రామచంద్రా! ప్రవృత్తికి (ఆశకు) అంతము లేదు, కాన నివృత్తిమార్గమును నే నవలంబింపదలచితిని.

ఏవముక్తో రఘుపతిః ప్రహసన్నాహ సూర్యజమ్.
అహంకారం సుతం విత్తం భ్రాతరం మోహ మందిరమ్,
ఆశాపత్నీం త్యజేద్యస్తు స ఏవాసంగ ఇష్యతే.
దారాపుత్ర ధనాదీనాం త్యాగే నైవ ఫలం భవేత్,
సర్వం త్యజేయ మహమిత్యభూస్త్వం స్వాభిమానవాన్. 6-7-8

ఇట్లు సుగ్రీవుడు చెప్పగా శ్రీరామచంద్రమూర్తి మందహాసము చేయుచుఁ దిరిగి సుగ్రీవునితో నిటులఁ బలికెను. సూర్యనందనా! ఈ దారా పుత్ర ధనాగారములను విడిచిన మాత్రమున సర్వసంగపరిత్యాగి కానేరడు. ఇక నేమనగా, ఆశ యనెడి భార్యను, అహంకారమనెడి పుత్త్రుని, ధనమనెడి సోదరుని, మోహమను గృహమును, నెవ్వడు విడుచునో యతడే యసంగుడని చెప్పబడును. ఈ దారాపుత్త్రాదులను విడిచినంతమాత్రమున ఫలము లేదు. నేను సర్వమును విడుచుచున్నానని నీవు స్వాభిమానముతో నుంటివి.

బహునాఽ లం భవా న్రాజ్యే త్వభిషిక్తో భవ త్వరమ్,
నగరం న ప్రవేష్టవ్యం చతుర్దశ సమా మయా.
ఆగమిష్యతి మేభ్రాతా లక్ష్మణస్తే పురం భవాన్,
అభిషిక్తోఽంగదం పశ్చా ద్యౌవరాజ్యేఽభిషేచయేత్. 9-10

సుగ్రీవా! వేయిమాటలేల? నీవు వెంటనే పట్టాభిషిక్తుడవు కమ్ము. నేను బదునాలుగు సంవత్సరముల పర్యంతము పురమున గాని, గ్రామమునఁ గాని ప్రవేశింపనని ప్రతిన బట్టియుండుటచే నేను పురములోనికి రా వీలు లేదు. లక్ష్మణుడు నీ వెంట వచ్చును. కాన నీవు వెళ్ళి పట్టాభిషిక్తుడవై వెంటనే యంగదునిఁ గూడ యువరాజునుగాఁ జేయుము.

ప్రత్యంత పర్వతస్యాగ్రే వసేయం సానుజ స్త్వహమ్,
శరదాగమ పర్యంతం తత స్త్వం యత్న మాచర.
ఏతావత్త్వం పురే స్థిత్వా సీతాయాః పరిమార్గణే,
ప్రయతస్వ తత స్త్వేవం సంబోధ్య రవినందనమ్.
రాజనీతి విధిం చాథ బోధయామాస రాఘవః. **11-12½**

సుగ్రీవా! శరదృతువు వచ్చు పర్యంతము ఋశ్యమూక ప్రాంతము నందున్న ప్రస్రవణ పర్వతమున లక్ష్మణ సమేతుడనై నేను నివసించి యుందును. పిమ్మట నీవు ప్రయత్నము చేయుదువు గాక. అంతపర్యంతము నీవు కిష్కింధాపురము నందుండి పిదప సీతను వెదికించు ప్రయత్నములను జేయవలయును- అని చెప్పి రాజనీతిని గూడ సుగ్రీవునకు బోధించెను.

సాష్టాంగం ప్రణిపత్యాహ సుగ్రీవో రామపాదయోః.
యదాఽఽజ్ఞాపయతి త్వం తత్తథైవ కరవాణ్యహమ్.
వానర ప్రేషణం చాపి కరిష్యే శరదాగమే. **13-14**

పిమ్మట సుగ్రీవుడు శ్రీరాముని పాదపద్మములకు నమస్కరించి యిటులఁ బలికెను. స్వామీ! నీ వాజ్ఞాపించిన ప్రకారము నే నాచరించెదను. శరదృతువు వచ్చుటతోడనే వానరులను సీతాదేవిని వెదకుటకై పంపగలను.

ఇత్యుక్త్వా రవినందనో రఘుపతే రాజ్ఞా వశా న్నిర్గతః
కిష్కింధాం సముపేత్య లక్ష్మణయుతః పౌరై స్తథా మంత్రిభిః,
నీతో వాలిగృహం తతో రవిసుతం త్వేవం తు తేఽభ్యర్థయ
స్సుగ్రీవ ద్రుతమేవ పట్టవిభవం సంప్రాప్య నః పాలయ. **15**

ఇవ్విధముగ సుగ్రీవుడు శ్రీ రామునితోఁ జెప్పి తదీయాజ్ఞాప్రకారము బయలుదేరి కిష్కింధలోఁ బ్రవేశింప మంత్రులు, పౌరులు మొదలగు వారలు సుగ్రీవుని వినమ్రులై తీసికొని వెళ్ళి వాలి గృహమునఁ బ్రవేశపెట్టి నమస్కరించి వారలిట్లు పలికిరి. సుగ్రీవ మహారాజా! ఇంక నాలస్యమేల? వెంటనే పట్టాభిషిక్తుడవై మమ్ములను బాలింపుమని వేడుకొనిరి.

ఏవ ముక్తోఽ బ్రవీత్సోఽపి సచివా నర్కనందనః,
యూయం మే భ్రాతరి యథా మయి తిష్ఠత సర్వథా. **16**

ఇట్లు వారలచేఁ బలుకబడి పిమ్మట సుగ్రీవుడు మంత్రులతో నిట్లుఁల జెప్పెను. ఓ మంత్రి పుంగవులారా! పౌరులారా! మీరలందరు మా యన్నయగు వాలి విషయమై యెట్టి సుహృద్భావమును గన్పరచియుంటిరో, అటులనే నాయందును బ్రవర్తించెదరు గాక యనెను.

పశ్చాత్పూర్యతనూద్భవం తు సచివా స్త్వింద్రం యథా దేవతా
శ్చక్రుః పట్టశుభేఽభిషిక్త మఖిలై ర్బీజౌషధీనాం రసైః,
ఛత్రం హేమ పరిష్కృతం వ్యజనమప్యాభూషణానాం చయం
శుక్లం వస్త్రయుగం కిరీట మతులం తస్మై దదు స్తే తతః. 17

అనంతరము, దేవత లింద్రునిఁ బట్టాభిషిక్తునిఁ జేసినట్లు మంత్రులు మొదలగువారలు సుగ్రీవుని నోషధీరసములు మొదలగు వానిచే నభిషిక్తునిజేసి సువర్ణ వికారములయిన ఛత్రచామరములను, నలంకారములను, తెల్లని పట్టువస్త్రములను నిరుపమానమైన రత్న కిరీటమును సుగ్రీవునకు సమర్పించిరి.

పశ్చాచ్చందన జాత రూపకుసుమా న్యాదాయ వైయాఘ్రకం
చర్మా ప్యక్షత గంధ పుష్పచయ మప్యాదాయ హస్తేష్వరమ్,
కన్యా షోడశ చాగతా రవిసుతం సంపూజ్య దత్వా చ తా
న్పశ్చాత్తా అభివాద్య హారతివిధౌ జగ్యుశ్చ గీతా న్యలమ్. 18

పిమ్మటఁ బదునారుగురు కన్యలు గంధపుష్పాక్షతలను బంగరు పువ్వులను వ్యాఘ్రచర్మమును జేతులయం దుంచుకొని సుగ్రీవుని సన్నిధికి వచ్చి యభిషేకించి పుష్పాదులచేఁ బూజించియుఁ బిమ్మట మంగళహారతుల నిచ్చుచుఁ బాటలు పాడుచుండిరి.

నదీ నదోదకై శ్చాపి సాముద్రేన జలేన చ,
అభిషి చ్యాధిపం కృత్వా సమిద్ధం జాతవేదసమ్.
తదా మంత్రవిదో మంత్రై ర్హోమం చక్రు ర్ద్విజాః పునః. 19½

పిమ్మట వేదవేదాంగ విదులగు బ్రాహ్మణోత్తములు నదీ నదోదకముల చేతను, సముద్ర జలముల చేతను సుగ్రీవుని నభిషేకించి యగ్నిని బ్రజల్వింపఁ జేసి దానిలో యథావిధిగ హోమములనుఁ జేసిరి.

ఏవం తదభిషిక్త స్స న్సూర్యజోఽపి తదైవ సః.
శ్రీరామస్య వచ స్స్రుత్వా యౌవరాజ్యేఽంగదం పునః,
అభ్యషేచయ దాత్మానం ప్రశంసంతి యథా ప్రజాః. 20-21

ఇవ్విధముగ సుగ్రీవుడు పట్టాభిషిక్తుడై వెంటనే శ్రీరామచంద్రుని యానతి చొప్పున యౌవరాజ్యమున నంగదునిఁ బ్రజలందరును దనను కొనియాడునటుల నభిషిక్తునిగా జేసెను.

సుగ్రీవేణ యథాన్యాయం పూజితో లక్ష్మణోఽప్యథ,
రాఘవస్య పునః ప్రాప సన్నిధిం హృష్టమానసః. 22

సుగ్రీవుడు పిమ్మట లక్ష్మణుని యథావిధిగఁ బూజింప నా సౌమిత్రియు సంతుష్టాంతరంగుడై వెంటనే రామసాన్నిధ్యమునకు వచ్చెను.

నివేద్య రామాయ తతో రవే స్సుతో
గత స్స్వకీయం త్వభిషేక వైభవమ్,
తదాశిషం ప్రాప్య పున స్సమాగతః
పురం స్వజాయా సహిత స్సుఖం స్థితః. 23

అనంతరము సుగ్రీవుడు రామ సమీపమున కేగి తన యభిషేక వృత్తాంతమును రామునకు వందనపూర్వకముగ నివేదించి శ్రీరాముని యాశీస్సు నొంది తిరిగి కిష్కింధ కేతెంచి భార్యతో సుఖముగ నుండెను.

సుగ్రీవాజ్ఞాప్రకారేణ సచివా ఏవ తే తతః,
అపశ్య న్రాజకీయాది వ్యవహారా న్యథావిధి.
రామోఽప్యథ ససౌమిత్రిః ప్రాప్య ప్రస్రవణం గిరిమ్,
గుహాంతరే స్థితః కాలం గమయ త్యతికష్టతః. 24-25

సుగ్రీవుని యాజ్ఞాప్రకారము మంత్రులే సమస్త రాజకీయ వ్యవహారములను జక్క పెట్టుచుండిరి. అచ్చట రామచంద్రమూర్తి లక్ష్మణ సమేతుడై ప్రస్రవణ పర్వతమునందలి గుహలో నతి కష్టముగఁ గాలము గడపుచుండెను.

వర్షాకాల స్సమేతోఽ భూ న్మహీఘాససుశోభితా
తస్మి న్కాలే తు జలదా న్దృష్ట్వా బర్హిగణా స్తదా.
సంతోష మగమ న్వీక్ష్య వైష్ణవా నివ గేహినః, 26½

ఇంతలో వర్షాకాలము కూడ వచ్చెను. భూమియంతయు పచ్చికచే శోభిల్లుచుండెను. గృహస్థులు విష్ణుభక్తులను జూచి సంతోషించి నట్లు ఆకాలమున మేఘములను జూచి నెమళ్ళు సంతోషించు చుండెను.

పాషండవాదై శ్ఛ్రుతయో యథా మార్గా స్తృణై ర్వృతాః,
క్రుధా యథా ధర్మమార్గః పంకేనాధ్వాపి దూషితః.
పరోపకారి సంపద్వా సస్యై ర్వృద్ధిమతీ మహీ,
కామక్రోధాదికా న్యోగిజనాస్తూన్మూల్య మానసాత్.
చిత్తం శుద్ధం యథాలోకే కుర్వంతిస్మ తథా పునః,
ఉద్భిద్యదు స్తృణాన్భూమిం శుభ్రాం కుర్వంతి హాలికాః. 27-29½

పాషండవాదములచే శ్రుతు లావరింపఁబడినట్లు తృణములచే మార్గములు నావరింపబడినవి. కోపముచే ధర్మమార్గము దూషిత మైనట్లు బురదచే మార్గమంతయు దూషిత మయ్యెను. మరియు, పరోపకారము చేయువాని సంపద దినదిన ప్రవర్ధమాన మైనట్లు భూమి యంతయు సస్యములచే నభివృద్ధి గలదై యుండెను. మరియు యోగులు తమ మనస్సులనుండి కామక్రోధాదులను బెల్లగించి చిత్తమును శుభ్రము చేయునటుల హాలికులు (వ్యవసాయదార్లు) తమ పొలములలోని కలుపును బెల్లగించి పారవేయుచు పొలమును శుభ్రము చేయుచుండిరి.

సతాం హృది తు కామాది ర్యథా నోత్పద్యతే తథా,
నోజాతశ్చోషర క్షేత్రే తృణలేశోఽప్యభూ త్తథా.
కుపుత్ర జననే వంశధర్మనాశ ఇవ ధ్రువమ్,
ప్రచండవాయునా మేఘనాశ స్సందృశ్యతే తదా. 30-31½

మరియు సత్పురుషుల హృదయములలో కామాది వికారములు పుట్టనట్లు నా వర్షాకాలమున నూషరక్షేత్రమున (చవిటి నేలయందు) పచ్చిక కొంచెమైనను మొలకెత్తకుండెను. మరియు, కుపుత్రుడు పుట్టినచోఁ గులధర్మములు నశించినట్లు ప్రచండ వాయువులచే మబ్బులు నశించుచుండెను. (ఇదంతయు వర్షాకాల వర్ణనమని తెలియదగు).

తస్మిన్కాలే కదాచి ద్ద్వై ఘాసం భుక్త్వా మృగాః పునః,
ధావంతోఽపి రఘూత్తంసం వీక్ష్య విస్ఫారితేక్షణాః
నిశ్చలా స్తత్ర సంస్థాయ పశ్యంతిస్మ ముహుశ్చ తమ్
త త్కారణమిదం జ్ఞేయం తథా తేషాం పరిస్థితేః. 32-33½

వర్షాకాలమున పచ్చికను మేసి లేళ్లు పరుగులిడుచు నుండియు రామచంద్రమూర్తి కన్పడుటతోడనే యానందముచే నేత్రములను విప్పి కదలకుండ నుండి మాటిమాటికి రామచంద్రునిఁ జూచు చుండెను. ఆ మృగము లట్లుండుటకుఁ గారణము క్రింది విధముగఁ దెలియదగినది.

రామం మానుషరూపేణ గిరికానన భూమిషు.
చరంతం పరమాత్మానం జ్ఞాత్వా సిద్ధగణా భువి,
మృగపక్షిగణా భూత్వా భజం త్యేవం రఘూద్వహమ్. 34-35

పరబ్రహ్మయగు రామచంద్రమూర్తి భూమిపై పర్వతారణ్యములయందు మాయామానుష వేషముతో సంచరించుచున్నట్లుగ సిద్ధగణములు తెలిసికొని యా పరమాత్మ లీలలను గనులార వీక్షించి యానందించవలయు నని మృగపక్షిగణముల వేషములను ధరించి సిద్ధులు వచ్చి రామచంద్రుని జూచి యానందముతో తన్మయులై యుండిరని తెలియవలయును.

తస్మిన్కాలే తు సౌమిత్రి స్సదా రాఘవ సన్నిధౌ,
తత్త చ్ఛాస్త్ర రహస్యాని శ్రుణ్వ న్నేవ సుఖం పునః.
గమయామాస తత్కాలం రాఘవేణ సమన్వితః. 36½

ఆ వర్షాకాలమున లక్ష్మణుడు రాముని సన్నిధిలో నూరకే యుండక రామునివలన నా యా శాస్త్రములను దెలిసికొనుచు సుఖముగ శ్రీరామునితోఁ గాలము గడపుచుండెను.

సౌమిత్రి స్త్వనుయు క్తవా న్రఘుపతిం త్వేకాంతతోఽ ధైకదా
భ్రాత స్తత్త్వవిదాత్మ తత్త్వమఖిలం సంక్షేపతో మే వద,
ప్రోక్తస్త్వేవ మథాఽహ లక్ష్మణమిదం శ్రీరామచంద్రః పున
ర్దుర్విజ్ఞేయ తమాత్మతత్త్వ మఖిలం వచ్మి శ్రుణు త్వం పునః. 37½

పిమ్మట లక్ష్మణు డొకదినమున నేకాంతములో రామచంద్రమూర్తి నిట్లడిగెను, అన్నా! నీవు చక్కగ నాత్మతత్త్వమును దెలిసినవాడవు. కాన నా కాత్మతత్త్వము నంతను సంగ్రహముగఁ జెప్పుమనగా రామచంద్రమూర్తి దుర్విజ్ఞేయ మగు నాత్మతత్త్వమును లక్ష్మణునికి నీ క్రింది విధముగఁ జెప్పదొడగెను.

సంకల్పోర్మివశా త్పరాత్మజలధే రాత్మాంశబిందుః పున
ర్నిష్టాంతః ప్రథమం స ఏవ కథిత శ్చాత్మేతి తస్య క్రమాత్,
తాతో౽ంతఃకరణం త్వభూ న్మతి రభూ న్మాతా తథా౽స్యావస -
న్జాగ్రత్స్వప్న సుషుప్త తుర్యసహజా స్తేషాం తురీయో వరః. 38½

లక్ష్మణా! సచ్చిదానంద రూపమగు పరమాత్మ యను సముద్రము నుండి తరంగాత్మక మయిన సంకల్పముచే నాత్మాంశబిందువు వెలువడెను. అదియే ఆత్మ యనబడుచున్నది. ఆ యాత్మకు బుద్ధి తల్లి అంతఃకరణము తండ్రి ఆ యాత్మకు నాలుగు భేదములు గలవు. వీరు నలుగురు సోదరులు వీరిలో 1 తురీయావస్థుడు శ్రేష్ఠుడు, 2 జాగ్రదవస్థ గలవాడు, 3 స్వప్నావస్థవాడు, 4సుషుప్త్యవస్థ గలవాడు.

తత్స్థానం హృదయాంబరం తు మనసో యోగో బహిస్సంసృతి
స్తద్దుర్వృత్తి వినాశనాచ్చ మనసో వేగస్య నాశాత్పరమ్,
ప్రాక్సంస్కార వినిగ్రహో౽థ నితరాం దంభస్య నాశస్తతో
విశ్రాంతి స్థితి రాత్మనో౽థ విజయః కామాదికానాం భవేత్. 39½

ఈ నలువురకు హృదయాకాశము మనోయోగమే బాహ్య సంసారమని తెలియవలయు (సంసారవిముక్తి నొందవలయు ననిన నీ క్రింది సాధనము లుండవలయును) మనస్సునందలి దుర్వృత్తులను నశింపజేసి మనోవేగమును నడచి, పిదప ప్రాక్తన (పూర్వ) సంస్కారమును నిగ్రహించి, దంభమును (డంబమును) నశింపజేసిన పిదప విశ్రాంతి స్థితి యేర్పడును పిమ్మట కామక్రోధలోభములను జయించుట సంభవించును.

ఆశాచ్ఛేదన మోహనిగ్రహకృతీ శోకాపనోద స్తత
స్సంప్రాప్తేచ వివేక భక్తి యుగళే౽ జ్ఞానస్య నాశస్తతః,
స్వోత్సాహశ్చ భవేత్తతో మదజయో మాత్సర్య నిర్మూలనం
దుష్టాహంకృతి నాశనం త్వథ భవే చ్చిచ్ఛక్తి సంమేళనమ్. 40½

పిమ్మట, ఆశను ఛేదించవలయును. పిదప మోహమును నిగ్రహించవలయును దానిచే వివేకము భక్తియు రెండును లభ్యమగును. పిమ్మట అజ్ఞాననాశనము, దానిచే ఉత్సాహము లభించును. పిదప మదమాత్సర్యములను జయించుట, తుదకు అహంకారమును నశింప జేయుట, దానిచే చిచ్ఛక్తి లాభము (జ్ఞానసిద్ధి) గలుగును.

పశ్చాద్ధృదాకాశ గతి స్తత స్స్యాదానందలాభోఽపి భవేత్క్రమేణ
మాయావియోగోఽపి భవేత్పరస్తాత్స్వరూపలాభోఽపి తతో భవేద్వై. 41½

పిమ్మట హృదయాకాశగమనము. తదనంతరము ఆనందలాభము, పిమ్మట మాయా వియోగము, తుదకు స్వరూపలాభము గలుగును.

***ఆత్మత త్త్వ మిదం సమ్య క్చింతనీయం త్వయాఽనుజ**
విజ్ఞాతే చాత్మతత్త్వేఽస్మి న్ఛిద్యంతే సర్వసంశయాః
తచ్ఛ్రుత్వా తన్నిగూఢార్థం సౌమిత్రిర్ముదితోఽభవత్. 42-43

లక్ష్మణా! యీయాత్మ తత్త్వమును నీవు బాగుగ నాలోచింపుము. ఈ యాత్మతత్త్వము తెలియబడినచో సర్వసంశయములు విచ్ఛిన్నము లగును అని యిట్లు రామచంద్రమూర్తి గూఢార్థము *శ్లేషార్థము గల యాత్మత త్త్వమునుఁ జెప్పగా లక్ష్మణుడు విని మిక్కిలి సంతోషించెను.

---

*ఆత్మతత్త్వ మిత్యనేన న కేవల మాత్మస్వరూప కథన మేవ న. కింతు దేహరామాయణ కథా ప్యుక్తాభవతి. తథా హి - సచ్చిదానంద ఏవ విష్ణురూపసాగరః తత్సంకల్పో నామ భూభార హరణేచ్ఛారూపసంకల్పః. ఆత్మాంశబిందు ర్నామరామః, తజ్జననీ బుద్ధిర్నామ కౌసల్యా, తత్పితృభూతాంతఃకరణం నామ దశరథః, చత్వార స్సోదరాణాం రామలక్ష్మణ భరతశత్రుఘ్నా, తురీయోవర ఇత్యనేన రామః శ్రేష్ఠ ఇత్యర్థః, తత్స్థానం హృదయాకాశం నామ అయోధ్యా, మనోయోగో నామ విశ్వామిత్ర సమాగమః. మనో దుర్వృత్తి నాశనం నామ తాటకాసంహారః మనో వేగ ఖండనం నామ ధనుర్భంగః ప్రాక్తన సంస్కార నిగ్రహో నామ పరశురామనిగ్రహః, దంభ నిగ్రహో నామ విరాధవధః, విశ్రాంతిస్థితిర్నామ పంచవటీ నివాసః, కామాది దోషత్రయజయో నామ ఖరదూషణ త్రిశిరసాం జయః, ఆశాచ్ఛేదనం నామ శూర్పణఖా విరూపకరణం, మోహనిగ్రహోనామ మాయామృగవధ, శోకభంగోనామ కబంధసంహారః, వివేక సంప్రాప్తి ర్నామ సుగ్రీవసమాశ్రయణం, భక్త్యతిశయ ప్రాప్తిర్నామ హనుమతా స్నేహలాభః, అజ్ఞాననాశో నామ వాలిసంహారః, ఉత్సాహ లాభో నామ విభీషణమైత్రీ, మదజయో నామ కుంభకర్ణ సంహారః, మాత్సర్యనిర్మూలనం నామ ఇంద్రజి ద్వధః, అహంకారసంహారోనామ రావణసంహారః, చిచ్ఛక్తి లాభోనామ సీతా సంయోగః, హృదయాకాశగమనం నామ అయోధ్యాపుర గమనం, ఆనందలాభో నామ రాజ్యాభోగానుభవః మాయా వియోగో నామ సీతా త్యాగః, స్వరూపలాభో నామ వైకుంఠ ప్రవేశః, ఇతి దేహ రామాయణ కథాఽత్రానుసంధేయా.

* శ్లేషార్థముగల యాత్మ తత్త్వమని చెప్పుటచే కేవల మాత్మ స్వరూపమును జెప్పుటమాత్రమే కాక తన తత్త్వస్వరూపమును గూడ (అనగా దేహరామాయణకథను గూడ) జెప్పినట్లు కన్పడు చున్నది. (ఎట్లన)సచ్చిదానంద స్వరూపము విష్ణురూపమైన సముద్రము. తత్సంకల్పమే భూభారము హరింపఁ గోరిక. ఆత్మాంశ బిందువనగా రామచంద్రమూర్తి. వాని తల్లియగు బుద్ధియన కౌసల్య. వాని తండ్రియయిన యంతఃకరణమన దశరథుడు. తురీయ జాగ్రత్స్వప్న సుషుప్త లనియెడి సోదరులనగా రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు. తురీయుడు శ్రేష్ఠుడనగా, రాముడు శ్రేష్ఠుడని యర్థము.

ఏవమాది కథాలాపై స్సర్వదా తత్ర రాఘవౌ,
గమయామాసతుః కాలం సుఖం ప్రస్రవణాచలే. 43

ఈ మొదలగు సత్కథలచే రామలక్ష్మణులు ప్రస్రవణ పర్వతమున సుఖముగఁ గాలమును గడపుచుండిరి.

తత్ర లంకాపురే దూతముఖా ద్వాలివధం పునః,
శ్రుత్వా దశాననో భీత స్స్వయం శ్రీ రాఘవస్య తు,
తత్త్వం పరీక్షితుం తూర్ణం నిరగా త్కామరూపధృత్. 44½

అచ్చట లంకాపురమున రావణుడు గూఢచారులవలన వాలి సంహార వృత్తాంతమును విని భయపడి స్వయముగ రామతత్త్వమును బరీక్షింప దలచి కామరూపధారియై బయలుదేరెను

కామరూప ధర స్త్వేవం ఋశ్యమూకాంతికం పునః,
సమేత్య రాత్రిభాగే తు శ్రీరామనికటే చరన్,
శ్రీరామస్య కథాలాపా న్ఛ్రోతు మిచ్ఛ న్నిభృతస్థితః. 45-46

ఇట్లు కామరూపధారి యయిన రావణుడు క్రమముగ ఋశ్యమూక పర్వత ప్రాంతమునకు వచ్చి రాత్రి భాగమున శ్రీరాముని సమీపమున రహస్యముగ మారువేషముతో సంచరించుచు వారు చెప్పుకొను మాటలను వినఁ గోరికతో నిటు నటు దిరుగుచుండెను

శ్రీరామోఽప్యాత్మ నికటే చరంతం రావణం పునః,
జ్ఞాత్వా తన్మోహనాయైవం సీతాం సంస్మృత్య సత్వరమ్,
సౌమిత్రిం ప్రాహ తం వాక్య మిదం శోకాకులో యథా. 47½

వారి స్థానము హృదయాకాశ మనగా, అయోధ్యాపురమనియు, మనోయోగమనగా, విశ్వామిత్రసమాగమ మనియు మనోదుర్వృత్తి నాశన మనగా తాటకాసంహారమనియు, మనోవేగ ఖండనమన ధనుర్భంగమనియు పూర్వ సంస్కార నిగ్రహమన పరశురామ గర్వభంగ మనియు, దంభ నిగ్రహమన విరాదవధ యనియు, విశ్రాంతి స్థితియన పంచవటీ నివాసమనియు, కామక్రోధ లోభ జయమన ఖరదూషణ త్రిశిరుల జయ మనియు, ఆశాచ్ఛేదన మన శూర్పణఖా విరూపకరణ మనియు, మోహనిగ్రహ మన మాయా మృగవధ యనియు, శోకాపనోదమన కబంధవధ యనియు, వివేక లాభమన సుగ్రీవ సఖ్య మనియు, భక్తి లాభ మన హనుమత్సమాగమ మనియు, అజ్ఞాననాశమన వాలి సంహార మనియు, ఉత్సాహలాభమన విభీషణ మైత్రి యనియు, మదజయమన కుంభకర్ణ సంహారమనియు, మాత్సర్య నిర్మూలన మన ఇంద్రజిద్వధ యనియు, అహంకార నాశనమన రావణ సంహార మనియు చిచ్ఛక్తిలాభ మన సీతా సంయోగ మనియు, హృదయాకాశగమనమన అయోధ్యా గమన మనియు, ఆనంద లాభమన రాజ్య భోగ మనియు, మాయా వియోగమన సీతా త్యాగ మనియు, స్వరూపలాభమన నవతార సమాప్తియు, నివ్విధముగ దేహరామాయణ కద యిచ్చట ననుసందేయము

శ్రీరామచంద్రమూర్తియును తన సమీపములో మాయావేషముతో రావణుడు సంచరించుచున్నట్లు తెలిసికొని వానిని మోహింప జేయుటకై సీతను స్మరించి లక్ష్మణునితో నీ క్రింది విధముగఁ జెప్పదొడగెను.

ప్రమదాయా వియోగో మే లయకాల ఇవాఽనుజ!
వసత్యతో మమ ప్రాణోఽప్యభూ ద్భారావహో ధ్రువమ్.
ఇత్యుక్త్వా జానకీం పశ్చా త్సముద్దిశ్య రురోద సః,
హా జానకి! గతాకుత్ర కుత్ర తిష్ఠసి మే ప్రియే.
ఇతఃపరం క్షణమపి న జీవేయం త్వయా వినా. **49-50**

లక్ష్మణా! నాకు భార్యా వియోగము ప్రళయ కాలమువలె నున్నది. ఇందువలన నాకు ప్రాణము కూడ భారముగ నున్నది. నిశ్చయము- అని చెప్పి సీత నుద్దేశించి యీ క్రింది విధముగ విలపింప సాగెను. హా జానకీ! యెక్కడకుఁ బోతివి? హా ప్రేయసి! యెచ్చట నుంటివి? ఇటు పిమ్మట నిన్ను విడిచి యొక క్షణము కూడ నేను జీవించలేను.

ఇత్యుక్త్వా తన్నిశాయాం తు రుదంతం వీక్ష్య రాఘవమ్,
దశాననోఽపి తం వీరం నామన్యత న దైవతమ్.
కిం చైవం చింతయామాస స్వాత్మన్యేత ద్దశాననః,
రామోఽయం యది వీరస్స్యాత్ స్థిత్వా రహసి వాలినమ్.
బాణేన హతవా న్కిం ను తతో వీరోఽప్యయం న హి,
ఇతి మత్వా దశాస్యోఽపి గతవా న్స్వపురీం ప్రతి. **51-53**

ఇట్లు చెప్పుచు దుఃఖపడుచున్న యారాముని రావణుడు మారువేషముతో దూరమునుండి చూచుచుఁ దనమనమునం దిట్లు నిశ్చయించుకొనెను. ఇతడు వీరుడు కాడు, దేవుడు కాడు. వీరుడే యైనచో చెట్టుచాటున నుండి వాలిని బాణముతో నేలఁగొట్టును? అందుచే నితడు దేవుడు కాడు. సరియే కదా వీరుడు కూడ కానేరడని తలంచి భగవన్మాయా మోహితుడై యింక రాముడు భార్యావియోగముచే గృశించి పోవునని తలంచుకొనుచుఁ దనపురమున కేగెను.

తతశ్శర త్సమేతాఽభూ ద్రాజాన స్తాపసా స్తథా,
వైశ్యా భిక్షాటనపరా గేహా న్యుత్సృజ్య నిర్గతాః,
విదేశాన్యాంతి చాత్మీయ కార్య నిర్వాహతత్పరాః. **54½**

అటుపిమ్మట శరదృతువు కూడ ప్రాప్తమయ్యెను. తాపసులు, రాజులు, వైశ్యులు, యాచకులు మొదలగు వారలు తమ తమ గృహములను విడిచి స్వకార్యములను జక్క బెట్టుకొనుటకై విదేశములకుఁ బోసాగిరి.

నష్టే మోహే యథా చిత్తం నిర్మలం తు భవేత్తథా,
వర్ష ర్త్వపగమేఽభూచ్చ నిర్మలం తు నదీజలమ్,
తత్కాలం గమయామాస రాఘవః క్రమశో గిరౌ. 55-56

వర్షర్తువు గడిచి శరదృతువు వచ్చుటతోడనే, మోహము నశించగా చిత్తము నిర్మల మయినట్లు నదులలోని బురద పోయి జలము స్వచ్ఛమై యొప్పుచుండెను. క్రమముగ నా శరదృతు కాలమును గూడ రామచంద్రమూర్తి యా ప్రస్రవణగిరియందే కష్టముతో గడపుచుండెను.

ఆశ్చర్య రామాయణే కిష్కింధాకాండే దశమసర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున కిష్కింధా కాండమున పదియవసర్గము ముగిసెను.

★★★★★★

[1]శరత్కాలే వ్యతీతేఽపి సుగ్రీవోఽంతఃపురే స్థితః,
రామకార్యం తు విస్మృత్య కామభోగరత స్సదా. 1

శరత్కాలము గడచిపోవుచున్నప్పటికి సుగ్రీవు డంతఃపురమునందే యుండి రామ కార్యమును గూడ మరచి కామలోలుడై యుండెను.

రాజ్యభారం తు నిఖిలం యువరాజాంగదే పునః,
నిక్షిప్య తారయా సాకం పానలోలో గృహే స్థితః. 2

రాజ్యభారము నంతను యువరాజయిన యంగదుని యందే యుంచి తారతోఁ గూడ పానలోలుడై యంతఃపురమునందే యుండు చుండెను.

వానరప్రేషణం చాపి సీతాయాః పరిమార్గణే,
సమయాతిక్రమం చాపి విసస్మార రవే స్సుతః. 3

సుగ్రీవుడు వానరులను బంపించు విషయమును గాని, సీతను వెదకించుటకు తాను జేసిన ప్రతిజ్ఞ యుల్లంఘింపబడిన విషయమును గాని యెన్నడు దలంపనే తలంప డయ్యెను.

అవశ్య కార్యసత్త్వేఽపి సుగ్రీవో రామసన్నిధిమ్
గంతుం త్వరాం తు విస్మృత్య కామలోలో వసత్యహో,
ఇత్యాత్మని సమాలోచ్య హనూమా న్సూర్యనందనమ్
సమేత్య బోధయామాస స్వామికార్యవిదుత్తమః. 4-5

అవశ్యకార్య మున్నను సుగ్రీవుడు రాముని సన్నిధికి వెళ్ళుటకు మరచి కామలోలుడై యుండెనని హనుమంతుడు మనస్సులో నాలోచించుకొని సుగ్రీవుని సమీపించి స్వామికార్యపరుడు గాన నిటుల బోధించెను.

వానరాధిప! రామస్య కార్యం విస్మృత్య తారయా
సహితోఽంతఃపురే నిత్యం స్థితోఽసి త్వ మహో విభో. 6

---

1 సర్గాంతం కవికృతా ఏవ శ్లోకా ఇతి వేద్యం.

ఓ వానరరాజగు సుగ్రీవా! రామకార్యమును మరచి తారతోఁ గూడ నంతః పురమున నెప్పుడు నిట్లు నీ వుండుటచూడ నాశ్చర్యముగా నున్నది.

సమాహూయ ద్రుతం సర్వా న్వానరా న్పరిమార్గణే,
సీతాయాః ప్రేషయ త్వద్య భవా న్ధర్మవిదుత్తమ. 7

ఓ ధర్మజ్ఞుడా! ఇప్పుడైనను వానరుల నందరను రప్పించి సీతను వెదకించుటకై తొందరగఁ బంపించుము.

ఏవం మారుతినా సమ్య గ్బోధిత స్సూర్యనందనమ్
సమాహూయాంగదం ప్రాహ సర్వదేశస్థితా న్కపీన్.
సమానేతు మరం దూతా న్ప్రేషయాద్యైవ వేగినః. 8½

ఇట్లు హనుమంతుడు బోధించుట తోడనే సుగ్రీవుడు తెలివి తెచ్చుకొని వెంటనే యంగదునిఁ బిలిచి యన్ని దేశములలో నున్న వానరులను బిలుచుటకు వేగముగ వెళ్లు దూతలను బంపునటుల నాజ్ఞాపించెను.

ఇత్యుక్తః ప్రాహ తం వాక్య మంగద స్సూర్యనందనమ్
హనూమదన్యతః కార్య మేత చ్ఛీఘ్రం భవే న్న హి,
తస్మా దవశ్యే కార్యేఽస్మి న్నయ మేవ నియమ్యతామ్. 9-10

ఇట్లు సుగ్రీవు డాజ్ఞ యివ్వగా నంగదుడు సుగ్రీవునితో నిటుల విన్నవించెను. ఇప్పుడు నాకుఁ జెప్పిన యీ కార్యమును చక్కబెట్టుకొని వచ్చుటకు హనుమంతుడు దక్క నితరునకు శీఘ్రముగఁ జేయ శక్యము కాదు. కావున నవశ్య కర్తవ్యమైన వానరసమీకరణ రూపకార్యమునకై హనుమంతుని నీవు నియమించిన బాగుండును. (అని యంగదుడు సుగ్రీవునితోఁ జెప్పెను.)

తత స్సూర్యసుతః ప్రాహ మారుతిం సంస్తువ న్నిదమ్,
మహాజవో మహావీర స్త్వ మేవ కరణక్షమః,
నాన్యః కర్తు మలం సత్యం గత్వా కార్య మిదం కురు. 11½

పిమ్మట సుగ్రీవుడు హనుమంతుని బిలిచి స్తుతించుచు నిటులఁ బలికెను. ఓ వాయునందనా! నీవు మహావేగము గలవాడవును, మహావీరుడవును గాన వానరుల నందరను శీఘ్రముగ నాహ్వానింప నీ వొక్కడవే సమర్థుడవు కాని యీ కార్యము నితరుడు చేయ సమర్థు డెవ్వడును లేడు. కాన నీవే వెళ్లి యీ కార్యమును జక్క బెట్టుము.

*ప్రస్తుత్య బహుధా వీర మాంజనేయం ముహు స్తతః,
దినద్వయమితిం దత్వా ప్రేషయామాస తం విభుః 12½

ఇట్లు సుగ్రీవుడు హనుమంతుని మిక్కిలిగా ప్రస్తుతించి *వానరులను దీసికొని వచ్చుటకై రెండు దినములు గడువిచ్చి పంపెను.

స తు ప్రాచీం వినిర్గత్య గవాక్షాది కపీ న్ప్రతి,
సుగ్రీవాజ్ఞాం నివేద్యాథ రోహితం గత వా న్గిరిమ్.
దుర్ధర్షేణ సమం చాజ్ఞాం సుగ్రీవస్య న్యవేదయత్. 13-14

ఇటుల సుగ్రీవునిచే నాజ్ఞాపింపఁబడి హనుమంతుడు శరీరమును బెంచి వెంటనే తూర్పుదిక్కునకు బయలువెడలి గవాక్షుడు మొదలగు వానరయూథనాథులకు సుగ్రీవాజ్ఞను దెలిపి పిదప రోహితపర్వతమునకు నొక గంతులో నేగి యచ్చట నున్న దుర్ధర్షుడను వానర సేనానాయకునితో సుగ్రీవాజ్ఞను జెప్పెను.

కదళీవన మాసాద్య తత స్తు గజయూథపమ్,
సమాహూయ హనూమాం స్తు గతో వ్యాహారపర్వతమ్,
బలవీరకుమారాయ సుగ్రీవాజ్ఞాం న్యవేదయత్. 15½

అచ్చట నుండి హనుమంతుడు కదళీ వనమునకు నొక గంతు వేసి యచ్చట నున్న యూథనాథునిఁ బిలిచి యచట నుండి క్షణమాత్రములో వ్యాహార పర్వతమున కేగి యచ్చట బలవీర కుమారునకు సుగ్రీవాజ్ఞను వినిపింఁచెను.

దుంధుమారగిరిం గత్వా శ్రీఖండప్రముఖా న్కపీన్,
నివేద్య ప్రేషయిత్వా చ హనుమా నంజనం గతః.
కుముదాయ నివేద్యాఽజ్ఞాం గతో నీలగిరిం గతః,
నీలాయ చ నివేద్యాఽజ్ఞా మథోదీచీం వినిర్యయౌ. 16-17½

అచ్చట నుండి దుంధుమార పర్వతమున కేగి శ్రీ ఖండుడు మొదలగు వానర సేనా నాయకులకు సుగ్రీవాజ్ఞను వినిపించుటయే కాక వారిని ప్రయాణము

* ప్రస్తుత్యేతి హనుమత్స్తుతికరణం తు నిజబలపరిజ్ఞానా యేతి వేద్యం. నిజబల పరిజ్ఞానా బావకారణం మునిశాప ఇతి, పరకృతాత్మ స్తవశ్రవణో త్తర మాత్మబలపరిజ్ఞానం భవేదితి పూర్వముక్త మత్రాఽప్యనుసంధేయమ్

* ఇట్లు హనుమంతుని స్తోత్రము చేయుట యతనిబలము నాతడెఱుంగుట కని తెలియవలయును. హనుమంతుడు స్వబలము నెఱుఁగక పోవుట మునిశాపమువలన స్తుతిశ్రవణమువలన స్వబలము స్మరింపబడునను పూర్వోక్త మిచ్చట నను సందించుకొనవలయును

గూడ చేయించి, యచటనుండి యంజన పర్వతమున కొక గంతులో వెళ్ళి సుగ్రీవాజ్ఞను నచ్చట నున్న కుముదునకు వినిపించి, యచ్చట నుండి నీలగిరికి వెళ్ళి యచ్చట నున్ననీలునకు సుగ్రీవాజ్ఞను జెప్పి, యచ్చటనుండి యుత్తరదిక్కునకు బయలుదేరెను.

హనూమాం స్తు క్షణేనైవ గతో బదరికాశ్రమమ్,
తత్ర స్థితా న్సమాహూయ గతవా న్గంధమాదనమ్,
గజాయ వినివేద్యాఽజ్ఞాం సుషేణం తు సమాగతః.
సుగ్రీవాజ్ఞాం నివేద్యాఽథ మేరుపర్వత మాగతః.
సంబోధ్య వై కేసరిణం రుద్రాద్రిం ప్రాప్య తత్క్షణమ్,
బలాయ వినివేద్యాఽజ్ఞాం హిమవంతం సమాగతః.
వసంతేన సమం చోక్త్వా చేంద్ర కేళిం యయౌ ద్రుతమ్. 18-21

హనుమంతుడు క్షణములో బదరికాశ్రమమున కేగి యచ్చట నున్న వారలను బిలిచి, యచ్చటనుండి గంధమాదన పర్వతమున కేగి యచ్చటనున్న గజుడను వానర సేనానాయకునకు సుగ్రీవాజ్ఞను వినిపించి, తారకు తండ్రి యయిన సుషేణుని యొద్దకు వచ్చి యతనికి సుగ్రీవాజ్ఞను వినిపించి, యచ్చటనుండి మేరు పర్వతమున కేగి కేసరి యను వానరోత్తము నాహ్వానించి, యచ్చట నుండి కైలాసగిరి కేగి బలుడను వానరసేనాధిపతిని బిలిచి యచ్చట నుండి హిమవంతమునకు వచ్చి వసంతుడను వానరోత్తమునితోఁ జెప్పి, యచ్చటనుండి యింద్రకేళి పర్వతమునకు శీఘ్రముగ వెళ్లెను.

తత్రత్యం తు మహావీరం సమాహూయాథ మారుతిః,
కశ్యపాద్రిం గత స్తూర్ణం సమాహూయ చ మైందవమ్.
ధవళాద్రిం తతో గత్వా దుర్గంధాయ నివేద్య చ,
ఉదయాద్రిం గత శ్శీఘ్రం కుముదాయ ప్రబోధ్య చ.
వినిర్గమప్రయత్నం చ కారయిత్వా తతో గతః,
తత్తదన్యవనాద్రిస్థా న్సర్వా నాహూయ నిర్గతః.
తస్మిన్నేవ దినే సర్వం సమీకృత్యార్కజాంతికమ్
సమేత్య విభవే సర్వ ముక్త్వా తేనాభిపూజితః. 22-25

అచ్చట నున్న మహావీరు డను వానరసేనానాయకునిఁ బిలిచి, కశ్యపాద్రికి వెళ్లి యచ్చట నున్న మైందవునకు సుగ్రీవాజ్ఞను జెప్పి, హనుమంతు డచ్చట నుండి ధవళాద్రికి వెళ్ళి దుర్గంధుని నాహ్వానించి, యచ్చటనుండి యుదయాద్రికి

వెళ్లి కుముదునకుఁ జెప్పి తొందరగ బయలుదేరు ప్రయత్నము కూడ చేయించి, యచ్చటనుండి యచ్చటచ్చట నున్న పర్వతారణ్యముల యందలి వానరుల నందరి నాహ్వానించి, తా నే దినమున కిష్కింధ నుండి బయలుదేరెనో ఆ దినముననే సర్వవానర సేనల నిట్టు లాహ్వానము చేసి, తిరిగి కిష్కింధకు వచ్చి సుగ్రీవ మహారాజునకు తాను జేసిన పనినంతయు జెప్పి సుగ్రీవునిచేఁ బూజింపఁబడెను.

ఏతస్మి న్నంతరే తత్ర ద్రోహం మిత్రకృతం స్మరన్,
సౌమిత్రిం ప్రత్యువాచేదం వచనం రాఘవః పునః. 25

ఈ సమయములో నచ్చట ఋశ్యమూక పర్వత సమీపమునందున్న రామచంద్రమూర్తి తనతోఁ జెప్పిన ప్రకారము సుగ్రీవుడు తన సమీపమునకు రానందున మిత్రద్రోహ మతడు చేసినట్లు భావించి లక్ష్మణునితో నిటులఁ బలికెను.

సౌమిత్రే! పశ్య సుగ్రీవః కృతార్థోఽంతఃపురే స్థితః,
విహరం స్తారయా స్వేన వేత్తినో సమయం కృతమ్.
అత్యంతశోకతప్తే వా మయి నో కురుతే దయామ్,
తస్మాద్భవా న్గతశ్శీఘ్రం వదతా న్మద్వచ స్త్విదమ్. 26-27

ఓ లక్ష్మణా! చూడుము. సుగ్రీవుడు తన కార్యము సఫలము చేసికొని చక్కగ నంతఃపురములో తారతో విహరించుచుండి తాను జేసిన ప్రతిజ్ఞను గూడఁ దెలిసికొనలేకుండ నున్నాడు. మిక్కిలి శోకాకులుడనై యుంటిననియైన నాయందు కనికరము చూపుటలేదు. కాన నీవు శీఘ్రముగ వెళ్లి నేను చెప్పినటుల యీ క్రింది వాక్యములను జెప్పుము.

మాశక్రాత్మజమార్గ మాశ్రయ వృథాత్వం చాఽపి పూర్వం త్వయా
యశ్చాకారి మదంతి కేతు సమయ స్తస్మిన్భవాంస్తిష్ఠతాత్,
నో చే ద్యేన శరేణ శక్రతనయ స్సంప్రాపితోఽభూ త్షయం
సోఽయం త్వామధునా హనిష్యతి శరో మే తావకీనై స్సమమ్. 28

సుగ్రీవా! నీవు కూడ వ్యర్థముగ వాలి మార్గము నాశ్రయింపకుము. నీవు పూర్వము నా సమీపమున ఁజేసిన ప్రతిజ్ఞ మీదనే నిలచియుండుము. అట్లు నీవు చేయక పోయినచో, నే బాణముతో నేను వాలిని రూపుమాపితినో, ఆ బాణ మిప్పుడు నిన్ను నీ బంధుసహితముగ నాశనము చేయును సుమా (అనగా వాలి

నొక్కనినే నా బాణము చంపెను. కాని యిప్పుడు నిన్ను నీ సంబంధికుల నందరను గూడ నా బాణము హతము చేయునని చెప్పుమని భావము.)

ఇత్యుక్తః ప్రాహ సౌమిత్రి రపి క్రుద్ధో రఘూద్వహమ్
భ్రాత స్సదా త్వయా కార్య మనాలోచ్య కృతం భవేత్
గుణహీనాయ రాజ్యం తు న దేయం భవతా ధ్రువమ్,
న ధారయే ధ్రువ మహం కోపం వేగయుతం త్విమమ్
తస్మాద్గతోఽహ మద్యైవ హనిష్యా మ్యర్కనందనమ్. 29-30½

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పుటతోడనే లక్ష్మణుడు కూడ కోపావిష్టుడై రామునితో నిటులఁ బలికెను. అన్నా! నీ వెప్పుడును కార్య మాలోచింపకయే చేసివేసెదవు. గుణహీనునకు రాజ్యమును నీవు కట్టిపెట్టుటయే పొరపాటు పని. ఇంక నేను కోపము నాపుకొన లేను. అందువలన నే నిప్పుడే వెళ్లి యొక్క దెబ్బతో సుగ్రీవుని హతమార్చి వచ్చెద ననియెను.

తచ్ఛ్రుత్వా వచనం ప్రాహ సౌమిత్రిం రాఘవః పునః,
భవాదృశః కదా ప్యేవ మఘం కర్తుం యతేత నో. 31½

ఆ మాట విని రామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటులఁ బలికెను. నీ వంటి సజ్జనుడు ఎప్పుడు నిట్టి పాపమును జేయ సమకట్టగూడదు సుమా!

అస్మద్దాసం సుమార్గే తం ప్రవేశయితు కామినా,
తథా ప్రోక్తం మయా నూనం వాగ్భీతం కురు తం తతః. 32½

లక్ష్మణా! మనకు దాసానుదాసుడై యున్న సుగ్రీవుని మంచి మార్గమునఁ బ్రవేశపెట్ట గలందులకై నే నట్లు చెప్పితిని, కాన నీవు వెళ్ళి మాటలచే భయపెట్టుము.

ఇత్యుక్త శ్శాంతి మాపన్న స్తథేత్యుక్త్వాఽథ లక్ష్మణః
కిష్కింధా మాగత స్తూర్ణం సుగ్రీవభవనం యయౌ. 33½

ఇట్లు రామచంద్రమూర్తి లక్ష్మణునితోఁ జెప్పగా లక్ష్మణుడును శాంతపడి నీవు చెప్పినట్లే చేయుదునని చెప్పి కిష్కింధకు వచ్చి సుగ్రీవుని భవనమునకు వెళ్లుచుండెను.

త మాగతం నిశమ్యాఽథ హనూమాన్స్త్వరం గతః,
సుగ్రీవం ప్రణిపత్యాఽహ సౌమిత్రే! రాగతిం ప్రతి. 34½

హనుమంతుడు సుగ్రీవుని భవనమునకు లక్ష్మణుడు వచ్చుచున్నట్లు విని యతనికంటె ముందుగ సుగ్రీవుని సన్నిధికిఁ దాను వెళ్లి నమస్కరించి లక్ష్మణుని రాకను గూర్చి చెప్పుచు నిట్లనియెను.

అధునాఽంజలిబంధేన సౌమిత్రే స్సాంత్వనం వినా,
నాన్యోపాయోఽస్తి సుగ్రీవ క్రుద్ధోఽసా వాగతో యతః. 35½

సుగ్రీవా! యిప్పుడు నీవు వెళ్లి మహాకోపముతో వచ్చుచున్న లక్ష్మణుని శరణొంది యతనిని బతిమాలుటకంటె వేరుపాయము కనిపించుట లేదు. (అని చెప్పెను)

*త చ్ఛ్రుత్వాఽర్కసుత శ్చాఽపి తథేత్యుక్త్వాఽంగదం పునః
అగ్రే సంప్రేషయామాస లక్ష్మణక్రోధశాంతయే. 36½

*ఆ మాటవిని సుగ్రీవుడు అట్లనే చేయుదునని చెప్పి లక్ష్మణుని కోపము శాంతింప జేయ ముందుగ వాలి పుత్రుడయిన యంగదుని లక్ష్మణుని సన్నిధికిఁ బంపెను.

---

* ప్రథమ మంగదప్రేషణం ప్రాహుణికహ స్తేన సర్పమారణవ న్నభవతి. కిం తు లక్ష్మణ కోపశాంతయ ఏ వేతి వేద్యం. తథాహి " పురా శక్రసుతో రామం ప్రాణోత్క్రాంతావయాచత. రామచంద్ర మమ ప్రేమపరమాస్పద మంగదం, కృపా కటాక్షదృష్ట్యా త్వం సర్వధా రక్షతా దితి" తస్మా త్తం బాలకం పిత్రా విహీనం' త్వంగదం పునః, నిరీక్ష్య కృపయా పశ్యే ల్లక్ష్మణ స్త్విితి భావత. అగ్రే తం ప్రేషయామాస నాన్యభానవయాఽర్కజః" ఇత్యభియుక్తోక్తి రత్రానుసంధేయా.

* ముందుగ నంగదునిఁ బంపుట ప్రాహుణికహస్తముచే సర్పమును జంపించుట వంటిది యని తలపగూడదు. (అనగా మన ఇంటికి నెవ్వడైన యతిథి వచ్చినపుడు ఆ సమయమునకు మన యింటిలో పాము వచ్చినచో ఒక కఱ్ఱను ఆ యతిథిచేతి కిచ్చి యీ కఱ్ఱతో నొక దెబ్బ వేయుమని చెప్పుదుము. ఎందువల్లననగా చచ్చితే పాము చచ్చును, లేదా వాడే పోవును. మన కేమియు భయముండదను తలంపుతో నిట్లు చేయుట పరిపాటిగ నున్నది. అంగదునిఁ బంపినది కూడ నటువంటిదే యని తలంచవద్దు. లక్ష్మణుని కోపము శాంతించుటకే పంపెనని తెలియుచున్నది. (ఎట్లనగా!) పూర్వము వాలి తన ప్రాణావసాన సమయమున రామచంద్రమూర్తిని నివ్విధముగఁ బ్రార్థించియుండెను. రామచంద్రా! నాకుఁ బరమప్రేమాస్పదుడైన యంగదుని నీవు కృపాకటాక్ష వీక్షణముతో సర్వవిధముల రక్షింపుమని. అందువలన దండ్రి లేని యాపిల్లవానిని కృపాదృష్టితో లక్ష్మణుడు చూచు ననియెడి భావముతో ముందుగ నంగదుని బంపెను గాని వేరు భావముతో సుగ్రీవుడు పంపలేదను ప్రాచీనవచన మిచ్చుట ననుసంధేయము.

**తత స్తారాం సుఖాకారాం లక్ష్మణక్రోధశాంతయే,
ప్రేషయామాస సుగ్రీవః ప్రథమం గంతు మాధ్యభీః. 37½

పిమ్మట సుగ్రీవుడు భీతిచే తా నింకను వెళ్లక శుభాకారముతో నొప్పుచున్న ** తారను లక్ష్మణుని కోప శాంతికై పంపెను.

సో౽ంగదో౽పి గత శ్శీఘ్రం లక్ష్మణాభిముఖం తు తమ్,
ప్రణమ్య కుశలం పృష్ట్వా ప్రవిశాంతఃపురం త్వితి,
సంప్రార్థ్య తం సమానీయ సమేతో౽ంతఃపురాంతికమ్. 38-39

ఆ యంగదుడును శీఘ్రముగ లక్ష్మణున కెదురుగ వెళ్ళి నమస్కరించి కుశలమడిగి యంతఃపురమును బ్రవేశింపు మని ప్రార్థించి యా సౌమిత్రిని వెంట పెట్టుకొని యంతఃపురమును సమీపించెను.

తదా తారాప్యభిముఖం గతా నత్వా చ లక్ష్మణమ్,
పావేశ్యాంతఃపురే పశ్చా దుపవేశ్యా౽సనే శుభే,
ప్రాహైవం వినయోపేతా లక్ష్మణం సాంజలి ర్వచః. 40½

ఆ సమయమున తార కూడ లక్ష్మణునకు నభిముఖముగా వెళ్ళి నమస్కరించి లక్ష్మణుని నంతఃపురమునఁ బ్రవేశ పెట్టి శుభాసనమునఁ గూర్చుండ బెట్టి వినయవిధేయతలతోఁ జేతులు జోడించి లక్ష్మణునితో నిటులఁ బలికెను.

** తత స్తారా మితి ఆత్మనో౽ప్యగ్రే తారాప్రేషణ స్యాశయ స్త్వేవ మవగంతవ్యః. నవ్యభర్తృవిహీన స్త్రీ దర్శనేన ప్రతిమానవస్యాపి కృపా సంజాతా భవేదితి, తద్భర్తు స్స్వభ్రాత్రైవ సంహృతత్వేన తస్యాం కోపో న సంభవే దితి. కించ సుందర స్త్రీ దర్శనేన ప్రతిమానవస్యాపి కోపశాంతే ర్దృశ్య మానతయా లోకోత్తరసుందర్యా స్తారాయా దర్శనేన వా తదాలాపై ర్వా తస్యావశ్యం క్రోధోపశాంతి ర్భవే దితి చ మత్వా ఆత్మనో౽పి ప్రథమం తత్ప్రేషణ మితి వేద్యమ్.

** తారను లక్ష్మణుని కోప శాంతికై పంపెను.

తనకంటె ముందు సుగ్రీవుడు తారను బంపించుటలోని యభిప్రాయ మేమనగా, క్రొత్త వితంతువును (భర్త పోయిన స్త్రీని) జూచుట తోడనే ప్రతిమానవునకు దయారసము గలుగుననియు, ఇదియునుం గాక యామె భర్తను దనయన్న గారే చంపినందున నామెయందుఁ గోప ముండదనియు, మఱియు తార సర్వాంగసుందరి యగుటచే, లోకములో నెంతకోపముతో నున్న వాని కైనను సుందరియైన స్త్రీ కన్పడుటతోడనే కోపము శాంతించును గాన లోకోత్తర సౌందర్యము గల తారను జూచుటచేత, నామె మృదుమధుర సంభాషణముల చేతను దప్పక లక్ష్మణునకు కోపము శాంతించునని తలంచి తనకంటె ముందుగ సుగ్రీవుడు తారను బంపెనని తెలియదగును.

న శోఽయం తు సుగ్రీవో నాకృతజ్ఞో భవ త్యయమ్,
భవతా ముపకారం చ న విసస్మార సూర్యజః,
కిం తు నో వేత్త్యయం కాలం గతం * కౌశికవద్విభో. 41-42

లక్ష్మణా! యీ సుగ్రీవుడు దుర్మార్గుడు కాని చేసిన మేలును మరచువాడు కాని కాడు. ఇంతియే కాక, మీరు చేసిన యుపకారమును గూడ మరచి యుండలేదు. ఇక నేమనగా * విశ్వామిత్రుని వలె నితడు కూడ గతించిన కాలమును దెలిసికొనలేక పోయెను.

ఏతస్మి న్నంతరే సూర్యసుతో మారుతినా సహ,
శనై స్సౌమిత్రినికటం ప్రాప తం ప్రణనామ సః. 43

ఈ సమయములో సుగ్రీవుడు కూడ హనుమంతుని వెంటనిడుకొని మెల్లగ లక్ష్మణుని సమీపమునకు వచ్చి నమస్కరించెను.

తదా సౌమిత్రి రప్యేవం ప్రాహ సూర్యసుతం పునః,
భ్రాత్రా మే కథితం వాక్యం శ్రుణు సుగ్రీవ! సత్వరమ్.
సుగ్రీవ! సమయే తిష్ఠ మా భ్రాతృపథ మన్వగాః,
యేన బాణేన నిహతో పురా వాలీ మయాఽర్కజ!
స ఏవాద్య సమూలం త్వాం నాశయిష్యతి జాగృహి. 44-45½

అప్పుడు లక్ష్మణుడు సుగ్రీవునితో నిటులఁ బలికెను. సుగ్రీవా! మా యన్నగారైన రామచంద్రమూర్తి నీకుఁ జెప్పవలసినదిగాఁ జెప్పిన మాటలను జెప్పెద వినుము. సుగ్రీవా! నీవు చేసిన ప్రతిన మీదనే నిలబడియుండుము. మీ యన్నయయిన వాలి మార్గము ననుసరింపకుము. ఏ బాణముచే నేను వాలిని సంహరించితినో ఆ బాణమే నిన్నిపుడు సమూలముగా నాశనము చేయును. జాగ్రత్తగ నుండుము. (అని చెప్పెను)

---

* పురా కౌశిక స్తు మేనకయా భోగా న్భుంజ న్గతకాల మననుస్మర న్దశసహస్ర వర్షానంతర మవగత్య చాఽత్మానం విగర్హ్య చ పున స్తప స్తప్త ముద్యత ఇతి పౌరాణిక కథాఽత్రానుసంధేయా.

* విశ్వామిత్రునివలె - విశ్వామిత్రుడు మేనక యను నప్సర స్త్రీ తో భోగముల ననుభవించుచు నెంత కాలము గతించిన కాలమును గుర్తెరుంగక పదివేల సంవత్సరముల పర్యంతము మేనకతో బోగముల ననుభవించిన పిదపఁ బశ్చాత్తాప పడి తన్ను నిందించుకొని తిరిగి తపస్సు చేసికొనుట కుద్యమించెను అను కథ యిచ్చట ననుసంధేయము.

ఇతి తత్కథితం శ్రుత్వా సుగ్రీవః ప్రాహ సాంజలిః,
న మయా విస్మృతం కార్యం రాఘవస్య విభో ధ్రువమ్.
సమాహూతా శ్చ సర్వేఽపి వానరా హనుమన్ముఖాత్,
అస్మిన్దినేఽథవా సర్వే పరేద్యవితు వా విభో.
వానరా స్తు సమేష్యంతి మదంతిక మిదం ధ్రువమ్,
తదాగమక్షణే సర్వా న్ప్రేషయిష్యామి తా న్నృపః,
భూమిజాన్వేషణార్థాయ ప్రసీద మయి లక్ష్మణ,
ఇతి తం ప్రార్థయామాస సౌమిత్రిం సూర్యనందనః. 46-49½

ఇవ్విధముగ లక్ష్మణుడు చెప్పగా సుగ్రీవుడు విని చేతులొగ్గి లక్ష్మణునితో నిటులఁ బలికెను. మిత్రమా! నేను రామచంద్ర ప్రభువు యొక్క కార్యమును మరచియుండలేదు. నేను నా ప్రయత్నములోనే యుంటిని. హనుమంతుని ద్వారా సమస్త వానరులకు నాహ్వాన మంపితిని. నేడో రేపో యందరు నా సమీపమునకు రాగలరు. వారలు వచ్చుట తోడనే సీతను వెదకుటకై పంపెదను. నన్నునుగ్రహింపుమని సుగ్రీవుడు పై విధముగ లక్ష్మణునిఁ బ్రార్థించెను.

పశ్చా చ్ఛాంతమనా దివాకరసుతం ప్రత్యాహ తం లక్ష్మణ!
స్సుగ్రీవాద్య మయా యదు క్తమనఘే! వాక్యం త్వయి క్రోధతః,
య చ్చోక్తం పరుషం వచో మమ సఖే భ్రాత్రా శుచా వా క్రుధా
త త్త త్సౌమ్యమనాః క్షమస్వ నితరాం త్వం త్వావయో ర్భాషితమ్. 50½

పిమ్మట లక్ష్మణుడు శాంతించి సుగ్రీవునితో నిటుల బలికెను. సుగ్రీవా! నిర్దోషివైన నీ విషయమై నేనును మా యన్న యగు రామచంద్రమూర్తియును, కోపము చేతనో, దుఃఖము చేతనో మాట్లాడిన పరుష వాక్యములను నీవు క్షమింపవలయును.

తతో హనుమతాఽప్యేవ ముక్తం రామానుజం ప్రతి,
మహేంద్రహిమవద్వింధ్య కైలాసాది నగేషు చ.
వనేష్వన్యేషు యే సంతి వానరా బలశాలినః,
సమాహూతా మయా సర్వే సమేష్యంతి చ తే ద్రుతమ్. 51-52½

పిమ్మట హనుమంతుడుకూడ లక్ష్మణునితో నివ్విధముగ జెప్పెను. లక్ష్మణా! మహేంద్ర హిమవద్వింధ్య కైలాసాది పర్వతముల యందును, నితరపర్వతారణ్య ప్రదేశముల యందును నివసించియున్న వానరుల నందరిని నేను బిలిచి వచ్చితిని. వెంటనే వారలందరును రాగలరు. ఇది నిశ్చయము.

ఇత్యుక్తో హర్ష మాపన్న స్తథాఽ స్త్వితి జగాద సః,
రామం ప్రతి వయం సర్వే గచ్ఛేమాద్యైవ సత్వరమ్.
వినిర్గచ్ఛతు సుగ్రీవ! భవాం శ్చేతి రవే స్సుతమ్,
ప్రేరయామాస సౌమిత్రి స్తతో మారుతినా సమమ్. 53-54½

ఇట్లు హనుమంతుడు కూడ చెప్పుటతోడనే లక్ష్మణుడు మిక్కిలి సంతోషించి యట్లనే కానిమ్మని చెప్పి యింక నాలస్యమేల? వెంటనే మన మందరము రామచంద్రమూర్తి యొద్దకు వెళ్ళుదము గాక యని చెప్పి, సుగ్రీవా! నీవు కూడ హనుమంతునితో బయలుదేరుమని సుగ్రీవునిఁ బ్రేరేపించెను.

తత స్సౌవర్ణ శిబికాం సుగ్రీవస్యాఽజ్ఞయా పునః,
సమానిన్యుశ్చ కపయ స్తా మారుహ్య రవే స్సుతః.
సమారోప్య చ సౌమిత్రిం మంత్రిపౌరవృతో ద్రుతమ్,
రాఘవాంతిక మాగత్య ప్రణమ్యాఽహ రఘూద్వహమ్. 55-56½

పిమ్మట వానరులు సుగ్రీవాజ్ఞ ప్రకారము బంగరు పాలకి నొక దానినిఁ దీసికొని రాగా లక్ష్మణుని నందున గూర్చుండ బెట్టి తాను గూడ గూర్చొని మంత్రి పరివార పరివృతుడై శ్రీరాముని సమీపమునకు వచ్చి నమస్కరించి సుగ్రీవు డిటులఁ బలికెను.

శ్రీరామ! త్వదనుగ్రహా త్పద మిదం ప్రాప్తం మయా ప్రాభవమ్
తస్మా ద్రాజ్య మిదం వయం చ భవతోఽధీనా న చ ద్వాపరః,
నో మే త్వత్కృతవిస్మృతి శ్శృణుమయా యద్యత్కృతం వచ్మ్యహం
గోలాంగూలమహర్క్ష వానరగణా స్సర్వే సమాహ్వానితాః. 57½

రామచంద్రా! నా కీ వానరరాజ్యాధిపత్యము నీ యనుగ్రహము వలన సంప్రాప్తమైనదే. కాన ఈ రాజ్యము, మే మందరము గూడ నీ యధీనులము. సందియము లేదు. రామచంద్రా! నీ మేలును నేను మఱువ లేదు. నే నింతవరకు జేసిన పనినిఁ జెప్పెదను వినుము. వానరులు గోలాంగూలములు (కొండముచ్చులు), ఎలుగుబంట్లు మొదలగున వన్నియు నాహ్వానింపబడినవి.

సర్వే కోటిశతాధికాశ్చ బలిన శ్చాస్మి న్దినే తేఽంతికం
ప్రాప్స్యంతి ధ్రువ మాశు కార్యసరణిం త్వాలోచ్య చాఽజ్ఞాపయ,
ఆజ్ఞా చే ద్భవతో తదా ద్రుతతరం గత్వా దశాస్యం పున
ర్ధత్వా తం వినిహత్య భూమితనయామానీయ దద్యుశ్చ తే. 58½

ఓ రామచంద్రా! అనేకకోట్ల వానరవీరులు ఈ దినముననే నీ సమీపమునకు వచ్చెదరు. కర్తవ్యము నాలోచించి వారల నాజ్ఞాపింపుము. నీ యాజ్ఞ యయిన వెంటనే వానరవీరు లందరు వెళ్లి రావణునిఁ బట్టి చంపి సీతను దెచ్చి నీకు సమర్పించెదరు.

త న్నిశమ్య వచః ప్రాహ సుగ్రీవం రఘునందనః,
భవాదృశాం తు సహజా పరోపకృతి రేవ హి.
యథా ఫలంతి వృక్షా స్తు యథా నద్య స్ప్రవంతి చ,
పరేషా ముపకారాయ యతంతే హి మహాశయాః.
ఏవం తయో ర్వ్యాహరతో స్తస్మి న్నవసరే పునః,
మహా న్కోలాహలో దూరే శ్రుతోఽభూ త్తత్ర సంస్థితైః.
తతో రజోఽభితో దృష్టం దిక్షు సర్వాసు తైః పునః. 59-62

ఆ మాట విని రామచంద్రమూర్తి సుగ్రీవునితో నిటులఁ బలికెను. సుగ్రీవా! నీవంటివారలకు బరోపకృతి యనునది స్వభావ సిద్ధమైనది. లోకములో వృక్షములు ఫలించినను, నదులు ప్రవించినను పరోపకారమునకే కాని స్వోపకారమునకు గానటుల మహాశయుల యత్నములుగూడ పరోపకార మూలకములే యై యుండును. ఇట్లు రామ సుగ్రీవులు సంభాషించుచుండగనే దూరములో గొప్ప కోలాహలము విన్పడెను. ఇదియునుంగాక దిక్కు లన్నియును ధూళిచే వ్యాప్తమై యుండెను.

తదుత్తరక్షణే సర్వే వానరాః కోటిశో ద్రుతమ్,
కోలాహలం ప్రకుర్వంత స్సుగ్రీవాంతిక మాయయుః. 63

ఏమిటిది యని యాలోచించుచుండగనే కోట్లకొలది వానరవీరులు కోలాహలము చేయుచు నలుదిక్కులనుండి సుగ్రీవుని సమీపమునకు వచ్చిరి.

నలో నీలో దధిముఖో జాంబవాంశ్చ దరీముఖః,
శరభః కుముదో రంహో వీరో శతవలి స్తథా.
తారోఽంజనో సుషేణ శ్చ కేసరీ దుర్ముఖ స్తథా,
ఏవమాద్యా మహావీరాః ప్రత్యేకం బహుకోటిభిః.
వానరై స్సహితా స్సర్వే నానోపాయన పాణయః,
ఔషధాని చ దివ్యాని మధుకుంభా న్ఫలాని చ.
సమానీయాఽగతా స్సూర్యసుతస్యాంతిక మాయయుః. 64-66½

నలుడు, నీలుడు, దధిముఖుడు, జాంబవంతుడు, దరీముఖుడు, శంభుడు, కుముదుడు, రంహుడు, వీరుడు, శతవలి, తారుడు, అంజనుడు, సుషేణుడు, కేసరి, దుర్ముఖుడు మొదలగు మహావీరులయిన వానర సేనానాయకులు ప్రత్యేకముగ ననేక కోట్ల వానర సైన్యములతో గూడి యనేక విధములైన కానుకలను దీసికొని యనేకములైన దివ్యమూలికలను మధుకుంభములను (తేనెదుత్తలను) ఫలములను దీసికొని సుగ్రీవుని సమీపించిరి.

తతోఽర్కతనయః ప్రాహ రాఘవం వినయాన్వితః,
సర్వవానరసైన్యాని సమేతాన్యర్బుదాధికమ్.
సర్వేఽప్యమీ త్వదాయత్తాః కార్య మాజ్ఞాపయ ప్రభో,
ఇత్యుక్తః ప్రాహ రామోఽపి సుగ్రీవం తుష్టమానసః.
దశాననినివాసం చ వైదేహ్యా శ్చ పరిస్థితిమ్,
జ్ఞాత్వాఽఽగంతుం భవా నేవ సమాజ్ఞాపయ వానరాన్. 67-69½

సుగ్రీవుడు పిదప వినయపూర్వకముగ రామచంద్ర ప్రభువుతో నిటులఁ బలికెను. సమస్తవానర సైన్యములు అర్బుదముల కొలది వచ్చి యున్నవి. వీరలందరు నీ యధీనులు. కర్తవ్యము నాజ్ఞాపింపుము అని చెప్పుటతోడనే రామచంద్రమూర్తి సంతోష మొంది సుగ్రీవునితో నిటులఁ బలికెను. మిత్రమా! రావణుని నివాసమును సీత యొక్క పరిస్థితిని విచారించి వచ్చునటుల నీవే వానరుల కాజ్ఞాపింపుము. (అనగా సీత జీవించియున్నదో లేదో తెలిసికొనిన పిదప కర్తవ్య మాలోచించుదము. ముందాసంగతిని దెలిసికొని వచ్చున ట్లాజ్ఞాపింపు మని భావము.)

ఆశ్చర్యరామాయణే కిష్కింధాకాండే ఏకాదశస్సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున కిష్కింధా కాండమున పదునొకండవ సర్గము సమాప్తము.

★★★★★★

పశ్చా త్సూర్యసుతో రఘూద్వహవిభో రాజ్ఞావశా త్ప్రాగ్దిశో
నానాకోటిచమూయుతం తు వినతం ప్రఖ్యాతయూథాధిపమ్,
సంబోధ్యాఽఽచరణీయకార్య మపరా న్కాంశ్చి త్కపీశా నపి
ప్రఖ్యాతాం శ్చ విధాయ తత్సహచరా న్సంప్రేషయామాస సః. 1

పిమ్మట సుగ్రీవుడు శ్రీరాముని యానతిచే వినతుడను వానర సేనా నాయకుని బిలిచి కర్తవ్యమును బోధించి మఱి కొందరినిఁ గపివరులను గూడ సాయమిచ్చి యనేక కోట్ల సైన్యముతో గూడ నతనిని సీతాన్వేషణమునకై తూర్పు దిశకుఁ బంపెను.

తత స్సందిశ్య సుగ్రీవ స్సుషేణం పశ్చిమాం దిశమ్,
వీరానన్యా న్కపివరాన్ బహుకోటి చమూయుతాన్.
ప్రాహైవం తా న్సముద్దిశ్య గంతవ్యస్థల నిర్ణయమ్.
అస్తాద్ర్యంతం భూమిసుతా మార్గణీయా ప్రయత్నతః.
ఏతావ దేవ యుష్మాభిర్గంతుం శక్యం కపీశ్వరాః,
అభాస్కర మమర్యాదం న జానీమ స్తతః పరమ్. 2-3-4

పిమ్మట సుగ్రీవుడు సుషేణుని సేనానాయకునిగాఁ జేసి వానరోత్తములఁ గొందరను వానికి సహాయులనుగా నేర్పఱచి యనేక కోట్ల సైన్యముతో వారిని పడమర దిక్కుకుఁ బంపుచు వెళ్లదగిన స్థలములను బోధింప నిటుల బలికెను. ఓ వానరపుంగవులారా! మీరలు సూర్యడస్తమించెడి యస్తాద్రివరకుఁ బ్రయత్న పూర్వకముగ సీతను వెదకవలయును. ఇంతవరకే వెళ్ల శక్యమగును. ఈ యస్తాద్రికి బైన సూర్యసంచారము లేనందున మనకుఁ దెలియ శక్యము గాదు.

ఇత్యుక్త్వాఽఽదిశ్య తా న్పశ్చా ద్వీరం శతవలిం పునః,
సమాహూయాబ్రవీ దేవం సుగ్రీవ స్తదనంతరమ్.
భవాదృశైః కపివరై ర్భవా న్కోటిచమూయుతః,
వృతః ప్రయత్నతో గత్వా భూమిజాం పరిమార్గతాత్.
కాంభోజా న్మారసేనాం శ్చ కురూ నారట్టకా నపి,

**దరదా న్మద్రకాం శ్చాపి కైలాసం చాలకామపి.
ఉత్తరాః కురవ శ్చాపి మార్గణీయాః ప్రయత్నతః,
న కథం చ న గంతవ్యం కురూణా ముత్తరేణ వః. 5-8

ఇటుల వారికిఁ జెప్పి యాజ్ఞాపించి సుగ్రీవుడు పిమ్మట శతవలి యను వానర సేనాధిపతిని, వానర వీరులను, మఱి కొందరిని ననంత కోటి వానరసైన్యములతో నుత్తరదిశకుఁ బంపుచు వారలతో నిటులఁ జెప్పెను. మీరలు ప్రయత్నపూర్వకముగ వెళ్లి సీతను వెదకవలయును. కాంభోజ దేశమున, శూరసేన దేశమున, కురుదేశమున, ఆరట్టక దేశమున, *దరద దేశమున, మద్ర దేశమున, కైలాసమున, ఉత్తర కురు దేశమునఁ బ్రయత్నించి వెదకవలయును. ఉత్తరకురు దేశమునకు బైన మీకుఁ బోవ శక్యము కాదు.

ప్రాక్పశ్చిమోత్తరదిశా మేవం సంప్రేష్య వానరాన్,
యామ్యాం దిశం జాంబవంత మంగదం వాయునందనమ్.
నళం నీలం చ శరభం మైంద మేవం విధా న్కపీన్,
సమాహూయాఽబ్రవీ త్సూర్యసుత స్త్వేవం తు తాన్నృపః. 9-10

ఇవ్విధముగ సుగ్రీవుడు వానరులను తూర్పు దిక్కునకుఁ బడమర దిశకును, ఉత్తర దిశకును బంపి దక్షిణదిక్కునకు జాంబవంతుని, హనుమంతుని, నళుని, నీలుని, శరభుని, మైందుని - అను మొదలగు వానర వీరులను బంపఁదలంచి వారినిఁ బిలిచి వారితో నివ్విధమ్ముగఁ జెప్పెను.

చోళా న్పాండ్యా న్కేరళాంశ్చ కావేరీం చ మహానదీమ్,
తామ్రపర్ణీం తథాఽన్యాంశ్చ పర్వతాంశ్చ వనాని చ.
విచిన్వంతో భూమిసుతాం క్రమా ద్ద్రక్ష్యంతి వారిధిమ్,
తద్వారిధేః పరే పారే శతయోజన మాయతః.
ద్వీపోఽస్తి మానుషైరంతు మశక్యోఽయం భవేద్ధ్రువమ్,
సోఽయ మేవ భవే ద్ద్వీపో రావణస్య దురాత్మనః.
మార్గణీయా ప్రయత్నేన తత్ర భూమిసుతా పునః. 11-12-13½

** దరదానితి - దరదోనామ పాదరసోత్పత్తి దేశః

* దరద దేశము - పాదరసము పుట్టునట్టి దేశమని తెలియదగును.

ఓ వానరవీరులారా! మీరలు చోళ, పాండ్య, కేరళ దేశముల యందునను, కావేరీ తామ్రపర్ణీనదుల ప్రాంతముననను, నింక నా దిశ యందలి యితర పర్వతారణ్య ప్రదేశముల యందును గూడ సీతను వెదుకుచుఁ బోవఁబోవ దక్షిణ సముద్రము మీకుఁ గన్పడును. ఆ సముద్రమున కవతలియొడ్డున నూరామడ పొడవు గల యొక ద్వీపమున్నది. ఆ ద్వీపమే దుర్మార్గు డగు రావణునిది. అచ్చట సీతను జాగ్రత్తగ వెదకవలయును.

తతో భోగవతీ గమ్యా రవిసోమాగ్ని భూమయః.
తతః పరం పితృలోకో న గంతుం శక్యతే చ వః,
తతః పరం యామ్యపురీ సర్వదా తమసావృతా.
ఏతావదేవ భవతాం గతి ర్వానరపుంగవాః,
మాసా దర్వా జ్నివర్తధ్వం నో చే ద్వధ్యా భవిష్యథ. **14-16**

అక్కడనుండి భోగవతీ పురమున కేగవలయును. అచ్చటనుండి సూర్యచంద్రాగ్నుల స్థానముల కేగి వెదకవలయును. పిమ్మట పితృలోక ముండును. అది మీకుఁ బోవ నశక్యము. అటు పిమ్మట యమలోకము. అది చీకట్లతో నావృతమై యుండును. ఇంత పర్యంతమే మీకుఁ బోవ శక్యము. మీరలందరు నొక మాసము లోపలనే తిరిగి రావలయును. నేను జెప్పిన ప్రకారము నడవనిచో మీకుఁ బ్రాణదండనము విధింపబడును.

అబ్రవీచ్చ విశేషేణ తతో మారుతి మర్కజః,
మారుతే నాంబరే నూనం న భూమ్యాం నామరాలయే.
న జలే వా గతిం వీర తవ ప్రతిహతా మహమ్,
పశ్యామి లాఘవం చాపి తవ వాయుసమం ధ్రువమ్,
గత్వా రాఘవకార్యం తు సఫలం కురుతా ద్భవాన్. **17-18½**

ఇట్లు వార లందరితో సుగ్రీవుడు చెప్పి హనుమంతునిఁ బిలిచి యిటులఁ జెప్పెను. ఓ వాయునందనా! భూమ్యంతరిక్షముల యందు గాని, స్వర్గమునఁ గాని, నీటిలోఁ గాని, నీ గమనమునకుఁ బ్రతిహతము లేదు. వేగములోను, లాఘవములోను గూడ నీవు నీ తండ్రితో సమానుడవు. ఇది నిశ్చయము. నీవు వెళ్ళి రామ కార్యమును సఫలము చేసికొని రమ్ము.

ఏవం సంబోధితా స్సర్వే తేన రాజ్ఞాఽథ వానరాః,
స్వాం స్వాం ప్రతస్థిరే తూర్ణం దిశం సంతుష్ట మానసాః. 19½

ఈ ప్రకారము సుగ్రీవునిచే బోధింపబడి యా వానరు లందరు సంతుష్టాంతరంగులై తమ తమ దిక్కులకుఁ బయనమైరి.

సర్వేషాం పృష్ఠత స్సోఽయం సమాగత్యాంజనీసుతః,
రామపాదౌ నమస్కృత్య సంస్థితో దేవసన్నిధౌ. 20½

హనుమంతుడు మాత్రము వారి యందరి వెనుక రాముని సమీపించి నమస్కరించి శ్రీ రాముని సన్నిధిని నిలువబడి యుండెను.

*స్వకార్యకరణే శక్తం విదిత్వా రాఘవశ్చ తమ్,
స్వనామాక్షరసంయుక్తాం ముద్రికాం తత్కరే దదౌరి.
తతః ప్రోవాచ తం రామో మారుతిం తుష్టమానసః,
మన్నామాక్షరయు క్తేయం సీతాయై దీయతాం రహః.
చిత్రకూటే సంప్రవృత్తం కాకవృత్తం హనూమతే,
సంబోధ్య రాఘవ స్తస్యై సంబోధ్యేయం కథా త్వయా,
సత్యువాచ తతః ప్రాహ హనూమా న్రాఘవం పునః. 21-24

రామచంద్రమూర్తి తన కార్యమును సాధింప నొక హనుమంతుడే సమర్థుడని నిశ్చయించి తన నామాక్షరములతో నొప్పుచున్న తన *యంగుళీయకమును (ఉంగరమును) హనుమంతుని చేతిలో నుంచెను పిమ్మట సంతోషముతో రామచంద్రమూర్తి హనుమంతునితో నిటులఁ బలికెను. ఓ వాయునందనా! నేను నీ కిచ్చిన యీ ముద్రికను సీతకు రహస్యముగ నానవాలుగ నిమ్ము. ఇదియునుం గాక, రామచంద్రమూర్తి చిత్రకూట పర్వతమునందు దానును సీతయు నున్నప్పుడు జరిగిన కాకాసుర వృత్తాంతమును హనుమంతునకుఁ జెప్పి యా వృత్తాంతమును సీతకు గుర్తుగాఁ జెప్పు మని చెప్ప హనుమంతుడు రామునితో నిటులఁ బలికెను.

---

*ముద్రికామితి :-

"సర్వాభరణజాలం తు త్యక్త్వాఽఽరణ్య ముపేయుషః
నారచీరధృత శ్చాస్య ముద్రికా కథ మాగతా,
ఇతి ప్రశ్నే సమాయాతే సమాధేయ మిదం బుధైః,
భార్యాయాం ప్రేమసంసూచి హ్యంగుళీయక ముత్తమమ్.

అష్టాంగుళమయః కాయః పుచ్ఛో మే ద్వాదశాంగుళః,
బాహూ మే పశ్య భోనాథ! త రేయం జలధిం కథమ్. 25

రామచంద్రా! ఇంతగా మీరు నాకుఁ జెప్పుచుంటిరి కాని నా శరీరము ఎనిమిది యంగుళముల ప్రమాణము గలది. తోక పండ్రెండంగుళములు. బాహువులను జూడు. ఎంత చిన్నవో. ఇంత యల్ప జంతు వగు నేను సముద్రము నెట్లు దాటగలనని తలంచితి వని యనెను.

ఇత్యుక్తో రామచంద్రోఽథ మారుతేశ్శిరసి ప్రభుః,
నిజహస్తం వినిక్షిప్య నిజరామమనుం పునః.
తస్మై తూపదిదేశాఽథ సోఽపి జ్ఞాతాత్మవిక్రమః,
తన్మూలా ద్రాఘవం ప్రాహ మారుతిః ప్రాంజలి స్తదా. 26-27

ఇట్లు హనుమంతుడు చెప్పుటతోడనే రామచంద్రమూర్తి హనుమంతుని శిరమునందుఁ దన హస్తము నుంచి రామ మంత్రము నుపదేశించెను. ఆ రామనామ మంత్ర ప్రభావముచేఁ దన పరాక్రమమును దాను తెలిసికొని చేతులు జోడించి హనుమంతుడు శ్రీరామునితో తన ప్రభావము నిట్లు చెప్పదొడగెను.

బిభర్తి తత్పతి ర్నారీ యథా సూత్రం తు మంగళమ్,
కించ వైవాహికే కాలే జనకేన త్వదీయత.
తస్మా ద్రామకరా త్తాం తు కైకైయీ త్యాజయే త్కథమ్,
అథవా మైథిలీహస్తా దుద్ధృత్య స్వీయముద్రికాం.
వనవాసే రామకరే ధ్రువం నిక్షి ప్తవ త్యభూత్,
ఏతావత్కారణా న్యస్యా స్సంతి తస్య శయే స్థితేః"
ఇత్యభియుక్తోక్తి రత్రాఽనుసంధేయా.

*అంగుళీయకము - ఇచ్చట నొక యాశంక కలుగును. (ఏమనగా) సర్వాభరణములను విడిచి నారచీరలతో నరణ్యమున కేతెంచిన శ్రీ రామచంద్రున కీ ముద్రిక యెట్లువచ్చెను? అనియెడి ప్రశ్నకు సమాధాన మీ క్రింది విధముగఁ దెలిసికొనదగును. భార్య భర్త ప్రేమసూచక మయిన మంగళ సూత్రమును ధరించునట్లు భర్తయును, భార్య ప్రేమసూచకముగ ముద్రికను (ఉంగరమును) చేతి యందు ధరించుట క్షత్రియధర్మము. కాన నందుచే ముద్రికను మాత్రము కైక యిమ్మని యడుగక పోవచ్చును. ఇదియునుగాక వివాహ కాలమున జనక మహారాజు రామున కిచ్చియుండ వచ్చును. ఆ ముద్రికను కైక తీసి యిమ్మని కోరుట యసంభవము. ఇదియును గాక సీత తన చేతి యందున్న ముద్రికను దీసి రాముని వ్రేలికి వనవాస కాలములో బెట్టియుండ వచ్చును. కాన రాముని చేతి వ్రేలి యందు ముద్రిక యుండుటకుఁ బైన చెప్పబడిన కారణము లున్నవని గ్రహింపనగును.

కిం ప్రాకారవిశాలతోరణవతీం లంకా మిహైవానయే
కిం వా సైన్య మణూకృతం చ సకలం తత్రైవ సంపాదయే,
హేలోత్పూలితపర్వ తోచ్చశిఖరై రృధ్నామి వా తోయధిం
దేవాఽజ్ఞాపయం కిం కరోమి సకలం దోర్దండసాధ్యం మమ? 28

ఓ రామచంద్రా! ప్రాకారతోరణాది సహితముగ లంకా పట్టణమును బెల్లగించి తీసికొని రమ్మనమని నీవు సెలవిచ్చినచో నట్లు తీసికొని రాగలను. లేక ఆ లంకా పట్టణముననే సర్వరాక్షస సైన్యమును నుగ్గు నుగ్గు చేయమని చెప్పెదవా యట్లు చేసివచ్చెదను లేక విలాసముగ పర్వత శిఖరములను బెకలించి తీసికొని వచ్చి సముద్రమున బడవేసి సముద్రబంధనము చేసి వేసెదను. ఓ మహాప్రభూ! నీ వే పని చేయుమనిన యా పనిని జేయుదును. సమస్తము నాకు సాధ్యమయినదే.

ఇత్యుక్తః ప్రాహ తం రామో మారుతే! తవ తేజసః,
మహత్త్వ మేతై రుద్ఘుష్టం వృథా కార్యో న హి శ్రమః.
సీతాజ్ఞాన మలం నూనం *లక్ష్మణా దపి మే ప్రియః,
భవాన్గతో విజయవా న్భవతా త్పవనాత్మజ. 29-30

ఇట్లు హనుమంతుడు చెప్పుటతోడనే రామచంద్రమూర్తి హనుమంతునితో నిటులఁ బలికెను. హనుమంతా! నీ తేజస్సు యొక్క మాహాత్మ్యము వీనివలన విస్పష్టమైనది. వ్యర్థముగ నీవు శ్రమ పడవలదు. సీతను దెలిసికొనివచ్చుట మాత్రము చాలును. *నీవు లక్ష్మణునికంటెను ప్రేమాస్పదుడవు నీవు వెళ్లి విజయమునొంది రమ్ము (అని యాశీర్వదించెను.)

ఇత్యుక్తో మారుతి స్తుష్టో నిర్గత్య చ తదాజ్ఞయా,
స్వవానరచమూం ప్రాప్య ప్రతస్థే దక్షిణాం దిశమ్. 31

---

* లక్ష్మణా దపి మే ప్రియ ఇతి - నన్వత్ర నిత్యనిరంత రాత్మ సంసేవకా న్నిజానుజా త్సౌమిత్రేరపి మారుతేః పరమ ప్రేమాస్పదత్వకదనం న సంగచ్ఛత ఇతి చేన్న|| "ఏకస్యైవ తు రామస్య సౌమిత్రి స్సేవకోఽభవత్ బవత్యయం ద్వయో స్సీతారామయో స్సేవకో యతః| తతః ప్రియతమ స్తస్మా న్మారుతి ర్నాఽత్ర సంశయః| కిం చ సీతావనార్థాయ నిహితోఽపి చ లక్ష్మణః| సీతాం విహాయ గతవా న్సౌమిత్రి స్స్యాత్కదం ప్రియః| విపత్కాలే స్వయం ప్రాప్య రాఘవం పవనాత్మజః, సీతాన్వేషణ కార్యాయ గతవా న్లక్ష్మణా త్తతః| హనుమా న్రామవస్యాల మభూ త్ప్రియతమో ధ్రువం|" ఇత్యబియుక్త వచనానుసారేణ హనుమా న్సౌమిత్రే రపి ధ్రువం ప్రియతమ

ఈ విధముగ చెప్పుటవలన హనుమంతుడు సంతోషించి శ్రీ రాముని సెలవు గైకొని తన వానర సైన్యమును గూడి దక్షిణ దిశకు బయలు దేరెను.

ఏవం వినిర్గతా స్సర్వే త్వరితా జగదు ర్మిథః,
ఆనయిష్యామహే సీతాం హనిష్యామ శ్చ రావణమ్,
న దంత శ్చోన్నదంత శ్చ గర్జంతశ్చ ప్లవంగమాః,
ఇత్యేవం భాషమాణా స్తే స్వాం స్వాం దిశ మగుర్ద్రుతమ్. 32-33

ఇవ్విధముగ బయలుదేరిన వానరు లందరును పరస్పరము నిట్లు పలుకుచుండిరి. రావణునిఁ జంపి వేయుదుము. సీతను దీసికొనివచ్చెదము. ఇవ్విధముగఁ జెప్పుచు కేకలు వేయుచుఁ బెడబొబ్బలు పెట్టుచు గర్జించుచుఁ తమ దమ దిక్కులకు శీఘ్రముగ వెళ్ళుచుండిరి.

సహఽతారాంగదాఽద్యై స్తు మిళిత్వా హనుమా న్మునః,
దక్షిణస్యాం దిశి తదా పర్వతాగ్రా న్నదీ స్తథా.
వనాని వృక్షషండాం శ్చ మార్గమాణ స్సమంతతః,
నిర్జనం గహనం దేశం నిర్జలం రోమహర్షణమ్.
ప్రవిశ్యాన్వేషమాణోఽభూ ద్యత్ర వంధ్యఫలా ద్రుమాః,
నిస్తోయం య ద్వనం యత్ర మూలం చాపి సుదుర్లభమ్,
*మృగపక్షి విహీనం య త్త ద్వనం వివిశు శ్చ తే. 34-36½

ఏవ భవే దితి వేద్యమ్.

* నీవు లక్ష్మణునికంటెను ప్రేమాస్పదుడవు - ఇచ్చట నొక యాశంక కలుగును. నిత్యము తన సేవ చేయుచున్న తన తమ్ముడగు లక్ష్మణుని కంటెను హనుమంతుడు పరమ ప్రేమాస్పదుడని రాముడు చెప్పుట సంగతముగ లేదని యాశంకకు సమాధాన మీ క్రింది విధముగఁ దెలియదగును లక్ష్మణుఁడొక రామునకే సేవకుడుగా నుండెను గాని హనుమంతుడు సీతారాము లిర్వురకు సేవకుడుగా నుండుటవలన నిజముగ లక్ష్మణునికంటె హనుమంతుడు రామునకుఁ బ్రేమాస్పదుడుగును మఱియు, సీతను గాపాడుచుండు మని లక్ష్మణునితో రామచంద్రమూర్తి చెప్పి మృగము వెంట తాను వెళ్ళగా సీతను ఒంటరిగా విడిచి లక్ష్మణుడు వెళ్లిపోయెను. అట్టి లక్ష్మణు డెట్లు ప్రేమాస్పదు డగును? ఇదియునుంగాక; ఆపత్కాలములో హనుమంతుడు స్వయముగ రామచంద్రమూర్తికి సహాయపడి సీతాన్వేషణ కార్యమునకై వెడలుచుండెను. అందువలన లక్ష్మణుని కంటెను హనుమంతుడు రామునకుఁ బ్రియతము డగుట నిశ్చయము అను నభియుక్తిని విచారించిన నిశ్చయముగ రామునకు హనుమంతుడు లక్ష్మణుని కంటె బ్రేమాస్పదుడే యని తెలియదగును.

హనుమంతుడును తారుడు అంగదుడు మొదలగు వారితోఁ గలసి దక్షిణపుదిక్కుకు వెళ్ళి పర్వతాగ్రములయందును నదీ ప్రాంతముల యందును, వనములయందును, వృక్షషండములలోను నంతట వెదుకుచుఁ బోవుచుండ నిర్జనము, నిర్జలమును, శరీరమునకు గగుర్పాటు చేయునదియు నగు నొకయరణ్యము గన్పడ నందుఁ బ్రవేశించి వెదకుచుండిరి. ఆ యరణ్యమునందలి వృక్షములు పుష్ప ఫలవిహీనములు. మఱియు నవ్వనములో జలమెచ్చటను లేకుండెను. ఇంతియే కాక భుజించుటకు దుంపలు కూడ దొరకుట దుర్లభము. మఱియు నవ్వనమునందు *మృగసంచారము గాని పక్షిసంచారము గాని లేకుండెను. ఇట్టి మహారణ్యమున వానరు లందరు బ్రవేశించిరి.

ప్రవిశ్య వానరా స్సర్వే భీమం త ద్గహనం పునః,
విచిన్వంతో వనే తస్మి న్లతాగుల్మాంతరేఽసురమ్.
దృష్ట్వాఽద్రిసదృశాకారం పరిత స్తం న్యవారయన్,
రావణోఽయ మితి జ్ఞాత్వా వాలిపుత్రోఽసురం పునః.
తలేన హతవా న్సోఽపి ముఖా ద్రక్తం సముద్వమన్,
మహీతలే పపాతాఽశు వజ్రాహతగిరి ర్యథా. 36-37-39½

వానరు లందరును భయంకరమైన యా యరణ్యమున వెదకుచుండ నొక పొదలోఁ బర్వతాకారము గల యొక రాక్షసుడు గన్పడగా వానిని జుట్టవేసిరి. అంతట నంగదుడును పొదలో గన్పడు రాక్షసుడు రావణుడే యైయుండునని తలంచి వానిని నొక చఱపు చేతితో చఱవగా నా దెబ్బతోనే యా రక్కసుడు రక్తమును గ్రక్కుకొని వజ్రాయుధముచేఁ దెగగొట్టబడిన ఱెక్కలు గల పర్వతము క్రింద కూలినట్లు నేలమీదఁ గూలెను.

---

* మృగపక్షి విహీనమితి - నన్వేత ద్వనం మృగపక్షి జలాది విరహితం కథ మభూ దితి చే దుచ్యతే పురా కండు ర్నామ మహర్షి రేతస్మి న్వనే షోడశవార్షిక స్వపుత్రమరణేన క్రుద్ధ " స్తదేత ద్వన మశరణ్యం, నిర్జలం మృగపక్ష్యాది వర్జితం చ భూయా దితి" శాపేతి కథాఽత్రానుసంధేయా.

* మృగసంచారము కాని పక్షిసంచారము కాని లేకుండెను ఈ వనమునందు మృగ పక్షి సంచారము లేకుండుటకును జలము లేకుండుటకును జనసంచారము లేకుండుటకును గారణము క్రింది విధముగఁ దెలియదగినది. పూర్వము కండు మహర్షి పదునారు సంవత్సరముల వయస్సుగల తన కుమారు డీ వనములో చచ్చి పోయినందున కోపించి యీవనమును నిర్జలముగాను నిర్జనముగాను మృగ పక్షి సంచారవిహీనము గాను శపించె నను కద యిచ్చట ననుసంధేయము

సర్వే వానరపుంగవాస్తు విపినే తస్మి న్విచిత్యాపరే
ఘోరా ద్ఘోరతరేఽద్రిగహ్వరతలే సీతాం విచిత్య క్రమాత్,
శ్రాంతా స్తే పున రేత్య కంచన తరుం తన్మూల దేశే స్థితాః
ప్రాహైవం త్వథ వానరా న్ప్రతివచ శ్శక్రాత్మజాతాత్మజః. 40½

పిమ్మట వానరపుంగవు లందరును నవ్వనమును వెదకి వేసారి సమీపమునందున్న పర్వత మధ్య ప్రదేశమున కేగి సీతను వెదకి వెదకి శ్రమ చెందినవారలై తిరిగి వచ్చి యొక గొప్ప చెట్టుక్రిందఁ గూర్చుండిరి. పిదప నా వానరవీరులతో వాలి పుత్త్రుడైన యంగదు డివ్విధముగఁ బలికెను.

భోభో వానరపుంగవా! శ్శృణుత మే వాక్యం పురీపర్వతా
దర్యః కాననగహ్వరాణి విచితా న్యేతావ దస్యాం దిశి
నో దృష్టా జనకాత్మజా కిల మహాన్కాలో గత శ్చార్కజోఽ
ప్యుగ్ర స్త ద్విచినుధ్వ మేతదటవీభాగే పున స్సర్వతః. 41½

ఓ వానరవీరులారా! నేను జెప్పునట్టి వాక్యములను వినుడు. ఇంత పర్యంతము పట్టణములను వనములను పర్వతములను కొండ దరియలను గూడ వెదకియుంటిమి. సీత కన్పడదయ్యె. కాలమా చాల గతించెను. సుగ్రీవుడేమో యుగ్రశాసనుడు కావున నీ యరణ్యమధ్య భాగమున దిరిగి యంతటను మీరలు వెదకవలయును.

తచ్ఛ్రుత్వా వాలితనయం ప్రాహు రేవం తతోఽఖిలాః,
క్షుత్పిపాసాపరిశ్రాంతా స్సర్వే వయ మతః పరమ్.
జలపాన మకృత్వా తు బహి ర్గంతుం న చ క్షమాః,
తచ్ఛ్రుత్వా వాలితనయ శ్చింతాం ప్రాప్య తదా స్థితః. 42-43½

ఆ వాక్యములను వినిన పిదప వానరు లందరును నొక్క పెట్టున నివ్విధముగ నంగదునితోఁ జెప్పిరి. మే మందరము క్షుత్పిపాసలచేఁ బీడింపబడుచున్నాము. నీరైనను ద్రాగక బయటికిఁ గదలలేని స్థితిలో నుంటిమి. ఇట్లు వానరులు చెప్పగా నంగదుడు విచారముతో నేమి చేయుటకుఁ దోపకయున్నది.

ఏతస్మిన్నంతరే తత్ర హనుమా న్సముపాగతః,
వాయుపుత్రేణ నిఖిలం ప్రాహ వృత్తం తదాఽంగదః. 44½

ఈ సమయములో నచ్చటచ్చటఁ దిరుగుచుండిన హనుమంతుడు కూడ వచ్చెను. అప్పు డంగదుడు వానరులందరు క్షుత్పిపాసలచేఁ బీడితులై యుండి రను వార్తను హనుమంతునకుఁ జెప్పెను.

తతో గవాక్షో గవయో జాంబవా నంగద స్తథా,
నళశ్చ ద్వివిదశ్చాపి శరభో గంధమాదనః.
గజస్సుషేణ ముఖ్యాశ్చ వానరా నిర్గతా స్తతః,
విచిన్వంతో జలం దూరే దదృశు ర్వివృతం బిలమ్. 45-46½

పిదప గవాక్షుడు, గవయుడు, జాంబవంతుడు, అంగదుడు, నళుడు, ద్వివిదుడు, శరభుడు, గంధమాదనుడు, గజుడు, సుషేణుడు, హనుమంతుడు - మొదలగు వానరవీరులు బయలుదేరి జల మెచ్చటనైన నున్నదా యని వెదకుచుండ పర్వత సమీపమున నొక పెద్ద గుహ వారలకుఁ గన్పడెను.

దృష్ట్వా ప్రాహాథ హనుమా నంగ దాద్యా న్కపీశ్వరాన్,
జలార్ద్రా శ్చక్రవాకాద్యా స్సమాయాంతి స్మ వై బిలాత్.
తస్మా దత్ర హ్రదో వాపి కూపో వాఽస్తి న సంశయః,
ఇత్యుక్తా స్తేఽఖిలా స్తూర్ణం తిమిరేణావృతం బిలమ్.
క్రమాదన్యోన్యసాహాయ్యా ద్వివిశూ రోమహర్షణమ్. 47-49

ఆ బిలమును హనుమంతుడు చూచి యంగదుడు మొదలగు వానర వీరులతో నిటులఁ జెప్పెను. ఓ వానరవీరులారా! బిలము లోపలనుండి చక్రవాక పక్షులు మొదలగునవి తడి రెక్కలతో వచ్చు చుండెను. అందువలన నీ బిలము లోపల కోనేరు గాని, దిగుడు బావి కాని యుండి యుండును. సందియము లేదు. ఇట్లు చెప్పుటతోడనే వారలందరును నందులకు సమ్మతింప వానర వీరులందరును చీకటితో గ్రమ్ముకొనిన యా బిలములోఁ బరస్పర సహాయముతో బ్రవేశించిరి.

ఏవం ప్రవిశ్యతేఽన్యోన్యమభిష్వజ్యతు యోజనమ్,
గతా స్తత్ర తృషార్తా స్తే నిరాశా జీవితే స్థితాః. 50

ఇట్లు ప్రవేశించి యొకరి నొకరు పట్టుకొని యోజనదూరము (ఆమడ దూరము) వెళ్లిరి. అచ్చటికి వెళ్లుసరికి వారలు మరింత దాహముచేఁ బీడితులై జీవితములయందు నిరాశ చేసికొని యచ్చటఁ జతికిలబడిరి.

భూయోఽపి ధైర్యమాలంబ్య నిర్గతాశ్చ తతః క్రమాత్,
అవిదూరే వితిమిరం సర్వే తే దదృశు ర్వనమ్. 51

తిరిగి కొంతసేపటికి సేద దీర్చుకొనిన పిదప ధైర్యముతో నెమ్మదిగ వానరు లందరును నచ్చట నుండి బయలు వెడలి నడచుచుండ సమీపములో మహాప్రకాశమానమైన యొక యుద్యానవనము ప్రత్యక్ష మయ్యెను.

దదృశు ర్వానరా స్తత్ర కాంచనాం స్తు మహీరుహాన్,
కాంచనైః పంకజైర్యుక్తం సరశ్చాపి విరాజితమ్.
మహార్హాణి చ యానాని సౌవర్ణాని గృహాణి చ,
తత స్తత్ర విచిన్వంతో స్త్రియం కాంచి దదూరతః.
తాపసీం దదృశుః పశ్చా ద్ధనూమాంస్తు తదంతికమ్,
గతః ప్రణమ్య తా మాహ కాఽసి త్వం వద మేఽనఘే!
కస్యైత ద్బిల మార్యే మే వదతా త్కృపయా మమ. 52-54½

ఆ యుద్యానవనములోని వృక్షము లన్నియు సువర్ణ వికారము గలవై యొప్పుచుండెను. అచ్చట నొక సరోవరము కూడ విరాజిల్లు చుండెను. అందుబంగారపు పద్మములే ఒప్పుచుండెను. గొప్ప విలువగల వాహనములు సువర్ణవికారములైన మేడలును గ్రమముగ వారికి గోచరించెను. ఇంక కొంచెము దూరమేగగా నొక తాపసి వారికి గోచరించెను. పిమ్మట హనుమంతు డొక్కడే యా తాపసి సమీపమునకుఁ బోయి యామెకు నమస్కరించి, తల్లీ నీ వెవ్వతెవు? ఈ బిల మెవ్వరిది? దయతో నాకుఁ జెప్పుము.

ప్రవిష్టా స్సహసా సర్వే వయం సుతిమిరం బిలమ్,
పిపాసయా క్షుధాచాపి పీడితా నిఖిలా వయమ్.
దీయతే చేత్త్వయాఽజ్ఞా నో గత్వా సర్వే వయం పునః,
ఫలా న్యభ్యవహార్యాణి భుక్త్వా పీత్వా జలం తథా.
సమాగచ్ఛేమ దేవి త్వం దీనేషు కురుతా త్కృపామ్. 56-57

తల్లీ! మే మందరము తెలియక యీ చీకటి బిలములో బ్రవేశించి కడు శ్రమను జెందితిమి. ఆకలి దప్పులచేత మిక్కిలి పీడింపబడుచుంటిమి. నీ వాజ్ఞ యిచ్చినచో మే మందరము నీ యుద్యాన వనములోని ఫలములను భక్షించి యింత జలపానము చేసి, నీ యొద్దకు వచ్చి సమాచారము నంతయు వినిపించెదము. దేవీ! దీనులయిన మా యందు దయయుంచుము.

ఇత్యుక్త్వా తాపసీ సాఽపి మారుతిం ప్రాహ విస్మితా,
సర్వే భవంతః ప్రథమం గత్వాఽభీష్ట ఫలాని తు.
భుక్త్వా పీత్వా చ సలిలం సమాగచ్ఛత సత్వరమ్,
తత స్సర్వం వదిష్యామి యథేష్టం కురుత ద్రుతమ్.
ఇత్యుక్తా స్తేఽఖిలా స్తత్ర నానామూలఫలాని తు,
భుక్త్వా పీత్వా చ విశ్రమ్య సమాగు స్తాపసీం ప్రతి. **58-60**

ఇట్లు హనుమంతుడు వినయపూర్వకముగ జెప్ప నా తాపసియు విస్మయ మొంది హనుమంతునితో నిటులఁ బలికెను. ముందు మీర లందరును వెళ్లి వనములో ఫలములను యథేష్టముగ భుజించి యుదక పానము గూడఁ జేసి తొందరగ రండు. పిదప నా వృత్తాంతము నంతయు మీకుఁ జెప్పెదను. మీ యభీష్టము చొప్పునఁ బ్రవర్తింపుడు- అని యా తాపసి చెప్పగా నా వానరవీరు లందరు సంతసముతో వనమునందలి యనేక విధములగు ఫలములను భుజించి కోనేటి జలమును ద్రాగి కొంచెము విశ్రమించి తిరిగి యా తాపసి యొద్దకు వచ్చిరి.

ఆశ్చర్య రామాయణే కిష్కింధా కాండే ద్వాదశస్సర్గ స్సమాప్తః.
ఆశ్చర్య రామాయణమున కిష్కింధా కాండమున పంద్రెండవసర్గ సమాప్తము.

★★★★★★

త్రయోదశ స్సర్గః - పదమూడవసర్గ

పశ్చా త్త్వాహ కపీశ్వరా న్స్వతి వచ స్సా తాపసీ వానరాః
ఖేదో వః ఫలభక్షణా ద్వ్యపగతే శ్చే త్కథ్యతాం వః కథా,
ఏవం తత్పరిపృష్టవానరవరై స్సంప్రేరితో మారుతి
స్తామాఖ్యాతు మథాఽర్జవేన నిఖిలం ప్రారబ్ధవాం స్తాపసీమ్. 1

అనంతరము స్వయంప్రభ యనెడి యా తాపసి వానరులతో నివ్విధముగఁ బలికెను. ఓ వానరులారా! ఇచ్చట నున్న ఫలములను భక్షించుటవలన మీ యాకలి తీరి మీ శ్రమ యంతయు పోయినచో మీ వృత్తాంతమును నాకు విన్పింపుడు- అని యడుగుటతోడనే వానరులందరును హనుమంతునిఁ బ్రోత్సహింపగ నామెతోఁ దమ వృత్తాంతము నంతయు నిష్కపటముగ నిట్లు చెప్ప నుపక్రమించెను

రామో దాశరథి స్స్వతాతవచసా భ్రాత్రా తథా జాయయా
యుక్తో దండక మాయయౌ రఘుపతే ర్జాయాం జనస్థానతః,
హృత్వాఽగా త్స్వపురీం దశాస్యహతకో రాజ్ఞ స్సఖా త్వర్కజ
స్తామన్వేష్టు మిమాంస్తు నః ప్రియతమానస్యాం దిశి ప్రాహిణోత్. 2

ఓ తాపసి! దశరథపుత్త్రుడైన రామచంద్రమూర్తి తన తండ్రి యాజ్ఞానుసారము తన భార్యయగు సీతతోడను సోదరుడగు లక్ష్మణునితోడను దండకారణ్యమున నివసించుచుండ రామపత్ని యగు సీతను జనస్థానము నుండి దుర్మార్గుడగు రావణు డపహరించి తన లంకకుఁ దీసికొనిపోయెను. ఆ రామప్రభువునకును సూర్యపుత్త్రుడగు సుగ్రీవునకును స్నేహమయ్యెను. పిదప సుగ్రీవుడు సీతను వెదకుటకు దక్షిణ దిక్కునకు మమ్ములను బంపెను.

శ్రీశక్రాత్మజసూనుముఖ్యకపిభి స్సాకం వయం భూమిజాం
కాంతారేషు విచిత్య చాచలతలే ష్వత్యంతతృష్ణార్దితాః,
పాతుం వై జల మాశయా తవ బిలం సంప్రాప్య తేఽనుగ్రహా
ద్భుక్త్వా సత్ఫలజాల మద్య సుఖినః పీత్వా చ కం తాపసి!. 3

అంగదుడు మొదలగు వానరులతో గలసి మేము సీతను పర్వతారణ్య ప్రదేశములయందు వెదకి వేసారి క్షుత్పిపాసలచేఁ బీడితులమై యీ గుహలోనుండి

తడిసి వచ్చెడి పక్షులవలన నీ గుహలో జలముండునను నాశచే నీ బిలములోనికిఁ జొచ్చి నీ యనుగ్రహముచే ఫలభక్షణము మొదలగునవి చేసి సుఖితుల మైతిమి.

సూర్యపుత్రేణ చాస్మాకం వితీర్ణ స్సమయః పునః,
అతిక్రాంత స్తతో దేవి సముత్తారయ నో బహిః. 4

ఓ తాపసి! సుగ్రీవుడు మా కొక నెల మాత్రము గడువుపెట్టెను. ఆ గడువు కాలము దాటిపోయెను. మమ్ముల నెట్లుగా నైనను బయటఁ బడవేయుము.

దేవి! త్వదీయచరితం శ్రోతు మిచ్ఛాఽస్తి నః పునః,
నిగద్య త్వత్కథాం దేవి సంమోదయ కపీ నిమాన్. 5

దేవి! నీ వృత్తాంతమును గూడ మాకు విన గుతూహలముగా నున్నది. కాన నీ వృత్తాంతమును జెప్పి యీ వానరుల నందరిని సంతోష పెట్టుము.

ఇత్యుక్తా తాపసీ సాఽపి ప్రత్యువాచ మరుత్సుతమ్,
మయేన మాయయా పూర్వం నిర్మితం కాంచనం వనమ్. 6

ఇట్లు చెప్పుటతోడనే (స్వయంప్రభ యనెడి) యా తాపసి హనుమంతుని గూర్చి యిటుల తన వృత్తాంతము చెప్ప దొడగెను. ఓ వానరోత్తమా! ఈ సువర్ణవనము మొదలగు వన్నియు, మయుని మాయచే నిర్మింపబడినవి.

మయో నామ మహాతేజా మాయావీ దానవర్షభః,
దేవలోకే స్థితాయాం తు కస్యాంచి న్నిరతోఽభవత్,
తస్యామేకా సముత్పన్నా హేమా నామ సుమధ్యమా,
మయ స్తు తాం సముద్వాహ్య గుహాయా మత్ర సంస్థితః. 7-8

ఓ వానరోత్తమా! మయు డనువాడు మాయావియును, రాక్షస శ్రేష్ఠుడును నయి యుండెను. అతడు దేవలోకములో నున్న యొక యప్సర స్త్రీ యందు లంపటుడై యామెయందొక స్త్రీ సంతానమును పొందెను. ఆ కన్యక పేరు హేమ యనియెదరు. మయుడు తనకు బుట్టిన హేమనే ప్రేమించి యీ గుహలో నుండెను.

ప్రాప్తవా న్కాంచనం దివ్యం గేహోద్యానాదికం విధేః,
సుతాసంస్పర్శదుష్టం తం హతవా న్మఘవా పునః. 9

అతడు బ్రహ్మను గూర్చి తపస్సు చేసి యతనివలన నీ సువర్ణ గృహాది వైభవము నంతను బొంద గలిగెను. కాని యతడు తన పుత్రిక యగు హేమను ప్రేమించిన కారణముచే దేవేంద్రు డీ సంగతిని విని యా దుష్టుడగు మయునిఁ జంపివేసెను.

తతో మయా సమం సాఽపి గుహాయా మత్ర సంస్థితా,
చిరం తప్త్వా తపః పశ్చా ద్గచ్ఛంతీ సా సురాలయమ్.
మా మేవ మాహ దేవ్యద్య స్వర్గం యాస్యా మ్యహం పునః,
కంచిత్కాలం భవత్యత్ర రామనామకరీ సతీ.
వానరేభ్యో రామవార్తాం శ్రుత్వా దృష్ట్వా చ తం తతః,
సురాలయం సమాగచ్ఛ తావదత్ర వసేతి మామ్.
నిగద్య ప్రయయా వత్ర రామదర్శనకాంక్షయా,
వసామి తత్సఖీ చాహం నామ్నాఽభూవం స్వయంప్రభా.
రామస్య సంస్థితిం బ్రూహి దృష్ట్వా తం తు సురాలయమ్,
గమిష్యామి కపిశ్రేష్ఠ కుత్ర తిష్ఠతి రాఘవః. **10-14**

పిదప హేమ నాతోగూడ నీ గుహ యందుండెను. అమె యిచ్చటఁ జిరకాలము తపస్సు చేసికొనుచు నిచ్చటనుండి యామె స్వర్గమున కేగుచు నన్ను గూర్చి యిట్లు పలికెను. (ఏమన) దేవి! నేను స్వర్గమున కేగుచున్నాను. కొంతకాలము నీ విచ్చటనే యుండి రామనామము చేసికొనుచుండుము. కొంత కాలమునకు వానరులవలన రామవార్త నీకుఁ దెలియును. ఆ రామచంద్రమూర్తి దర్శనము చేసి పిదప నీవు కూడ స్వర్గమునకు రమ్ము. అంతవరకు నీ విచ్చటనే యుండుము - అని చెప్పి యామె స్వర్గమున కేగెను. నేనును రామదర్శనమునకై యెదురు చూచుచు నిచ్చట నుంటిని. నేను హేమకు సఖురాలను. నా పేరు స్వయంప్రభ. రాముని నివాసమును నాకుఁ జెప్పుము. శ్రీరాముని సందర్శించి నేను గూడ స్వర్గమున కేగెదను. వానరోత్తమా! రామచంద్రమూర్తి యిప్పు డెచ్చట నున్నాడో చెప్పుము.

ఇత్యుక్తో హనుమాం స్తస్య నివాసం ప్రాహ వై తతః,
నిగద్య ప్రార్థయామాస బిలా దుత్తారయేతి తామ్.
తత స్స్వయంప్రభా చైవం ప్రావద న్మారుతిం ప్రతి. **15½**

ఇట్లు స్వయంప్రభ పలుకగా హనుమంతుడు రామచంద్రమూర్తి నివసించియున్న స్థలమును జెప్పి తమను బిలమునుండి బయటికిఁ బంపుమని ప్రార్థించెను పిమ్మట స్వయంప్రభ హనుమంతునితో నిటులఁ బలికెను.

నిఖిలా న్వానరాం శ్చాపిబిలా దుద్ధారయామ్యహమ్,
నిమీలితాక్షిణో యూయం ద్రుతం భవత వానరాః. 16½

మిమ్ముల నందరను నే నీ బిలము నుండి బయటకు జేర్చెదను. కాని మీరలందరును జేతులతో నేత్రములను దొందరగ మూసికొనుడు.

ఇత్యుక్తా వానరా స్సర్వే హస్తరుద్ధముఖా స్థ్సితాః
తయా క్షణేన తే సర్వే బిలా దుత్తారితా స్తతః,
పారావార మపారం తే దదృశు ర్భీమనిస్వనమ్.
తత్ర పుష్పితవృక్షస్య మూలే సర్వే స్థితాః పునః,
కార్యచింతాపరా స్సర్వే బభూవు ర్వానరో త్తమాః. 17-19

ఇట్లు స్వయంప్రభ చెప్పగా వానరు లందరును తమ చేతులతో ముఖములను మూసికొనగా క్షణకాలములో స్వయంప్రభ వానరు లందరిని బిలము నుండి బయట పడవేసినట్లు చేసెను. వానరు లందరును చూడగా తాము సముద్రతీరము నందు బడియుండి మహా భయంకరమయిన యపారమైన సముద్రమును జూచిరి అచ్చటనొక పుష్పించిన మహా వృక్షము కన్పడ దాని మొదట నందరును గూర్చుండి కర్తవ్యము నాలోచింప సాగిరి.

ఆశ్చర్య రామాయణే కిష్కింధా కాండే త్రయోదశ స్సర్గస్సమాప్తః.
ఆశ్చర్య రామాయణమున కిష్కింధా కాండమున త్రయోదశ సర్గము సమాప్తము.

★★★★★★

చతుర్దశ స్సర్గః - పదునాల్గవసర్గ

పశ్చా ద్విచార మాపన్నః ప్రాహ తా నంగదః పునః,
మాసోఽస్మాకం వ్యతిక్రాంతో రాజ్ఞా య స్సమయః కృతః. 1

అనంతరము వాలి పుత్త్రుడయిన యంగదుడు కడు విచారముతో వానర వీరుల గూర్చి యిట్లు పలికెను, ఓ వానరులారా! సుగ్రీవ మహారాజు మన కిచ్చిన నెలగడువు కాలము దాటిపోయెను.

ఇదానీ మకృతార్థానా మస్మాకం మరణం ధ్రువమ్,
హరిరాజస్య సందేశ మకృత్వా క స్సుఖీ భవేత్.
న క్షమేతార్కజోఽప్యస్మా నపరాధకృతో గతాన్,
తస్మా త్ప్రాయోపవేశేన మృతి ర్అత్ర క్షమా హి నః. 2-3

కార్యము సానుకూలము చేసికొనకుండ నిట్లూరకే వెళ్ళిన మనకు మరణదండనము నిశ్చయము. సుగ్రీవాజ్ఞను జేయకుండ నెవ్వడు సుఖపడును? తప్పుచేసి వెళ్ళిన మనలను సూర్యపుత్త్రుడు (సుగ్రీవుడు) క్షమింపడు. కాన ప్రాయోపవేశము చేసి యిచ్చటనే మనము చచ్చి పోవుట శ్రేయస్కరము.

తచ్ఛ్రుత్వా వచనం సర్వే కరుణం వాక్య మబ్రువన్,
తీక్ష్ణస్వభావ స్సుగ్రీవః ప్రియాసక్త శ్చ రాఘవః.
అదృష్ట్వా జానకీం యాతా న్ఘాతయిష్యతి సూర్యజః,
పరం తు తే జనన్యాం తు ప్రేమవా న్సూర్యనందనః
తత్ప్రీతయేఽనిహత్య త్వా మేకం త్యక్ష్య త్యసంశయమ్,
తస్మా ద్గచ్ఛ పురీ మద్య వాలినందన! సత్వరమ్. 4-5-6

ఆ మాటలను విని వానరు లందరును దీనముగ నిటులఁ బలికిరి. అంగదా! నీవు చెప్పినట్లు సుగ్రీవుడు తీక్ష్ణ స్వభావము గలవాడు. రామచంద్రమూర్తియా భార్యాసక్తుడై యున్నాడు. కాన సీతను మనము చూడకుండగ తిరిగి వెళ్ళిన మనలను సుగ్రీవుడు చంపుమాటయే నిజము. కాని నీ తల్లి యగు తారయందుండెడి ప్రేమచే నామె యొక్క ప్రీతికొఱకు నన్నొకనినిఁ జంపకుండ వదలివేయును.

ఇందుకు సందియము లేదు. కాన శీఘ్రముగ నీవు మాత్రము కిష్కింధాపురి కేగవలయును. మే మందరము ప్రాయోపవేశము చేసెదము.

ఇత్యుక్తః ప్రాహ తా న్భూయో వాలిసూను ర్మహామతిః,
యేన భ్రాతాఽభవ త్స్వస్య మారితో రాఘవేణ సః.
కథం ధర్మం విజానాతి సూర్యపుత్రస్తు వానరాః,
యేన పాణిగ్రహీత శ్చ కృతకర్మా చ రాఘవః.
విస్మృతః కస్య తు కృతం సంస్మరే త్స తు దుర్మతిః,
కిం చ శత్రుకులీనం మాం కథం త్యక్ష్యతి సూర్యజః. 7-8-9

ఇట్లు వానరు లందరు చెప్పుటతోడనే తిరిగి యంగదుడు వానరులతో నిటులఁ బలికెను. వానరులారా! సాక్షాత్తుగ తన సహోదరుడగు వాలిని రామునిచేఁ జంపించిన భ్రాతృహంతకు డగు సుగ్రీవునకు ధర్మ విచారణ యెట్లుండును. ఇంకొక విషయము చెప్పెదను వినుడు. అగ్నిసాక్షిగ చేతిలో చేతినుంచి మైత్రి చేసికొనబడిన రాముని యుపకృతినే మరచిన కృతఘ్నుడును, మిత్రద్రోహియునగు దుష్టుడగు సుగ్రీవుడు ఇంక నెవని యుపకృతిని స్మరించునో యాలోచింపుడు. ఇదియుంగాక శత్రు పక్షీయుడనగు నన్ను సుగ్రీవు డెట్లు విడిచిపెట్టునని మీరు తలంచుచుంటిరి?

తస్మా దత్రైవ మరణం శ్రేయ ఇత్యూహ్యతే మయా,
అభివాదనపూర్వం హి కుశలం రఘుపుంగవౌ.
అభివాదనపూర్వం తు రాజా కుశల మేవ చ,
ఆరోగ్యపూర్వం కుశలం వాచ్యా మాతా రుమా చ మే.
మాతరం చైవ మే తారా మాశ్వాసయితు మర్హథ. 10-11½

కాన నిచ్చటనే మృతినొందుట శ్రేయస్కరమని నాయూహయై యున్నది. మీరు కిష్కింధకు వెళ్లి రామలక్ష్మణులకును, సుగ్రీవునకును, కుశలప్రశ్న పూర్వకముగ నా నమస్కారమును జెప్పవలయును. మా తల్లులగు తారకును, రుమకును నారోగ్య ప్రశ్న పూర్వకముగ నాయభివందనమును జెప్పుడు. మా తల్లియగు తార యెట్లు పుత్ర దుఃఖమును మరచునో యటుల మీరలు తార నోదార్చవలయును.

ఇత్యుక్త్వా త్వంగదో భూమౌ రుద న్దర్భేష్వ సంస్థితః,
త న్నిరీక్ష్యాఽఖిలా స్తేఽపి వినిందంతోఽర్కనందనమ్,
నయనేభ్యో జలం చాఽపి ముముచు ర్వానరా స్తదా. 12-13

ఇట్లు వానరులతో నంగదుడు చెప్పి దుఃఖించుచు భూమిపై దర్భలను బరచి కూర్చుండగా వానినిఁ జూచి వానరు లందరును సుగ్రీవుని నిందించుచు నేత్రముల వెంటఁ గన్నీరు కార్చుచుండిరి.

తత స్తే వానరా స్సర్వే పరివార్యాంగదం పునః,
ప్రాయోపవేశనం కర్తు ముపవిష్టా స్సమంతతః. 14

అటు పిమ్మట వానరు లందరు నంగదుని జుట్టుకొనిరి. తాము కూడఁ బ్రాయోపవేశము చేసి శరీరమును వదలుటకై యంతట గూర్చుండిరి. (ప్రాయోపవేశ మనగా నాహారాదులను విడిచి శరీరమును గృశింపఁ జేసికొని మృతినొందుట యని తెలియదగును).

రాఘవారణ్యవాసం చ మృతిం దశరథస్య చ,
జనస్థానవధం చైవ వధం చైవ జటాయుషః.
హరణం చైవ వైదేహ్యా వాలిన శ్చ వధం తథా,
వినాశకారణం ప్రాహు ర్వానరాణాం మిథ స్తు తే. 15-16

ఇట్లు వానరు లందరును గూర్చుండి పరస్పరము నిట్లు చెప్పుకొన దొడగిరి రాముని యరణ్యావాసము, దశరథుని మరణము, జనస్థానము నందలి రాక్షసవధయు, జటాయు మరణము, సీతాహరణము. వాలి వధయు - నీ మొదలగున వన్నియు మన చావుకు వచ్చినవి.

ఉపవిష్టాం స్తు తా న్దృష్ట్వా సంపాతిః కందరా త్పునః,
నిష్క్రమ్యాంతిక మాగత్య వానరాణా మథాఽహ తాన్. 17

ఇట్లు చచ్చుటకై ప్రాయోపవేశము చేసియున్న యా వానరుల నందరను జూచి కొండ గుహలో నున్న సంపాతి యను గృధ్రరాజు నెమ్మదిగ గుహనుండి బయలుదేరి వానరులను సమీపించి యిటుల వారలతోఁ బలికెను.

చిరాయ పుష్కలాహార స్సంప్రాప్తో దైవయోగతః,
మృతం మృతం కపీనాం తు క్రమా దత్స్యం య తే ధ్రువమ్. 18

ఓ వానరులారా! చిరకాలమునకు దైవయోగమువలన నాకుఁ బుష్కలమైన యాహారము దొరికినది యని సంతసించుచుంటిని. మీరలు క్రమముగఁ బ్రాయోపవేశముచే మృతినొందగా జచ్చిన వాని నెల్ల నేను భక్షించెదను (అని పలికెను.)

తచ్ఛ్రుత్వా హనూమంతం తం వచనం ప్రాహ సోఽంగదః,
జానకీప్రీతికరణే జటాయు స్తు యథా మృతః,
రాఘవార్థే వయం చాపి త్యక్తప్రాణా భవేమ హి. **19½**

ఆ సంపాతి వచనములను విని యంగదుడు హనుమంతునితో నిటులఁ బలికెను. హనుమంతా! సీత కొఱకు జటాయువు చచ్చినట్లు రామునికై మనముకూడ ప్రాణములను విడచిపెట్టుదము.

తచ్ఛ్రుత్వా వచనం ప్రాహ సంపాతి ర్వానరా న్ప్రతి,
నిహతః కేన మే బంధు ర్జటాయు ర్వానరా మమ,
బ్రూతేతి తేఽనుయుక్తా స్తే సర్వం వృత్తం న్యవేదయన్.
దుఃఖిత స్సోఽథ సంపాతి ర్గత్వా జలనిధే స్తటమ్
స్నాత్వా జలాంజలిం కృత్వా సమేత్యాఽహ కపీ నిదమ్. **20-22**

ఆ యంగదుని విని సంపాతి వానరులను గూర్చి యిటులఁ బలికెను. ఓ వానరులారా! నా సోదరుడగు జటాయువు నెవ్వడు చంపెనో చెప్పుడు- అని సంపాతి యడుగ వానరులు జరిగిన వృత్తాంతమునంతను సంపాతికిఁ దెలియజేసిరి. పిమ్మట సంపాతి సోదరుని మరణమునకు మిక్కిలి దుఃఖించి నెమ్మదిగ దేకుచు సముద్ర తీరమున కేగి యందు స్నానము చేసి సోదరునకుఁ దర్పణము విడిచి తిరిగి వానరుల యొద్దకు వచ్చి వారలతో నిటులఁ బలికెను.

సీతావృత్త మహం వచ్మి వానరా శ్శృణుత ప్రియమ్,
శతయోజనదూరేఽబ్ధేః పరే పారేఽద్య జానకీ,
అశోకవనమధ్యే తు దృశ్యతే వానరా మయా. **23½**

ఓ వానరులారా! సీతయొక్క జాడను నేను జెప్పెదను వినుడు. నూరామడదూరమున సముద్రపు టవతలియొడ్డున లంకలో నశోక వనములో మధ్యభాగమున నిప్పుడు సీత యున్నది. నాకండ్లకుఁ బ్రత్యక్షముగా గన్పడుచున్నది.

ఆహం పక్షవిహీనో౽స్మి మయా గంతుం న శక్యతే
గృధ్రత్వా ద్దూరదృ క్చాహం తతో దృష్టా మయా౽ద్య సా. 24½

నేను రెక్కలు లేని వాడనగుటచేఁ బోవుటకు సమర్థుడను గాకుండ నుంటిని. నేను గృధ్రజాతికి (గ్రద్ద జాతికి) సంబంధించిన వాడనగుటచే దూరదృష్టి నాకున్నది. అందువలన సీత ఇపుడు నాకుఁ గన్పడుచున్నది.

మదీయ జన్మకర్మాది కథాం శ్రుణుత వానరాః,
జటాయు రహ మప్యా౽వాం సహజౌ ద్వా వనూరుజౌ.
అహం జటాయుషా పూర్వం బలా దుడ్డీయ భాస్కరం
స్ప్రష్టుకామో౽గమం తప్త స్త్రాతో బంధు ర్మయా తదా
పక్షాభ్యాం తు తదా పక్షౌ దగ్ధౌ మే పతితో౽భవమ్.
దేశే౽స్మి న్వృక్షహీనో౽హం చంద్రశర్మాణ ముత్తమమ్,
మునిం నత్వా౽థ మద్వృత్తం తస్మై చాహం న్యవేదయమ్. 25-28

నా వృత్తాంతము నంతను సమగ్రముగఁ జెప్పెదను వినుడు. జటాయువు నేను- మేమిర్వురము అనూరుని సంతతివారము. మే మిర్వురము సహోదరులము. ఒకప్పుడు మేమిర్వురము బలగర్వముచే సూర్యమండలమువరకు నెగురగా నా సోదరుడగు జటాయువు సూర్యుని వేడిమికి తాళలేక తప్తు డగుచుండ నేను వానిని నా ఱెక్కలచేఁ గప్పిపుచ్చి యతనిని రక్షించితిని. నా ఱెక్కలు రెండును కాలి పోయెను. నేను ఱెక్కలు లేని పక్షినై క్రిందఁబడితిని. కాని మరణము కలుగలేదు. పిమ్మట సమీపములో నున్న చంద్రశర్మయను మహర్షి దగ్గరకు వెళ్లి నమస్కరించి నా వృత్తాంతము నంతను నమ్మహర్షికి వినిపించితిని.

సో౽పి మాం తు సమాశ్వాస్య ప్రాహైవం వానరా స్తదా,
యదా భవా న్కపిభ్య స్తు సీతావృత్తం వదే త్తదా.
పక్షయుక్తో భవే ద్భూయో భవా న్సత్యం బ్రవీ మ్యహమ్,
ఇత్యువాచ తదైవాద్య క్రమా త్పక్షౌ తు కోమలౌ.
జాయేతే నూతనా వద్య మమ భాగ్య మహో ధ్రువమ్,
భవతాం దర్శనేనాహం కృతార్థో౽స్మి న సంశయః. 29-31

ఆ మహర్షియు నా కష్టమును జూచి జాలినొంది నన్నోదార్చుచు నిటులఁ జెప్పెను. ఓ గృధ్రరాజమా! నీవు విచార పడకుము. ఒకప్పుడు వానరులు

నీయొద్దకు వచ్చెదరు. వారలకు సీతావృత్తాంతము నీవు చెప్పెదవు. అప్పుడు తిరిగి నీకు ఱెక్కలు వచ్చును. నేను యథార్థము చెప్పితిని - అని యమ్మహర్షి నాకు బూర్వము చెప్పియుండెను. తద్వచనానుసారముగనే యిప్పుడిప్పుడే క్రొత్తగ రెక్కలు పుట్టుచున్నవి. నా యదృష్ట మేమని చెప్పుదును! మీ దర్శనముచే నేను గృతార్థుడ నైతిని. సందియము లేదు.

యదా నీతా దశాస్యేన పురా సీతా విహాయసా,
మత్పుత్రేణ తదా దృష్ట్వా కథితం చాఽథ మే పునః.
దిక్కృతోఽభూ న్మయా పుత్రః క్రోధా ద్వానరపుంగవాః,
యత స్తేన మహీజాతా మోచితా నో దశాస్యతః.
తదారభ్య గతః క్రోధా త్పుత్త్రో మే కపిసత్తమాః,
అద్యాపి నాగతః పుత్త్రో మమ సత్యం బ్రవీ మ్యహమ్.
ఇత్యుక్త్వా జాతపక్షోఽథ సంపాతి ర్గతవా న్నభః,
ఉడ్డీయ వానరా న్న త్వా ముదితః పర్వతోపరి. **32-35**

ఓ వానరులారా! రావణుడు సీత నపహరించి తీసికొని గగనమార్గమునఁ బోవునపుడు నా కుమారుడు చూచి పిమ్మట నాకా సంగతిని జెప్పెను. నేను నా కుమారుని నీ క్రిందివిధముగ దూషించితిని. నీవు రావణుని బారినుండి సీతను విడిపింపకుండ వచ్చితివి కాన నీ ముఖమును నేను జూడను పొమ్మని కోపముచే తిట్టగా నతడు నాతో జెప్పకుండగ నెచ్చటకో లేచిపోయెను. ఇంతవరకుఁ దిరిగి నాపుత్త్రుడు వచ్చియుండలేదు. నేను సత్యముగఁ జెప్పుచుంటిని- అని చెప్పి క్రొత్త రెక్కలు వచ్చిన కారణముచే గగనమార్గమునకు సంతోషముతో నెగిరి వానరులకు నమస్కరించి పర్వతము పై భాగమునకుఁ జేరెను.

ఆశ్చర్యరామాయణే కిష్కింధా కాండే చతుర్దశ స్సర్గ స్సమాప్తః.
ఆశ్చర్యరామాయణమున కిష్కింధా కాండమున పదునాల్గవ సర్గ ముగిసెను.

★★★★★★

పంచదశ స్సర్గః - పదునైదవసర్గ

సంపాతే ర్వచసా హృష్టా స్సముద్రం మకరాలయమ్
దుష్పారం మన్యమానా స్తే విషణ్ణాశ్చ పునః పునః. 1

సంపాతి వాక్యములచే వానరులు సంతోషము నొందినను జలజంతువులచే భీకరముగ నున్న యా సముద్రమును దాటుట దుర్లభమని తలంచుటచే మాటి మాటికి విషాదము నొందుచుండిరి.

సముద్రలంఘనే కార్యే విషణ్ణాం వాహినీం పునః,
నిరీక్ష్య మతిమా న్కాలే వాలిసూను రువాచ తాన్. 2

సముద్రమును దాటు విషయమై విషాదముతో నున్న యా వానర సైన్యమును జూచి యంగదుడు వారలతో నిటుల౯ బలికెను.

న విషాదే మనః కార్యం విషాదో దోషవత్తరః,
విషాదో హంతి పురుషం బాలం క్రుద్ధ ఇవోరగః. 3

వానరులారా! మనస్సును విషాదము నొందింపకుడు. పగపట్టిన పాము బాలుని జంపునటుల విషాదము పురుషుని జంపివేయును.

క ఇదానీం మహా తేజా లంఘయిష్యతి సాగరమ్,
కస్యప్రభావా ద్దారాంశ్చ పుత్త్రాంశ్చైవ గృహాణి చ.
ఇతో నివృత్తాః పశ్యేమ సిద్ధార్థా స్సుఖినో వయమ్. 4½

వానర వీరులారా! మీలో నే మహాతేజస్వి యీ సముద్రమును దాటగలడో చెప్పుడు. ఎవ్వని ప్రభావము వలన౯ దిరిగి యిచ్చట నుండి కృతార్థులమై యిండ్లకు వెళ్ళి దారాపుత్త్రగృహములను జూచెదము?

ఇతి తస్య వచ శ్శ్రుత్వా న కశ్చి త్కించి దబ్రవీత్,
తదా భూయోఽంగదః ప్రాహ వానరాంశ్చ మహాబలాన్. 5½

ఇట్లు పలుకుచున్న యంగదుని వచనములను విని యొక్కడు నేమియు సమాధానము చెప్పక యూరకుండిరి. అప్పుడు తిరిగి యంగదుడు మహాబలవంతు లగు వానరులను గూర్చి యిటుల౯ బలికెను.

బ్రూతాద్య యస్య యా శక్తి ర్గమనే వానరోత్తమాః,
ఇతి తేనానుయుక్తా స్తే ప్రాహురేవం యథాక్రమమ్.
ఆబభాషే గజ స్తత్ర ప్లవేయం దశయోజనమ్,
గవాక్షో యోజనాన్యాహ వింశతిం వారిలంఘనే,
త్రింశద్యోజనదూరస్య గతిం ప్రాహ నళస్తతః. 6-7-8

వానరవీరులారా! సముద్రమును దాటి వెళ్ళు విషయమై యెవ్వరెవ్వరికి నెంతెంత శక్తియున్నదో నాకు వెంటనే చెప్పుడు- అని యడుగగ వానరవీరులు యథాక్రమముగ నీ క్రింది విధముగఁ దమ తమ శక్తినిఁ దెలియఁజేయ నారంభించిరి. గజుడను వానరవీరుడు తాను పదియామడ దూరమువరకు వెళ్లగల నని చెప్పెను. గవాక్షుడను వానరోత్తముడు తాను నిరువదియామడ దూరము సముద్రమును దాటగలనని చెప్పెను. పిదప నళుడు ముప్పదియామడ దూరము వెళ్లగలనని చెప్పెను.

శరభో ఽప్యవద త్సద్య శ్చత్వారింశన్మితిం తతః,
గంధమాదన నామా ఽహ పంచాశ ద్యోజనాని వై.
మైందో ఽపి ప్రావద త్షష్టి యోజనానాం గతిం పునః. 9½

శరభుడు వెంటనే నలుబది యామడ దూరమువరకు తాను వెళ్ళగల నని చెప్పెను. పిదప గంధమాదనుడు లేచి తాను ఏబది యామడ దూరమువరకు వెళ్లగల నని చెప్పెను. మైందుడు అరువది యామడ దూరమువరకు తాను వెళ్లగల నని చెప్పెను.

ద్వివిదస్సప్తతిం ప్రాహ యోజనానాం గతిం తదా,
సుషేణో ఽశీతి సంఖ్యాని యోజనా న్యాహ వై గతిమ్. 10½

ద్వివిదుడు తాను డెబ్బదియామడ దూరమువరకు వెళ్ళగలనని చెప్పెను. పిమ్మట సుషేణుడు లేచి తాను ఎనుబదియామడ దూరము వరకు వెళ్ళగలనని చెప్పెను.

తతో వృద్ధతమ స్తేషాం జాంబవా న్ప్రత్యభాషత,
పూర్వం మమా ప్యభూ న్నూనం కశ్చిద్గతిపరాక్రమః,
సాంప్రతం కాలభేదేన యా గతి స్తాం నిబోధత. 11-12

పిమ్మట వారలందరిలోఁ బెద్దవాడైన జాంబవంతుడు నిట్లు పలికెను. వానరులారా! పూర్వము నాకుఁ గొంత గమనశక్తియు పరాక్రమము గూడ నుండెను. కాని యిప్పుడు కాలభేదముచే నే గమన శక్తి నాకున్నదో, దానిని జెప్పెదను వినుడు.

నవతిం యోజనానాం తు గమిష్యామి న సంశయః,
మయా మహాబలే ర్యజ్ఞే మహావిష్ణు స్సనాతనః,
ప్రదక్షిణీకృతః పూర్వం క్రమమాణ స్త్రివిక్రమమ్. 13½

వానరులారా! నే నిప్పుడు తొంబదియామడ దూరమువరకు నిస్సందేహముగ సముద్రమును దాటగలను. (నా పూర్వ చరిత్రను చెప్పెదను వినుడు) పూర్వము బలిచక్రవర్తి యజ్ఞము చేసి నపుడు త్రివిక్రమావతారము ధరించిన శ్రీ మహావిష్ణువునకుఁ బ్రదక్షిణము చేసి యుంటిని.

త్రిస్సప్తకృత్వః పృథివీ పరిక్రాంతా ప్రదక్షిణమ్,
తథా చౌషధయోఽస్మాభి స్సంచితా దైవశాసనాత్,
నిష్పన్న మమృతం యాభి స్తదాసీ న్నో మహద్బలమ్. 14-15

దేవదానవులు సముద్ర మథనమునకుఁ బూనినపుడు నేను నిరువది యొక్క పర్యాయములు భూప్రదక్షిణము చేసి యోషధుల నన్నిటిని దైవశాసనముచేఁ దిరిగి తిరిగి సంపాదింప గలిగితిని. ఆ యోషధుల వలనఁ బుట్టిన యమృతమువలననే నా కింత బలము చేకూరినది.

బలేః పుత్త్రేణ చాహం తు తాడితః పర్వతేన వై,
జానుబాధావశా దద్య గచ్ఛేయం నవతిం ముదా,
నైతావతా హి సంసిద్ధిః కార్యస్యాస్య భవిష్యతి. 16½

(అంత బలవంతుడనగు నాకిప్పుడు గమనశక్తి తగ్గుటకుఁ గారణము జెప్పెదను వినుడు.) బలిచక్రవర్తి యజ్ఞములో త్రివిక్రమునిఁ బ్రదక్షిణము చేయుచున్న నన్నుఁ జూచి బలిచక్రవర్తి కుమారుడు కోపముతో పర్వతమును నా మీద విసరివేయ నా మోకాలికి దెబ్బ తగిలి యాబాధవలన నే నిప్పుడు తొంబదియామడ వరకే వెళ్ళగలిగియున్నాను. ఈ దూరము వెళ్ళుటకు సంతోషముతో నే శ్రమలేకుండగనే వెళ్ళగలను. ఇంత మాత్రముచే మన కార్యము సిద్ధింపదు.

తచ్ఛ్రుత్వా చాంగదః ప్రాహ యోజనానాం శతం పునః,
నివర్తనే పున స్స్వస్య సంశయం చావద త్తదా. 17½

ఇట్లు జాంబవంతుడు చెప్పగా నంగదుడు తాను నూరామడ దూరము వరకు వెళ్ళగలననియు, దిరిగి తా నచ్చట నుండి రాగలనా లేనా, యని సందియ మొందుచున్నట్లును జెప్పెను.

తచ్ఛ్రుత్వా జాంబవాన్ప్రాహ వాలిసూనుం మహామతిః,
కామం శతం సహస్రం వా న హ్యేష విధి రుచ్యతే.
న హి ప్రేషయితా తాత స్వామీ ప్రేష్యః కథంచన,
స్వామీ కళత్రం తస్మాచ్చ పరిపాల్య స్సదా భువి.
మూల మర్థస్య సంరక్ష్య మేష కార్యవిదాం నయః,
మూలే సతి హి సిధ్యంతి గుణాః పుష్పఫలాదయః.
భవంత మాశ్రిత్య వయం సమర్థా హ్యర్థసాధనే. 18-21

మహాబుద్ధిమంతుడగు జాంబవంతుడు అంగదుని వచనములను విని వానితో నిటులఁ బలికెను. అంగదా! నీవు నూరామడ దూరము వెళ్ళగలిగినను, వెయ్యామడ దూరము వెళ్ళగలిగినను గూడ నిన్ను బంపించుట ధర్మము కాదు. నీవు మా కందరకుఁ బ్రభువవు. ఎప్పుడును ప్రభువు పరులను బంపించువాడుగ నుండవలయునే కాని, తాను నొకరిచేఁ బంపబడువాడుగా నుండడు. ప్రభువు భార్యవంటి వాడు. భార్యను భర్త భరించినటుల నిన్ను మేము భరించవలసిన వారము. మా కందరకు మూలమైన నిన్ను రక్షించుకొనవలసిన వారము మేము. ఇది నీతివేత్తల నిశ్చయమై యున్నది. చెట్టుయొక్క మొదలు బాగుండిననే పుష్పములు మొదలగునవి యన్నియు బాగుండును. కాన నిన్నాశ్రయించుకొని మే మందరము కార్యమును సాధింప సమర్థులము.

తచ్ఛ్రుత్వా చాంగదః ప్రాహ జాంబవంతం మహామతిః,
యది నాహం గమిష్యామి నాన్యో వానరపుంగవః,
పునః ఖల్విద మస్మాభిః కార్యం ప్రాయోపవేశనమ్. 22½

ఆ జాంబవంతుని వచనములను విని గొప్ప బుద్ధిమేధ గల యంగదు డిటుల బలికెను. జాంబవంతా! నీవు చెప్పినదంతయు నిజమే కాని నేను వెళ్లకుండగ నితరుడు వెళ్లకుండగ నుండు పక్షములో మన మందరము ప్రాయోపవేశము చేసి మృతినొందవలసినదే తప్ప నితరమార్గము గన్పింప దయ్యెనని యనియెను.

తచ్ఛ్రుత్వా జాంబవా నాహ పున ర్వాలిసుతం ప్రతి,
అస్య తే వీర కార్యస్య న కించి త్పరిహీయతే,
అస్తి హ్యేకో మహా న్వీరో యేన సిద్ధి ర్భవిష్యతి. 23-24

ఆ వాక్యములను విని జాంబవంతుడు తిరిగి యంగదునితో నిటులఁ బలికెను. అంగదా! ఈ కార్యము కొఱతపడదు. ఏ మహనీయుని వలన నీ కార్యము సిద్ధింపగలదో ఆ మహావీరుడగు మహనీయు డొకడు మన సైన్యములో ఉన్నాడు.

ఇత్యుక్త్వా సంస్థితం దూరే సమాహూయాఽఽహ మారుతిమ్,
విషణ్ణాం వాహినీం వీక్ష్య కింను తూష్ణీం స్థితోఽసి హే. 25

ఇట్లు చెప్పి దూరముగ నెచ్చటనో తెలియని వానివలె నున్నటువంటి హనుమంతునిఁ బిలిచి జాంబవంతు డిటులఁ బలికెను. హనుమంతా! యీ వానరసైన్య మంతయు నిటుల విషాదము నొందుచుండ నీవు చూచుచు నిట్లూరక యుండుట న్యాయమా?

హనూమా న్హరిరాజస్య సుగ్రీవస్య సమో హ్యసి,
రామలక్ష్మణయో శ్చాపి తేజసా చ బలేన చ,
వైనతేయసమం తేఽస్తి బలం వానరసత్తమ! 26½

ఓ హనుమంతా! వానరరాజగు సుగ్రీవునితో నీవు సముడవు. రామలక్ష్మణుల తేజోబలములు నీ యందున్నవి. ఓ వానరోత్తమా గరుత్మంతునితో సమానమైన బలము నీ కున్నది.

ఉదపత దుపభోక్తుం మండలం చండభానోః
పరిణతఫలబుద్ధ్యా బాలభావే భవాంస్తు,
తదనుకులిశపాతక్షుణ్ణగండాయ తేఽస్త్రై
వర మదిశ దమేయం వాయుతృప్త్యై విధాతా. 27½

హనుమంతా! నీ పూర్వచరిత్ర నీకు దెలియదు. నేను చెప్పెదను వినుము. బాల్యమున నీవు సూర్యమండలమును ఫల మను భ్రాంతిచే మ్రింగుటకు సూర్యమండలము వరకు నెగిరి యుంటివి. పిమ్మట దేవేంద్రునకు నీవు సూర్యుని మ్రింగబోవుసంగతి తెలిసి వజ్రాయుధముచే నిన్ను గొట్టగా నీ గండస్థలము చెక్కుచెదరగా నందులకు నీ తండ్రి యగు వాయువు కోపించి స్తంభింపగా

లోకములు నశింప సిద్ధమైనంతలో బ్రహ్మదేవుడు నీ తండ్రిని సంతోషపెట్టుటకై నీకనేకములయిన వరముల నిచ్చెను.

త్వత్తాతప్రతిమానభూరిజవ! తేఽసాధ్యం కి మస్తి క్షితౌ
తేజోగూహన మప్యలం ద్రుతతరం తూత్తిష్ఠ వాతాత్మజ,
బాల్యే తేఽర్యమణం గ్రహీతు మనసా యాతస్య వార్ధిః కియా
న్నపజ్యాస్యోఽపి కియాంశ్చ తేఽత్రభవతశ్శ్రీరామభక్తస్య చ. 28½

వాయుదేవునితో సమానమైన వేగముగల యో హనుమంతా! భూమిలో నీకు సాధ్యముగాని పనిలేదు. నీ తేజస్సును దాచిపుచ్చుట యింతటితో చాలు. నీవు వెంటనే లెమ్ము. బాల్యములోనే సూర్యుని బట్టుకొనబోయిన నీకు సముద్రలంఘన మన నెంతపని. రావణుడన నీ కెంత! శ్రీ రామభక్తుండ వగు నీ కీ కార్యము బహుసులభ మైనది.

సహస్రాక్షః పురా తేఽపి స్వచ్ఛందమరణం దదౌ,
తద్విజృంభస్వ విక్రాంతః ప్లవతా ముత్తమో హ్యసి
త్వద్వీర్యం ద్రష్టుకామేయం స్థితా వానరవాహినీ. **29-30**

హనుమంతా! పూర్వము దేవేంద్రుడు కూడ నీకు స్వచ్ఛంద మరణము గలుగునటుల వరమిచ్చియుండెను. నీవు వానరులలో కెల్ల మేటివి. కాన నీ వాలస్యము చేయక విజృంభింపుము. ఈ వానరసైన్య మంతయు నీ పరాక్రమమును జూడఁ గోరికతో నున్నది.

ఏవం జాంబవతా తత్ర ప్రేరితః పవనాత్మజః,
వానరాణాం ముదం కర్తుం మహద్రూపం దధార సః.
వర్ధయిత్వాఽఽత్మ దేహం తు ప్రాహైవం మారుతిస్తు తాన్,
*ఉదయాత్ప్రస్థితం వాఽపి జ్వలన్తం రశ్మిమాలినమ్.
అనస్తమిత మాదిత్య మభిగంతుం సముత్సహే,
మహీంద్రాంశ్చూర్ణయిష్యామి వానరా జలధిం తథా.
క్షోభయిష్యామి భూమిం చ దారయిష్యా మ్యహం పునః,
ఊరువేగేన మహతా ప్లవమానస్తు వారిధిమ్.
ద్రక్ష్యామి భూమిజాం నూనం ముదం యాంతు చ వానరాః,
దూరదేశః కియానేషః పవమాన సమస్య మే.

గమిష్యామి ధ్రువ మహం యోజనాయుత మప్యరమ్,
లంకాపురీం దశాస్యేన రాక్షసైశ్చ సమం పునః,
ఉద్ధృత్య రాఘవస్యాగ్రే విక్షిపేయ మహం ధ్రువమ్. 31-36½

ఈ ప్రకారము జాంబవంతుడు తనను బ్రేరేపింప హనుమంతుడును వానరుల సంతుష్టికై గొప్ప శరీరమును బెంచి వానరులతో నిటుల బలికెను. ఓ వానరులారా! ఇక్కడ నుండి నే నెగిరిపోయి యుదయించిన సూర్యుని సమీపించి యాయన యస్తాద్రి నుండగనే నే నెదురురాగలను. పర్వతములను బిండి పిండి చేయగలను. నే నెగురునపుడు రెక్కల వేగముచే గలిగిన వాయువుచే సముద్రమును క్షోభింపజేయగలను. భూమిని బ్రద్దలు చేయగలను. వానరులారా! నేను నిశ్చయముగా సీతను జూచి వచ్చెదను. మీరందరును సంతోషముతో నుండుడు. వాయుసమానుడ నగు నాకిది యెంత దూరము? నేను పదివేలయామడల దూరము నిశ్చయముగా వెళ్ళగలను. లంకాపట్టణమును రావణునితోడను రాక్షసుల తోడను కూడ బెల్లగించి తీసికొని వచ్చి రామునిముందుంచుమనిన నుంచగలను.

తస్య తద్వచనం శ్రుత్వా జ్ఞాతీనాం శోకనాశనమ్,
ఉవాచ పరిసంహృష్టో జాంబవా న్మారుతింప్రతి. 37½

వానరుల దుఃఖోపశాంతికరమైన హనుమంతుని వచనములను విని జాంబవంతుడు సంతసించి తిరిగి యాంజనేయులతో నిటులఁ బలికెను.

జ్ఞాతీనాం విపుల శ్శోకస్త్వయా తాత ప్రణాశితః,
యావదాగమనం తే౽త్ర నివసామో వయం ధ్రువమ్.
రాఘవస్య ప్రసాదేన మహతాం కృపయా భవాన్,
ప్లవతా ద్వారిధిం తూర్ణం శతయోజన సంయుతమ్.
అస్మాకం జీవితాన్యేవ త్వదధీనాని సంతి హి. 38-39-40

తండ్రి! నీవు వానరుల దుఃఖమును బోగొట్టితివి. నీవు వచ్చువరకు మేమందరము నిచ్చటనే యుండెదము. శ్రీరాముని కృపచేతను, పెద్దల యనుగ్రహము చేతను, నీవు శతయోజన పరిమితమైన యీ సముద్రమును దాటెదవుగాక, మా జీవితములన్నియు నీ యధీనములై యున్నవి.

ఏవముక్తో మరుత్సూను ర్జాంబవంత మథా౽హ తమ్,
నేయం మమ మహీ వేగం లంఘనే ధారయిష్యతి,

ఏషు వేగం కరిష్యామి మహేంద్రశిఖరే ష్వహమ్,
ఇత్యుక్త్వా మారుతి స్తూర్ణం మహేంద్రశిఖరం పునః,
ఆరుహ్య విచచారాథ మహేంద్రసమవిక్రమః. 41-42½

ఇట్లు జాంబవంతుడు పలుకగా హనుమంతుడు తిరిగి యా జాంబవంతునితో నిటులఁ బలికెను. జాంబవంతా! నే నెగురునపుడు నా వేగమును భూమికి ధరించశక్తిలేదు. కాన నీ పర్వతశిఖరముల మీదికెగిరి యచ్చట నుండి నేను వేగమును చూపెదను అని చెప్పి హనుమంతుడు వెంటనే పర్వతశిఖరముల పైకి నేగి యచ్చట సంచరించు చుండెను.

పాదాభ్యాం పీడితస్తేన మహాశైలో మహాత్మనా,
రరాస సింహాభిహతో మదోన్మత్త ఇవ ద్విపః.
విత్రస్తమృగమాతంగః ప్రకంపితమహాద్రుమః,
ఉత్పతద్భిశ్చ విహగై ర్విద్యాధరగణైరపి.
త్యజ్యమానమహాసానుసంనిలీనమహోరగః,
చలశృంగశిలోద్ఘాత స్తదాఽభూ త్సమహాగిరిః. 43-45½

మహాత్ముడగు హనుమంతుని పాదఘట్టనముచే నా పర్వతము పీడింపబడి, సింహముచేఁ గొట్టబడిన యేనుగుచందమున నుండెను. ఆ పర్వతమందలి చెట్లన్నియు కదిలిపోయెను. అచ్చటి మృగములు, వనగజములు కూడ భయపడెను. పక్షు లన్నియు నెగిరిపోవుచుండును. విద్యాధరదంపతులు నొకరినొక రెడబాసి పారిపోవుచుండిరి. గొప్ప సర్పములు గొప్ప కొండచరియలను విడిచి కలుగులలో దాగియుండెను. ఆ పర్వతము నందలి పెద్ద పెద్ద బండలు నొకదానితో నొకటి డీకొనుచుండెను. (హనుమంతుడు పర్వతముమీది కెగురుతరి పైన జెప్పినట్లు జరిగెను.)

తతస్సమాహితమనాః కపివీరో మహామతిః,
వేగవా న్మనసా లంకాం ప్రయయౌ పవనాత్మజః. 46½

పిమ్మట వేగముగ బోవ దృఢమనస్సు గలవాడును, మహాబుద్ధి శాలియును, మహా వేగము గలవాడు నగు హనుమంతుడు లంకకు బోవలయునని మనస్సున దృఢపఱచికొనెను.

ఇత్యాశ్చర్య రామాయణే కిష్కింధాకాండే పంచదశస్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున కిష్కింధాకాండమున పదునైదవసర్గ సమాప్తము.

★★★★★★

యదక్షరపదభ్రష్టం మాత్రాహీనం తు యద్భవేత్,
తత్సర్వం క్షమ్యతాం దేవ రామచంద్ర నమోఽస్తు తే.

రామచంద్రా! వర్ణలోపము, పదలోపము, మాత్రాలోపము మొదలగు నాద దోషము లిందేమి యున్నను వానినెల్ల నీవు క్షమింప వలయును. నీకు నమస్కారమ

★ గద్య ★

ఇతి శ్రీరామచంద్ర చరణకమలసేవా తత్పరేణ రామాయణ
కేసరీత్యాది బిరుదాంకితేన విశ్వామిత్రగోత్రజేన
లక్కావఝులవంశ ముక్తాఫలేన సుబ్బమాంబా
జానేస్సుబ్రహ్మణ్యసిద్ధాంతిస స్తనూజేన
వేంకటకృష్ణ శాస్త్రిణా విరచితే
ఆశ్చర్య రామాయణే
కిష్కింధాకాండ
సమాప్తః
శ్రీ భద్రాచల రామార్పణమస్తు.
మంగళం.

హనూమ త్సమవేతాయ సుగ్రీవాభీష్టదాయ చ,
వాలిసంహారకాయాస్మ రామచంద్రాయ మంగళమ్.

T.T.D. Religious Publications Series No. 681

"జయంతి తే సుకృతినో ...."



శ్రీ లక్కావఝ్ఝల
వేంకట కృష్ణశాస్త్రి
(1887–1963)

కవి పండిత కుటుంబంలో జన్మించి తన సాధన, దీక్షతో సామాజిక శ్రేయస్సు కొరకు కావ్యాన్ని రచించి కీర్తిని గడించిన శ్రీ లక్కావఝ్ఝల వేంకట కృష్ణశాస్త్రిగారు ధన్యులు. వీరు చిన్నతనంలోనే పంచ కావ్యాలు, చంపువులు, వేదం, తర్కం, వాస్తు, జ్యోతిషశాస్త్రాలను అధ్యయనంచేసి గురువుల ఆశీస్సులను పొందినారు. భారత దేశమంతటా తీర్థయాత్రలు గావించి జనజీవన నాడిని గ్రహించినారు. సంస్కృత భాషావ్యాప్తికి, వేద పరిరక్షణకొరకు తన శక్తిమేరకు ప్రయత్నాలు గావించి సఫలీకృతులైనారు. 'రామాయణ కేసరి', 'రామాయణ తీర్థ' అనే బిరుదులతో ఖ్యాతి గడించారు. కేవలం సంస్కృతంలో కావ్యాన్ని రచించిన, సామాన్యజనానికి అందుబాటులో ఉండదని గ్రహించి, చక్కటి తెలుగు వచనంలో కూడ విషయాలను సమగ్రంగా వివరించారు.

రామాయణ కథకు మూల రచయిత మహర్షి వాల్మీకియే. శ్రీ శాస్త్రిగారు సుమారు నలభైరామాయణాలను అధ్యయనంచేసి, వీటన్నిటిసారాన్ని ఈ 'ఆశ్చర్య రామాయణము' గా పొందుపరిచారు. ధర్మసూక్ష్మాలను పారకులకు బోధించారు. తిరుమల తిరుపతి దేవస్థానము ఈ కావ్యాన్ని ధార్మిక ప్రచురణగా స్వీకరించి ప్రస్తుతం ఏడు కాండలను మొత్తం తొమ్మిది సంపుటాలుగా ప్రచురిస్తున్నది. రామాయణ జిజ్ఞాసువులు కవులు, పండితులు, విద్వజ్జనులు సహృదయతతో ఆదరిస్తారని ఆకాంక్ష.

Published by Sri A.P.V.N. Sharma, I.A.S., Executive Officer,
Tirumala Tirupati Devasthanams and Printed at Adsprint, Chennai
on behalf of T.T. Devasthanams Tirupati